టీక॥ శనివారము పగలు ౩౦ ఘడియలు తూర్పుదిక్కున రాజుండును, ఆరాత్రి ౩౦ ఘడియలు ఆగ్నేయదిక్కునను, ఆదివారము పగలు ౦ ఘడియలు దక్షిణదిక్కునను, ఆరాత్రి ౦ ఘడియలును, సోమవారము ౬౦ ఘడియలవరకు నిఋతిదిక్కునను, మంగళవారమునందు ౫౦ ఘడియలవరకు, పశ్చిమదిక్కునను, మంగళవారమురాత్రి శేషించిన ౧౦ ఘడియలును, బుధవారము పగలు ౦ ఘడియలును, బృహస్పతివారమునందు ౫౦ ఘడియలవరకును త్తరదిక్కునందును, గురువారమురాత్రి శేషించిన ౧౦ ఘడియలును, శుక్రవారమునందు ౬౦ ఘడియలవరకు నీశాన్యదిక్కునందును, ఈప్రాగాదిదిక్కులందు సూర్యాద్యష్టగ్రహములు రాజులైయుందురు-ఆరాజుదిక్కు మొదలుకొని నక్కకూతలు-తుమ్ములు-పశువుల తుమ్ములు ఇది మొదలైనవియేదిక్కునగనుబడునో-ఆదిక్కునకు పై జెప్పబోయ్యేఫలములను-క్రమముగా దెలియునది-రాజుదిక్కుహాని - వానికి రెండవదిక్కున విశ్వాసఫలము, మూడవదిక్కునదురుక్తియు, నాలవదిక్కు బంధు లాభము, అయిదవదిక్కున స్వర్ణలాభము, ఆరవదిక్కునభోజనసౌఖ్యము, ఏడవదిక్కునశోకము, ఎనిమిదవదిక్కున పీడయునని- ఈక్రమముగా దెలిసికొనునది॥

ముహూర్తదీపిక- సంపూర్ణము.



# ముహూర్తదర్పణము.

## సంజ్ఞాప్రకరణము.

శ్లో॥ యశ్శేషస్సతతంసహస్రఫణవానేకేనమూర్ధ్నా వహన్। బ్రహ్మాండానిబహూనిపంకజదళప్రాయేణవిభ్రాజితే। తం శేషం ధదతం స్వనామచరణే సస్పూర్ణపురాభంముదా। తార్క్ష్యాంగో పరి సంస్థితం సురయుతం శ్రీవేంకటేశంభజే॥

శ్లో॥ త్రిమూర్తిరూపిణం దేవం త్రయీవేద్యం శుభావహం। త్రిగుణాతీతమవ్యక్తం వందే సూర్యం సదావిభుం। నారదేనకృతంయచ్చ ముహూర్తాహ్వయదర్పణం। సటీకాం ప్రారభే బాలబోధాయ సుమనోహరాం॥

## నామనక్షత్ర విధానము.

శ్లో॥ చూచేచోలాస్తుచాశ్విన్యోర్లీలూలేలోభరణ్యపి। ఆఈఊఏకృత్తికా చ ఓవావీవూచరోహిణీ॥ వేవోకాకీమృగశిరః కూఖంజచ్ఛాచరార్ద్రకం। కేకోహాహీపునర్వస్వోఃహూహేహోడాచపుష్యభం। డీడూడేడోచఆశ్లేషా మామీమూమేమఖాతథా। మోటాటీటూపూర్వభంచ టేటోపాపీతుచోత్తర్యభం। పూషంణాఢాచహస్తశ్చ పేపోరారీచచిత్తభం। రూరేరోతా వాయుభం। తీతూతేతోవిశాఖభం॥ నానీనూనేచమిత్రర్క్షే నోయాయీయూచశాక్రభం। యేయోబాబీచమూలర్క్షే బూధాఫాఢాచపూర్వభం। బేబోజాజీచవిశ్వేచజూజేజోఖాచవిష్ణుభం। గాగీగూగేవాసవేచ గోసాసీసూచవారుణం। సేసోదాదీప్రోష్ఠభేచ దూశ్యంఝాథాహిబుధ్న్యభే। దేదోచాచీచపౌష్ణేచ ఇత్యేతానామతారకాః॥ టీ॥ సర్వజననామంబులననుసరించినక్షత్రములను దెలుసుకొనే విధ మెటువలెనంటే- నామధేయాద్యక్షరము॥ చూచేచోలా అశ్విని- అనే అశ్విన్యాదియిరువదేడునక్షత్రముల అక్షరములలో నేదాయున్నదో-ఆయక్షరములయొక్క నక్షత్రములను దెలుసుకొనునది- వాక్యములయొక్క మొదటిఅక్షరము- మొదటిపాదము- రెండవయక్షరము- రెండవపాదము- మూడవయక్షరము - మూడవపాదము- నాలవయక్షరము- నాలవపాదమని యీక్రమముగా యిరువదియేడునక్షరములకు జూచుకోవలయును- ఇందుకునుదాహరణము॥ చూచేచోలా-అశ్విని, లీలూలేలో-భరణి, ఆఈఊఏ-కృత్తిక, ఓవావీవూ-రోహిణీ, వేవోకాకీ-మృగశిర, కూఖంజఛా-ఆర్ద్ర, కేకోహాహీ-పునర్వసు, హూహేహోడా-పుష్యమి, డీడూడేడో-ఆశ్లేష, మామీమూమే-మఖ, మోటాటీటూ-పుబ్బ, టేటోపాపీ-ఉత్తర, పూషంణాఢా-హస్త, పేపోరారి-చిత్త, రూరేరోతా-స్వాతి, తీతూతేతో-విశాఖ, నానీ

నూనే-అనూరాధ, నోయాయియాయూ-జ్యేష్ఠ, యేయోభాభీ-మూల,బూధా ఫాఢా-పూర్వాషాఢ,బేబోజాజీ-ఉత్తరాషాఢ, జూజేజోఖా-శ్రవణం, గాగీ గూగే-ధనిష్ఠ, గోసాసీసూ-శతభిషం, సేసోదాదీ-పూర్వాభాద్ర, దుశ్యంఝా థా-ఉత్తరాభాద్ర,దేదోచాచి-రేవతి, ఈక్రమముగా దెలుసుకొనేది॥ అక్షర సంధిగలనామంబులకు గ్రంథాంతరమునందు దాహరణము. కాలవిధానే.

శ్లో॥ కృష్ణోహ్యాఘ్రః శ్రీధరః క్షేత్రపాలో జ్ఞానోభీమో భైరవశ్చేతినామ్నాం ఇందురావ్యయుత్వష్ట్రహస్తార్ద్రాపుష్యాః పూర్వాషాఢాచేతిబుద్ధ్యానిసప్త॥

టీక॥ కృష్ణుడనేపేరునకు-మృగశిరనక్షత్రమునందుమూడవపాదము-వ్యాఘ్రుడనేపేరునకు-స్వాతీనక్షత్రమునందు ప్రథమపాదము-శ్రీధరుడనే పేరునకు చిత్తా నక్షత్రమునందునాలవపాదము-క్షేత్రపాలకుడనేపేరునకుహస్తనక్షత్రమునందు రెండవపాదము-జ్ఞానుడనేపేరునకు, ఆర్ద్రానక్షత్రమునందు మూడవపాదము-భీముడనేపేరునకు- పుష్యమినక్షత్రమునందుమూడవపాదము-భైరవుడనేపేరునకు- పూర్వాషాఢా నక్షత్రమునందు మూడవపాదమని దెలుసుకొనునది. నీక్రమము అవకహడాది చక్రమునందు జెప్పియున్నవి॥

## చరస్థిరక్షిప్రమృదూగ్రదారుణనక్షత్రములు.

కాలామృతే- శ్లో॥ క్షిప్రందస్రరవిజ్యమానసురశివజ్యేష్ఠోరగందారుణం చిత్రాంత్యేందుభమైత్రభంమృదుభవేద్బ్రాహ్మ్యుత్తరాభంస్థిరం। ఉగ్రం కాలమఖాత్రిపూర్వమనలేంద్రాగ్నీతుసాధారణం। స్వాత్యాత్యహరిత్రయం చరమిదందద్యాత్స్వసంజ్ఞాఫలం॥ టీక॥ దస్రరవిజ్యం. అశ్విని- హస్త- పుష్యమి-నీరెను-క్షిప్రం- క్షిప్రమనేపేరుగలది- అసురశివజ్యేష్ఠోరగం- మూల- ఆర్ద్ర- జ్యేష్ఠ-ఆశ్లేషనీరను- దారుణం- దారుణప్రథమయిన నక్షత్రములు- చిత్రాంత్యేందుభమైత్రభం.చిత్రా- రేవతి-మృగశిర- అనూరాధనీరను-మృదు-మృదుస్వభావముగలనక్షత్రములు-బ్రాహ్మ్యుత్తరాభం-రోహిణీ-ఉత్తర- ఉత్తరాషాఢ-ఉత్తరాభాద్రనీరెను-స్థిరం- స్థిరనక్షత్రములు- కాలమఖాత్రిపూర్వం- భరణి-మఖ-పుబ్బ- పూర్వాషాఢ-పూర్వాభాద్ర నీరను ఉగ్రం-క్రూరనక్షత్రములు- అనలేంద్రాగ్నీతు- కృత్తిక- విశాఖనీ అనుసాధారణమయిననక్షత్రములు-స్వాత్యాదిత్యహరిత్రయం- స్వాతి-పునర్వసు- శ్రవణం-ధనిష్ఠ- శతభిషంనీరన్ను- చరం-చరనక్షత్రములు-ఏతాని- ఈనక్షత్రములు-స్వసంజ్ఞాఫలం-తమతమసంజ్ఞాగుణములుగల ఫలములనిచ్చుచున్నది॥



## నక్షత్రాధిపతులు.

శ్లో॥ ఋక్షేశాఅథదస్రకాలహుతభగ్బ్రహ్మేందురుద్రాదితీ। జ్యానాగాః పితరోభగార్యమరవిత్వష్ట్రాశుగాఖ్యాఃక్రమాత్। ఇంద్రాగ్నీఅపిమిత్రశక్రదనుజాస్తోయాఖ్యవిశ్వాత్మభూః। శ్రీశాఖ్యావసుతోయపాజచరణాహిర్బుధ్నపూషాభిధాః॥ టీక॥ దస్రకాలహుతభుగ్బ్రహ్మేంద్ర రుద్రాదితీజ్యానాగాః-అశ్విన్యాః-అశ్వినీనక్షత్రమునకు, దస్రౌ- అశ్వినీదేవతులధిపతులు,భరణ్యాః- భరణీనక్షత్రమునకు,కాలః- యమధర్మరాజధిపతి,కృత్తికాయాః- కృత్తికానక్షత్రమునకు, హుతభుక్- అగ్నిహోత్రుడధిపతి, రోహిణ్యాః-రోహిణీనక్షత్రమునకు,బ్రహ్మ - బ్రహ్మయధిపతి,మృగశీర్షస్య - మృగశిరానక్షత్రమునకు,ఇందుః- చంద్రుడధిపతి,ఆర్ద్రాయాః- ఆర్ద్రా నక్షత్రమునకు, రుద్రః-శివుడధిపతి, పునర్వస్వాః- పునర్వసునక్షత్రమునకు,ఆదితిః-దేవమాత అధిపతి,పుష్యస్య-పుష్యమీనక్షత్రమునకు,ఇజ్యః- బృహస్పత్యధిపతి,ఆశ్రేషాయాః-ఆశ్రేషానక్షత్రమునకు, నాగాః- సర్పములధిపతులు, మఖాయాః-మఖానక్షత్రమునకు, పితరః- పితృదేవతలధిపతులు, పూర్వఫల్గున్యాః- పుబ్బనక్షత్రమునకు,భగః- భగుడనేసూర్యుడధిపతి, ఉత్తరఫల్గున్యాః- ఉత్తరనక్షత్రమునకు, అర్యమా-అర్యముడనేసూర్యుడధిపతి, హస్తస్య - హస్తనక్షత్రమునకు-రవిః-సూర్యుడధిపతి, చిత్రాయాః-చిత్తానక్షత్రమునకు, త్వష్ట్రా-ఇంద్రుడధిపతి,స్వాత్యాః-స్వాతీనక్షత్రమునకు, ఆశుగః - వాయుదేవుడధిపతి, విశాఖాయాః-విశాఖనక్షత్రమునకు, ఇంద్రాగ్నీః - ఇంద్రాగ్నులనేదేవతలధిపతులు,అనూరాధాయాః-అనూరాధానక్షత్రమునకు,మిత్రః - మిత్రుడనేపేరుగలసూర్యుడధిపతి-జ్యేష్ఠాయాః-జ్యేష్ఠానక్షత్రమునకు, శక్రః - దేవేంద్రుడధిపతి, మూలస్య-మూలానక్షత్రమునకు, దనుజః-రాక్షసుడధిపతి, పూర్వాషాఢాయాః-పూర్వాషాఢానక్షత్రమునకు, తోయః-గంగ అధిపతి, ఉత్తరాషాఢాయాః-ఉత్తరాషాఢానక్షత్రమునకు, విశ్వే-విశ్వేదేవతలధిపతులు, అభిజితి-అభిజిన్నక్షత్రమునకు, ఆత్మభూః-బ్రహ్మదేవుడధిపతి, శ్రవణస్య-శ్రవణనక్షత్రమునకు, శ్రీశాఖ్యః-విష్ణువధిపతి, ధనిష్ఠాయాః-ధనిష్ఠానక్షత్రమునకు, వసవః-అష్టవసువులధిపతులు, శతతారాయాః-శతభిషానక్షత్రమునకు-తోయపః-వరుణుడధిపతి, పూర్వాభాద్రాయాః- పూర్వాభాద్రానక్షత్రమునకు, అజచరణః-అజైకపాదుడధిపతి, ఉత్తరాభాద్రాయాః-ఉత్తరాభాద్ర నక్షత్రమునకు,అహిర్బుధ్న్యః-అహిర్బుధ్న్యుడనేశివుడధిపతి, రేవతీ- రేవతీనక్షత్ర

మునకు, పూషాపాత్యయః-పూషా అనేసూర్యుడధిపతియనిసీక్రమముగా ఆయా నక్షత్రములకు అధిపతులని తెలియునది॥ అంధకాదినక్షత్రములు.

శ్లో॥ అర్కస్థితర్క్షాదిచతుర్భిరంధాఃషడ్భిర్ద్వినేత్రంనవనైకనేత్రం। నేత్రాణియుగ్మానితథైవపంచత్రీణ్యాహురంధాఃక్రమశఃఫలాని॥ టీక॥ అర్కస్థితఋక్షాదిచతుర్భిః- అర్కస్థిత - సూర్యుడున్నఋక్షాదినక్షత్రము మొదలు, చతుర్భిః-౪నక్షత్రములు, అంధాః-గుడ్డిస్వభావముగలనక్షత్రములు, షడ్భిః - తర్వాత౬నక్షత్రములు, ద్వినేత్రం-రెండునేత్రములుగలనక్షత్రములు, తర్వాత నవనక్షత్రములు, ఏకనేత్రం-ఒకనేత్రముగలనక్షత్రములు, తర్వాత-పంచ-౫నక్షత్రములు, తథైవ-అప్రకారముగానే, నేత్రాణి-యుగ్మాని- ౨నేత్రములుగలనక్షత్రములు, తర్వాత, త్రీణి-౩నక్షత్రములు, అంధాః-గుడ్డినక్షత్రములు, యీ ౭౭నక్షత్రములు, క్రమశః-వరుసగా, ఫలాని-తమతమస్వభావఫలములనిచ్చునని, ఆహుః-చెప్పదురు॥ జీవనిర్జీవనక్షత్రములు.

శ్లో॥ అర్కేణముక్తస్థితగమ్యతారాస్త్రిసోమృతాస్సప్తతుచార్ధజీవా। ఏకోమృతోష్టాచసుపూర్ణజీవాఏకోమృతస్సప్తమపాదజీవా॥ టీక॥ అర్కేణ-సూర్యునిచేతను, ముక్త-విడువబడిననక్షత్రమును, స్థిత-ఆసూర్యుడున్న నక్షత్రమును, గమ్య-పొందబోయ్యేనక్షత్రమున్ను, తారాః-ఈ౩నక్షత్రములనియెంచుకోతగ్గది, ఎట్లన్నను, సూర్యుడు భరణీనక్షత్రమందుండగా వెనకటిదైన అశ్వినీనక్షత్రము మొదలు యెంచుకోదగినదియనితా॥ ఆవిడువబడిన నక్షత్రము మొదలు, త్రిసః-౩నక్షత్రములు, మృతాః-మృతస్వభావముగల నక్షత్రములు, తర్వాత-సప్తతు-౭నక్షత్రములు, అర్ధజీవాః-సగముజీవముగల నక్షత్రములు, తర్వాత, ఏకః-౧నక్షత్రము, మృతః-నిర్జీవస్వభావముగలనక్షత్రము, తర్వాత, అష్టా-౮నక్షత్రములు, సుపూర్ణజీవాః-సంపూర్ణజీవముగలనక్షత్రములు, తర్వాత, ఏకః-౧నక్షత్రము- మృతః-నిర్జీవస్వభావముగల నక్షత్రము, తర్వాత, సప్త-౭నక్షత్రములు, పాదజీవాః-పాదజీవముగల నక్షత్రములని తెలియునది॥ నక్షత్రత్యాజ్యఘటికాప్రమాణములు.

శ్లో॥ ఖాష్టౌజనావ్యోమగుణాఃఖవేదాశ్చక్రాకుదస్రాఃఖగుణానఖాశ్చ। దంతాఃఖరామాశ్చనఖాఃపురాణాభూభావహావ్యోమకరాస్తుశక్రాః॥ ఇంద్రాదశోదశ్వ్యవనోరనాష్టౌజీవానఖాదిగ్దశనాగచంద్రాః। నృపాశ్చసిద్ధాఃఖగునావిశాఖ్యానాడ్యశ్చతస్రస్తదుపర్యఘస్యాత్॥ టీక॥ అశ్విన్యాః-అశ్వినినక్షత్రమునకు, ఖాష్టౌ-౫౦ ఘడియలమీదట త్యాజ్యప్రవేశము, భరణ్యాః-భరణీనక్షత్రమునకు, జనాః-౨౪ఘడియలమీదను, కృత్తికాయాః-కృత్తికానక్షత్రమునకు, వ్యోమగుణాః-౩౦ఘడియలమీదను, రోహిణ్యాః-రోహిణీనక్షత్రమునకు, ఖవేదాః-౪౦ఘడియలమీదను, మృగశీర్షస్య-మృగశిరానక్షత్రమునకు శక్రాః-౧౪ఘడియలమీదను, ఆర్ద్రాయాః- ఆర్ద్రానక్షత్రమునకు, కుదస్రా-౨౧ఘడియలమీదను-పునర్వస్వోః- పునర్వసునక్షత్రమునకు- గుణాః-౩౦ఘడియలమీదను, పుష్యస్య - పుష్యనక్షత్రమునకు, నఖాః-౨౦ఘడియలమీదను- ఆశ్లేషాయాః-ఆశ్లేషానక్షత్రమునకు, దంతాః౩౨ఘడియలమీదను, మఖాయాః- మఖనక్షత్రమునకు, ఖరామాః-౩౦ఘడియలమీదను, పూర్వఫల్గున్యాః- పుబ్బనక్షత్రమునకు, నఖాః-౨౦ఘడియలమీదను, ఉత్తరఫల్గున్యాః-ఉత్తరానక్షత్రమునకు, పురాణాః, ౧౮ఘడియలమీదను, హస్తస్య-హస్తానక్షత్రమునకు, భూభావహాః-౨౧ఘడియలమీదను, చిత్తాయాః-చిత్తానక్షత్రమునకు, వ్యోమకరాః- ౨౦ఘడియలమీదను, స్వాత్యాః-స్వాతీనక్షత్రమునకు, శక్రాః-౧౪ఘడియలమీదను, విశాఖాయాః-విశాఖానక్షత్రమునకు, ఇంద్రాః- ౧౪ఘడియలమీదను, అనూరాధాయాః-అనూరాధానక్షత్రమునకు, దశ-౧౦ఘడియలమీదను, జ్యేష్ఠాయాః-జ్యేష్ఠానక్షత్రమునకు, దశ్వ్యవనః-౧౪ఘడియలమీదను, మూలస్య-మూలానక్షత్రమునకు-రనాష్టౌః-౫౬ఘడియలమీదను, పూర్వాషాఢాయాః-పూర్వాషాఢానక్షత్రమునకు, జనాః-౨౪ఘడియలమీదను, ఉత్తరాషాఢాయాః-ఉత్తరాషాఢానక్షత్రమునకు, నఖాః-౨౦ఘడియలమీదను శ్రవణస్య-శ్రవణనక్షత్రమునకు, దిక్-౧౦ఘడియలమీదను, ధనిష్ఠాయాః-ధనిష్ఠానక్షత్రమునకు, దశ-౧౦ఘడియలమీదను. శతభిషజః-శతభిషానక్షత్రమునకు, నాగచంద్రాః-౧౮ఘడియలమీదను, పూర్వాభాద్రాయాః- పూర్వాభాద్రానక్షత్రమునకు, నృపాః-౧౬ఘడియలమీదను, ఉత్తరాభాద్రాయాః-ఉత్తరాభాద్రానక్షత్రమునకు, సిద్ధాః - ౨౪ఘడియలమీదను- రేవత్యాః-రేవతీనక్షత్రమునకు, ఖగునా-౩౦ ఘడియలమీదను, క్రమాత్-వరుసగా, విషాఖ్యాః-విషఘడియలు, నాడ్యశ్చతస్రః-నాలుగుఘడియలు పర్యంతము, స్యాత్-వుండును, గ్రంథాంతరమునందు, మూలానక్షత్రమునకు విశేషముగా ౨౪ఘడియలమీదను, త్యాజ్యము చెప్పియున్నది, అనగా మూలకు ౨త్యాజ్యములని నెడి తాత్పర్యము॥

శ్లో॥ మూలాద్వింశతిఘస్వన్నా-ఇతివాసిష్ఠే॥ నక్షత్రాంశలరాశిస్వరూపము॥

శ్లో॥ సప్తవింశతిభం జ్యోతిశ్చక్రం తిమిరవాయుజం। తదుష్ణాంశోర్భవేద్రాశిర్నవర్క్షచరణాంకితః॥ టీ॥ తిమిరవాయుజం-తిమిర-గోళాధారమందు-వాయు-వాయువువల్ల, జం-పుట్టిన, సప్తవింశతిభం-ఇరువదియేడు నక్షత్రములుగలిగిన, జ్యోతిశ్చక్రం-శింశుమారచక్రము, తత్-ఆచక్రము, నవర్క్షచరణాంకితః-నవ-తొమ్మిదైన, ఋక్షచరణ-నక్షత్రపాదములచేతను, అంకితః-గురుతుగలిగి, ఉష్ణాంశోః-సూర్యునికి, రాశిః-మేషాదిరాశిగాను, భవేత్-యగుచున్నది, అశ్విన్యాది ౨౭ నక్షత్రములకు ౧౦౮ పాదములుగను రాశియొకటికి ౯ పాదములచొప్పున మేషరాశి మొదలు మీనరాశి పర్యంతము క్రమముగా జూచుకోదగినవి, యెట్లన్నను, అశ్వని ౪ పాదములు, భరణి ౪ పాదములు, కృత్తికలో ౧ పాదమువరకు, మేషరాశి, ఇందుకు గ్రంథాంతరమం దుదాహరణము, అశ్విని, భరణీ, కృత్తికాః, పాదం, మేషం, కృత్తికాస్త్రయోః, పాదం, రోహిణీ-మృగశిరార్ధం, వృషభం, మృగశిరార్ధం, ఆర్ద్రా, పునర్వస్వాస్త్రయో మిథునం, పునర్వసు, పాదం, పుష్యమి, ఆశ్లేషాంతం, కర్కాటకం, మఖ, పుబ్బ, ఉత్తరాః, పాదం, సింహం, ఉత్తరాః త్రయోః, పాదం, హస్త, చిత్తార్ధం, కన్యా, చిత్తార్ధం, స్వాతీ, విశాఖాస్త్రయస్తులా, విశాఖ, పాద, అనూరాధా, జ్యేష్ఠాంతం, వృశ్చికం, మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, పాదం, ధనుస్సు, ఉత్తరాషాఢత్రయః, పాదా, శ్రవణ, ధనిష్ఠార్ధం, మకరం, ధనిష్ఠార్ధం, శతభిష, పూర్వాభాద్రత్రయః, కుంభం, పూర్వాభాద్ర, పాదం, ఉత్తరాభాద్ర, రేవత్యంతం మీనం, ఈక్రమాననే దెలుసుకొనేది, అందు అంశలక్రమము ఇరువదేడు నక్షత్రములకు ౧౦౮ పాదములుగను తొమ్మిదావర్తులు మేషాదిరాసులగుచున్నవి, ఉదాహరణము॥ అశ్వనీ మొదటిపాదమునకు-మేషాంశము, రెండవపాదమునకు-వృషభాంశము, మూడవపాదమునకు మిథునాంశము, నాల్గవపాదమునకు-కటకాంశము, భరణి ౧ పాదమునకు-సింహాంశము, ఈ క్రమముగా ౧౦౮ పాదములకు తొమ్మిదిఆవర్తులు చూచుకొనేది॥

## మేషాదిరాసులు.

శ్లో॥ మేషో గౌర్మిథునః కర్కిహరిః కన్యా వణిక్ తతః। కౌర్పిచాపౌ నక్రకుంభౌ మీనో మేషాదితో భవేత్॥ టీక॥ మేషః-మేషము, గౌః-వృషభము, మిథున-మిథునము, కర్కి-కర్కాటకము, హరిః-సింహము, కన్యా-కన్య, వణిక్-తుల-అళిః-వృశ్చికము, ధనుః-ధనుస్సు, మకరః-మకరము, కుంభః-కుంభము, అంత్యః-మీనము, మేషాదితః-మేష-మేషమే, ఆదితః-మొదలుకొని, భవేత్-అగును॥



## రాశ్యధిపతులు.

శ్లో॥ సింహస్యాధిపతిః సూర్యః కర్కటస్య నిశాకరః। మేషవృశ్చికయోర్భౌమః కన్యామిథునయోర్బుధః। కోదండమీనయోర్మంత్రీ తులావృషభయోర్భృగుః। నక్రస్య కుంభరాశేశ్చ నాయకః సూర్యనందనః॥ టీక॥ సింహస్య-సింహమునకు, సూర్యః-సూర్యుడు, అధిపతిః-ప్రభువు, కర్కటకస్య-కర్కాటకమునకు, నిశాకరః-చంద్రుడు, అధిపతి-ప్రభువు, మేషవృశ్చికయోః-మేష-మేషమునకును, వృశ్చికయోః-వృశ్చికమునకును, భౌమః-అంగారకుడు, అధిపతి-ప్రభువు, కన్యామిథునయోః-కన్యా-కన్యారాశికిని, మిథునయోః-మిథునరాశికి, బుధః-బుధుడు, అధిపతిః-ప్రభువు, కోదండ-ధనుస్సునకును, మీనరాశిః-మీనరాశికిని, మంత్రీ-బృహస్పతి-ప్రభువు, తులావృషభయోః-తులలకును, వృషభయోః-వృషభమునకును, భృగుః-శుక్రుడు, అధిపతిః-ప్రభువు, నక్రస్య-మకరరాశికిని, కుంభరాశేశ్చ-కుంభరాశికిని, సూర్యనందన-శనైశ్చరుడు, నాయకః-ప్రభువు, ఈ మేషాదిరాసులకు-క్రమముగా నీఅధిపతులనుజూచుకొనునది॥

## మేషాదిరాశిఘటికాప్రమాణములు.

టీక॥ ప్రతిదేశములయందున్న ఘటికాప్రమాణములు వేరువేరై యున్నవి యెట్లన్నను భూమినిమ్నోన్నతమైనందున ఆయాప్రాంతములయందు మేషతులామాసప్రవేశముల మధ్యాహ్నకాలసూర్యుడుచ్చుడై యుండగా-నవునుసూర్యసిద్ధాంతప్రకారము-ద్వాదశాంగుళ ప్రమాణమైన శంకునేర్పాటుగణితము చేయగా, ఆయాదేశములకు విషువచ్ఛాయబుట్టును ఆయావిషువచ్ఛాయవలన ఆయాదేశములకు మేషాదిఘటికాప్రమాణములు వేరువేరై యున్నవి-ఈభరతఖండమునందు విషువచ్ఛాయా ప్రమాణము ౨-౪-౫ నఖ ...ల విషువచ్ఛాయా, అనేశాస్త్రరీత్యా విషువచ్ఛాయనుంచి గణితము చేసి ...డగా ఈ దేశములకు నిశ్చయమైన మేషాదిఘటికాప్రమాణములు॥

శ్లో॥ వస్వబ్ధినాగాశ్వరశైలపక్షాగుణేందురామాః గుణదైవతాని। కృశానుత్రాపసుఖాగ్నయస్స్యుర్మేషాదిషట్స్వ్యుత్క్రమతః పరేస్యుః॥ అనే ప్రమాణచే॥ టీక॥ మేషరాశికి ౪-౮ వృషభరాశికి ౪-3౫ మిథునరాశికి ౫-౧3 కటకరాశికి ౫-33 సింహరాశికి ౫-౨౨ కన్యారాశికి ౫-౮ తులారాశికి ౧-౮ వృశ్చికరాశికి ౫-3౨ ధనూరాశికి ౫-33 మకరరాశికి ౫-౧3 కుంభరాశికి ౪-3౫ మీనరాశికి ౪-౮ అని ఈరీతిగానే మేషాది లగ్నప్రమాణములను తెలియ తగ్గది॥ కొండలు॥

శ్లో॥ మీనమేషౌచతుర్దండికౌకుంభౌచతుర్ధఘటికం। పంచవాదో యుగ్మమృగౌపంచార్ధంచాపకర్కిణౌ॥ కార్పిసింహాచపంచార్ధంపంచపాదస్తులాంగనే। మేషాదీనాంతులగ్నానాంమానమేవంవిమర్శబుధాః॥ టీక॥ మీనమేషములు౪ఘడియలుగలవి, గోకుంభౌ-వృషభకుంభములు ౪-౩౦ఘడియలుగలవి, యుగ్మమృగౌ-మిధునమకరములు౫-౧౫గడియలుగలవి, చాపకర్కిణౌ-ధనుః,కటకములు౫-౩౦గడియలుగలవి, కార్పిసింహాచ-వృశ్చిక, సింహములు౫-౩౦గడియలు, తులాంగనే-తులాకన్యాలగ్నములు౫-౧౫గడియలుగలవియని, ఈప్రకారముగా మేషాదిలగ్నప్రమాణములనెఱుంగుదు. ఇదిదేశాంతరవిషయము॥

చరస్థిరద్విస్వభావరాసులు.

శ్లో॥ చరస్థిరద్విస్వభావో మేషాదిః క్రమశోభవేత్॥ టీక॥ మేషాదిః-మేషము మొదలైనలగ్నములు, క్రమశః-వరుసగాను, చరస్థిరద్విస్వభావః-చరమను, స్థిర-స్థిరమను, ద్విస్వభావః-రెండభావముల పేరుగలవి, భవేత్-అగును, అనగా, మేషము-చరము,వృషభము-స్థిరము, మిథునము-ద్విస్వభావము, ఈవిధముగా మేషము మొదలుమీనపర్యంతము, మూడుమూడు రాసులుగచేయగా-చరస్థిరద్విస్వభావరాసులసంజ్ఞ దెలియుచున్నది॥

లగ్నత్యాజ్యములు॥

శ్లో॥ అజవృషభధనుః కన్యకాదౌభుజంగః ఝషమకరకుళీరేవృశ్చికాంతేచరాహుః। మిధునఘటతులానాంసంహామధ్యేతుగృధ్రస్సకలమునిమతేస్యాత్సర్వకార్యేషువర్జ్యం॥ టీక॥ అజవృషభధనుఃకన్యకాదౌ - మేషవృషభధనుః-కన్యాలగ్నములకు, ఆదౌ-లగ్నముదయించినమొదలరగడియకు,భుజంగః - భుజంగమనెడివర్జ్యము, ఝషమకరకుళీరవృశ్చికాంతే-మీన-మకర, కర్కట, వృశ్చికరాసులకు, అంతే-కడపటవరగడియకలదు. రాహుః రాహుత్యాజ్యము, మిధునఘటతులానాం-మిధున, కుంభ, తులలగ్నములకు,సింహామధ్యే-సింహ-సింహామునకు, మధ్యే - ఈరాసులుదయించునసగభాగమునకు, గృధ్రః-గృధ్రమనెడిత్యాజ్యము, సర్వకార్యేషు-సకలపనులయందును, వర్జ్యం, త్యాజ్యము, సకలమునిమతం-అందరురిషీశ్వరులమతము, స్యాత్-అగును॥

ఉచ్చనీచరాసులును-పరమోచ్చపరమనీచభాగములును.

శ్లో॥ అజవృషభమృగాంగనాకుళీరాః ఝషవణిజౌచదివాకరాదితుంగాః దశశిఖిమనుయుక్తిథీంద్రియాంశైస్త్రి నవకంవింశతిభిశ్చతేస్తనీచాః॥ టీక॥



అజ। మేషము,వృషభ-వృషభము, మృగ। మకరము,అంగనా-కన్యా,కుళీరాః కర్కాటకము, ఝష॥మీనము, వణిక్। తుల-ఈఏడురాసులు, దివాకరసూర్యుడే, ఆది, మొదలుగాగలిగిన - చంద్రకుజ।బుధగురు।శుక్ర। శనులకు,తుంగాః॥ఉచ్చస్థానములు- దశ- మేషమునందు౧౦భాగములు। సూర్యునికిఉచ్చములు- అందుపదియవభాగము। పరమోచ్చభాగము-తక్కిన ౨౦ భాగములు మిత్రభాగములు॥వృషభమందు- చంద్రునికి-శిఖి- మూడుభాగములు-ఉచ్చభాగములు। అందు మూడవభాగము, పరమోచ్చభాగము। తక్కిన-౨౭ భాగములు। మూలత్రికోణభాగములు॥ మకరమునందు, కుజునికి। మనయునర్భాగములు-ఉచ్చభాగములు। అందు ౨౮దవభాగముపరమోచ్చభాగము,తక్కినరెండుభాగములు మిత్రభాగములు॥ బుధునికి।కన్యారాశిలో ౧౫ భాగములుఉచ్చభాగములు, అందుపదునైదవభాగము, పరమోచ్చభాగము- తర్వాత౫భాగములు మూలత్రికోణభాగములు।తర్వాత ౧౦ భాగములు-స్వక్షేత్రభాగములు। బృహస్పతికికటకరాశియందు। ఇంద్రియభాగములుఉచ్చభాగములు। అందు౫దవభాగము - పరమోచ్చభాగము-తక్కిన ౨౫భాగములు। మిత్రభాగములు।శుక్రునికి-మీనరాశియందు ౨౭భాగములుఉచ్చభాగములు। అందునిరువదిఏడవభాగము- పరమోచ్చభాగము తక్కిన ౩భాగములు। మిత్రభాగములు।శనైశ్చరునికి-తులారాశియందు ౨౦ భాగములు ఉచ్చభాగములు- అందునిరువదవభాగము పరమోచ్చభాగము తక్కిన ౧౦భాగములు। మిత్రభాగములని క్రమముగా తెలియునది, తర్వాత, ఆజెప్పినఏడురాసులయొక్క, అస్త। ఏడవస్థానము,నీచాః సూర్యాదిగ్రహములకు, నీచస్థానములు। అందుదశాదభాగములు। పరమనీచభాగములు ఎన్నను, సూర్యునికితులారాశియందు ౧౦ భాగములు నీచభాగములు। అందుపదపభాగము పరమనీచభాగము। తక్కిన ౨౦ భాగములుశత్రుభాగము। చంద్రునికివృశ్చికరాశియందు ౩ భాగములునీచభాగములు। అందు మూడవ భాగముపరమనీచభాగము। తక్కిన ౨౭భాగములుశత్రుభాగము। కుజునికి- కటకరాశియందు- ౨౮ భాగములునీచభాగములు। అందునిరువదియెనిమిదవభాగము పరమనీచభాగము। తక్కిన ౨భాగములుశత్రుభాగములు॥ బుధునికి।మీనరాశియందు ౧౫భాగములునీచభాగములు।అందుపదునైదవభాగము,పరమనీచభాగము।తక్కిన౧౫భాగములు। శత్రుభాగములు బృహస్పతికిమకరరాశియందు ౫ భాగములునీచభాగములు। అందు౫వభా

గము, పరమనీచము తక్కిన ౨౫శత్రుభాగములు॥ శుక్రునికి-కన్యారాశియందు ౨౭భాగములు నీచములు అందు ౨౭ వవభాగము- పరమనీచము, తక్కిన మూడుశత్రుభాగములు॥ శనైశ్చరునికి మేషరాశియందు ౨౦ భాగములు నీచభాగములు। అందునిరువదవభాగము- పరమనీచము-తక్కిన౧౦ భాగములుశత్రుభాగములని దెలయునది॥

మూలత్రికోణరాసులు.

శ్లో॥ సింహోగోమేషపాథోన ధనుస్తౌళిఘటేషుచ। రవ్యాదేర్నఖబుఋషు శ్చ రవిర్బాణోదిశ స్తథా। త్రిపంచవింశతి స్సంఖ్యాభాగోమూలత్రికోణగః॥

టీ॥ రవేః-సూర్యునికిసింహమందు-నఖ ౨౦ భాగములుమూలత్రికోణములు। తక్కిన౧౦స్వక్షేత్రభాగములు॥ చంద్రునికి। గో। వృషభమందుముందుజెప్పిన ౩భాగములు-ఉచ్చములు। తర్వాత ౨౭ భాగములుమూలత్రికోణములు॥ కుజస్య। కుజునికి- మేష। మేషమందు- రవిః ౧౨ భాగములుమూలత్రికోణములు। తర్వాత ౧౮ భాగములుస్వక్షేత్రములు॥ బుధస్య। బుధునికి- పార్థోన। కన్యారాశియందుముందుజెప్పిన౧౫ భాగములుఉచ్చములు। తర్వాత౫భాగములుమూలత్రికోణములు। తర్వాత౧౦భాగములుస్వక్షేత్రములు॥ గురోః బృహస్పతికి- ధనూరాశియందు-దిశః ౧౦ భాగములుమూలత్రికోణములు। తర్వాత ౨౦భాగములుస్వక్షేత్రములు॥ శుక్రస్య। శుక్రునకు-తౌళి। తులయందు-త్రిపంచ ౧౫ భాగములుమూలత్రికోణములు-తక్కిన౧౫భాగములుస్వక్షేత్రములు॥ శనేః। శనైశ్చరునికి-ఘట-కుంభ రాశియందు- వింశతిః ౨౦భాగములుమూలత్రికోణములు- తక్కిన ౧౦ భాగములు స్వక్షేత్రభాగములనిక్రమముగా-విదుః। తెలియుదురు॥

మిత్రశత్రుసమగ్రహములు.

శ్లో॥ శత్రూమందసితౌసమశ్శశిసుతోమిత్రాణి శేషారవే స్తీక్ష్ణాంశుహిమరశ్మిజశ్చసుహృదౌ శేషాస్సమాశ్శీతగోః। జీవేందూష్ణకరాః కుజస్యసుహృదోజ్ఞోరిస్సితార్కీసమౌ మిత్రేసూర్యసితే బుధస్యహిమగు శ్శత్రుస్సమాశ్చాపరే॥ టీక॥ రవేః-సూర్యునికి-మందసితౌ- శనిశుక్రులు। శత్రూ- శత్రువులు। శశిసుతః- బుధుడు। సమః సముడు। శేషాః- మిగిలినచంద్రకుజగురువులు మిత్రాణి। మిత్రులు-శీతగోః। చంద్రునికి- తీక్ష్ణాంశుః సూర్యుడు - హిమరశ్మిజః। బుధుడు-సుహృదౌ। స్నేహితులు- శేషాః। మిగిలినకుజగురుశుక్రశనులు-సమాః। సములు-కుజస్య। కుజునికి-జీవేందూష్ణకరాః। జీవ। బృహస్పతియు ఇందు। చంద్రుడును-ఉష్ణకరాః। సూర్యుడును-సుహృదః। స్నేహితులు-జ్ఞః। బుధుడు-అరిః। శత్రువు-సితార్కీ। శుక్రశనులు-సమౌ। సములు-బుధస్య।



బుధునికి-సూర్య। శుక్రులు-మిత్రే। మిత్రులు - హిమగుః। చంద్రుడు - శత్రుః। శత్రువు-అపరే। మిగిలిన-కుజగురుశనులు-సమాః। సములు॥

శ్లో॥ సూరేస్సౌమ్యసితావరీరవిసుతోమధ్యఃపరేత్వన్యథా। సౌమ్యార్కీసుహృదౌసమౌకుజగురూ శుక్రస్య శేషావరీ। శుక్రజ్ఞౌసుహృదౌ సమస్సురగురుస్సౌరస్యచాన్యేగరయో। యే ప్రోక్తాస్సుహృద స్త్రికోణభవనాత్తేమీమ యాకీర్తితాః॥ టీక॥ సూరేః। బృహస్పతికి- సౌమ్యసితే। బుధశుక్రులు-అరీ। శత్రువులు-రవిసుతః। శనైశ్చరుడు - మధ్యః। సముడు-పరేతు। మిగిలిన - రవి। చంద్రకుజులు-అన్యథా। మిత్రులు-శుక్రస్య। శుక్రునికి - సౌమ్యార్కీ। బుధశనులు-సుహృదౌ। స్నేహితులు-కుజగురూ। కుజగురువులూ-సమౌ। సములు శేషాః। మిగిలిన - రవి। చంద్రులు-అరీ। శత్రువులు-సౌరస్య శనైశ్చరునికి-శుక్రజ్ఞౌ। శుక్రబుధులు-సుహృదౌ। స్నేహితులు-సురగురుః। బృహస్పతి-సమః। సముడు-అన్యే। మిగిలిన - రవిచంద్రకుజులు-అరయః। శత్రువులు-ఇతి। యిట్లని-త్రికోణభవనాత్। త్రికోణ। రాసులవల్ల నుంచి-అమీ। ఈ-సుహృదః। మిత్రులని-యేప్రోక్తాః। ఏగ్రహములు పెద్దలచే జెప్పబడ్డవి తే। ఆమిత్రాది। గ్రహములు-మయా। నాచేతను-కీర్తితాః। జెప్పబడ్డవి॥

క్రూరసౌమ్యపురుషస్త్రీనపుంసకజాతిభేదములుగలగ్రహములు.

కాలామృతే శ్లో॥ క్రూరాభానుతమశ్శనిధ్వజకుజాశ్శుక్రార్యసౌమ్యేందవస్సౌమ్యాస్తేపురుషాః కుజార్కిగురవః రాహ్వేందుశుక్రాస్త్రియః। తచ్ఛేషాస్తునపుంసకాగురుభృగూ విప్రౌకుజార్కౌనృపౌ। వైశ్యౌచంద్రబుధౌతదన్యకులజోమందస్తుపశ్చేశ్వరః॥ టీక॥ భానుతమశ్శనిధ్వజకుజాః। సూర్యరాహుశనికేత్వంగారకులు - క్రూరాః। పాపగ్రహములు - క్రూరస్వభావముగలగ్రహములనితా॥ శుక్రార్యసౌమ్యేందవః। శుక్రగురుచంద్రులు - సౌమ్యాః సౌమ్యగ్రహములు - యీరనుశుభగ్రహములనితాత్పర్యము॥ కొందఱిమతమునందుబుధునికి పాపగ్రహముతోచేరినప్పుడు శుభత్వమును - క్షీణచంద్రునికి-పాపత్వమును- పూర్ణచంద్రునికి - శుభత్వమునుజెప్పబడియున్నది-ఇందుకు బాలబోధినియనెడి గ్రంథమునందుదాహరణము॥

శ్లో॥ బుధః పాపయుతః పాపః క్షీణచంద్ర స్తథైవచ॥ టీ॥ కుజార్కగురవః। కుజరవిగురువులు-పురుషాః। పురుషగ్రహములు-రాహ్వేందుశుక్రాః। రాహుచంద్రశుక్రులు-స్త్రియః। స్త్రీస్వభావముగలవారు-తచ్ఛేషాస్తు। తక్కిన బుధ-శని-కేతువులు-నపుంసకాః। నపుంసకస్వభావముగలవారు-గురు-భృ

హా - గురు శుక్రులు - విప్రౌ । బ్రాహ్మణగ్రహములు - కుజార్కౌ - రవికుజులు. నృపౌ। క్షత్రియజాత్యధిపతులు చంద్రబుధౌ । చంద్రబుధులు - వైశ్యౌ। వైశ్య జాత్యధిపతులు - మందస్తు। శనైశ్చరుండైతే - తదన్యకులజః। తత్ । ఆ బ్రహ్మ క్షత్రియవైశ్యకులములకంటె . అన్యమైన కులమందుబుట్టిన - వర్ణేశ్వరః। శూద్రవర్ణాధిపతి అనగా శూద్రకులాధిపతియని తాత్పర్యము॥

## నవగ్రహములయొక్క ధాత్వాదివర్ణములు.

బృహజ్జాతకే॥ శ్లో॥ రక్తశ్యామోభాస్కరో గౌరఇందుర్నాత్యుచ్చాంగో రక్తగౌరశ్చవక్రః । దూర్వాశ్యామోజ్ఞో గురుర్గౌరగాత్రః శ్వేతశ్శుక్రోభాస్కరిః కృష్ణదేహః॥ టీక॥ భాస్కరః। సూర్యుడు రక్తశ్యామలవర్ణమైన పాటలపుష్పవర్ణముగలవాడు - ఇందుః । చంద్రుడు - గౌరః। శ్వేతవర్ణముగలవాడు - వక్రః। అంగారకుడు. నాత్యుచ్చాంగః। అతిదీర్ఘమైనవాడుగాక - రక్తగౌరః। పద్మపత్రమువంటి మెరుపుగలవాడు - జ్ఞః। బుధుడు - దూర్వాశ్యామః। గరికవంటిశ్యామలవర్ణముగలవాడు - గురుః। బృహస్పతి - గౌరగాత్రః । పసుపుచాయగలవాడు - శుక్రః। శుక్రుడు - శ్వేతః । తెలుపువర్ణముగలవాడు - భాస్కరిః। శనైశ్చరుడు - కృష్ణదేహః। నలుపువర్ణమైనదేహముగలవాడు॥

శ్లో॥ రాహుస్తుధూమ్రవర్ణశ్చ చిత్రవర్ణోధ్వజస్స్మృతః॥ టీక॥ రాహుస్తు। రాహువైతే - ధూమ్రవర్ణః । కృష్ణలోహితవర్ణముగలవాడు - ధ్వజః। కేతువు - చిత్రవర్ణః। మంచిచిత్రముగలవాడు॥

శ్లో॥ త్రిదశత్రికోణచతురశ్రసప్తగానవలోకయంతిచరణాభివృద్ధితః॥ రవిజామరేడ్యరుధిరాః పరేచయేక్రమశోభవంతికిలవీక్షణాధిపాః॥ టీక॥ రవిజ। శనైశ్చరుడు - త్రిదశ। తానున్న రాశికి - తృతీయదశమములను - అందున్నగ్రహములను - చరణాభివృద్ధితః । పాదదృష్టిచేతవృద్ధిబొంది - అవలోకయతి । చూచును - అనగా శనైశ్చరుడుమూడవయింటిని - పదియవయింటిని - పాదదృష్టిచేతవిశేషముగాజూచుననితా॥ అమరేడ్యః। బృహస్పతి - త్రికోణ। తానున్న రాశికిపంచమనవమరాసులను - అందున్నగ్రహములను అర్ధదృష్టిచేత విశేషముగా - అవలోకయతి । చూచును, అనగాగురువు - ౫దవయింటిని ౯దవయింటినిఅర్ధదృష్టిచేతజూచుననితా॥ రుధిరః। అంగారకుడు - చతురశ్ర। నాలవరాశిని - అష్టరాశిని - అందున్నగ్రహములను - త్రిపాదదృష్టిచేత విశేషముగా - అవలోకయతి । చూచును - అనగా అంగారకుడు - నాలవరాశిని - యెనిమిదవరాశిని - విశేషముగా త్రిపాదదృష్టిచేత జూచునని



యు, తక్కినగ్రహములు పూర్వోక్తగ్రహములును తాముండేరాశికియేడవ రాశిని అందున్నగ్రహములనుచూతురనితాత్పర్యము॥

## అంధకబధిరపంగు రాసులు.

శ్లో॥ మేషాదిచాంధకంషట్కం చత్వారోబధిరాస్తథా । ద్వౌచపంగూతువిజ్ఞేయౌ తద్భే పరికీర్తితాః॥ టీక॥ మేషాది - మేషము మొదలు, షట్క - ఆరురాసులు, అంధకం - గుడ్డిరాసులు - తథా - అటుతర్వాత - చత్వారః - నాలుగురాసులు, బధిరాః - చెవిటిరాసులు - తథా - అటుతర్వాత, ద్వౌచ రెండురాసులు, పంగూ - కుంటిరాసులని, విజ్ఞేయౌ - తెలియదగినవి - తద్భేదాః - ఈరాసులభేదములు, పరికీర్తితాః - చెప్పబడినవి ॥ తా॥ మేషము మొదలు కన్యారాశివరకు గుడ్డిరాసులు, పిమ్మట తులావృశ్చికధనుర్మకరరాసులు చెవిటిరాసులు పిమ్మట కుంభమీనములు కుంటిరాసులు ఈరాసుల భేదములు తెలియజేయుచున్నాము॥

శ్లో॥ అజోవృషోమృగేంద్రశ్చ అర్ధరాత్రేమహాంధకాః । యుగ్మాంగనాకుళీరాశ్చ మధ్యాహ్నే చాంధకాస్స్మృతాః। ఇత్యేవంకాలభేదేనశుభదాశ్చప్రకీర్తితాః॥ టీక అజః - మేషము, వృషః - వృషభము, మృగేంద్రశ్చ - సింహమును, మధ్యరాత్రే - అర్ధరాత్రియందు, మహాంధకాః - మిక్కిలిగుడ్డిరాసులు, యుగ్మాంగనాకుళీరాః - మిధునకన్యాకర్కాటకములు - మధ్యాహ్నేచ - మధ్యాహ్నకాలమందును, అంధకాః - గుడ్డిరాసులని, స్మృతాః - చెప్పబడినవి, ఇతి - ఇట్లని, ఏవంకాలభేదేన - కాలభేదముచేతను శుభఫలదములని, ప్రకీర్తితాః - చెప్పబడినవి॥

శ్లో॥ తులాచవృశ్చికశ్చైవబధిరౌచాపరాహ్ణకే। రాత్రౌచబధిరౌప్రోక్తౌమకరశ్చధనుర్గ్రహా ॥ ఉభయోస్సంధ్యయోః పంగూకుంభమీనౌప్రకీర్తితౌ॥ టీక॥ తులాచ - తులయును, వృశ్చికశ్చ - వృశ్చికము, అపరాహ్ణకే - పగటియందు, బధిరౌ - చెవిటిరాసులుగా, ప్రోక్తౌ - చెప్పబడినవి, మకరః - మకరము, ధనుర్గ్రహం - ధనుస్సును, రాత్రౌచ - రాత్రియందును, బధిరౌ - చెవిటిరాసులుగా, ప్రోక్తౌ - చెప్పబడినవి, కుంభమీనౌ - కుంభమీనరాసులు, ఉభయోస్సంధ్యయోః । ప్రాతస్సాయంసంధ్యలయందు, పంగూ - కుంటివియని, ప్రకీర్తితౌ - చెప్పబడినవి॥

## షడ్వర్గలక్షణము.

శ్లో॥ త్రింశద్భాగాత్మకంలగ్నం హోరారాతస్యార్ధముచ్యతే । రాశిత్రిభాగోద్రేక్కాణఃనవాంశోనవభాగకః॥ ద్వాదశాంశోద్వాదశాంశ స్త్రింశాంశ

త్రింశాంశః। షడ్వర్గలక్షణం ప్రోక్తం సర్వలగ్నేష్వయం క్రమః॥ టీక॥ లగ్నం-లగ్నము, త్రింశద్భాగాత్మకం- ముప్పదిభాగములుగలది, హోరా- హోరా-తస్య-ఆలగ్నమునకు, అర్ధః-సగముగా, ఉచ్యతే- చెప్పబడుచున్నది, ద్రేక్కాణః-ద్రేక్కాణమనునది, రాశిత్రిభాగః, రాశి। లగ్నముయొక్క, త్రిభాగః। ౩డవభాగమైనది, నవాంశః। నవాంశమనునది, నవభాగకః। తొమ్మిదవభాగమైనది- ద్వాదశాంశః। ద్వాదశాంశమనునది, ద్వాదశాంశః। ౧౨డవ భాగమైనది, త్రింశాంశః। త్రింశాంశమనునది, త్రింశదంశకః। ముప్పదవభాగమైనది, షడ్వర్గలక్షణం। షడ్వర్గలక్షణము, సర్వలగ్నేషు। సర్వలగ్నములయందు- ప్రోక్తం। చెప్పబడినది, సర్వలగ్నేషు। సర్వలగ్నములయందు, అయం। ఈ- క్రమః। క్రమము॥

హోరాద్రేక్కాణములు.

శ్లో॥ హోరార్కచంద్రయోరోజే యుగ్మభే చంద్రసూర్యయోః। లగ్నపంచనవక్షేత్రనాథా ద్రేక్కాణపాః క్రమాత్॥ టీక॥ ఓజే। ఓజరాశియందు, అర్కచంద్రయోః। సూర్యచంద్రులయొక్క, హోరా। హోర, యుగ్మభే। యుగ్మరాశియందు- చంద్రసూర్యయోః। చంద్రసూర్యులయొక్క, హోరా। హోర- అనగా లగ్నము రెండుభాగములుచేసి - రాశికి మొదటిభాగము-సూర్యహోర- రెండవభాగము-చంద్రహోర- సమరాశికి మొదటిభాగము చంద్రహోర- రెండవభాగము సూర్యహోరయని తా॥ లగ్నపంచనవక్షేత్రనాథాః। లగ్నపంచమనవమాధిపతులు - క్రమాత్। వరుసగాను - ద్రేక్కాణాధిపాః। ద్రేక్కాణాధిపతులు-స్యుః। అగుదురు।

శ్లో॥ చరే స్వపుత్రనవపాః స్థిరే ధర్మస్వపుత్రపాః। పుత్రధర్మస్వపా ద్వంద్వే ద్రేక్కాణస్య ప్రకీర్తితాః॥ టీక॥ చరే। చరరాశియందు, స్వపుత్రనవపాః। లగ్నపంచమనవమాధిపతులు, ద్రేక్కాణాధిపతులు, స్థిరే। స్థిరరాశియందు, ధర్మస్వపుత్రపాః। నవమలగ్నపంచమాధిపతులు, ద్రేక్కాణాధిపతులు - ద్వంద్వే। ద్విస్వభావరాశియందు, పుత్రధర్మస్వపాః। పంచమనవలగ్నాధిపతులు ద్రేక్కాణాధిపతులని ప్రకీర్తితాః। చెప్పబడినవి॥ తా॥ లగ్నము మూడుభాగములుచేసి చరస్థిరద్విస్వభావరాసులను దెలుసుకొని అందుచరరాశి మొదటిభాగమునకు - స్వరాశ్యధిపతి- ద్రేక్కాణాధిపతి- ౨డవ భాగమునకు-తనరాశికి-పంచమరాశ్యధిపతి। ద్రేక్కాణాధిపతి। స్థిరరాశికి మొదటిభాగమునకు। తనరాశికి తొమ్మిదవరాశ్యధిపతి। ద్రేక్కాణాధిపతి। రెండవభాగమునకు। ధనరాశ్యధిపతి। ద్రేక్కాణాధిపతి। ౩డవ భాగమునకు। రాశికి-నగ



అయినవరాశ్యధిపతి। ద్రేక్కాణాధిపతి। ద్విస్వభావరాశికి। మొదటిభాగమునకు। తనరాశికి అయిదవరాశ్యధిపతి। ద్రేక్కాణాధిపతి। రెండవభాగమునకు। తనరాశికి। ఆరవరాశ్యాధిపతి। ద్రేక్కాణాధిపతి। మూడవభాగమునకు। తనరాశ్యధిపతి। ద్రేక్కాణాధిపతియని। క్రమముగా పండ్రెండు రాసులకు ద్రేక్కాణాధిపతులను దెలుసుకొనేది, ఇదే సిద్ధాంతవచనము॥ యింకాకొందరిమతము జెప్పుచున్నాము॥

శ్లో॥ కేచిత్తు హోరాం ప్రథమాం భవస్య వాంఛంతి లాభాధిపతిర్ద్వితీయాం। ద్రేక్కాణసంజ్ఞామపి వర్ణయంతి స్వద్వాదశైకాదశరాశిపానాం॥

టీక॥ ఈయర్థము కాలామృతగ్రంథమునందు విశదము చేయబోవుచున్నాము ఇదిపూర్వపక్షవచనము॥

నవాంశక్రమము.

శ్లో॥ మేషసింహధనుష్వజాదయస్తౌళికుంభమిథునే తులాదయః। కన్యకామృగవృషే మృగాదయః మీనకర్కటాళిషు కర్కటాదయః॥ టీక॥ మేషసింహధనుషి। మేషసింహధనుస్సులయందు। అజాదయః। మేషము మొదలుకొనిన వాంశలు। తౌళికుంభమిథునే। తులాకుంభమిథునములయందు। తులాదయః। తుల మొదలుకొని నవాంశలు। కన్యకామృగవృషే। కన్యామకరవృషభములయందు। మృగాదయః। మకరము మొదలుకొని నవాంశలు। మీనకర్కటాళిషు। మీనకటకవృశ్చికములందు। కర్కటాదయః। కర్కాటము మొదలుకొనిన నవాంశలు। అనగా లగ్నము తొమ్మిదిభాగములుచేసి। ముహూర్తకాల ఘడియలకు యేనవాంశకాలమగునో ఆనవాంశను మేషసింహధనువులైన త్రికోణరాసులకు। మేషము మొదలుకొని ఆసంఖ్యనవాంశయని దెలుసుకొనునది। అందు తులాకుంభమిథునములైన త్రికోణరాసులకు। తులారాశినవాంశ మొదలుకొని చూచుకొనవలసినది. కన్యామకరవృషభములైన త్రికోణరాసులకు। మకరనవాంశ మొదలుకొని చూచుకోవలెను। మీనకటకవృశ్చికములైన త్రికోణరాసులకు కర్కాటకము మొదలుకొని చూచుకోవలసినదని తాత్పర్యము॥

ద్వాదశాంశక్రమము.

శ్లో॥ లగ్నాద్యాదిషు ద్వాదశాంశభవనాస్తే ద్వాదశాంశాధిపాః॥ టీక॥ లగ్నాదిషు। లగ్నాదద్వాదశరాసులయందు। ద్వాదశాంశాధిపాః। ఆద్వాదశాంశాధిపతులైనగ్రహములు। ద్వాదశాంశభవనాః। ద్వాదశాంశరాసులుగలవారు। భవంతి। అగుచున్నారు। అనగా లగ్నము ౧౨డుభాగములుచేసి నిశ్చయముగను ముహూర్తకాలమునకు। నిభాగములలో యేభాగమందు

గ్రహముండునో । అదిలగ్నాది ఆసంఖ్యద్వాదశాంశయనియు । ఆగ్రహము ద్వాదశాంశాధిపతియనియు తెలిసికొనేది మేషరాశి మొదలుకొని మీనరాశి పర్యంతముకు । వృషభరాశి మొదలు మేషరాశివరకును । మిథునరాశి మొదలుకొని వృషభరాశివరకును । ఈక్రమముగా దక్కిన రాసులకును । చూచుకొనునదియని తాత్పర్యము॥

త్రింశాంశలక్షణము.

శ్లో॥ కుజరవిజగురుజ్ఞశుక్రముగాఃపవనసమీరణకర్పిజూకలేయాః। అయుజి యుజితేవిపర్యయస్థాశ్శశిభవనాళిఝషాంత్యఃఋక్షసంధిః॥ టీ॥ కుజరవిజగురుజ్ఞశుక్రభాగాః । కుజశనిగురుశుక్రుల యొక్క భాగములు। పవనసమీరణకౌర్పిజూకలేయాః౫,౫,౮,౭,౫, అయుజి। బేసి రాశియందు-క్రమస్థాః। క్రమముగానుండును। తే। ఆగ్రహభాగములు। యుజితు। సమరాశియందైతే విపర్యాసముగానుండున్నవి - శశిభవనాళిఝషాంత్యఋక్షసంధిః - కర్కటక వృశ్చిక మీనరాసుల యొక్క అంత్యకాలము రాశిసంధియనియు। నక్షత్రసంధియనియు చెప్పబడును - అనగా లగ్నము ౩ భాగములు చేసి ఆభాగములను కుజునకి ౫ భాగములు - శుక్రునికి ౫ భాగములు । ఈప్రకారముంచగా ముహూర్త ఘటిక యేయే భాగములోనుండునో ఆ గ్రహమును లగ్నము బేశి రాశియైనట్టయితే కుజుని భాగము మొదలుకొని క్రమముగా నాభాగముగలవారు త్రింశాంశాధిపతియని తెలిసికొనునది - ఆలగ్నము సమరాశియైనట్టయితే శుక్రుని భాగము మొదలుకొని వ్యుత్క్రమముగా నాభాగముగలవారు త్రింశాధిపతియని తెలుసుకోవలసినది అర్థము-కటకరాశ్యంతభాగము ధనూరాశిపూర్వభాగము మీనరాశ్యంత్య భాగమును మేషరాశిపూర్వభాగమును రాశిసంధులనియు నక్షత్రసంధులనియు తెలుసుకొనునది నక్షత్రసంధులకుదాహరణము శ్లో॥ ఆశ్లేషాంత్యం మఖాపూర్వం జ్యేష్ఠాంత్యం మూలపూర్వకం। రేవత్యశ్వినయోర్మధ్యే గండదోషాః ప్రకీర్తితాః॥ ఇందుకు తా॥ కాలామృత గ్రంథమునందు విశదముగా జెప్పియున్నది॥

పక్షచ్ఛిద్రములు. శ్లో॥ అష్టమీద్వాదశీషష్ఠీ చతుర్థీచచతుర్దశీ। పక్షచ్ఛిద్రాశ్చతిథయ శుభకార్యేషునిందితాః॥ టీ॥ అష్టమీ-అష్టమియు, ద్వాదశీ-ద్వాదశియు, షష్ఠీ- షష్ఠియు, చతుర్థీ-చతుర్థియు, పక్షచ్ఛిద్రాః-పక్షచ్ఛిద్రములు, తాః-అతిథులు, శుభకార్యేషు - శుభకార్యములయందు, నిందితాః-నిందితములు, అనగా ఈతిథులు పక్షచ్ఛిద్రములని పేళ్ళుగలవియు, శుభకార్యములయందుకూడగానిషిద్ధములనుట॥



పంచపర్వములు.

శ్లో॥ కృష్ణాష్టమీచతుర్దశ్యప్యమావాస్యాచపూర్ణిమా। సంక్రాంతిఃపర్వతిథయోర్మునిభిఃపరికీర్తితాః॥ టీ॥ కృష్ణాష్టమీ-కృష్ణపక్షాష్టమియు, చతుర్దశ్యపి-కృష్ణపక్షచతుర్దశియు, అమావాస్యాచ-అమవసయును, పూర్ణిమా-పున్నమయు, సంక్రాంతిః - సంక్రమణప్రవేశతిథియును, పర్వతిథయః - పంచపర్వతిథులని, మునిభిః - ఋషీశ్వరులచేతను, పరికీర్తితాః-చెప్పబడినవి.

ఘటికాప్రమాణజ్ఞానము.

శ్లో॥ యావత్యశ్చరణప్రభాఃప్రతిదినం మేషాదిషట్కేక్రమా। ద్యోజ్యాశ్చైవతులాదిషట్కజలధిత్రిద్వ్యక్షిరామాబ్ధయః। అర్ధీకృత్యదినప్రమాణఘటికాస్సప్తాహతానాడికా । స్తావత్యఃపరపూర్వయోస్థితగతాయత్పూర్వసంఖ్యాభిధాః॥ టీ॥ ప్రతిదినం-ప్రత్యహమును, చరణప్రభాః-పాదచ్ఛాయలు, యావత్యః-యెన్నియడుగులో, ఆయడుగులయందు, మేషాదిషట్క-మేషమాసము మొదలుగాగల ఆరుమాసములయందు, క్రమాత్ - వరుసగాను, జలధిత్రిద్వ్యక్షిరామాబ్ధయః-౪-౩-౨-౨-౩-౪, ఈసంఖ్యలు, యోజ్యాః-కూర్చదగినవి, తులాదిషట్కేచ- తులామాసము మొదలుగాగల-౬-మాసములయందును, క్రమాత్ - వరుసగాను- యోజ్యాః - పైనచెప్పినప్రకారముకూర్చదగినవి, తాః-ఆవేరుగాకూర్చుబడిన సంఖ్యలు నుంచుకొని, దినప్రమాణఘటికాః - అహఃప్రమాణఘటికలను, అర్ధీకృత్య - సగముజేసి, సప్తాహతాః-యేడుచేతగుణించి, యత్పూర్వసంఖ్యాభిధాః - యేపూర్వధ్రువములచేత కూర్చబడినపాదచ్ఛాయ సంఖ్యలుగలవో వాట్లచేతను పంచగావచ్చిన, నాడికాః-గడియలు, యావత్యః-యెన్ని సంఖ్యలవుచున్నవో, యావత్యః-అన్ని గడియలు, పరపూర్వయోః-దినముయొక్క పూర్వాపరాహ్ణములయందు, స్థితగతాః-స్థితః - వుండినవనియు-గతాః-గతించినవనియు, ఉక్తాః-చెప్పబడినవి. తా॥ సూర్యుని వెనుకనుంచుకొని పాదచ్ఛాయలుచేసి, అవి యెన్నియడుగులగుచున్నవో, ఆయడుగులలో మేషమాసమునకు నాలుగు, వృషభమాసమునకుమూడు, మిథునమాసమునకు రెండు, కటకమాసమునకు రెండు, సింహమాసమునకు మూడు, కన్యామాసమునకునాలుగు, తులామాసమునకు నాలుగు, వృశ్చికమాసమునకు మూడు, ధనుర్మాసమునకు రెండు, మకరమాసమునకు రెండు, కుంభమాసమునకు

మూడు, మీనమాసమునకునాల్గు, ఈక్రమముగా నాయామాసధ్రువములను జేర్చి యొకస్థలమునందుంచుకొని, తర్వాత సద్యః- కాలఅహః- ప్రమాణ మును రెండుపాళ్ళుచేసి, అందులోనొకపాలును యేడింటిచేతగుణించిముం దుంచిన ధ్రువసమూహముచేత పంచగావచ్చిన లబ్ధముగడియలగును. ఈ గడియలు ప్రొద్దుదిరిగినపిమ్మట చెల్లునిలిచినగడియలనిన్ని తెలుసుకోవల సినదని ఘటికాప్రమాణమునకు గణితములేక నత్యంతసులభమ్ముగ తెలియు టకు వరరుచియనువారు కొన్నివాక్యములను జెప్పియున్నారు. ఎట్లన్నను మేషేగిరిపు- వృషభేటసట - మిథునేకరిలి-కటకేకరుబ-తులాలవశ-వృశ్చిక మాతాస- ధనుషిసిజల- మకరందదాసి-కుంభేసితశ- మీనేశుభగ-ఈ,౧౨, వాక్యములునుతాత్పర్యము; మేషమాసమందు మొదట పది తేదులవరకు తానుంచిన పాతచ్ఛాయ అడుగులో అరఅడుగుతీసివేసి మిగిలిన అడుగుల లో మేషమాస వాక్యమందున్న మొదటిఅక్షరమునకుగల ప్రమాణముతీసి వేసి మిగిలిన ప్రమాణము నుంచుకొనేది. మేషమాసమునందు రెండవ ౧౦-తేదులకు రెండవ అక్షరప్రమాణముతీసివేసేది. మూడవ పది తేదుల లోను మూడవ యక్షరప్రమాణమును తీసి వేయవలయును. వృషభమా సమునందు మూడక్షరములును, ౧౦- తేదులకొకయక్షరము చొప్పున నక్ష రమునకుగల ప్రమాణము తీసివేసి తక్కినయడుగులకుగల ఘటికాప్రమాణ ములు ముందరజెప్పబోయెడిప్రకారము నిశ్చయము చేసుకొనవలయును. ఈక్రమముగా పండ్రెండుమాసములకును- జూచుకొనే యక్షరప్రమాణ మనగా సాంకేతనిఘంటునందు చెప్పిన ప్రకారము ఆయక్షరమునకు యే సంఖ్యవచ్చునో ఆసంఖ్య పరకలను తీసివేసేది. ఎట్లన్నను గి యనే అక్షర మునకు, 3-సంఖ్య-అందు-3-పరకలు పాతికాపరక ఈక్రమముగా తెలి యునది. పాదచ్ఛాయ అడుగులకుగడియలుచూచేక్రమము.

శ్లో॥ నవత్యష్టపదాచేకానాడికాతత్ర చోచ్యతే। పంచార్ధచత్వారింశద్వే అష్టావింశ త్త్రియస్తథా॥ ఏకోనవింశచ్చత్వారి చతుర్దశ్యాంతుపంచకం। దశార్ధే నాడికాష్షట్చ అష్టకేసప్తనాడికాః॥ షట్పదేచాష్టకంవిద్యాచ తురర్ధేనవస్మృతం। త్రికార్ధే దశకంవింద్యాద్వ్యర్థయేకాదశస్తథా॥ ఏ కత్రిపాదోద్వాదశ్యాం పాదకేంత్రయోదశ। చతుర్ధశార్ధపాదేవ శూన్యే పంచదశస్మృతాః॥ టీ॥ తా॥ ౯౨-అడుగులకు నొకగడియ-నలుబదిన్నై దున్నర అడుగుకు రెండుగడియలు, ౨౮- అడుగులకు మూడుగడియలు,



౧౯-అడుగులకు నాలుగుగడియలు, ౧౪-అడుగులకు అయిదు గడియలు, పదిన్నర అడుగుకు ఆరుగడియలు, ౮-అడుగులకు-ఏడుగడియలు, ౬-అ డుగులకు, ఎనిమిదిగడియలు, నాలుగన్నర-అడుగుకు-తొమ్మిదిగడియలు, మూడున్నర అడుగుకు-పదిగడియలు, రెండున్నర అడుగుకు పదనొకొండు గడియలు, ఒకటిన్నర అడుగుకు పండ్రెండుగడియలు, ౧-అడుగుకు-పద మూడుగడియలు, అరఅడుగుకు పదునాలుగుగడియలు, శూన్యచ్ఛాయమై తేను పదునై దుగడియలని దెలిసికొనునది, ఇది వరరుచిమతము. ఈగ్రంథ కర్తమతము కొంచమెచ్చుతక్కువగా నున్నందునను, గణితబాహుళ్యము లేక బోవుటవలనను, ఇక్కడనుదాహరించడమైనది. రాత్రియందుఘటికా ప్రమాణకాలమును, దెలుసుటకై నక్షత్రస్వరూపములనుజెప్పుచున్నాము.

వరరుచివాక్యములు.

తురగముఖాశ్వినీత్రీణి-భరణీయోనిత్రీణి-కృత్తికాది క్షురాషట్కం - శక టంపంచరోహిణీ - మృగశిరాశీర్షాత్రయం - ఆర్ద్రాప్రవాళమేకం - పున ర్వసూకులాలచక్రంపంచ - సరటాపుష్యమీత్రీణి - ఆశ్రేషాసర్పాబుతు- మఖాందోళికాపంచ-పుబ్బ ఉత్తరనేత్రద్వయోః - హస్తాపాణినాంపంచ- చిత్తామాత్తికంమేకం - స్వాతీమాణిక్యమేకం - విశాఖాకులాలచక్రంపంచ- అనూరాధాజ్యేష్ఠాంగుళ ఛత్రకారత్రకారత్రయం - మూలకుప్యత్కేసరీ పంచ-పూర్వాషాఢా ఉత్తరాషాఢా ద్వాద్వాచౌకం - శ్రవణే మత్స్యా కారత్రయం - ధనిష్ఠాశీర్షత్రయం - శతభిషక్ఛతతారయోః - పూర్వా భాద్ర ఉత్తరాభాద్రద్వాద్వాఖట్వం - రేవతీమత్స్యాకారత్రయం - ఈ ౨౭-న్ను, నక్షత్రస్వరూపములు యెట్లన్నను, అశ్వినీనక్షత్రము, అశ్వము ఖమువలె 3-పాటినక్షత్రములు గలదై యుండును. భరణీనక్షత్రము యో నివలె, 3 నక్షత్రములుగలిగియుండును. కృత్తిక నక్షత్రము మంగలకత్తివ లె ౬ నక్షత్రములు గలిగియుండును. రోహిణీనక్షత్రము బండివలెమూడు నక్షత్రములుగలదై యుండును. మృగశిరానక్షత్రము శిరస్సువలె 3-నక్ష త్రములు గలదై యుండును. ఆర్ద్రానక్షత్రము పగడపు వర్ణముగలిగిన నొకనక్షత్రము గొప్పదై యుండును. పునర్వసునక్షత్రము కుమ్మరసానవలె ౫-నక్షత్రములుగలదై యుండును. పుష్యమీనక్షత్రముతొండరూపమువలె 3-నక్షత్రములు గలదై యుండును. ఆశ్రేషానక్షత్రము సర్పాకారమువలె ౬-నక్షత్రములు గలదై యుండును. మఖానక్షత్రము పాలకివలె ౫-నక్ష

త్రములుగలదై యుండును. పుబ్బనక్షత్రము నేత్రమువలె ౨-నక్షత్రములుగలదై యుండును. ఉత్తరనక్షత్రమున్ను నేత్రమువలె ౨-నక్షత్రములుగలదై యుండును. హస్తనక్షత్రము చేతి వ్రేళ్ళవలె ౫-నక్షత్రములుగలదై యుండును. చిత్తానక్షత్రముముత్యమువలె ౧-నక్షత్రముగలదై యుండును. స్వాతీనక్షత్రము మాణిక్యమువలె ౧-నక్షత్రముగలదై యుండును. విశాఖనక్షత్రము కుమ్మరిసానవలె ౫-నక్షత్రముగలదై యుండును, అనూరాధ జ్యేష్ఠలు అంగుళమువలె ఛత్త్రాకారమై ౩- నక్షత్రములుగలదై యుండును. మూలానక్షత్రము సింహముగొంతువలె ౫- నక్షత్రములుగలదై యుండును. పూర్వాషాఢ ఉత్తరాషాఢలు రెండును, రెండు రెండు నక్షత్రములు హొక చౌకమువలెనుండును. శ్రవణనక్షత్రము మత్స్యాకారమువలె ౩- నక్షత్రములుగలదై యుండును. ధనిష్ఠానక్షత్రము శిరస్సువలె ౩- నక్షత్రముగలదై యుండును. శతభిషనక్షత్రము ౧౦౦-నక్షత్రములు నొకపుష్పమువలె నుండును. పూర్వాభాద్ర-ఉత్తరాభాద్రలు రెండున్ను, రెండు రెండు నక్షత్రములుగలిగి, మందపుకోళ్ళవలె నుండును. రేవతీనక్షత్రము, మత్స్యాకారమువలె ౩- నక్షత్రములుగలదై యుండును.

ఈక్రమమున నక్షత్రముల స్వరూపములను కనిపెట్టి
ఉచ్చనక్షత్రములను దెలుసుకొనునది.

శ్లో॥ జ్యేష్ఠాదీనామతిక్రమ్య పౌష్ణాదీనాంత్వనాగమే । ఆర్ద్రాదీనాంసమం కుర్యా న్నవషడ్ద్వాదశక్రమాత్॥ టీ॥ నవ-తొమ్మిదియైన, జ్యేష్ఠాదీనాం-జ్యేష్ఠము మొదలుగాగల నక్షత్రములకు, ఉచ్చం- ఉచ్చమును, అతిక్రమ్య-దాటినపిమ్మట, ఉచ్చం-ఉచ్చము, షట్-ఆరైన, పౌష్ణాదీనాం రేవతిమొదలుగాగలనక్షత్రములకు, ఉచ్చం- ఉచ్చమునుగూర్చి, అనాగమే- రాహ్యేకాలమందు, ఉచ్చం-ఉచ్చము, ద్వాదశ-పండ్రెండు అయిన, ఆర్ద్రాదీనాం- ఆర్ద్రమొదలుగాగల నక్షత్రములకు, ఉచ్చం-ఉచ్చము, సమం-పొందియుండగా, ఉచ్చం-ఉచ్చము, అనగా జ్యేష్ఠము మొదలు తొమ్మిది నక్షత్రములకు ఉచ్చమునుదాటినపిమ్మట ఉచ్చము రేవతినక్షత్రము మొదలు ౯ - నక్షత్రములు. ఉచ్చసామీప్యమునుకూర్చివచ్చుచుండగా నుచ్చము ఆర్ద్రానక్షత్రము మొదలు ౧౨- నక్షత్రములుచ్చమందుండేటప్పుడు ఉచ్చము- ఉచ్చమనగా తాను ఆకాశమును జూచేటప్పుడు తనముక్కుకు సూటిగలప్రదేశము ఉచ్చమని క్రమముగా తెలుసుకోవలెనని తాత్పర్యము.



ఉచ్చనక్షత్రములను కనిపెట్టి మేషాదిరాసుల ప్రమాణములలో
చెల్లినగడియలను దెలుసుకొనేవివరము.

వరరుచి వాక్యములు.

శ్రవణా మేషేరతా - శ్రవిష్ఠావృషభేనభ - శతభిషగ్వృషభేరామః- ప్రోష్ఠపన్మిధునేవరః - అహిర్బుధ్నిమిధునేభానుః - రేవతీకర్కియజ్ఞః-అశ్వినీకర్కిరూప - భరణీకర్కి-శాబః - కృత్తికాసింహేకాయ - రోహిణీసింహేగురుః - మృగశిరా కన్యానేయ-ఆర్ద్రా కన్యాయుతాః పునర్వసు తులానీలా-పుష్యస్తులారామః - ఆశ్లేషాతులాభోగి-మఖావృశ్చికేకల - ఫల్గునీ వృశ్చికలతా-ఉత్తరాధనుర్నామ - హస్తాధనుర్బలా - చిత్తాధనుశ్శరైః- స్వాతీమకరేకామ-విశాఖామకరేవన్షం - అనూరాధాకుంభేనాభిః- జ్యేష్ఠా కుంభేకథా-మూలకుంభేగచ్ఛ - పూర్వాషాఢామీనేకవిః - ఉత్తరాషాఢా మీనేగాధా.

ఇందుకునుదాహరణము. టీ॥ శ్రవణా మేషేరతా - శ్రవణనక్షత్రము ఉచ్చయమందుంటే మేషలగ్నమునందు రెండున్నరగడియ చెల్లును. శ్రవిష్ఠావృషభేనభ-ధనిష్ఠానక్షత్రము వుచ్చయందుంటేను వృషభలగ్నమునందుపాతికాపరకగడియ చెల్లును. శతభిషగ్వృషభేరామః - శతభిషనక్షత్రము వుచ్చయందుంటెను వృషభలగ్నమునందు రెండున్నరాపరకగడియ చెల్లును. ప్రోష్ఠపన్మిధునేవరః - పూర్వాభాద్రనక్షత్రము వుచ్చయందుంటే మిధునలగ్నమునందు ఒకటింకాలుగడియ చెల్లును. అహిర్బుధ్నిమిధునేభానుః-వుత్తరాభాద్రనక్షత్రము-వుచ్చయందుంటే మిధునలగ్నమునందునాలుగుగడియలు చెల్లును. రేవతీకర్కియజ్ఞ - రేవతీనక్షత్రము- వుచ్చయందుంటె కర్కాటకలగ్నమునందు ఒకటిన్నరాపరకగడియ చెల్లును. అశ్వినికర్కిరూప - అశ్వినినక్షత్రము వుచ్చయందుంటే కర్కాటకలగ్నమునందు రెండుపరకగడియ చెల్లును. భరణీకర్కిశాబః భరణీనక్షత్రమువుచ్చయందుంటే కర్కాటకలగ్నమునందు ఐదుంపాతికాపరకగడియ చెల్లును. కృత్తికాసింహేకాయ-కృత్తికానక్షత్రము వుచ్చయందుంటే సింహాలగ్నమునందు ఒకటింపరకగడియ చెల్లును. రోహిణీ సింహేగురుః - రోహిణీనక్షత్రము వుచ్చయందుంటే సింహాలగ్నమునందుమూడుంకాలుగడియలు చెల్లును. మృగశిరాః కన్యానేయ - మృగశిరానక్షత్రము వుచ్చయందుంటే కన్యాలగ్నమునందు పరకగడియ చెల్లును. ఆర్ద్రాఃకన్యాయుతా -ఆర్ద్రా

నక్షత్రము వుచ్చయందుంటే కన్యాలగ్నమునందు ఒకటింముక్కాలుగడియచెల్లును. వునర్వసు తులానీలా - పునర్వసునక్షత్రము వుచ్చయందుంటే తులాలగ్నమునందు పాతికాపరకగడియచెల్లును. పుష్యస్తులారామః- పుష్యమీనక్షత్రము వుచ్చయందుంటే తులాలగ్నమునందు రెండున్నరాపరకగడియచెల్లును. అశ్రేషాతులాభోగీ - ఆశ్రేషానక్షత్రమువుచ్చయందుంటే తులాలగ్నమునందు నాలుగుంపాతికావరకగడియ చెల్లును, మఖావృశ్చికేకల - మఖానక్షత్రము వుచ్చయందుంటే వృశ్చికలగ్నమునందు ఒకటింపాతికాపరగడియ చెల్లును. ఫల్గునివృశ్చికేలతా - పుబ్బానక్షత్రమువుచ్చయందుటే వృశ్చికలగ్నమునందు మూడుముక్కాలుగడియచెల్లును. వుత్తరాధనుర్నామ - వుత్తరానక్షత్రము వుచ్చయందుంటేధనుర్లగ్నమునందు అస్తాపరకగడియచెల్లును. హస్తాధనుర్బలా- హస్తానక్షత్రము వుచ్చయందుంటే ధనుర్లగ్నమునందు మూడుంపాతికాపరకగడియచెల్లును. చిత్తాధనుశ్శరైః - చిత్తానక్షత్రము వుచ్చయందుంటే ధనుర్లగ్నమునందు ఐదుంకాలుగడియచెల్లును. స్వాతీమకరేకామ - స్వాతీనక్షత్రమువుచ్చయందుంటే మకరలగ్నమునందు ఒకటిన్నరాపరకగడియ చెల్లును. విశాఖామకరేవనం - విశాఖానక్షత్రము వుచ్చయందుంటే మకరలగ్నమునందునాలుగుగడియలుచెల్లును. అనూరాధాకుంభేనాభి - అనూరాధా నక్షత్రము వుచ్చయందుంటే కుంభలగ్నమందరాపరకగడియచెల్లును. జ్యేష్టాకుంభేకధా - జ్యేష్టానక్షత్రము వుచ్చయందుంటే కుంభలగ్నమునందు ఒకటింముప్పాతికాపరకగడియచెల్లును. మూలాకుంభేగచ్ఛ - మూలానక్షత్రమువుచ్చయందుంటే కుంభలగ్నమందు మూడుంముప్పాతికాపరకగడియచెల్లును. పూర్వాషాఢామీనేరవిః - పూర్వాషాఢానక్షత్రము వుచ్చయందుంటే మీనలగ్నమునందు వొకటిన్నరగడియచెల్లును. ఉత్తరాషాఢామీనేగాధా - వుత్తరాషాఢానక్షత్రము వుచ్చయందుంటే మీనలగ్నమునందు మూడుంముప్పాతికాపరకగడియ చెల్లిపోవును. ఈక్రమముగా దెలుసుకొనునది ఈవాక్యములయందు అంత్యాక్షరములైన రెంటిలోను మొదటియక్షరమునకు గడియలును, రెండవయక్షరమునకు పరకలు అని దెలుసుకొనేది.

సంజ్ఞాప్రకరణము సంపూర్ణము.



## జాతకర్మాదిముహూర్తప్రకరణము.

### అందు జాతకర్మప్రకరణము.

శ్లో॥ ముఖావలోకేనసుతస్యజీవతః పితావిముచ్యేతయతస్తదర్ణతః।
తతఃక్షణాదీన్విగణయ్యతత్క్షణం విధీయతేజన్మవిధిస్సుతోదయే॥

టీక॥ జీవతః-జీవించుచున్న, సుతస్య - కొమారునియొక్క, ముఖావలోకేన-మోముచూచుటచేతను, పితా-తండ్రి, తదర్ణతః - పితృరుణమునుంచి, యతః-ఏకారణమువలన, విముచ్యేత-విడువబడునో, తతః-అందువలన, క్షణాదీన్- క్షణాదికాలమును, విగణయ్య-యెంచి, తత్క్షణం - అపుడు,సుతోదయే-కొమారుడు బుట్టుటయందు, జన్మవిధిః జాతకర్మవిధియతే - విధింపబడుచున్నది. అనగా తండ్రికిపుట్టినకొమారుని ముఖముజూచుటవలన తనపితృరుణవిముక్తుడెటువలె నగుచున్నాడో, అటువలనే యెపుడుక్షణాదికాలమునుయోచించునో, అప్పుడే తాను జాతకర్మము చేయదగినదని తాత్పర్యము.

శ్లో॥ పుత్రజన్మనియజ్ఞేచ తథాసంక్రమణేరవేః।
రాహుదర్శనేస్నానం ప్రశస్తన్నాన్యదానిశి॥

టీ॥ పుత్రజన్మని-పుత్రోత్పత్తియందును, యజ్ఞే- యజ్ఞమందును, తథా-ఆప్రకారము, రవేః-సూర్యునియొక్క, సంక్రమణేచ- సంక్రమణపుణ్యకాలమందును, రాహుదర్శనే-గ్రహణమునందును, స్నానం- రాత్రిస్నానము, ప్రశస్త-ప్రశస్తము, అన్యథా-తక్కిన, నిశి-రాత్రియందు, స్నానం-స్నానము, న-ప్రశస్తముగాదు. అనగా కొమారుడు. కొమారైబుట్టిన కాలములయందును, యజ్ఞాంతకాలములయందును, సంక్రమణప్రవేశపుణ్యకాలములయందును, సూర్యచంద్రగ్రహణములయందును, స్నానము ముఖ్యము. ఇవిరాత్రియందు ప్రాప్తమైతే నపుడే స్నానముజేయడము ముఖ్యమని తాత్పర్యము.

శ్లో॥ గ్రహణోద్వాహసంక్రాంతి యాత్రాసుప్రసవేషుచ।
దానంనైమిత్తికంజ్ఞేయం రాత్రావపినదూష్యతి॥

టీ॥ గ్రహణోద్వాహసంక్రాంతియాత్రాసు - గ్రహణ-గ్రహణకాలమందును, వుద్వాహ-వివాహములయందును, సంక్రాంతి-మేషాది సంక్రమణకాలములయందును, యాత్రాసు-యాత్రలయందును, ప్రసవేషు-పుత్రపుత్రికోత్పత్తికాలములయందును, దానం-దానము, నైమిత్తికం-నిమిత్తము

వల్లవచ్చినదని, జ్ఞేయం-తెలియదగినది, యాత్రావపి - రాత్రియందును, నైమిత్తికదానం-నిమిత్తమువలన, దూష్యతి - దూషింపదగినదికాదు. అనగా నైమిత్తికదానములకు రాత్రియందు దోషములేదని తాత్పర్యము.

శ్లో॥ యావన్నచ్ఛిద్యతేనాళం తావన్నాప్నోతిసూతకమ్ ।
ఛిన్నేనాళేతతఃపశ్చా త్సూతకంతు విధీయతే ॥

టీ॥ నాళం-బొడ్డుతీగె, యావన్నచ్ఛిద్యతే-యెంతకాలము కోయబడ్డదో, తావత్ -అంతపర్యంతము, సూతకం-జాతాశౌచమును, నాప్నోతి - చెందదు, తతః-అటుతర్వాత, నాళేచ్ఛిన్నేసతి -బొడ్డుతీగె కోయబడియుండగా, పశ్చాత్ -అటుతర్వాత, సూతకంతు-జాతాశౌచము, విధీయతే- విధింపబడుచున్నది. అనగా శిశువుపుట్టినపిమ్మట యెంతపర్యంతము బొడ్డుతీగెకోయరో, అంతపర్యంతము పురుడులేదని తాత్పర్యము.

శ్లో॥ దృష్ట్వాతతశ్చవిధివ త్సచేలస్నానమాచరేత్ ।
దత్వాగోభూహిరణ్యాది పశ్చాల్లగ్నం నిరీక్షయేత్ ॥

టీ॥ తతః-అటుతర్వాత, దృష్ట్వా-శిశువునుచూచి, విధివత్ -యథాశాస్త్రముగాను, సచేలస్నానం-వస్త్రముతోటిస్నానమును, ఆచరేత్ - చేయదగినది, గోభూహిరణ్యాది-గోదాన భూదాన స్వర్ణదానము మొదలైనదానములను, దత్వా-యిచ్చి, పశ్చాత్ -పిమ్మట లగ్నం-జనించినకాలలగ్నమును, నిరీక్షయేత్ - చూడదగినది- అనగా శిశువుపుట్టినపిమ్మట కట్టువస్త్రములతో స్నానముచేసి గోదానము మొదలైన దానములుచేసి పిమ్మటజాతకునియొక్క భావఫలములు జూడవలసినదని తాత్పర్యము.

శ్లో॥ తస్మిన్ జన్మముహూర్తేఽపి సూతకాంతేథవాశిశోః ।
జాతకర్మచ కర్తవ్యం పితృపూజన తత్పరైః॥

టీ॥ తస్మిన్ - ఆప్రసిద్ధమైన, జన్మముహూర్తేఽపి - జననకాలముహూర్తమందైనను, అథవా-అటుగాకపోయినట్టయితే, శిశోః-శిశువుయొక్క, సూతకాంతే-పురుడుతీరినకాలమందైనా, పితృపూజనతత్పరైః- మాతృపితృపూజాశక్తిగలవారిచేత, జాతకర్మచ-జాతకర్మము, కర్తవ్యం - చేయదగినది. అనగా శిశువుపుట్టినపుడైనా, పురుడు తీరినపిమ్మటనైనా, నామకరణకాలమందైనా, జాతకర్మము చేయవచ్చునని తాత్పర్యము.

## నామకరణము.

శ్లో॥ నామకర్మదశమేఽథవాహని ద్వాదశేశుచిషువా విధీయతే ।



స్వోచ్చమిత్రభవనేషుసద్గ్రహై స్తాదృశైర్యదివిలోకితాశ్శుభాః॥

టీ॥ దశమేహని-దశమదివసమునందైన, అథవా-అటుగాక, ద్వాదశేహని-పదిరెండవదివసమునందైనా, శుచిషువా- శుభదివసములయందైనా, శుభాః-శుభఫలప్రదములైన, సద్గ్రహాః - శుభగ్రహములు, స్వోచ్చమిత్రభవనేషు-తమతమ ఉచ్చమిత్రక్షేత్రములయందు, తాదృశైః- అటువంటిశుభగ్రహములచేతను, విలోకితాయది- చూడబడినట్టాయెనా, నామకర్మ- నామకరణము, విధీయతే-చేయదగినది. అనగా నామకరణము దశమదివసమందైనను, పదిరెండవదివసమందైనను జేయుటమంచిది. అటుగాకున్న శుభదినములయందు సూర్యాదిగ్రహములు తమతమ యుచ్చమిత్రస్వక్షేత్రకేంద్రకోణములతో గూడియున్న కాలములయందు నామకరణము జేయుట మంచిదని తాత్పర్యము. ఈశ్లోకార్థమందు నామకరణము దశమదివసమందైనా ద్వాదశదివసమందైనా జేయుటమంచిదని చెప్పియున్నదిగదా, ఈయర్థమితరగ్రంథములకు విరుద్ధమైయున్నందున నీవచనము పూర్వపక్షవచనమని నిర్ణయముచేసి సిద్ధాంతవచనములను వ్రాయుచున్నాము.

కాలామృతే॥ శ్లో॥ జాతానంతరమేవనామకరణం త్వేకాదశేహ్నిస్ఫుటం । పుత్రస్యైవసమాక్షరంతుయువతేః కార్యంతతోవ్యత్యయం । శుద్ధిర్జాతకవచ్చనామ్నిసకలైస్తద్వాదశేషోడశే। ద్వావింశే ప్యథవింశకేహ్నావిహితంజ్ఞాతివ్యవస్థాంవినా ॥ ఈశ్లోకమునకు తాత్పర్య మిక్కడసూచనగా తెలియ జేయుచున్నాము. టీ॥ పదనొకండవదివసమునందు బ్రాహ్మణులకును, పండ్రెండవదివసమునందు క్షత్రియులకును, పదనారవదివసమునందు వైశ్యులకును, ఇరువదిరెండవ దివసమునందు శూద్రులకును, ఈక్రమముగ నామకరణము జేయుటమంచిది. అటుగానియెడల ఇరువదవదివసమునందు బ్రహ్మక్షత్రియవైశ్య శూద్రులకు జాతివ్యవస్థనిమిత్తములేక నామకరణము జేయుట మంచిదనిభావము.

శ్లో॥ మిత్రాదిత్యముఖోత్తరాశతభిష క్స్వాతీధనిష్ఠాచ్యుత । ప్రాజేశాశ్విశశాంకపౌష్ణదినకృత్పుష్యేషురాశౌస్థిరే । ఛిద్రాన్పంచదశీం విహాయ నవమీం శుద్ధేష్టమేభార్గవ । జ్ఞాచార్యామృతపారవారదివసే నామాని కుర్యాచ్ఛిశోః॥ టీ॥మిత్రాదిత్యమఖోత్తరాశతభిష క్స్వాతీధనిష్ఠాచ్యుత ప్రాజేశాశ్విశశాంక పౌష్ణదినకృత్పుష్యేషు - మిత్ర - అనూరాధ, ఆదిత్య-పునర్వసు, మఖ- మఖ, ఉత్తర-ఉత్తరోత్తరాషాఢోత్తరాభాద్రలు, శ

తభిషక్-శతభిషము, స్వాతి-స్వాతి, ధనిష్ఠా - ధనిష్ఠ, అచ్యుతశ్రవణము. ప్రాజేశ-రోహిణి, అశ్వి-అశ్వినీ, శశాంక-మృగశీర్ష, పౌష్ణ-రేవతి,దినకృత్ -హస్త, పుష్య-పుష్యమి, ఈనక్షత్రములయందును, స్థిరే-స్థిరమైన, రాశౌ -రాశియందును, ఛిద్రాః - పక్షఛిద్రతిథులను, పంచదశీం-పౌర్ణమాస్యను, నవమీం - నవమిని, విహాయ- విడిచిపెట్టి, అష్టమే- ఎనిమిదవస్థానము, శుద్ధేసతి- గ్రహవర్జితమగుచుండగాను, భార్గవజ్ఞాచార్యామృతపారదివసే - శుక్రబుధగురుసోమకుజవారములయందును, పితా - తండ్రి, శిశోః- శిశువునకు, నామాని - మాసనామ నక్షత్రనామ వ్యవహార నామములను, కుర్యాత్ - చేయవలసినది.

శ్లో॥ దైవపూర్వంకరాఖ్యంహి శర్మవర్మానుభావతః ।
సుశ్రీయుతంనామపూర్వం రేఖాంతంసుమనోక్షరైః॥

టీ॥ దైవపూర్వం-దేవతావాచకశబ్దముపూర్వమందు గలిగినట్టిన్ని, పూర్వం-వ్యవహారనామంబునకాదియందు, సుశ్రీయుతం-శుభకరమైనశ్రీకారముతో గూడినట్లు, నామ- నామధేయము, సుమనోక్షరైః-సంస్కృతభాషావర్ణములచేత, రేఖాంతం-పఙ్క్తిబిరుదను, శర్మవర్మానుభావతః - బ్రాహ్మణక్షత్రియవైశ్య శూద్రజాతులకుచితంబులైన శర్మవర్మగుప్తదాసంబులనుంచి, కరాఖ్యంహి-హస్తముచేత వ్రాయదగినదియనుట.

శ్లో॥ కృష్ణోనంతోచ్యుతశ్చక్రీవైకుంఠోథ జనార్దనః। ఉపేంద్రోయజ్ఞపురుషో వాసుదేవస్తథాహరిః। గోవిందఃపుండరీకాక్షో మాసనామాన్యనుక్రమాత్ । కేచిన్నక్షత్రనామాని కుర్వంతివిదితాగమాః॥

టీ॥ కృష్ణః-కృష్ణుడు, అనంతః-అనంతుడు, అచ్యుతః-అచ్యుతుడు, చక్రీ-చక్రి, వైకుంఠః-వైకుంఠుడు, జనార్దనః-జనార్దనుడు, ఉపేంద్రః - ఉపేంద్రుడు, యజ్ఞపురుషః-యజ్ఞపురుషుడు,వాసుదేవః-వాసుదేవుడు,హరిః-హరి, గోవిందః-గోవిందుడు, పుండరీకాక్షః-పుండరీకాక్షుడు, ఈపండ్రెండును, అనుక్రమాత్ -వరుసగాను, మాసనామానిచైత్రాది- ద్వాదశమాసనామంబులని యెరుంగవలయు, కేచిత్-కొందరైన, విదితాగమాః-శాస్త్రవేత్తలు,నక్షత్రనామాని - నక్షత్రనామంబులను,కుర్వంతి-చేయుచున్నారు. అనగా తండ్రి కుమారునినామకరణము చేయునపుడు ముందుగా నిందుచెప్పియున్న కృష్ణుడు మొదలైన పండ్రెండు నామధేయములను తెలుసుకొని చైత్రాదిమాసంబులలో నేమాసంబగునో ఆమాసమును వ్రాయవలసినది.



ఈప్రకారముగానే నక్షత్రనామ వ్యవహారనామంబులను వ్రాయవలసినదనుట॥

స్త్రీణాంతు.

శ్లో॥ మార్గశీర్షేచవాగ్దేవీ పుష్యేపద్మావతీ[illegible]త్ । శ్రీదేవీచైవ సావిత్రీ భూమికల్యాణికాస్మృతా ॥ సత్యభామాపుణ్యవతీ రూపిణీచేందుమత్యపి । చంద్రావతీచలక్ష్మీచ స్త్రీనామకరణేవిదుః ॥

టీ॥ మార్గశీర్షే-మార్గశీర్షమాసమునందు, వాగ్దేవీ-వాగ్దేవి, పుష్యే-పుష్యమాసమునందు, పద్మావతీ-పద్మావతి, మాఘమాసమునందు, శ్రీదేవి-శ్రీదేవి, ఫాల్గునమాసమునందు, సావిత్రీ - సావిత్రి, చైత్రమాసమునందు, భూమి-భూదేవి, వైశాఖమాసమునందు, కల్యాణీ-కల్యాణి, సత్యభామ-జ్యేష్ఠమాసమునందు, సత్యభామ-పుణ్యవతీ, ఆషాఢమాసమునందు, పుణ్యవతీ-పుణ్యవతి - రూపవతి - శ్రావణమాసమునందు, రూపిణీ - రూపిణి, ఇందుమతీ-ఇందుమతి, భాద్రపదమాసమునందు, ఇందుమతి-చంద్రావతి, ఆశ్వయుజమాసమునందు, చంద్రావతి - కార్తికమాసమునందు, లక్ష్మీః-లక్ష్మి, వీటిని, స్త్రీనామకరణే - స్త్రీలయొక్క నామకరణమందు, మాసనామానితి - మాసనామంబులని, విదుః - పెద్దలు తెలుసుకొనుచున్నారు.

శ్లో॥ కుమారస్యాభివృద్ధ్యర్థం కుర్యాద్బ్రాహ్మణభోజనమ్॥

టీ॥ కుమారస్య - కుమారునకు, అభివృద్ధ్యర్థం-ఉత్తరోత్తరాభివృద్ధిగలుగుటకొరకును, బ్రాహ్మణులకు భోజనంబుపెట్టుటను, పితా - తండ్రి, కుర్యాత్ - చేయవలయును.

శ్లో॥ ద్వ్యక్షరంవాచతురక్షరంవా వివర్జితోపాంత్య లకారరేఫం ।
తన్మాసనామాధికయేకచిత్తస్ఫుటంవదేద్దక్షిణకర్ణరంధ్రే॥

టీ॥ తండ్రియగువాడు, యేకచిత్తః-నిశ్చలచిత్తుండై, వివర్జితోపాంత్య లకారరేఫం - వ్యవహారనామముయొక్క, అంతిమాక్షరమునకు పూర్వమునందు వివర్జింపబడిన లకారరేఫములు గలిగినట్టి, యుద్వ్యక్షరంవా-రెండువర్ణముగలదియైనను, చతురక్షరంవా - నాలుగువర్ణములుగలదియైనను, వ్యవహారనామమును, తన్మాసనామాధికం- ఆశిశువుయొక్క మాసనక్షత్రనామపూర్వకంబుగా, దక్షిణకర్ణరంధ్రే - శిశువుయొక్క కుడిచెవిరంధ్రమున స్ఫుటం-వ్యక్తమగునట్లు, వదేత్ -చెప్పవలయుననుట.

శ్లో॥ అష్టమస్థాగ్రహాస్సర్వే నేష్టాస్తేనామకర్మణి। ధనుపుత్రసుహృ

ద్భాగ్యత్రి నవమేన శుభశ్శశీ । పాపాస్త్రిషష్ఠలాభస్థాః నామకర్మణి పూజితాః । ద్వాదశేహని కర్తవ్యం శిశోర్నిష్క్రమణం గృహాత్ ॥

టీ॥ నామకర్మణి-నామకరణమందు, సర్వేగ్రహాః - సూర్యాదినవగ్రహములు, అష్టమస్థాః - అష్టమస్థానమందున్న వార్లవుచును, నేష్టాః - ఇష్టఫలంబుల నిచ్చువారుగారు, శుభః - శుభగ్రహయుక్తుడు, ధనపుత్రసుహృద్భాగ్యత్రి నవమే ద్వితీయ పంచమ చతుర్థతృతీయ నవమస్థానములయందు, స్థితః-వున్న, శశీః-చంద్రుడును, త్రిషష్ఠలాభస్థాః - తృతీయషష్ఠలాభస్థానములయందున్న, పాపాః - రవ్యంగారకశనిరాహుకేతువులును, నామకర్మణి-నామకరణమందు, పూజితాః - పూజింపబడినవారు, అనగా శుభఫలంబుల నిచ్చువారనుట. ద్వాదశేహని-పదిరెండవదివసమునందు, గృహాత్ - సూతికాగృహమువల్లనుండి, శిశోః- చిన్నవానియొక్క, నిష్క్రమణం-బయలువెడలించుట, కర్తవ్యం - చేయదగినది.

అథ కంచుకధారణం.

శ్లో॥ అశ్వినీత్వష్ట్రపౌష్ణేజ్య మిత్రోత్తరకరానిలే । సితసౌమ్యేజ్యవారేషు చంద్రతారాబలాన్వితే । శుభముహూర్తే పూర్వాహ్ణే జయేపూర్ణదినేతథా । కేంద్రత్రికోణగాస్సౌమ్యాః పాపాస్త్ర్యాయారిరాశిగాః । శిశూనాంధారయేత్తత్ర కంచుకంచిత్రవర్ణకమ్ ॥

టీ॥ అశ్వినీత్వష్ట్రపౌష్ణేజ్య మిత్రోత్తరకరానిలే - అశ్వని చిత్త రేవతి పుష్యమ్యనూరాధోత్తరోత్తరాషాఢోత్తరాభాద్రా హస్త స్వాతులయందు, సితసౌమ్యేజ్యవారేషు - శుక్రబుధగురు వారములయందు, చంద్రతారాబలాన్వితే - చంద్రతారాబలములతోగూడినట్టి, శుభేముహూర్తే - శుభముహూర్తమునందు, పూర్వాహ్ణే - పగటిమొదటిభాగమునందు, జయే-జయతిథులయందు, పూర్ణదినే-సంపూర్ణదినమునందు, సౌమ్యాః - శుభగ్రహములు, కేంద్రత్రికోణగాస్సంతః - కేంద్రత్రికోణస్థానములను బొందియుండగా, పాపాః - పాపగ్రహములు, త్ర్యాయారిరాశిగాస్సంతః-తృతీయైకాదశషష్ఠస్థానములనుబొందియుండగాను, శిశూనాం - బాలురకు, చిత్రవర్ణకం - నానవిచిత్రవర్ణములుగల, కంచుకం - చొక్కాయిని, ధారయేత్ - తొడిగింపవలయు.

డోలారోహణమ్.

శ్లో॥ తృతీయేపంచమేమాసి తన్మాసేవాశుభేదినే । ధాత్రమూలోత్తరాత్రీణితిర్యగ్భేషుద్విదైవభే । చంద్రతారాబలయుతే చాష్టమేశుద్ధిసంయుతే । డోలామారోపయేద్బాలం ద్విజపుణ్యాంగనాదిభిః॥



టీ॥ తృతీయే-మూడవమాసమునందైనను, పంచమేమాసి-ఐదవమాసమునందైనను, తన్మాసేవా - ఆశిశువుజనించినమాసమునందైనను, శుభేదినే-శుభదివసమునందు, ధాత్రమూలోత్తరత్రీణితిర్యగ్భేషు - రోహిణిమూలోత్తరోత్తరాషాఢోత్తరాభాద్ర తిర్యఙ్ముఖ నక్షత్రములయందును, తిర్యఙ్ముఖనక్షత్రంబులనగా, (రేవతి-పునర్వసు-హస్త - చిత్త - స్వాతీ - అశ్వని-మృగశీర్షానూరాధాజ్యేష్ఠలనుట) ద్విదైవభే - విశాఖానక్షత్రమునందును, చంద్రతారాబలయుతే - చంద్రతారాబల సంపన్నంబైన శుభముహూర్తంబునందైనను, అష్టమే-యెనిమిదవస్థానము, శుద్ధిసంయుతేసతి-గ్రహవర్జితంబగుచుండగాను, ద్విజపుణ్యాంగనాదిభిః - బ్రాహ్మణముత్తయిదువలు మొదలగువారిచేత, బాలం-శిశువును, డోలాం-ఉయ్యాలను, ఆరోపయేత్ - యెక్కింపవలయు. అనగా శిశువు నుయ్యాలమీద గూర్చుండబెట్టి యూచవలయుననుట.

అథ నవాన్న ప్రాశనమ్.

శ్లో॥ షష్ఠేష్టమేవాదశమేచమాసి సంవత్సరేవాదివసేప్రవృద్ధే ।
పక్షేసితేవ్యోమ్ని విశుద్ధభాజి బాలాన్నభుక్తిర్విహితా మునీంద్రైః॥

టీ॥ షష్ఠే-ఆరవమాసమందైనను, అష్టమేవా- ఎనిమిదవమాసమందైనను, సంవత్సరేవా-వర్షాంతమునందైనను, దివసే-పగటియందును, ప్రవృద్ధేపక్షే-శుక్లపక్షమునందును, సితే-శుక్రుడు, వ్యోమ్ని - ఆకాశమునందు, విశుద్ధభాజి - మిక్కిలి పరిశుద్ధుండై ప్రకాశించుచునుండగా, బాలాన్నభుక్తిః - బాలురకు నవాన్నప్రాశనము, మునీంద్రైః - ఋషీశ్వరులచేత, విహితా - చెప్పబడినది.

శ్లో॥ దేవతాపురతస్తస్య దాత్ర్యాత్సంగగతస్యచ । అలంకృతస్యభూషాభిరన్నపాత్రేచవాంఛితే । మధ్వాజ్యకనకోపేతే ప్రాశయేతాయసంశుభం॥

టీ॥ దేవతాపురతః-దేవునెదుట, దాత్ర్యాత్సంగగతస్యచ - అన్నప్రాశనముసేయువానితొడయందుగూర్చుండినట్టియు, భూషాభిః-ఆభరణములచేత, అలంకృతస్య-అలంకరింపబడిన, తస్య-ఆశిశువునకు, మధ్వాజ్యకనకోపేతే-తేనెనెయ్యిబంగారులతోగూడిన, వాంఛితే-ప్రియమైన, అన్నపాత్రే-సువర్ణరజితాదివికారంబైన భోజనపాత్రంబునందు, స్థితం - వుంచిన, శుభం-

శుభకరమైన, పాయసం-క్షీరాన్నమును, ప్రాశయేత్ - భక్షింపజేయువలయును. అనగా బాలురకు నవీనాన్నప్రాశనము సేయునెడల మేనమామ మొదలగువారు శిశువును దమతొడమీద గూర్చుండబెట్టుకొని సువర్ణాదివికారంబైన పాత్రంబునందు పాయసంబునుంచి దానియందు నెయ్యి తేనెయునుమిశ్రముచేసి అట్టిపాయసంబును సువర్ణాభరణాదులచేత దేవునెదుట నాశిశువునకు నూతనాన్నప్రాశనము సేయవలయునని తాత్ప.

శ్లో॥ ఆదిత్యసౌమ్య వసుతిష్యకరానిలాశ్వి మిత్రాఖ్యవిష్ణు వరుణోత్తరభానిచిత్రా। బాలాన్నభోజనవిధౌ దశమేచశుద్ధేఛిద్రాన్విహాయనవమీంతిథయశ్శుభాస్స్యుః॥ టీ॥ ఆదిత్యసౌమ్యవసుతిష్యకరానిలాశ్వి మిత్రాఖ్యవిష్ణువరుణోత్తరభాని - ఆదిత్య-పునర్వసు- సౌమ్య-మృగశీర్ష-వసు-ధనిష్ఠ-తిష్య-పుష్యమి-కర-హస్త - అనిల-స్వాతి-అశ్వి-అశ్విని - మిత్రాఖ్య-అనూరాధ-విష్ణు-శ్రవణము - వరుణ-శతభిషము - ఉత్తరాభాని-ఉత్తరోత్తరాషాఢోత్తరాభాద్రలును, చిత్రా- చిత్తానక్షత్రము, దశమేశ - అన్నప్రాశనలగ్నమునకు పదియవదియగుస్థానము, సుద్ధేసతి-గ్రహరహితంబగుచునుండగాను, ఛిద్రా-ఛిద్రతిథులను, నవమీంచ-నవమిని, విహాయ-విడిచి, తిథయః-మిగిలినతిథులును, బాలాన్నభోజనవిధౌ - బాల - బాలురయొక్క, అన్నభోజనవిధౌ - అన్నప్రాశనవిధియందు, శుభాః-శుభఫలంబులనిచ్చునవని, స్యుః-అగుచున్నవి.

శ్లో॥ వారాశ్శుభాశ్చ గురుచంద్రసితేందుజానాం। మేషాళిమీనరహితానిహితానిభాని। భుక్తౌశిశోశ్శుచికరాఃపరిహృత్యసౌమ్యం భౌమంశితం నవమనైధనసప్తమేషు॥ టీ॥ శిశోః-శిశువుయొక్క, భుక్తౌ-అన్నప్రాశనవిధియందు, గురుచంద్రసితేందుజానాం - గురుచంద్రశుక్రబుధులయొక్క, వారాశ్చ-వారములును, శుభాః-శుభకరములైనవి, మేషాళిమీనరహితాని- మేషవృశ్చికమీనరాసులచేత వర్జితములైన, భాని - రాసులును, హితాని-ఇష్టఫలములనిచ్చునవి, నవమనైధనసప్తమేషు - నవమాష్టమసప్తమస్థానములయందు, సౌమ్యం,బుధుని, భౌమం - అంగారకుని, సితం-శుక్రుని క్రమముగా, పరిహృత్య- విడిచిపెట్టి, ఇతరస్థానములయందున్నసూర్యాదినవగ్రహములును, శుభకరాః - శుభములను జేయువారనుట. ఇతరములైన కాలామృతాది గ్రంథములయందైన నన్నప్రాశనలగ్నంబునందు పాపగ్రహంబులుండిన విశేషదోషంబనియును, శుభగ్రహంబులుండిన



విశేషశుభఫలంబనియును ప్రతిపాదింపబడియున్నవిగాన నిచ్చట నట్టివిషయమును దెలియజేయనికతంబున కాలామృతశ్లోకంబిచ్చట వ్రాయబడెను.

శ్లో॥ కుష్ఠీలగ్నగతేరవౌతనుకశే చంద్రేసదాభిక్షుకః। పూర్ణేందౌ బహుసత్రదోవనిసుతేపిత్తార్దితోజ్ఞానవాన్। జ్ఞేజీవేబహుభోగవాన్భృగుసుతే దీర్ఘాయురర్కాత్మజే। వాతాంగీతమసిధ్వజేప్యనశనీ బాలాన్నభోక్తాభవేత్॥ ఈశ్లోకార్థము కాలామృత వ్యాఖ్యయందు విశేషముగావివరింపబడియున్నది గనుక నిచ్చట సూక్ష్మముగా దెలియజేయబడెను.

## నవవస్త్రధారణమ్.

శ్లో॥ హస్తోత్తరావాయుపునర్వసుతిష్యమిత్ర త్వష్టృద్విదైవ విధివారుణపౌష్ణభేషు। రిక్తాఃక్రియాళిహరిచాపఝషార్కభౌమ వారాన్విహాయనవవస్త్రముశంతిధార్యమ్॥ టీ॥ హస్తోత్తరావాయు పునర్వసుతిష్యమిత్రత్వష్టృద్విదైవవధివారుణపౌష్ణభేషు-హస్త-హస్తయందును, ఉత్తరా - ఉత్తరోత్తరాషాఢోత్తరాభాద్రలయందును, వాయు-స్వాతియందును, పునర్వసు-పునర్వసునక్షత్రమందు, తిష్య-పుష్యమియందును, మిత్ర-అనూరాధయందును; త్వష్టృ-చిత్తయందును, ద్విదైవ-విశాఖయందును, విధి-రోహిణియందును, వారుణ-శతభిషమునందును, పౌష్ణభేషు- రేవతియందును, రిక్తాః - రిక్తతిథులను, క్రియాళిహరిచాపఝషార్కభౌమవారాన్ -క్రియ-మేషమును, అళి-వృశ్చికమును, హరి-సింహమును, చాప-ధనుస్సును, ఝష-మీనమును, అర్క-ఆదివారమును, భౌమవారాన్-అంగారకవారమును, విహాయ - విడిచిపెట్టి, మిగిలినతిథిరాశివారములయందును, నవవస్త్రం - నూతనవస్త్రము, ధార్యం - ధరింపదగినదియని, ఉశంతి - పెద్దలుచెప్పుచున్నారనుట.

## కేశఖండనమ్.

శ్లో॥ అశ్వినీపుష్యపునర్వసూమృగశిర స్స్వాత్యంతవిష్ణుత్రయం। చంద్రజ్ఞామరపూజ్యశుక్రసహితాః పూర్ణాజయాఖ్యాశ్శుభాః। పూర్వాహ్ణే శుభలగ్నహోరదివసే యుగ్మేచమాసేశిశోః। కేశచ్ఛేదన మిష్టదంమునివరైర్యుక్తంరవిరాహాదిభిః॥ టీ॥ అశ్వి-అశ్వినియు, పుష్య-పునర్వసూ, పుష్యమి-పునర్వసునక్షత్రములును, మృగశిరస్స్వాత్యంతవిష్ణుత్రయం - మృగశీర్ష-స్వాతి- రేవతి-శ్రవణ - ధనిష్ఠ - శతభిషములును, చంద్రజ్ఞామరపూజ్యశుక్రసహితాః-చంద్రబుధగురు శుక్రవారములతోగూడిన, పూర్ణా-పూ

ర్ణతిథులును, జయాఖ్యాః-జయతిథులును, శుభాః-కేశఖండమునందు శుభకరములైనవి, ఇదియునుంగాక, పూర్వాహ్ణే-పగటిపూర్వభాగమునందును, శుభలగ్న హోరాదివసే-శుభ-శుభగ్రహాధిపత్యముగల, లగ్న - లగ్నమునందును, హోరాదివసే-హోరాదినమునందును, యుగ్మేమాసేచ-సమమాసమునందును, శిశోః-శిశువునకు, కేశచ్ఛేదనం-కేశఖండనము, యిష్టదం-శుభప్రదంబని, వరాహాదిభిః-వరాహమిహిరులమొదలుగాగల, మునివరైః-ఋషిశ్రేష్ఠులచేత, ఉక్తం-చెప్పబడినదియనుట.

## అథ కర్ణవేధః.

శ్లో॥ మాసేషష్ఠేసప్తమేవాష్టమేవా వేధ్యౌకర్ణౌద్వాదశేషోడశేహ్ని।
మధ్యేవాహ్నఃపూర్వభాగేనరాత్రౌ నక్షత్రేద్వేద్వేతిథీవర్జయిత్వా॥

టీ॥ ద్వాదశే-శిశువుబుట్టినదినమునకు పండ్రెండవదినమునందైనను, షోడశేహ్ని-పదియారవదివసమందయినను, అథవా-అటుగాకపోయిన, షష్ఠేమాసే - ఆరవమాసమందయినను, సప్తమేవా - యేడవమాసమందయినను, అష్టమేవా-యెనిమిదవమాసమునందయినను, మధ్యేవా - మధ్యాహ్నకాలమందయినను, అహ్నఃపూర్వభాగే - అహ్నః - పగటియొక్క పూర్వభాగే- పూర్వభాగమునందయినను, ద్వేనక్షత్రే - రెండునక్షత్రములను, ద్వేతిథి-రెండుతిథులును, వర్జయిత్వా - విడిచిపెట్టి, అనగా పూర్ణనక్షత్రపూర్ణతిథులందును, శిశోః-శిశువులయొక్క, కర్ణౌ-చెవులు, వేధ్యౌ-కుట్టదగినవి, రాత్రౌ-రాత్రికాలమునందున, కర్ణవేధనము కూడదనుట.

శ్లో॥ హరిహరసురచిత్రా సౌమ్యపౌష్ణోత్తరార్యా। దితివసుషు ఘటాళీసింహలగ్నేవివర్జే। శశిబుధగురుకావ్యే వాసరేపర్వరిక్తా। రహితతిథిషు నైధనేకర్ణవేధః॥ టీ॥ హరిహరకరచిత్రా సౌమ్యపౌష్ణోత్తరార్యా దితివసుషు శ్రవణార్ద్రాహస్తచిత్రా మృగశీర్ష రేవత్యుత్తరాషాఢోత్తరాభాద్రాపుష్యమీ పునర్వసుధనిష్ఠలయందును, ఘటాళీసింహలగ్నైః-కుంభవృశ్చికసింహలగ్నములచేత, వివర్జే-విడువబడిన యితరలగ్నములయందును, శశిబుధగురుకావ్యేవాసరే - సోమబుధగురు శుక్రవారములయందును, పర్వరిక్తారహితతిథిషు-పర్వ - పంచపర్వములచేత, రిక్తా-రిక్తతిథులచేతను, రహిత-వర్జితములైన, తిథిషు-యితరతిథులయందు, నైధనే-కర్ణవేధలగ్నంబున కెనిమిదవస్థానము, శుద్ధేసతి - గ్రహవర్జితంబగుచుండగాను, కర్ణవేధః-కర్ణవేధనము, కార్యః-చేయదగినది యనుట.



శ్లో॥ కర్ణవేధనలగ్నస్య నేష్టాస్సర్వేష్టమేస్థితాః। ఉక్తేనైవవిధానేన కుర్యాత్కర్ణస్యవేధనం॥ అనుక్తమపికుర్యాచ్చేత్కర్ణచ్ఛేదో భవిష్యతి॥

టీ॥ కర్ణవేధనలగ్నస్య-కర్ణవేధలగ్నమునకు, అష్టమే-యెనిమిదవస్థానమునందును, స్థితాః-వున్న, సర్వే-సమస్తగ్రహములును, నేష్టాః-ఇష్టఫలములనిచ్చువారుగారు, ఉక్తేనైవవిధానేన - ఈవెనుకచెప్పబడినవిధిచేతనే, కర్ణస్యవేధనం-కర్ణవేధనంబను కర్మమును, కుర్యాత్ - చేయవలయును, అనుక్తమపి - ఈచెప్పబడినవిధికంటే వ్యతిరిక్తముగాను, కుర్యాచ్చేత్-చేసినను, కర్ణచ్ఛేదః-కర్ణ-చెవులయొక్క, ఛ్ఛేదః-తెగిపోవుట, భవిష్యతి-కాగలదనుట.

## చౌలవిధిః.

శ్లో॥ తృతీయవర్షేప్యథపంచమేబ్దే గతత్రిభాగేప్రవదంతిచౌలమ్।
ఉదగ్గతేర్కేగురుశుక్రతేజః ప్రకాశితంవ్యోమ్నిచశుక్లపక్షే॥

టీ॥ తృతీయవర్షేపి-మూడవసంవత్సరమునందైనను, అథ - అటుగాకపోయిన, పంచమేబ్దే-ఐదవసంవత్సరమునందైనను, గతత్రిభాగే-గడచినట్టి, త్రిభాగే-మూడుభాగములుగలిగిన పంచమసంవత్సరమునందును, అర్కే-సూర్యుడు, ఉద్గతేసతి-ఉత్తరాయణమును బొందియుండగాను, వ్యోమ్ని-ఆకాశమునందు, గురుశుక్రతేజః - గురుశుక్రులతేజస్సు, ప్రకాశితంసత్-ప్రకాశించుచునుండగాను, శుక్లపక్షేచ - శుక్లపక్షమునందును, చౌలమ్-చౌలకర్మము, కార్యమ్ - చేయదగినదియని, ప్రవదంతి-చెప్పుచున్నారు.

శ్లో॥ ఆదిత్యసౌమ్యవసువైష్ణవపౌష్ణతిష్య త్వాష్ట్రాశ్విచండకిరణేషు దివాప్రశస్తం। స్వాతీవిధాతృవరుణోత్తరభానిమధ్యా న్యాహుర్నిశాస్వపీనచ క్షురకర్మకార్యమ్॥ టీ॥ ఆదిత్యసౌమ్యవసువైష్ణవపౌష్ణతిష్య త్వాష్ట్రాశ్విచండకిరణేషు-ఆదిత్య-పునర్వసుయందును, సౌమ్య-మృగశీర్షయందును, వసు-ధనిష్టయందును, వైష్ణవ-శ్రవణనక్షత్రమునందును, పౌష్ణ-రేవతియందును, తిష్య-పుష్యమియందును, త్వాష్ట్రి-చిత్తయందును, అశ్వి - అశ్వినియందును, చండకిరణేషు-హస్తయందును, దివా-పగటియందును, చౌలం-చౌలము, ప్రశస్తం-ప్రశస్తంబయినది యనియును, స్వాతీవిధాతృవరుణోత్తరభాని-స్వాతీ రోహిణీ శతభిష ఉత్తరోత్తరాషాఢోత్తరాభాద్రలు, మధ్యాని-చూడాకర్మంబునందు మధ్యమనక్షత్రంబులనియు, నిశాస్వపి - రాత్రియందును, క్షురకర్మ-చౌలకర్మము, నకార్యమ్ - చేయదగినదిగాద

నియు, ఆహుః-పెద్దలు చెప్పిరనుట.

శ్లో॥ షష్ఠ్యష్టమీద్వాదశీ ప్రతిపదస్థిథయశ్చరిక్తా వర్జ్యాశ్శశాంక గురుసోమజ భార్గవాణాం । వారాంశకోదయ విలోకనమిష్టమాహుః క్షౌరేతుకర్మణి శుభస్సదిశంతిచాన్యే॥ టీ॥ క్షౌరేతుకర్మణి-క్షురకర్మమునందైన, షష్ఠ్యష్టమీద్వాదశీప్రతిపదః-షష్ఠ్యష్టమీద్వాదశీప్రతిపత్తులనెడు, తిథయశ్చ-తిథులును, రిక్తాః-రిక్తతిథులును, వర్జ్యాః-విడువదగినవి, శశాంకగురుసోమజభార్గవాణాం-చంద్రగురుబుధశుక్రులయొక్క, వారాంశకోదయవిలోకనం - వారవారములను, అంశక-అంశలను, ఉదయ-లగ్నములను, విలోకనమ్-దృష్టులను, యిష్టం-అభీష్టఫలంబులనిచ్చువాటినిగా, ఆహుః-చెప్పుదురు, అన్యే-ఇతరములైన, పాపగ్రహములయొక్క, వారాంశ - లగ్నదృష్టులైన, శుభమ్-శుభఫలమును, నదిశంతి-యివ్వననియర్థంబనుట.

శ్లో॥ కర్క్యంగనా మిథునమీనతులోక్షనక్రాః పూజ్యాః క్రియాళిహరి చాపఘటాజఘన్యాః । తేపిస్వవీర్యశుభఖేటయుతావిధేయాః శ్చేఘటో శుభయుతోపినిషిద్ధయేవ॥ టీ॥ చౌలే-చూడాకర్మమునందు, కర్క్యంగనామిథునమీనతులోక్షనక్రాః - కర్కాటక కన్యా మిథున మీన తులా వృషభ మకర రాసులు, పూజ్యాః - వృత్తమంబులు, క్రియాళి హరి చాపఘటాః - మేష వృశ్చిక సింహ ధనుః కుంభరాసులు, జఘన్యాః-అధమములు, తేపి-ఆయధమములైన మేషవృశ్చిక సింహధనుః కుంభరాసులును, స్వవీర్యశుభఖేటయుతాశ్చేత్-స్వవీర్య - తమయొక్కబలముతోటన్ని, శుభఖేట-శుభగ్రహములతోడను, యుతాశ్చేత్ - కూడుకొనియున్నట్టయితే, విధేయాః-చేయదగినవియైనప్పటికిని, ఘటః - కుంభరాశి, శుభయుతోపి - శుభగ్రహసహితంబయినను, నిషిద్ధఏవ - చూడాకర్మంబునందు నిషేధింపబడినదియనుట.

శ్లో॥ త్రికోణకేంద్రాయగతేషుసౌమ్యేష్వాయారిదుశ్చిక్యభమాశ్రితేషు । పాపేషుశుద్ధేష్టమకేశశూనాం చౌలంప్రశస్తంమునిభిఃప్రదిష్టమ్॥ టీ॥ సౌమ్యేషు - సౌమ్యగ్రహములు, త్రికోణకేంద్రాయగతేషుసత్సు-త్రికోణపంచమనవమస్థానములయందును, కేంద్ర-లగ్నచతుర్దశసప్తమదశమస్థానములయందును, ఆయ - పదనకొండవస్థానమునందును, గతేషుసత్సు - పొందియుండగాను, పాపేషు-పాపగ్రహములు, ఆయారి దుశ్చిక్యభమ్ - పదనకొండారు మూడవరాసులలను, ఆశ్రితేషుసత్సు

ఆశ్రయించియుండగాను, అష్టమకే - యెనిమిదవస్థానము, శుద్ధేసతి - గ్రహవర్జితంబగుచుండగాను, శిశూనాం - శిశువులకు, చౌలం - చౌలకర్మ, ప్రశస్తం - ప్రసిద్ధమైనదిగాదు, మునిభిః - ఋషీశ్వరులచేత, ప్రదిష్టం-చెప్పబడినదియనుట॥

శ్లో॥ సూనోర్మాతరిగర్భిణ్యా చూడాకర్మనకారయేత్ ।
యదికుర్యాద్విపత్తిస్స్యా ద్దంపత్యోశ్శిశోశ్చవా॥

టీ॥ సూనోః - శిశువుయొక్క, మాతరి-తల్లి, గర్భిణ్యాం-గర్భముగలదియగుచుండగా, చూడాకర్మ - చూడాకర్మను, నకారయేత్ - చేయగూడదు, కుర్యాద్యది - చేసెనేని, దంపత్యోశ్చ - దంపతులకైనను, శిశోశ్చవా - శిశువునకునైనను, విపత్తిః-ఆపద, స్యాత్ - అగునని తెలియవలయునను.

అక్షరస్వీకరణమ్.

శ్లో॥ ఉదగర్కేపంచమేబ్దే పంచమేమాసిపంచమే ।
దివసేపిచబాలానా మక్షరంగ్రహణంస్మృతమ్॥

టీ॥ ఉదగర్కే-సూర్యుఁ డుత్తరాయణమును బొందియుండగాను, పంచమేబ్దే - అయిదవసంవత్సరమునందు, పంచమేమాసి - ఐదవమాసమునందు, పంచమేదివసేపిచ - ఐదవదివసమునందును, బాలానాం-గ్రహణధారణవటువులైనబాలురకు, అక్షరగ్రహణం - అక్షరస్వీకరణము, స్మృతం-మునులచేత చెప్పబడినది.

శ్లో॥ ఉదగ్గతే భాస్వతిపంచమేబ్దే ప్రాప్తేక్షరస్వీకరణం శిశూనాం ।
సరస్వతీం విఘ్నవినాయకంచ గుడోదనాద్యైరభి పూజ్యకుర్యాత్॥

టీ॥ భాస్వతి - సూర్యుడు, వుదగ్గతేసతి-వుత్తరపుదిక్కునుపొందియుండగాను, పంచమేబ్దే - ఐదవసంవత్సరము, ప్రాప్తేసతి - సంప్రాప్తమగుచుండగా, సరస్వతీం - వాగ్దేవిని, విఘ్నవినాయకంచ - గణాధిపతిని, గుడోదనాద్యైః - పాయసము మొదలైనద్రవ్యములచేత, అభిపూజ్య - పూజించి, శిశూనాం- బాలురకు, అక్షరస్వీకరణం - అక్షరస్వీకారమును, కుర్యాత్ - చేయవలయుననుట.

శ్లో॥ హస్తాదిత్యసమీరమిత్రపురజిత్త్వాష్ట్రాశ్వి చిత్రాచ్యుతే । స్వారార్కార్కజవాసరాదిరహితే రాశౌచరేచోభయే । పక్షేపూర్ణనిశాకరే తిపదరిక్తావిహాయాష్టమీం షష్ఠీమష్టమశుద్ధిభాజిభవనే ప్రోక్తాక్షరస్వీకృతిః॥ టీ॥ హస్తాదిత్యసమీరమిత్రపురజిత్త్వాష్ట్రాశ్విచిత్రాచ్యుతేషు-హ

స్తపునర్వసుస్వాత్యనూరాధార్ద్రారేవత్యశ్వినిచిత్రాశ్రవణములయందు, అంగారార్కార్కజవాసరాదిరహితే - కుజభానుమందవారములచేత వర్జితంబులైనవారములయందును, అనగాశుభగ్రహవాసరములయందును. చరేరాశౌ-చరరాశియందును, వుభయేపక్షే - వుభయపక్షములయందును, పూర్ణనిశాకరే - పూర్ణచంద్రుడు, స్థితేసతి - అగుచునుండగాను, ప్రతిపదం- వుభయప్రతిపత్తులను, రిక్తాః - రిక్తతిధులను, అష్టమీం - ఉభయాష్టములను, షష్ఠీం - వుభయషష్టులను, విధాయ- విడిచిపెట్టి, అష్టమశుద్ధిభాజి - అష్టమశుద్ధిపొందినటువంటి, భవనే - లగ్నమునందును, అక్షరస్వీకృతిః-అక్షరస్వీకరణము, ప్రోక్తా-చెప్పంబడినది.

అథోపనయనప్రకరణమ్.

శ్లో॥ ఉక్తేతౌగర్భాష్టమాదుక్తవర్షే విప్రాదీనా ముచ్యతే మౌంజిబంధః।అర్థాయస్త్రీధర్మపుత్రాఖ్యసంస్థేచేద్వాగీశేస్యాచ్ఛిశోర్మౌంజిబంధః॥

టీ॥ గర్భాష్టమాదుక్తవర్షే - గర్భాష్టమేషు - బ్రాహ్మణముపనయీతేత్యాది శ్రుతులయందుజెప్పబడిన సంవత్సరములయందును, వుక్తర్తౌ - చెప్పబడినవసంతాదిరుతువులయందు, విప్రాదీనాం - బ్రహ్మక్షత్రియవైశ్యులకు, మౌంజబంధః-వుపనయనము, వుచ్యతే-చెప్పబడుచున్నది, వాగీశే-బృహస్పతి, అర్థాయస్త్రీధర్మపుత్రాఖ్యసంస్థేచేత్ - శిశువుజన్మనక్షత్రరాశికి ద్వితీయలాభసప్తమ నవమ పంచమస్థానములయం దుండినట్లాయెనా, శిశోః-బాలురకు, మౌంజిబంధః-వుపనయనము, స్యాత్ - ఆగునని తెలియవలయుననుట.

శ్లో॥ ఋగ్వేదాధిపతిర్జీవో-యజుర్వేదాధిపస్సితః।
సామవేదాధిపోభౌమ శ్శశిజోఽధర్వనాయకః॥

టీ॥ జీవః-బృహస్పతి, ఋగ్వేదాధిపతిః - ఋగ్వేదంబునకధిపతియనియు, సితః-శుక్రుడు, యజుర్వేదాధిపః-యజుర్వేదంబున కధిపతియనియు, భౌమః-అంగారకుడు, సామవేదాధిపః - సామవేదంబున కధిపతియనియు, శశిజః-బుధుడు, అధర్వణనాయకః - అధర్వణవేదంబున కధిపతియనియు, దెలియవలయుననుట.

శ్లో॥ చంద్రాదిత్యోత్తరాశ్వి శ్రవణవసుమరుత్త్వష్టృపౌష్ణార్కమిత్ర।ప్రాజేశార్ద్యేషుసౌమ్యామరగురుశశిభృగ్వారరాశ్యంశకేషు, త్యక్త్వానధ్యాయరిక్తాపితృతిథిషుయమారార్కయుక్తాన్యరాశౌ। గోజోపాంత్యాంగనాకర్కితులమిథునభేష్వష్టమేధామ్నిశుద్ధే॥



టీ॥ చంద్రాదిత్యోత్తరాశ్విశ్రవణవసుమరుత్త్వష్టృపౌష్ణార్కమిత్రప్రాజేశార్ద్యేషు - మృగశీర్షపునర్వసూత్తరోత్తరాషాఢోత్తరాభాద్రాశ్విని - శ్రవణ ధనిష్ట స్వాతిచిత్తరేవతీ-హస్తాఅనూరాధా రోహిణిపుష్యములయందును, సౌమ్యామరగురుశశిభృగ్వారరాశ్యంశకేషు - బుధగురుసోమశుక్రాంగారకులయొక్క రాసులయందు అంశలయందును, త్యక్త్వానధ్యాయరిక్తాపితృతిథిషు- త్యక్త - విడువబడిన, అనధ్యాయ-నిత్యనైమిత్తికానధ్యాయములును, రిక్త-రిక్తతిథులును, పితృతిథిషు - శ్రాద్ధదివసములునుగలతిథులయందును, యమారార్కయుక్తాన్యరాశౌ - శన్యంగారకసూర్యులతోకూడినరాసులకంటె నన్యంబులైనరాసులయందును, గోజోపాంత్యాంగనాకర్కితులమిథునేషు - వృషభమేషకుంభకన్యాకటక తులామిథునరాసులయందును, అష్టమేధామ్ని- ఉపనయనలగ్నంబున కెనిమిదవలగ్నంబు, శుద్ధేసతి - గ్రహవర్జితంబగుచుండగాను, ఉపనయనం-ఉపనయనము, కార్యం-చేయదగినదియనుట॥

గ్రంథాంతరే.

శ్లో॥ మైత్రహస్తత్రయేవిష్ణుత్రయేపౌష్ణోత్తరాత్రయే।
ధాతృద్వయేఽదితీజ్యేచ దస్రేభేహ్యుత్తమంవ్రతమ్॥

టీ॥ మైత్రహస్తత్రయే-అనూరాధాహస్తచిత్తస్వాతులయందును, విష్ణుత్రయే-శ్రవణధనిష్ఠాశతభిషములయందును, పౌష్ణోత్తరాత్రయే- రేవత్యుత్తరోత్తరాషాఢోత్తరాభాద్రలయందును, ధాతృద్వయే-రోహిణిమృగశీర్షలయందును, అదితీజ్యేచ-పునర్వసు పుష్యములయందును, దస్రేభేచ-అశ్వినియందును, వ్రతం-వుపనయనవ్రతము, వుత్తమంహి-ముఖ్యమైనదియనుట.

శ్లో॥ మౌంజీబంధశ్శస్యతేబ్రాహ్మణానాం గర్భాదానా జ్జన్మతోవాష్టమేబ్దే।భూమీశానామేవమేకాదశేఽబ్దేవైశ్యానాంతు ద్వాదశేతద్వదేవ॥

టీ॥ బ్రాహ్మణానాం-బ్రాహ్మణులకు, గర్భాధానాత్ - గర్భాదానము మొదలుకొనియైనను, జన్మతోవా-పుట్టినదిమొదలుకొనియైనను, అష్టమే- ఎనిమిదవదియైన, అబ్దే-సంవత్సరమునందు, మౌంజీబంధః-ఉపనయనము, శస్యతే-ప్రశంసింపబడుచున్నది, యేవం-ఈచెప్పిన గర్భధారణ జన్మదినప్రకారముగా, ఏకాదశే-పదనకొండవదియగు, అబ్దే-సంవత్సరమునందు, భూమీశానాం-క్షత్రియులకును, తద్వదేవ-అత్తెరంగుననె, ద్వాదశే-పండ్రెండవసంవత్సరంబునందు, వైశ్యానాంతు - వైశ్యులకును, మౌంజీబంధః-

ఉపనయనము, శస్యతే-ప్రశంసింపబడుచున్నదియని నిర్ణయంబనుట.

శ్లో॥ ఋతుర్వసంతశ్శుభదో ద్విజానాంగ్రీష్మోనృపాణాంచశరద్విశాంచ।
వ్రతస్యబంధేయదివాఖిలానాం మాఘాదయః పంచభవంతిమాసాః॥

టీ॥ అగ్రజానాం-బ్రాహ్మణులకు, వసంతఋతుః- వసంతఋతువును, నృపాణాం-క్షత్రియులకు,గ్రీష్మ-గ్రీష్మఋతువును,విశాం-వైశ్యులకు,శరచ్ఛ-శరదృతువును, వ్రతస్యబంధే - ఉపనయనవ్రతమునందు, శుభదః - శుభప్రదంబయినది, యదివా - పక్షాంతరంబునందు, అఖిలానాం - సమస్తబ్రాహ్మణాదివర్ణములకును, మాఘాదయః-మాఘమాసము మొదలైన, పంచ మాసాః-ఐదుమాసములును, శుభదాః-శుభకరంబులు, భవంతి-అగుచున్నవియని యెఱుంగవలయుననుట.

శ్లో॥ చంద్రోమాతాపితాసూర్యః ప్రాణాశ్చైవబృహస్పతిః।
తస్మాద్బలత్రయంభావ్యం లగ్నేవాగోచరేపివా॥

టీ॥ చంద్రః-చంద్రుడు, మాతా-మాతృకారకుడు, సూర్యః-సూర్యుడు, పితా-పితృకారకుడు బృహస్పతిః-గురుడు, ప్రాణాశ్చైవ - ప్రాణకారకుడు, భవతి-అగుచున్నాడు, తస్మాత్ -అందువలన, లగ్నేవా-ఉపనయనలగ్నమునందైనను, గోచరోపివా-గ్రహచారమునందైనను, బలత్రయం - చంద్రరవిగురుబలములు, భావ్యం-ఊహింపదగినవి,అనగావిచారింపదగినవియనుట.

శ్లో॥ శాఖేశరవివర్ణేశ గురూణాం బలపూర్వకమ్।
తథాప్యేషాంగురుబలం ముఖ్యమాచార్యశిష్యయోః॥

టీ॥ శాఖేశరవివర్ణేశగురూణాం - స్వశాఖాదిపరవివర్ణాదిబృహస్పతులయొక్క, బలపూర్వకం - బలముపూర్వమందుఁగలుగునట్లుగా, ఉపనయన ముహూర్తము విచారింపదగినది, తథాపి-అట్లైనను, ఈచెప్పినస్వశాఖాదిపరవివర్ణాధిప బృహస్పతులలోపల, గురుబలం - బృహస్పతిబలము, ఆచార్యశిష్యయోః - ఆచార్యవటువులకు, ముఖ్యం-ఆవశ్యకంబుగానుండవలయుననుట.

శ్లో॥ ఉక్తేపివర్షేనబలీగురుశ్చే చ్ఛాంత్యాప్రశస్తం వ్రతబంధకర్మ।
అనుక్తవర్షేనబలప్రదోపి నైవైతయోరబ్దబలం బలీయః॥

టీ॥ ఉక్తేపివర్షే - ఉపనయనార్హంబుగా జెప్పబడిన గర్భాష్టమాది సంవత్సరములయందును, గురుః - బృహస్పతి, నబలీచేత్ - స్థానాదిషడ్బలయుక్తుఁడుగాకపోయినట్లాయెనా, శాంత్యా - అబృహస్పతివిషయమైనజప హోమాదిశాంతిచేత, వ్రతబంధకర్మ-ఉపనయనవ్రతము, ప్రశస్తం-ప్రసిద్ధంబగును, అనుక్తవర్షే - చెప్పబడనిసంవత్సరమునందు, సః-ఆబృహస్పతి, బలప్రదోపి-బలయుక్తుండైనను, నైవ - సమర్థుండుగాడు, తయోః-అసంవత్సరము, బృహస్పతిబలంబులలోపల, అబ్దబలం - సంవత్సరబలము, బలీయః-బలవత్తరంబయినదియని తెలియవలయుననుట.



శ్లో॥ జన్మాంత్యనిధనస్థోపి పూజయాశుభదోగురుః।
ఉక్తాబ్దేచేదనుక్తేతు నశుభోబలవానపి॥

టీ॥ ఉక్తాబ్దే-ఉక్తసంవత్సరమునందు, గురుః-బృహస్పతి, జన్మాంత్యనిధనస్థోపి-వటువునకుజన్మద్వాదశాష్టమస్థానములయందుండినను, పూజయా-జపహోమాదిపూజచేత, శుభదః-శుభఫలప్రదుండు, భవతి - అగుచున్నాడు, అనుక్తేతు-చెప్పబడని సంవత్సరమునందైన, సః-ఆబృహస్పతి, బలవానపి - బలవంతుడైనను, నశుభః - శుభప్రదుడుగాడని తెలియవలయుననుట.

శ్లో॥ కోదండకర్కిమీనేషు స్థితోఽపిశుభదోగురుః।
తద్రాశిభాగసంస్థోపి శుభదఃప్రోచ్యతేస్వయమ్॥

టీ॥ గురుః-బృహస్పతి, కోదండకర్కిమీనేషుధనుః - కటకమీనరాసులయందు, స్థితోపి-ఉన్నవాడైనను, శుభదః-శుభప్రదుండు, భవతి-అగుచున్నాడు, సః-ఆబృహస్పతి, స్వయం-తాను, తద్రాశిభాగసంస్థోపి-ఆధనుఃకటకమీనరాసులయొక్క అంశలనున్నవాడైనను, శుభదః-శుభప్రదుండని, ప్రోచ్యతే-చెప్పబడుచున్నాడనుట.

శ్లో॥ స్వోచ్చేస్వమిత్రేస్వగృహేత్రికోణే జీవోగతో యద్యుపనీతకాలే।
శిశోశ్చతుర్థేనిధనేతృతీయే కర్మాంత్యసంస్థోపి శుభప్రదస్స్యాత్॥

టీ॥ ఉపనీతకాలే-ఉపనయనకాలమునందు, జీవః-బృహస్పతి, శిశోః - శిశువుయొక్క, జన్మరాశిః-జన్మరాశికి, చతుర్థే-నాలుగవయింటను, నిధనే-యెనిమిదవయింటను, తృతీయే-మూడవయింటన, కర్మాంత్యసంస్థోపి-కర్మ-పదింటను, అంత్య-పండ్రెండింటను, సంస్థోపి-వుండినవాడైనను, స్వోచ్చే-తనవుచ్చయందైనను, స్వమిత్రే-తనమిత్రక్షేత్రమందైనను, స్వగృహే-తనయింటనైనను, త్రికోణే - తనమూలత్రికోణమునందైనను, గతోయది-పొందియుండినట్లాయెనా, శుభదః - శుభఫలంబులనిచ్చువాడు, స్యాత్ -అగును.

శ్లో॥ ద్వితీయాచతృతీయాచ పంచమీసప్తమీతథా।
త్రయోదశీచదశమీ ప్రశస్తాస్తిథయోవ్రతే॥

టీ॥ వ్రతే-ఉపనయనవ్రతమునందు, ద్వితీయా-విదియయును, తృతీయా-తదియయును, పంచమీ-పంచమియును, సప్తమీ-సప్తమియును, త్రయోదశీచ-త్రయోదశియును, దశమీ-దశమియును, తిథయః-ఈతిధులు, ప్రశస్తాః-ప్రసిద్ధంబులని తెలియవలయుననుట.

శ్లో॥ పూర్వపక్షశ్శుభః ప్రోక్తః కృష్ణశ్చాంత్య త్రికంవినా।
కృష్ణపక్షేపితత్ర్యంశే త్రయోదశ్యపి కేచన॥

టీ॥ వ్రతే-ఉపనయనవ్రతమునందు, పూర్వపక్షః-శుక్లపక్షము, శుభః-శుభకరంబని, ప్రోక్తః-చెప్పబడినది, కృష్ణశ్చ-కృష్ణపక్షమును, అంత్యత్రికంవినా-మూడవపంచకమునువిడిచి, శుభః-శుభప్రదంబనబడును, కేచన-కొందరుగ్రంథకర్తలు, కృష్ణపక్షే-కృష్ణపక్షమందు, తత్ర్యంశే-ఆకృష్ణపక్షపు మూడవ పంచకంబునందును, త్రయోదశ్యపి-త్రయోదశియును, శుభా-శుభకరంబని చెప్పుచున్నారనుట.

శ్లో॥ ఆపంచమ్యాస్తుతిథయః పరాస్స్యురతినిందితాః।
నిత్యానధ్యాయదివసా న్వర్జయేదౌపనాయనే॥

టీ॥ ఆపంచమ్యాః-పంచమిమొదలుకొని, పరాః-కృష్ణపక్షసంబంధములైన, తిథయః-పదిదినములును, అతినిందితాః-మిక్కిలి నిందింపబడినవి, స్యుః-అగుచున్నవిగనుక నాతిథులను, నిత్యానధ్యాయదివసాన్-నిత్యనైమిత్తికానధ్యాయదినములును, ఉపనయనే-ఉపనయనవ్రతమునందు, వర్జయేత్-త్యజింపవలసినది, అనగా నీశ్లోకమందు జెప్పబడిన తిథులనువర్జించి యితరములైన తిథులయందు నుపనయనము చేయదగినదియనుట

అనధ్యాయాః.

శ్లో॥ నైమిత్తికాస్త్వనధ్యాయా ధృతిపాతార్థమీరితాః। అష్టమ్యాంచ చతుర్దశ్యాం పూర్ణిమాయాంకుహూతిథౌ। సంధ్యయోర్గర్జితేవై వస్వాధ్యాయః ప్రతిపత్స్వపి। పూర్వరాత్రేయథామేఘో యత్ర గర్జతి వాసరే। న వేదాధ్యయనంకార్యం సర్వథైవ మహానిశి॥

టీ॥ ధృతిపాతార్థమ్-ధృతి-వైధృతినామయోగము, పాత-వ్యతీపాతమహాపాతిలు వీటితోగలసినదినములయొక్క, అర్థం-సగము, నైమిత్తికాః-నైమిత్తికంబులనెడు, అనధ్యాయాః-అనధ్యాయంబులని, ఈరితాః-చెప్పబడినవిగాన నట్టినైమిత్తికానధ్యాయంబులయందును, అష్టమ్యాంచ-వుభయాష్టములయందును, చతుర్దశ్యాం-వుభయచతుర్దశులయందును, పూర్ణిమాయాం-పున్నమయందును, కుహూతిథౌ-అమవసయందును, సంధ్యయోః-సాయంప్రాతస్సంధ్యలయందును, గర్జితే-వురిమినదినమునందును, ప్రతిపత్స్వపి-వుభయప్రతిపత్తులయందును, అనగా నీచెప్పిన నిత్యానధ్యాయములయందును, స్వాధ్యాయః-అధ్యయనము, నైవకర్తవ్యం-చేయగూడదు, ఇదియునుంగాక, పూర్వరాత్రే-పూర్వరాత్రియందును, యత్రవాసరే-ఏదివసమునందు, యదా-యెప్పుడు, మేఘః-మేఘుడు, గర్జతి-వురుముచుండునో, తస్మిన్-ఆదినమునందును, మహానిశి-అర్ధరాత్రసమయంబునందును, సర్వథైవ-సమస్తప్రకారములచేతను, వేదాధ్యయనమ్-వేదమునుబఠించుట, నకార్యం-చేయదగినదిగాదనియెఱుంగవలయు.



శ్లో॥ త్రయోదశీసప్తమీచ చతుర్థీ కలయా యది।
రాత్రౌస్పృశతిమౌనీస్యా త్ప్రదోషేత్రమానవః॥

టీ॥ త్రయోదశీ-త్రయోదశియు, సప్తమీచ-సప్తమియు, చతుర్థీ-చవతియు, కలయా-ఒకగడియచేతనైనను, రాత్రౌ-రాత్రియందు, స్పృశతియది-స్పృశించినట్లాయెనా, అది ప్రదోషంబనంబడు, తత్రప్రదోషే-అట్టిత్రయోదశ్యాది ప్రదోషకాలములయందు, మానవః-వరుడు, మౌని-అధ్యయనముసేయక మౌనమునుబట్టియున్నవాడు, స్యాత్-కావలయుననుట.

శ్లో॥ వినర్తునావసంతేన కృష్ణపక్షేగళగ్రహే।
ఉపనీతస్త్వనధ్యాయే పునస్సంస్కారమర్హతి॥

టీ॥ వసంతేనరుతునావినా-వసంతరుతువును విడిచిపెట్టి యితరరుతువులయందైనను, కృష్ణపక్షే-కృష్ణపక్షమునందైనను, గళగ్రహే-గళగ్రహతిథులయందైనను, అనధ్యాయె-అనధ్యయనదినమునందైనను, ఉపనీతః-ఉపనయనసంస్కృతుండైన చిన్నవాడు, పునః-మరల, సంస్కారం-ఉపనయనసంస్కారమునుగూర్చి, అర్హతి-తగుచున్నాడు, అనగామరల నుపనయనమును జేసుకొనవలయుననుట.

శ్లో॥ యేచైత్రవైశాఖసితేతృతీయే మాఘేచసప్తమ్యథఫాల్గునేచ।
మౌంజీవ్రతంతాసుశుభంవదంతి వసిష్ఠగార్గ్యాది మునీంద్రవర్యాః॥

టీ॥ చైత్రవైశాఖమాసములయొక్క-శుక్లపక్షసంబంధములైన, తృతీయే-తదియలు, యే వ్రోహమాఖేచ - మాఖమాసమునందు, అథ-అటుపిమ్మట, ఫాల్గునేచ-ఫాల్గునమాసమునందు, సప్తమీ-శుక్లపక్షపుసప్తమీ, యా-ఏదో, తాసు-ఆతిథులయందు, మౌంజీవ్రతం-వుపనయనవ్రతమును, శుభం-శుభప్రదంబయినదానిగా, వసిష్ఠగార్గ్యాదిమునీంద్రవర్యాః - వసిష్ఠగార్గ్యులు మొదలయిన మునిసత్తములు, వదంతి-చెప్పుచున్నారనుట.

శ్లో॥ ఆచార్య కావ్యసౌమ్యానాం వారాశ్శస్తాశ్శుభోదయే ॥

వారాతుమధ్యఫలదా వితరానిందితౌవ్రతే॥

టీ॥ వ్రతే-ఉపనయనమునందు, శుభోదయే-శుభఫలంబుగలుగజేయువిషయమై, ఆచార్యకావ్యసౌమ్యానాం - గురుశుక్రబుధులయొక్క, వారాః-వారములు, శస్తాః-ప్రశస్తంబులైనవియనియు, వారౌతు-భాస్వందువారంబులైతే, మధ్యఫలదా-మధ్యమఫలదాయకంబులనియు, ఇతరౌ-మిగిలినకుజమందవారములు, నిందితౌ-నిందింపబడినవని నెరుంగవలెననుట.

శ్లో॥ మందవారేమౌంజిబంధం యఃకుర్యాద్వటునాశనం ।

అంగారకేమౌంజిబంధం యజమానోమృతోభవేత్॥

టీ॥ యః-ఎవ్వడైనను, మందవారే-శనివారమునందు, మౌంజిబంధనం-వుపనయనకర్మను, కుర్యాత్-చేసినటులైతే, వటునాశనం-వుపనీతవటువునకు నాశనము సంభవించును, అంగారకే - కుజవారమందు, మౌంజిబంధనం-వుపనయనమును, కుర్యాచ్చేత్ - చేసినటులైతే, యజమానః-వటువుయొక్క-తండ్రి, మృతః - మృతినిబొందినవాడు, భవేత్-అగుననుట.

శ్లో॥ సహస్రగుణయుక్తేపి మందవారేకుజేతథా ।

శుభకర్మనకుర్వీత కుర్యాచ్చేన్మరణంధ్రువమ్॥

టీ॥సహస్రగుణయుక్తేపి-వేయిసద్గుణంబులతోడగూడియుండినప్పటికిని, మందవారే-శనివారమునందును, శుభకర్మ-శుభకార్యమును, నకుర్వీత-చేయగూడదు, కుర్యాచ్చే - వొకవేళ చేసినట్లయితే, మరణమ్-నాశనము, ధ్రువం-నిశ్చయంబనుట.

శ్లో॥ విభజ్యాహ్నప్రమాణస్తు తత్రాద్యం శేపిదైవికం।

ద్వితీయేమానుషంకార్యం తృతీయాంశేపిపైతృకమ్॥

టీ॥ అహ్నః-పగటియొక్క, ప్రమాణస్తు-ప్రమాణమునైతే, విభజ్య



మూడువిధంబులుగావిభాగించి, తత్ర-ఆమూడుభాగంబులలో, ఆద్యంశేపి-మొదటిభాగమునందు దేవతాకార్యములును, ద్వితీయే- రెండవభాగమునందుమనుష్యకార్యములును, తృతీయాంశేపి-మూడవభాగమునందు, పైతృకం-పితృదేవతాకార్యములును, కార్యం-చేయదగినవియనుట.

శ్లో॥ ఏకస్మిన్కేంద్రగేజీవే శుక్రేవాపాపకేంద్రజాః ।

దోషావినాశమాయాంతి పాపంభాగీరథీజలాత్॥

టీ॥ ఏకస్మిన్ జీవే-ఒకబృహస్పతియైనను, ఏకస్మిన్ శుక్రేవా-వొకశుక్రుండైనను, కేంద్రగే-కేంద్రమునుబొందియుండినట్లాయెనా, పాపకేంద్రగాః-పాపగ్రహములుకేంద్రములనున్నందువల్లజనించిన, దోషాః-సకలదోషములును, భాగీరథీజలాత్ - గంగోదకమువల్ల, పాపమివ-పాపంబుభంగి, వినాశనం-వినాశమును, ఆయాంతి-పొందుచున్నవియనుట.

శ్లో॥ మిత్రరాశిగతేజీవే శుక్రేవా పాపకేంద్రజాః ।

హరేర్నశ్యంతిదోషాశ్చ స్మరణాదఘరాశయః॥

టీ॥ జీవే-గురుండైనను, శుక్రేవా-శుక్రుండైనను, మిత్రరాశిగతేయది-మిత్రక్షేత్రగతుండైనట్లాయెనా, పాపకేంద్రజాః-పాపగ్రహములు కేంద్రములయందుండుటచేతబుట్టిన, దోషాః-సమస్తదోషంబులు, హరేః-విష్ణుదేవునియొక్క, స్మరణాత్-స్మరణమువల్ల, అఘరాశయైవ- పాపపుంజంబులవలె, నశ్యంతి-నశించుచున్ననుట.

శ్లో॥ అతిమిత్రనవాంశస్థే శాఖేశేచ త్రికోణగే ।

దోషావినాశమాయాంతి గ్రీష్మేషు సలిలంయథా॥

టీ॥ శాఖేశేచ-స్వశాఖాధిపతిని, అతిమిత్రనవాంశస్థే-అతిమిత్రనవాంశయందుండినను, అతిమిత్రంబనగా మిత్రమిత్రత్వంబనుట నవాంశంబనగా త్రింశద్భాగాత్మకంబయిన లగ్నంబులో తొమ్మిదవభాగంబనుట. త్రికోణగేసతి-పంచమనవమత్రికోణములయందుండినను, దోషాః-సమస్తదోషంబులును, గ్రీష్మేషు-గ్రీష్మకాలములయందు, సలిలంయథా-జలమట్లు, వినాశః-నాశమును, ఆయాంతి-పొందుచున్నవియనుట.

శ్లో॥ యత్రైకాదశగస్సూర్య శ్చంద్రోవామిత్రరాశిగః ।

హంతిలగ్నోద్భవందోషం పూతనామివకేశవః॥

టీ॥ యత్ర-ఏఉపనయనముహూర్తంబునందైనను, ఏకాదశగః పదనొకండవయింటనున్న, సూర్యః-సూర్యుండైనను, మిత్రరాశిగః-సుహృత్క్షేత్రం

ద్రగతుండైనను, చంద్రోవా-చంద్రుండైనను, లగ్నోద్భవం-ఆముహూర్తము నందుబుట్టిన, దోషం-దోషమును, హంతి-కొట్టుచున్నాడు, అందుకు దృష్టాంతం బెట్లంటేను, కేశవః-కృష్ణమూర్తి, పూతనామివ-పూతనయనెడు పేరుగల రక్కసివలెనని యెరుంగవలయుననుట.

శ్లో॥ అతిమిత్రగతస్సూర్య శ్చంద్రోవాయదిలాభగః।
హంతిదోషచయంతద్వ త్పాపసంఘంహరేస్స్మృతిః॥

టీ॥ అతిమిత్రగః-అతిమిత్రక్షేత్రమందుండిన, సూర్యః-సూర్యుండైనను, లాభగః-పదనకొండవయింటనుండిన, చంద్రోవా-చంద్రుండైనను, దోషచయం-పాపసంఘమును, తద్వత్-పాపపుంజంబువలె, హంతి-పోగొట్టుచున్నాడనుట.

శ్లో॥ త్రిషష్ఠలాభగోభౌమ శ్శశీవాయదితుంగగః।
సర్వదోషచయంహంతి పాపంపంచాక్షరీయథా॥

టీ॥ త్రిషష్ఠలాభగోయది-తృతీయషష్ఠలాభస్థానములను బొందియుండినట్లాయెనా, భౌమః-అంగారకుడును, తుంగగోయది-వుచ్చగతుండైనట్లాయెనా, శశీవా-చంద్రుడైనను, సర్వదోషచయం-సకలదోషపుంజములను పంచాక్షరీమహామంత్రము, పాపంయథా- కిల్బిషమునువలె, హంతి-కొట్టివేయుచున్నాడు.

శ్లో॥ స్వకమిత్ర తోభౌమ శ్శశీవాయదిలాభగః।
హంతిదోషచయంసర్వం పినాకీత్రిపురంయథా॥

టీ॥ స్వకమిత్రగతోయది-స్వక్షేత్రమిత్రక్షేత్రగతుండైనను, భౌమః-అంగారకుడును, లాభగోయది-లాభస్థానగతుండైనను, శశీవా-చంద్రుడైనను, సర్వ-సమస్తంబయిన, దోషచయం-దోషసంఘమును, పినాకీ-రుద్రుడు, త్రిపురంయథా-త్రిపురాసులభంగి, హరతి-నశింపజేయుచున్నాడనుట.

శ్లో॥ లగ్నాత్త్రిషష్ఠగస్సూర్య స్స్వతుంగస్థోభవేద్యది।
నాశయత్యఖిలాందోషా త్స్వోదయా త్తిమిరంయథా॥

టీ॥ లగ్నాత్-వుపనయనలగ్నముకంటె, త్రిషష్ఠగః-తతృీయషష్ఠస్థానములనుబొందిన, సూర్యః-సూర్యుడు, స్వతుంగస్థ-తనయొక్కయుచ్చయందుండినవాడు, భవేద్యది-అయినట్లాయెనా, అఖిలాన్-సమస్తములైన, దోషాన్-దోషములను, స్వోదయాత్-తనయుదయమువల్ల, తిమిరంయథా-చీకటినివలె, నాశయతి-నశింపజేయుచుండుననుట.



శ్లో॥ కేంద్రత్రికోణగస్సౌమ్య మిత్రరాశ్యంశగోయది।
పాపకేంద్రకృతాందోషా న్హంతీభంకేసరీయథా॥

టీ॥ కేంద్రతికోణగః-కేంద్రత్రికోణములయందుండిన, సౌమ్యః-బుధుడు, మిత్రరాశ్యంశగోయది-మిత్రక్షేత్రాంశమునుంబొందినట్లయితే, పాపకేంద్రకృతాన్-పాపగ్రహములు కేంద్రములనున్నందున జనించిన దోషములను, కేసరీ-సింహము, యిభంయథా-యేనుగునువలె, హంతి-కొట్టునని తెలియవలయుననుట.

శ్లో॥ లగ్నాధిపోవాంశపతిర్బలిష్ఠ కేంద్రత్రికోణేత్రిభవేస్థితోపి।
లగ్నాన్యకేంద్రేష్వశుభస్థదోషా న్నిహంతిసౌమ్యైర్యుతవీక్షితోవా॥

టీ॥ లగ్నాధిపోవా-ఉపనయనలగ్నాధిపతియైనను, అంశతిః - వుపనయనలగ్న నవాంశాధిపతియైనను, బలిష్టః - బలవంతుడై, సౌమ్యైః - శుభగ్రహముతోడ, యుపవీక్షితోవా - గూడియైన జూడబడియైనను, కేంద్రత్రికోణే - కేంద్రత్రికోణములయందు, స్థిత-వున్నవాడై, త్రిభవేస్థితోపి - తృతీయలాభస్థానంబులయందు నుండినప్పటికిని, లగ్నస్యకేంద్రేష్వశుభస్థదోషాన్ - లగ్నంబుకంటె నితరంబులైన కేంద్రంబులయందు బాపగ్రహంబులుండినట్టి దోషంబులనెల్లను, నిహంతి-నశింపజేయుచున్నాడనుట.

శ్లో॥ విద్యాంవటోర్నిహన్త్యాశు మందభౌమౌద్వితీయగౌ।
అన్యోన్యమథవాష్టస్థౌ ద్వాదశస్థౌతుబంధనమ్॥

టీ॥ ద్వితీయగౌ-ఉపనయనలగ్నంబులనుద్వితీయస్థానంబుననున్న, మందభౌమౌ-శన్యంగారకులు, వటోః-వటువుయొక్క, విద్యాం-విద్యను, ఆశు-శీఘ్రముగా, నిహన్తాం-నశింపజేయుచుందురనగా వచ్చినవిద్యమఱచిపోయేటట్టును, నూతనవిద్యరాకయుండునట్టును జేయుచుందురనుట, తౌ-ఆశన్యంగారకులు అన్యోన్యం- పరస్పరమున్నొకనితోనొకడు, అష్టస్థౌ-అష్టమస్థానగతులైనను- అథవా-అటుగాకపోయినను, ద్వాదశస్థౌతు-పంద్రెడవస్థానమందునుండినవారైనను, బంధనం - వటువుకుబందీకరణము మొదలైన యశుభఫలమును చేయుచుందురనుట.

శ్లో॥ కుజార్కజౌబంధనదౌవ్యయస్థావిద్యాప్రదౌవాధనబంధుసంస్థౌ।
వ్యయస్థమర్కంక్షితిజోవిపశ్యన్నాచార్యమంధంకురుతేబలాఢ్యః॥

టీ॥ కుజార్కజౌ-అంగారకశనులు, వ్యయస్థౌ-పంద్రెండవ యింటనున్న

వారలగుచున్న, బంధనదా-వటువునకుగారాగృహప్రవేశము మొదలగున రిష్టములను గలుగుజేయువారు, స్యాతాం-అగుచున్నారు, ఇచ్చటస్యాతామనుక్రియాపదంబధ్యాహరించుకొనదగినది, ధనబంధుసంస్థౌ - ద్వితీయచతుర్థస్థానంబులనున్నట్టి, తౌ-ఆయంగారకశనులు, విద్యాప్రదా-వటువునకు సకలవిద్యలనిచ్చువారగుచుందురు, బలాఢ్యః - బలవంతుడైన, క్షితిజః-అంగారకుడు, వ్యయస్థం-వ్యయస్థానసితుండైన, అర్కం-సూర్యుని, విపశ్యేత్-చూచుచున్నవాడగుచున్నా, ఆచార్యం-తండ్రిని, అంధం- గుడ్డివానినిగా, కురుతే-చేయుచున్నాడనుట.

శ్లో॥ వ్యయస్థంరవిమార్కిర్వా స్వదృష్ట్యాయదిపశ్యతి ।
శిష్యవిద్యాంబలీహన్యా ద్విబలీరోగదశ్శిశోః॥

టీ॥ బలీ-బలవంతుడైన, అర్కిర్వా-శనియైనను, వ్యయస్థం-పదిరెండవయింటనున్న, రవిం-సూర్యుని, స్వదృష్ట్యా - తనతృతీయసప్తమదశమదృష్టులలోపలనేదృష్టిచేతనైన, పశ్యతియది- చూచుచుండినట్లాయెనా, శిష్యవిద్యాం-వటువుయొక్కవిద్యను, హన్యాత్ - కొట్టుచుండును, సః-ఆమందుడు, విబలీస్థానానిమద్బలహీనుండై వెనుకచెప్పినప్రకారం బుండినట్లయితే, శిశోః-వటువునకు, రోగదః-పీడపెట్టువాడగుననుట.

లగ్నచంద్రఫలం - వాసిష్ఠే.

శ్లో॥ ప్రాలేయరశ్మాయదిలగ్నసంస్థేవలక్షపక్షేపిభవేత్సరోగీ ।
ప్రతీచసౌమ్యగ్రహవర్గగేపి ఖలోపినిస్వశ్శ్రుతికర్మహీనః॥

టీ॥ వలక్షపక్షేపి-శుక్లపక్షంబైనప్పటికిన్ని, ప్రాలేయరశ్మి-చంద్రుడు, సౌమ్యగ్రహవర్గగేపి- కుజగ్రహషడ్వర్గమునుబొందియున్నప్పటికిన్ని, లగ్నసంస్థేయది-ఉపనయనలగ్నమందుండినట్లాయెనా, ప్రతీ- వుపనీతవటువు, సరోగి-వ్యాధిగ్రస్తుడును, ఖలోపి-దుర్మార్గుడును, నిస్వః-దరిద్రుడున్ను, శ్రుతికర్మహీనః - వేదచోదితకర్మానుష్ఠానశూన్యుండును, భవేత్-అగునని తెలియవలయుననుట.

కాశ్యపే.

శ్లో॥ స్వోచ్చసంస్థోపిశీతాంశు ర్వ్రతినంయదిలగ్నగః ॥
తంకరోతిశిశుంనిస్వం సతతంక్షయరోగినమ్॥

టీ॥ శీతాంశు-చంద్రుడు, స్వోచ్చసంస్థోపి-తనయుచ్చస్థానమందున్నప్పటికిన్ని, లగ్నగోయది-ఉపనయనలగ్నగతుడయునట్లాయెనా, వ్రతినం-వటువైన, తంశిశుం-ఆశిశువును, నిస్వం-దరిద్రునిగాను, సతతం-ఎల్లప్పుడున్ను, క్షయరోగిణం-క్షయరోగపీడితునిగానున్ను, కరోతి-చేయుచున్నాడనుట.



తత్రైవవ్యవస్థామాహగర్గః.

శ్లో॥ ప్రాలేయరశ్మిర్యదిలగ్నసంస్థో వలక్షపక్షేశుభకృన్నితాంతం।
సోపీహసౌమ్యగ్రహవర్గగశ్చే ద్బహ్వాయురారోగ్యసుఖానిదద్యాత్॥

టీ॥ ఇహ-ఈవుపనయనవ్రతవిషయమై, వలక్షపక్షే-శుక్లపక్షంబునందు, ప్రాలేయరశ్మిః-చంద్రుడు, లగ్నసంస్థోయది-వుపనయనలగ్నంబునందుండినట్లాయెనా, నితాంతం-మిక్కిలిన్ని, శుభకృత్ - శుభముచేయువాడగుచుండును, సోపి-ఆలగ్నస్థుడైనచంద్రుండును, సౌమ్యగ్రహవర్గశ్చేత్-శుభగ్రహషడ్వర్గమును జెందినట్లయినను, వటోః - వటువునకు, బహ్వాయురారోగ్యసుఖాని - విశేషంబుగానాయురారోగ్యైశ్వర్యసౌఖ్యంబులను, దద్యాత్-ఇచ్చుచుండుననుట.

లగ్నదోషభంగః - గార్గ్యే.

శ్లో॥ లగ్నేకుళీరేగురుచంద్రసంస్థే మేషస్థితజ్ఞేవృషభేపతంగే।
శేషైస్త్రిషష్ఠాయగతైర్గ్రహైస్స్యా ద్యశ్చోపనీతస్సముపైతిలక్ష్మీమ్॥

టీ॥ లగ్నేకుళీరేగురుచంద్రసంస్థే-కటకలగ్నమునందు గురుచంద్రులు గలసియుండగానున్ను, మేషేస్థితజ్ఞే-మేషలగ్నమునందు శుక్రబుధులుండగానున్ను, వృషభేపతంగే-వృషభలగ్నమునందుసూర్యుడుండగానున్న, శేషైః-మిగిలిన, గ్రహైః-శన్యంగారకాదులు, త్రిషష్ఠాయగతైస్సద్భిః-తృతీయషష్ఠలాభస్థానములను బొందియుండగాను, యశ్చ-యెవడైనను, వుపనీతః-వుపనయనసంస్కృతుండు, స్యాత్-అగునో, సః-వాడు, లక్ష్మీమ్-సంపదను, సముపైతి-పొందుచున్నాడనుట.

శ్లో॥ కేంద్రేమరేజ్యేభవనేపతంగే చంద్రేశుభాంశేభవతితృతీయే।
వాగీశ్వరీతస్యముఖేవసంతీ పద్మాయథాపద్మవనేసదాచ॥

టీ॥ అమరేజ్యే-బృహస్పతి, కేంద్రే- కేంద్రములయందుండగాను, పతంగే-సూర్యుడు, భవనే-ఉపనయనలగ్నమునందుండగాను, చంద్రే-చంద్రుడు, శుభాంశే-శుభగ్రహాంశముగలవాడై, తృతీయే - మూడవయింటను, భవతి-వుండగాను, యశ్చోపనీతః-యెవండుపనీతుడగునో, తస్య - వానియొక్క, ముఖే- మొగమునందు, వాగీశ్వరీ-సరస్వతీదేవి, పద్మా-లక్ష్మి, పద్మవనే-కమలవనమునందు, సదాచ-ఎల్లప్పుడును, యథా-ఏప్రకారము

గానివసించియుండునో, తథా-ఆప్రకారముగానే, వసంతీ - నివసించియుం డుననగా, నిచ్చట చెప్పినగ్రహసంపత్తిగల లగ్నమునందు, నుపనయనసంస్కృతుండయిన బాలునకు సకలవేదవేదాంగశాస్త్రేతిహాసపురాణములు చక్కగావచ్చునని తాత్పర్యము.

శ్లో॥ లగ్నే సితః కర్మణి దేవపూజ్యో భవేద్రవిశ్శీతకరశ్శుభాంశే।
హృదిస్థశాస్త్రాణ్యపివర్ధయంతి ప్రియక్షణే నైవయథేంద్రియాణి॥

టీ॥ లగ్నే-ఉపనయనలగ్నమందు, సితః-శుక్రుడును, కర్మణి-కర్మస్థానమందు, దేవపూజ్యః-బృహస్పతియును, శుభాంశే-శుభనవాంశయందు, రవిః-సూర్యుడును, శీతకరః-చంద్రుడును, భవేచ్చేత్-వుండినట్లయిన, హృదిస్థశాస్త్రాణ్యపి-వటువుయొక్క-హృద్గతంబులైన సకలవేదశాస్త్రంబులను, వర్ధయంతి-బహిర్గతంబులై వృద్ధినిబొందించుచుండునెట్లనిన, ఇంద్రియాణీ-కరచరణాద్యవయవంబులు, ప్రియక్షణే నైవ - యిష్టమైనయుత్సవంబుచేత, యథా-ఏప్రకారముపొంగుచుండునో, తథా-ఆప్రకారంబనియూహింపవలయుననుట.

శ్లో॥ భృగౌమీనే వృషే వాపి జీవే కేంద్రత్రికోణగే।
కర్కిచాపఝషే తస్మిన్ యోగశ్శుభతరాహ్వయః॥

టీ॥ భృగౌ-శుక్రుడు, మీనే వృషే వాపి-మీనరాశియందైననువృషభరాశియందైననుండగాను, జీవే-బృహస్పతి, కేంద్రత్రికోణగే - కేంద్రత్రికోణములయందుండగానైనను, తస్మిన్-ఆబృహస్పతి, కర్కిచాపఝషే, కటకధనుర్మీనరాసులయందుండగానైనను, శుభతరాహ్వయః-అత్యంతశుభంబనియెడు, యోగః-సుయోగము, వటువునకు గలుగుచుండుననుట.

శ్లో॥ జీవః కావ్యోపివా యస్య మౌంజీబంధనలగ్నగః।
తస్య విద్యాప్రభూతా స్యాద్వివాహశ్చాచిరాద్భవేత్॥

టీ॥ జీవః-గురుండయినను, కావ్యోపివా-శుక్రుండయినను, యస్య-యెవనియొక్క, మౌంజీబంధనలగ్నగః - ఉపనయనలగ్నమును బొందియుండునో, తస్య-వానికి, విద్యా-విద్య, ప్రభూతా-ప్రచురంబైనది, స్యాత్-అగును, అనగా విశేషవిద్యలు వచ్చును, అచిరాత్-శీఘ్రముగా, వివాహశ్చ-పెండ్లియును, భవేత్-అతిత్వరితముగా అగునునుట.

శ్లో॥ దోషే బలవిహీనే చ గుణే బహుబలైర్యుతే।
అపవాదబలైర్దోష ప్రధ్వంసాభావకశ్శుభః॥



టీ॥ దోషే-దోషము, బలహీనేనచ- బలముతక్కువయగుచుండగా, గుణేచ-గుణము, బహుబలైర్యుతే- బలముగలిగినదియగుచునుండగాను, శుభః-శుభము, అపవాదబలైః-విశేషశాస్త్రబలములచేత, దోషప్రధ్వంసాభావకః-దోషముయొక్క ప్రధ్వంసాభావముగలది, అనగా నాశనముగలది. ప్రాగభావంబనియు - ప్రధ్వంసాభావంబనియు, నన్యోన్యాభావంబనియు-నత్యంతభావంబనియు, భావంబులు నాలుగువిధంబులుగలవని, న్యాయశాస్త్రమునందు జెప్పియున్నదనుట. అనగా నేముహూర్తంబునకైనను దోషస్వల్పతయు, గుణాధిక్యము గలిగియున్నపక్షంబునందు సకలదోషంబులునశించి విశేష శుభముగలుగునని తాత్పర్యము.

మాతరిగర్భిణ్యాముపనయననిషేధః.

శ్లో॥ కర్తుర్భార్యాగర్భిణీచే ద్వాస్తుకర్మోపనాయనం।
షణ్మాసాత్పరతస్సోపి నకుర్యాదితి శౌనకః॥

టీ॥ కర్తుః-వుపనయనకర్తయొక్క, భార్యాజాయ గర్భిణీచేత్-గర్భవతియైనట్లాయెనా, షణ్మాసాత్పరతః - ఆరుమాసములకుపైనను, సోపి-ఆయజమానుడు, వాస్తుకర్మోపనాయనం - గృహ నిర్మాణారంభోపనయనములను, నకుర్యాత్-చేయగూడదని, శౌనకమహాముని మతము. అనగా వటువుయొక్క తల్లిగర్భముతోడనుండినట్లయితే నారుమాసములుపూర్వముపనయనము సేయవచ్చునుగాక. ఆరుమాసములకు పరమందు వుపనయనమున్ను వాస్తుకర్మారంభమును సేయగూడదని తాత్పర్యము.

శ్లో॥ రజస్వలా వటోర్మాతా ఇడావాచనతః పురా।
నైవోపనయనం కార్యం పరతశ్చేచ్ఛుభం జగుః॥

టీ॥ వటోః-శిశువుయొక్క, మాతా-తల్లి, ఇడావాచనతఃపురా-పుణ్యాహవాచనదేవతాహ్వానములకంటె పూర్వమందు, రజస్వలా - బహిష్ఠురాలైనట్లాయెనా, ఉపనయనం-ఉపనయనవ్రతము, నకార్యం- చేయదగినది గాదు, పరతశ్చేత్-స్వస్తిపుణ్యాహవాచన దేవతాహ్వానములకంటె పరమందైన, ఉపనయనం-ఉపనయనమును, శుభం-మంగళప్రదంబని, జగుః-కొందరు పలికిరనుట.

రజస్వలాదోషభంగః.

శ్లో॥ అలబ్ధేసుముహూర్తే స్య రజోదోషే చ మాతరం।
శ్రియం సంపూజ్య తత్కుర్యాన్మౌంజీబంధనముత్తమమ్॥

టీ॥ సుముహూర్తస్య- ఉపనయనముహూర్తంబునకు, రజోదోషే చ- రజస్సంబంధమైనదోషము, అలబ్ధే-సంప్రాప్తంబుగాక పోవుచుండగా, మాతరం స్త్రియం- తల్లిని, సంపూజ్య- పూజింపజేసి, శిశోః-శిశువునకు, వృత్తమం-శ్రేష్ఠంబయిన, మౌంజీబంధనం-వుపనయనమును. కుర్యాత్ -తండ్రి యగువాడు సేయవలయుననుట.

శ్లో॥ శాఖాధిపతివారశ్చ శాఖాదిప బలం శిశోః ।
శాఖాధిపతిలగ్నంచ దుర్లభం త్రితయం వ్రతే॥

టీ॥ వ్రతే-వుపనయనవ్రతమునందు, శాఖాధిపతివారశ్చ - స్వశాఖాధిపతియొక్క-వారమును, శాఖాదిబలం-స్వశాఖాదిపతియొక్క-బలమును, శాఖాదిపతిలగ్నంచ-స్వశాఖాధిపునిరాశియును, త్రయం- ఈమూడును, శిశోః-శిశువునకు, దుర్లభం-సాధారణంబుగా లభింపదనుట.

శ్లో॥ ననైధనం నైధనబుద్ధిలగ్నం ననైధనర్క్షం నచ తన్నవాంశమ్।
ననైధనేశో నచవాంత్యకేశో లగ్నే ప్రశస్తం ఖలు రాత్రినాథః॥

టీ॥ ననైధనం - వటువుయొక్క-జన్మనక్షత్రరాశికెనిమిదవలగ్నముగూడదు, నైధనశుద్ధిలగ్నం-వుపనయనలగ్నంబష్టమశుద్ధి గలిగియుండవలసినది, ననైధనర్క్షం-నైధనతారగూడదు, నచతన్నవాంశం- ఎనిమిదివనవాంశంబుయుక్తంబుగాదు, ననైధనేశో రాత్రినాథః - అష్టమచంద్రుడు శుభుండుగాడు, నచవాంత్యకేశః - ద్వాదశచంద్రుడున్నుగూడదు, ఏవం-ఈప్రకారము, లగ్నే-వుపనయనలగ్నంబునందు, ప్రశస్థం ఖలు - ప్రసిద్ధంబయిన గ్రహసంపత్తి గలిగి యుండవలయుననుట.

### కేంద్రగతరవ్యాదిపాపగ్రహఫలమ్.

శ్లో॥ కుజే చేత్కూజితో దోష శ్శిష్యాచార్యవినాశనం । మందే తు రుధిరోద్దోషః కరోతి మహతీం గదామ్॥ రాహౌ రంధ్రాహ్వయో దోష శ్శిశోర్మాతృ వినాశనం । కేతౌ కేంద్రే తూగ్రదోషో విద్యాయు ర్ధననాశనమ్॥ పంచదోషేతరం లగ్నం శుభదం చోపనాయనే। ద్వాదశస్థం రవిం భౌమః పశ్యన్నాచార్యనేత్రహృత్ ॥ టీ॥ కుజే-అంగారకుడు, కేంద్రస్థితే చేత్ - కేంద్రమునందుయుండినట్లాయెనా, కూజితో దోషః-కూజితంబను పేరుగలదోషము, సః-ఆదోషము, శిష్యాచార్యవినాశనం- తండ్రికొమాళ్ళనుజంపును, మందే తు-శనైశ్చరుడైతే, కేంద్రగతే చేత్ - కేంద్రగతుండైనట్లయితే, రుధిరోదోషః-రుధిరనామకంబనుదోషము, సః-అదోషము॥ మహతీంగదాం- వటువునకు మిక్కిలివ్యాధిగలిగించును, రాహౌ - రాహువు, కేంద్రగతే చేత్ - కేంద్రగతుండయినపక్షమందు, రంధ్రాహ్వయో దోషః-రంధ్రంబనెడుదోషము, సః-ఆదోషము, శిశోర్మాతృవినాశనం - వటువునకుమాతృవియోగమునుసంపాదించును, కేతౌ-కేతువు, కేంద్రగతే చేత్ - కేంద్రగతుండయినను, ఉగ్రదోషః-ఉగ్రంబనుదోషము, సః-ఆదోషము, విద్యాయుర్ధననాశనం-వటువుయొక్క- విద్యను ధనమును ఆయువును నశింపజేయును, ఉపనాయనే - ఉపనయనవ్రతమునందు, పంచదోషేతరం-ఈచెప్పిన ఐదుపాపగ్రహకేంద్రదోషంబులుగలుగని లగ్నముహూర్తంబు, శుభదం-శుభప్రదంబయినది, ఇదియునుంగాక, భౌమః-కుజుడు, ద్వాదశస్థం- ఉపనయనముహూర్తంబునకు బదురెండవయింటనున్న, రవిం-సూర్యుని, పశ్యన్-చూచినటులాయెనా, ఆచార్యనేత్రహృత్ -వటువుజనకునికన్నులులేనివిగా జేయుననుట.

శ్లో॥ సర్వత్రశుభదశ్శుక్రో రిప్ఫషష్ఠాష్టమాన్వినా।
షష్ఠాష్టమ్యోర్వినాజీవ స్సర్వత్రశుభకృత్సదా॥

టీ॥ శుక్రః-భార్గవుడు, రిప్ఫషష్ఠాష్టమాన్వినా-ఉపనయనలగ్నంబునకుం బదునెకొండవ యెనిమిదవ స్థానములను విడిచిపెట్టి, సర్వత్ర-ఇతర స్థానంబులలోపల నెచ్చటనుండినను, శుభదః-శుభఫలంబుల నిచ్చుచుండును, జీవః-బృహస్పతి, షష్ఠాష్టమ్యోర్వినా-ఆరవ యెనిమిదవ స్థానములను విడిచి, సర్వత్ర-ఇతరములైనస్థానములలో నెచ్చటనుండినను, సదా-ఎల్లప్పుడును, శుభకృత్ -శుభముసేయువాడనుట.

శ్లో॥ విశేషాన్నైధనస్థానే నేష్యంతే సర్వదా గ్రహాః ।
ఆచార్యం తం శుభాఘ్నంతి శిష్యం ఘ్నంతి శుభేతరాః॥

టీ॥ నైధనస్థానే-ఉపనయనముహూర్తంబునకష్టమమందున్న, గ్రహాః- గ్రహంబులన్నియు, సర్వదా-యెల్లప్పుడున్ను, విశేషాత్ - యెంతమాత్రమున్ను, నేష్యంతే-ఇష్టంబులైనవిగావు, అనగా నష్టమమందుండు గ్రహంబులు వటువునకించుకంతైనను, మేలుసేయక యతిశయంబయిన కీడున్నుం జేయుచుండురదియెట్లంటే, శుభాః-శుభగ్రహములష్టమస్థానగతంబులైనట్లయితే, తమాచార్యం-ఆవటువుతండ్రిని, నిఘ్నంతి-చంపుచున్నారు, శుభేతరాః-పాపగ్రహంబులష్టమస్థానగతంబులైనట్లాయెనా, శిష్యం-శిశువును, ఘ్నంతి - చంపుచున్నారనుట.

అధికదినే వివాహోపనయనే.

శ్లో॥ వివాహోపనయాయత్ర త్వేకస్మిన్దివసేయది।
మేఖలాబంధనంపూర్వం పరంవైవాహికంజగుః॥

టీ॥ యత్రతు-యెచ్చటనైనను,ఏకస్మిన్దివసే-ఒకదివసమునందు,వివాహోపనయనౌయది - వివాహోపనయనములైనట్లయితే, అప్పుడు, పూర్వం-ముందుగా, మేఖలాబంధనం-ఉపనయనము, పరం-అనంతరమందు, వైవాహికం-వివాహముజేయదగినదియని, జగుః-పెద్దలుపలికిరనుట.

శ్లో॥ చౌలోపనయసీమంత జాతనామాన్నపుంసవే।
చాతుర్వ్రితేఽధ్యుపాకర్మే సోదరాన్యుగపత్త్యజేత్॥

టీ॥ చౌలోపనయసీమంతజాతనామాన్నపుంసవే-చౌల - చూడాకర్మమందును, ఉపనయన - ఉపనయనమునందు, సీమంత- సీమంతమునందు, జాత-జాతకర్మమందును, నామ-నామకరణమందును, అన్న-అన్నప్రాశమునందును, పుంసవే-పుంసవనమునందును, చాతుర్వ్రితే - వేదవ్రతిచతుష్టయంబునందును, అధ్యుపాకర్మే - నూతనశ్రావణ హోమకర్మయందును, సోదరాన్-ఏకోదరులైనపుత్రులను, యుగపత్-ఏకకాలమునందు,త్యజేత్-విడువవలసినది. అనగా తండ్రిదనకొమాళ్లకు చౌలోపనయనాదులు జేయునెడల నొక్కొకనికిందక్క నిద్దరికి ముగ్వరికి నొక్కసారిగా జేయగూడదని తాత్పర్యము.

వేదారంభః.

శ్లో॥ హస్తాశ్వియుక్ఛ్రవణతిష్య సమీరమిత్ర చిత్రాదితిత్రిపుర జేతృబలాసురేషు। శస్తోత్తరాకమలసంభవ పౌష్ణభేషు ప్రోక్తంనవ శ్రుతిసమాగమనంద్విజానామ్॥ టీ॥ హస్తాశ్వియుక్ఛ్రవణతిష్యసమీరమిత్ర చిత్రాదితిత్రిపురజేతృబలాసురేషు - హస్తాశ్వినీశ్రవణపుష్యస్వాతీ త్యనూరాధా చిత్రాపునర్వస్వార్ద్రా పూర్వాషాఢా మూలానక్షత్రములయందును, శస్తోత్తరాకమలసంభవపౌష్ణభేషు - ప్రశస్తంబులైనయుత్తరోత్తరాషాఢోత్తరాభాద్రా రోహిణీరేవతులయందును, ద్విజానా-బ్రాహ్మణులకు, నవశ్రుతిసమాగమనం-నూతనవేదారంభము, ప్రోక్తం-చెప్పబడినదియనుట.

శ్లో॥ రిక్తాష్టమీపంచదశీనిషిద్ధా త్రయోదశీసప్తమికాచమధ్యే।
విద్యాగమేప్సితమంత్రిణాంస్యుర్వారోదయంమధ్యమమిందుభాన్వోః॥

టీ॥ ఈప్సితమంత్రిణాం-కోరబడినవేదమంత్రములుగలబ్రాహ్మణులకు,



విద్యాగమే-వేదశాస్త్రాదివిద్యారంభమందు, రిక్తాష్టమీ-చతుర్థీనవమీచతుర్దశ్యష్టములుండును, పంచదశి-పూర్ణిమయును, నిషిద్ధాః-నిషేధింపబడినవి. అనగా నధర్మంబులనుట, త్రయోదశీ-త్రయోదశియును, సప్తమికాచ-సప్తమియును, మధ్యే - మధ్యమంబులు, స్యాతాం-అగుచున్నవి, ఇందుభాన్వోః-చంద్రసూర్యులయొక్క, వారోదయం-వారములున్ను లగ్నములున్ను, మధ్యమం-మధ్యంబులనుట.

శ్లో॥ వేదారంభేద్విస్వభావావశిష్టా వంధ్యాఃప్రోక్తాయేచ రారాశయశ్చ।శుద్ధేరాశౌనైధనేంచాంద్రవారేకుర్యా ద్రాజస్సర్వవిద్యాసమాప్తిం॥

టీ॥ వేదారంభే- వేదమారంభించుటయందు, ద్విస్వభావాశిష్టాః-ద్విస్వభావరాసులకంటెనితరంబులైనస్థిరరాసులున్ను, యేచరారాశయశ్చ-చరరాసులేవోయవియున్ను,వంధ్యాః-నిష్ఫలంబులని, ప్రోక్తాః-చెప్పబడినవి, మఱియు, నైధనేరాశౌ-యెనిమిదవరాశి, శుద్ధేసతి-గ్రహవర్జితంబగుచునుండగా, చాంద్రవారే-ఇందువారమునందు, రాజ్ఞః-క్షత్రియునకు, సర్వవిద్యాసమాప్తిం - సకలవిద్యలయొక్క పరిసమాప్తిని, కుర్యాత్ - చేయవలయుననుట.

వివాహవిషయము.

శ్లో॥ జన్మయోగశకునాదివిస్తరే గోచరేచశుభదేనృయోషితోః।
సాంప్రదాయసమయేగుణాన్వితే పాణిపీడనవిధిర్విధీయతే॥

టీ॥ జన్మయోగశకునాదివిస్తరే - జననకాలలగ్నమునందుండు గ్రహసంపత్తియును శకునములు మొదలైనవియును, గోచరేచ - గోచారమున్ను,శుభదే-శుభదాయకంబగుచునుండగా,గుణాన్వితే-సద్గుణసంపన్నంబైన, సాంప్రదాయసమయే - సత్సంప్రదాయయుక్తంబగు సమయంబునందు, నృయోషితోః- స్త్రీపురుషులకు, పాణిపీడనవిధిః-వివాహవిధి, విధీయతే - విధింపబడుచున్నది.

శ్లో॥ అర్కేఽకర్కటకస్యకాఘటధనుర్ముక్తేభృగౌనుంత్రిణి।స్ఫారజ్యోతిషిశీతరోచిషిబలోపేతేవిరిక్తేతిథౌ। రోహిణ్యుత్తరరేవతీపిత్రమరుస్మిత్రేందుహస్తాసురే।స్వారార్కార్కజవాసరైశ్చ రహితేష్వాద్వాహకర్మాచరేత్॥

టీ॥ అర్కే-సూర్యుడు,కర్కటకన్యకాఘటధనుర్ముక్తేసతి-కటకకన్యాకుంభ ధనూరాసులయందు లేకపోవుచునుండగా, భృగౌ - శుక్రుడును, మంత్రిణి-బృహస్పతియును, స్ఫారజ్యోతిషిసతి - ప్రకాశమానంబైన తేజ

స్సుగలవారగుచునుండగానున్న, శీతరోచిషి - చంద్రుడు, బలోపేతేసతి- బలవంతుఁడై యుండగానున్న, విరిక్తేతిథౌ-రిక్తతిథులుగాక నితరములైన తిథులయందును, రోహిణ్యుత్తరరేవతీ పిత్ర్యమరున్మిత్రేందుహస్తాసు రేషు- రోహిణ్యుత్తరోత్తరాషాఢోత్తరా భాద్రా రేవతి మఖస్వాత్యనూరాధామృగశీర్షహస్తమూలలయందును, ఆరార్కార్కజ వాసరైశ్చరహితేషు- అంగారకరవిశనివారములచేత రహితములైనశుభగ్రహవారములయందును, ఉద్వాహకర్మ-వివాహకర్మమును, ఆరభేత్ -ఆరంభింపవలయుననుట.

శ్లో॥ శ్రేష్ఠాస్త్రౌళియమాంగనాఘటధను గోకర్కికంఠీరవాః॥ మధ్యాస్సౌమ్యయుతాస్తదూర్ధ్వరహితా సర్వేవినాహేహితాః॥ సౌమ్యాః కేంద్రధనాయపుత్రసహితాః పాపాస్త్రిషష్ఠాయగాః॥ పూజ్యాశ్శుక్రగురూమృతావశుభదా శుద్ధోభవేస్సప్తమః॥ టీ॥ వివాహే-వివాహమునందు, తౌళియమాంగనాఘటధనుర్గోకర్కికంఠీరవాః - తులామిధునకన్యాకుంభ ధనుర్వృషభ కటకసింహరాసులు, శ్రేష్ఠాః - ఉత్తమములు, మధ్యాః- శేషించినరాసులు మధ్యమములు, సర్వే-సమస్తరాసులును, సౌమ్యయుతాః- సౌమ్యగ్రహసహితములును, తదూర్ధ్వరహితాః-పాపగ్రహవర్జితములైన, సహితాః-ఇష్టంబులైనవి, కేంద్రధనాయపుత్రసహితాః-కేంద్ర- కేంద్రములయందును ధనద్వితీయమునందును, ఆయ - పదనొకండవస్థానమునందును,పుత్ర-ఐదవస్థానమునందును,సహితాః-కూడియున్న, సౌమ్యాః- గురుశుక్రబుధ పూర్ణచంద్రులును, త్రిషష్ఠాయగాః - తృతీయషష్ఠలాభస్థానములనుబొందిన, పాపాః- రవ్యంగారక శనిరాహు కేతువులును, పూజ్యాః-పూజింపదగినవి. అనగా యిష్టఫలంబుల నిచ్చుచుండుననుట. శుక్రగురూ- శుక్రబృహస్పతులు, మృతౌ-సూర్యునితో నస్తమించినపుడు, అశుభదా - శుభములనిచ్చువారుగారు అనఁగా గురు శుక్రమౌఢ్యముగూడదు, సప్తమః-వివాహముహూర్తంబున కేడవస్థానము, శుద్ధః-గ్రహవర్జితంబయినది, భవేత్ - కావలయును. అనగా సప్తమశుద్ధియుండవలయుననుట.

## వివాహప్రశ్న.

శ్లో॥ శుభేదినేదైవవిదంత్వభిజ్ఞం తాంబూలపుష్పాక్షతపూర్ణపాణిః॥
కర్తాచగత్వాప్రణిపత్యపృచ్ఛే న్నివేద్యతస్మైవరకన్యయోర్భమ్॥

టీ॥ కర్తా- వివాహకర్తయగువాడు, తాంబూల పుష్పాక్షతపూర్ణపాణిః - తాంబూలపుష్పాక్షతలచేత నిండింపబడినహస్తములు గలవాడయి, శుభేదినే- చంద్రతారాబలాన్వితంబయినపంచాంగశుద్ధదినంబునందు, అభిజ్ఞం- తెలిసినట్టి, దైవవిదం-జ్యోతిషికునిగూర్చి, గత్వా- సమీపంబునకుఁ డాసి, ప్రణిపత్య- నమస్కరించి, తస్మై- ఆజ్యోతిషికునికొరకు, వరకన్యయోర్భం- పెండ్లికొమార్తె పెండ్లికుమారునియొక్క జన్మనక్షత్రములను, నివేద్య-యెఱిగించి, పృచ్ఛేత్ -ఫలంబడుగవలయుననుట.



## గోత్రవర్జనం.

శ్లో॥ స్వగోత్రప్రవరోపేతా హీనాధికకులోద్భవా ।
కన్యావయోధికానేష్టా దుర్లక్షణగుణాన్వితా॥

టీ॥ స్వగోత్రప్రవరోపేతా- వరునియొక్కగోత్రప్రవరలతో గూడినట్టియు, హీనాధికకులోద్భవా - ఎక్కువ తక్కువ కులమునందుబుట్టినదియు, దుర్లక్షణగుణాన్వితా- దుర్లక్షణ - దుష్టగుణములతోగూడినట్టియు, వయోధికా-వరునికంటెనధికవయస్సుగల, కన్యా-కన్యక, నేష్టా-వివాహంబునకు విహితంబైనదిగాదని తెలియవలయుననుట॥

శ్లో॥ కులంచశీలంచవపుర్వయశ్చ విద్యాంచవిత్తంచసనాథతాంచ ।
ఏతాన్గుణాన్సప్తపరీక్ష్యదేయాఃకన్యాబుధైశ్శేషమచింతనీయమ్॥

టీ॥ కులంచ-వరునివంశమును, శీలంచ-స్వభావసదాచారసంపత్తిని,వపుః- శరీరసౌష్టవసౌందర్యమును, వయశ్చ-వయస్సును, విద్యాంచ-వేదశాస్త్రాదివిద్యలను, విత్తంచ-భాగ్యమును, సనాథతాంచ-సౌమ్యమును, ఏతాన్-ఈచెప్పిన, సప్త-ఏడైన, గుణాన్-సద్గుణములను, పరీక్ష్య-పరిశీలించి, బుధైః- తెలిసినవారిచేత, కన్యాః- కన్యకలు, దేయాః - వరులకొరకివ్వదగినవారగుదురు, శేషం - కులశీలాదిసప్తగుణంబులకంటె నితరంబేమియును, అచింతనీయం-విచారింపదగినదిగాదు, అనగా గన్యాదాతయగువాఁడు దనకొమార్తెను వరునకిచ్చి వివాహము సేయునెడల ముందుగా వరునియొక్క కులశీలాదులను జక్కగా విచారించుకొని యనంతరమునందు వివాహము చేయవంయునని యభిప్రాయము.

## జన్మతారానామతారావిషయః,

శ్లో॥ దంపత్యోర్జన్మతారాభ్యాం నామతారాభ్యమధాపివా ।
స్త్రీజన్మతారాపూర్వాభ్యాం బ్రూయాంత్ప్రాజ్ఞశ్శుభాశుభమ్॥

టీ॥ ప్రాజ్ఞః- తెలిసినజ్యోతిషికుడు, స్త్రీజన్మతారాపూర్వాభ్యాం-కన్యా

జన్మనక్షత్రము పూర్వమందుగలిగిన, దంపత్యోః- కన్యావరులయొక్క జన్మతారాభ్యాం- జననకాలనక్షత్రములచేతనైనను, అథాపివా - అటుగాకపోయినను, నామతారాభ్యాం-నామనక్షత్రములచేతనైనను, శుభాశుభం- శుభాశుభఫలములను బ్రూయాత్ - చెప్పవలయుననుట.

శ్లో॥ జన్మధిష్ణ్యభవనోద్భవంఫలం కామినీపురుషయోర్విచింతయేత్ ।
జన్మధిష్ణ్యభవనానభిజ్ఞయా నామతోఽఖిలమిదం విచింతయేత్॥

టీ॥ కామినీపురుషయోః- స్త్రీపురుషులకు, జన్మధిష్ణ్యభవనోద్భవమ్ - జన్మనక్షత్రజన్మరాసులవలన నుత్పన్నంబయిన, ఫలమ్-శుభాశుభఫలమును, విచింతయేత్ - విచారింపవలయును, జన్మధిష్ణ్యభవనానభిజ్ఞయా- జన్మనక్షత్రజన్మరాసులు దెలియకపోవుటచేత, నామతః- నామనక్షత్రప్రకారముగా, అఖిలం- సమస్తంబయిన, ఇదం-పూర్వోక్తంబగు, శుభాశుభం-శుభాశుభఫలంబును, విచింతయేత్ -విమర్శింపవలయుననుట.

శ్లో॥ అజ్ఞాతజన్మనాంనృణాం నామభంపరికల్పయేత్ ।
తేనైవచింతయేత్సర్వం రాశికూటాదిజన్మవత్॥

టీ॥ అజ్ఞాతజన్మనాం- తెలియబడనిజన్మనక్షత్రముగల, నృణామ్-మనుష్యులకు, నామభం-నామనక్షత్రంబును, పరికల్పయేత్ -కల్పింపవలయు, తేనైవ-ఆనామనక్షత్రముచేతనే, సర్వం- సమస్తమైనః రాశికూటాది-రాశిగ్రహకూటాదికమును, జన్మవత్ - జన్మనక్షత్రమందువలె, చింతయేత్ - విచారింపవలయు ననుట.

శ్లో॥ జన్మనాజన్మకుర్వీత నామ్నానామైవకారయేత్ ।
ఉభయం బలహీనంచేత్పుం జన్మస్త్రీషునామతః॥

టీ॥ జన్మనా-పురుషునిజన్మనక్షత్రముతోడ, జన్మ-స్త్రీజన్మనక్షత్రమును, కుర్వీత-చేయవలయును, నామ్నా-పురుషుని నామనక్షత్రంబుతోడ, నామైవ-స్త్రీనామనక్షత్రమునే, కారయేత్ -చేయదగును. అనగా బురుషునకుజన్మనక్షత్రముండినట్లయిన స్త్రీకిని జన్మనక్షత్రమునుబట్టియు పురుషునకుజన్మనక్షత్రము లేక నామనక్షత్రంబయిన స్త్రీకిని నామనక్షత్రమునుబట్టియే విచారింపవలయునని తాత్పర్యము. ఉభయమ్ - స్త్రీపురుషులయొక్క జన్మనామనక్షత్రములు రెండును, బలహీనంచేత్ - బలములేనివియైన పక్షమునందు, పుంజన్మస్త్రీషునామతః - పురుషునిజన్మనక్షత్రమును స్త్రీనామనక్షత్రమునుబట్టి ఫలము విచారింపదగినదియనుట.



## యేకనక్షత్రవివాహః.

శ్లో॥ రోహిణ్యార్ద్రామఘేంద్రాగ్ని తిష్యశ్రవణపౌష్ణభం।
అహిర్బుధ్న్యస్తథాష్టౌచ నక్షత్రైక్యేశుభావహాః॥

టీ॥ రోహిణ్యార్ద్రామఘేంద్రాగ్ని తిష్యశ్రవణపౌష్ణభం -రోహిణి-ఆర్ద్రామఖావిశాఖపుష్యశ్రవణ రేవతులను; తథా-ఆప్రకారముగానే; అహిర్బుధ్న్యః- ఉత్తరాభాద్రయును; అష్టౌచ-ఈయెనిమిదినక్షత్రములును; నక్షత్రైక్యే - స్త్రీపురుషయేకనక్షత్రమునందు; శుభావహాః-శుభసంపాదకంబులగుచుండుననుట.

శ్లో॥ అశ్వినీచయమస్వాతీ సార్పఫాల్గునమేవచ।
మైత్రవారుణమూలాఖ్యం నక్షత్రైక్యేపిమధ్యమా॥

టీ॥ అశ్వినీచ-అశ్వినియును, యమస్వాతీసార్పఫాల్గునమేవచ-భరణిస్వాతి ఆశ్లేషపూర్వఫల్గునులును, మైత్రవారుణమూలాఖ్యం-అనూరాధాశతభిషమూలలును, యేతే-ఈయెనిమిదినక్షత్రములు, నక్షత్రైక్యేపి-స్త్రీపురుషులకు నక్షత్రైక్యమునందు, మధ్యమాః-మధ్యమంబులైనవియనుట.

శ్లో॥ అజైకపాచ్ఛ్రవిష్ఠాచ పునర్వస్వథకృత్తికా । మృగశీర్షంచ చిత్తాచ సవితోత్తరఫల్గునీ ॥ జ్యేష్ఠాచవిశ్వతోయంచ నక్షత్రైక్యేవినశ్యతి। ఏకరాశౌపృథగ్ధిష్ణ్యే చోత్తమంపాణిపీడనమ్। టీ॥ అజైకపాత్ -పూర్వాభాద్రయును, శ్రవిష్ఠాచ-ధనిష్ఠయును పునర్వసువును, అథ - పిమ్మట, కృత్తికా-కృత్తికయును, మృగశీర్ష-మృగశీర్షయును, చిత్తాచ-చిత్తయును, సవితా-హస్తయును, ఉత్తరఫల్గునీ-ఉత్తరయును, జ్యేష్ఠాచ - జ్యేష్ఠయును, విశ్వతోయం-పూర్వాషాఢోత్తరాషాఢలును, నక్షత్రైక్యే-ఈనక్షత్రములయొక్క ఏకత్వమునందు, వినశ్యతి-కన్యావరులకు నాశనముసంభవించుచున్నది. యేకరాశౌ-వొకరాశియందును, పృథగ్ధిష్ణ్యేచ-భిన్ననక్షత్రములయందును, పాణీపీడనం - వివాహమువుత్తమంబయినదియనుట.

శ్లో॥ రాశ్యైక్యేచేద్భిన్న మృక్షంద్వయోస్యా న్నక్షత్రైక్యేరాశియుగ్మంతథైవ। నాడిదోషోనోగణానాంచదోషో నక్షత్రైక్యే భిన్నపాదశ్శుభస్స్యాత్॥ టీ॥ ద్వయోః-దంపతులకు, రాశ్యైక్యే-ఏకరాశిత్వమునందు, భిన్నమృక్షం-నక్షత్రభేదము, స్యాచ్చేత్ -ఐనను, తథైవ-ఆప్రకారమే, నక్షత్రైక్యే-యేకనక్షత్రమునందు, రాశియుగ్మం-రాశిభేదము, స్యాచ్చేతు-ఐనను, నాడీదోషః-నాడిదోషమును, గణానాంచదోషః-గణదోషమును,

న-లేదు, నక్షత్రైక్యే-ఏకనక్షత్రంబునందు, భిన్నపాదః-పాదభేదము, శుభః-వివాహమందు శుభకరంబయినది, స్యాత్-అగుననుట. గ్రంథాంతరే.

శ్లో॥ ఏకర్క్షే చైకపాదేతు వివాహః ప్రాణహానిదః ।
దంపత్యోరేకనక్షత్రే భిన్నపాదే శుభావహః॥

టీ॥ ఏకర్క్షేచ-ఏకనక్షత్రమందు, యేకపాదేతు-నైకపాదమందైనను, వివాహః-వుద్వాహము, ప్రాణహానిదః-ప్రాణనాశకరంబయినది, దంపత్యోః-వధూవరులకు। యేకనక్షత్రే-నైకనక్షత్రమందు। భిన్నపాదేతు-పాదభేదమందైన। వివాహః-వివాహము। శుభావహః - శుభము సంపాదించుననుట.

శ్లో॥ వారుణార్క మరుద్ధస్రవహ్న్యృషశ్చ విధుః పితా ।
ఏషు స్త్రీ పూర్వవత్వేపి రాశ్యైక్యే నతుదోషభాక్ ।

టీ॥ వారుణార్క మరుద్ధస్రవహ్న్యృషః-శతతారాహస్తాస్వాతిఅశ్వినీకృత్తికాపూర్వాషాఢలును। విధుః-మృగశీర్షయును। పితా-మఖయును। యేషు-ఈనక్షత్రములయందు। స్త్రీ-చిన్నది। పూర్వవత్వేపి-పూర్వపాదమునుబొందియున్నను। రాశ్యైక్యే-ఏకరాశిత్వంబునందు। వివాహః-వుద్వాహము। నతుదోషభాక్ - దోషకరంబయినదిగాదనుట.

శ్లో॥ యుగ్మపాదేదధిష్ణ్యేతు వరః పూర్వార్ధగోజయః ।
అపరార్ధోద్భవానారీ చైకర్క్షేపి శుభావహః॥

టీ॥ వరః=పెండ్లికుమారుడు। ధిష్ణ్యేతు=యేకనక్షత్రమందైనను। యుగ్మపాదేచ=భిన్నపాదమునందును। పూర్వార్ధగోయది = పూర్వార్ధమునుబొందినట్లాయెనా। నారీచ=స్త్రీయును। అపరార్ధోద్భవాయది=వుత్తరార్ధమును బొందినట్లాయెనా। జయః=విజయము గలుగుచున్నది। గనుక-యేకర్క్షేపి= స్త్రీపురుషుల కుభయులకు నొకనక్షత్రంబయినను। వివాహః = పెండ్లి। శుభావహః = శుభకరంబయినదియనుట॥

## పెడతల నక్షత్రము.

శ్లో॥ ఏకరాశౌ ద్వినక్షత్రే పుంతారా ప్రథమాభవేత్ ।
అతీవశోభనం ప్రోక్తం స్త్రీతారాచేద్వినాశనమ్॥

టీ॥ ఏకరాశౌ=ఒకరాశియందు। ద్వినక్షత్రే=రెండునక్షత్రములయందు। పుంతారా=పురుషునినక్షత్రము। ప్రథమాభవేత్ = మొదటిదియాయెనా। అతీవ=మిక్కిలి। శోభనం=శుభంబని। ప్రోక్తం=చెప్పబడినది। స్త్రీతారాచేత్ =స్త్రీనక్షత్రము మొదటిదియైన। వినాశనం=అశుభఫలముసంభవించుననుట॥



## నామాంశము.

శ్లో॥ శుభమంశైక్యముద్వాహే దంపత్యోర్నామతారకే।
గ్రామసంగ్రామసేవాసు సమాంశమశుభంవిదుః॥

టీ॥ వివాహే=వివాహవిధియందు। దంపత్యోః=కన్యావరులకు। నామతారకే=నామనక్షత్రమందు। అంశైక్యం=అంశంబొకటియగుట। శుభం=మంగళకరంబు। గ్రామసంగ్రామసేవాసు గ్రామ = గ్రామప్రవేశమందును। సంగ్రామ=యుద్ధమందును। సేవాసు=రాజసేవాదులయందును। నామాంశ=యేకాంశములు। అశుభం=అశుభకరంబయినదానిగా। విదుః=పెద్దలుచెప్పుచున్నారనుట॥

శ్లో॥ విరుద్ధేరాశినక్షత్రే భవేతామపిచేతరా ।
దంపత్యోః ప్రీతయేన్నౄణాం నామాంతరమథక్షిపేత్॥

టీ॥ దంపత్యోః=దంపతులయొక్క। రాశినక్షత్రేపి=రాశినక్షత్రమును। విరుద్ధే=విరోధాక్రాంతంబులైనవి। భవేతాంచేత్ =అయినట్లాయెనా। తదా=ఆసమయంబున। అథ=అటుతర్వాత। నౄణామ్=మనుజులకు। ప్రీతయే=ప్రియముకొరకు। నామాంతరం=మరియొకనామధేయమును। క్షిపేత్-వుంచవలయుననుట. గ్రంథాంతరే.

శ్లో॥ దంపత్యోరేకనక్షత్రే ద్విపదర్క్షే మృతిర్భవేత్ ।
త్రిపదర్క్షే గవోత్పత్తి శ్చతుష్పాదే శుభావహః॥

టీ॥ దంపత్యోః-జాయాపతులకు, యేకనక్షత్రే-ఒకనక్షత్రవిషయమై, ద్విపదర్క్షే-ద్విపాన్నక్షత్రమునందు, మృతిః-మరణము, భవేత్-అగును, త్రిపదర్క్షే-ద్విపాన్నక్షత్రమునందు, గవోత్పత్తిః-గోరూపంబయిన ఫలంబు గలుగును, చతుష్పాదే-నాలుగుపాదములుగల నక్షత్రమందు, వివాహః-వివాహమును, శుభావహః-శుభమును సంపాదించుచుండునని యెరుంగవలయుననుట.

## కన్యాయా నామాంతర ప్రకరణం.

శ్లో॥ పంచత్వక్సితసర్షపాన్వితజలం కుంభస్థితం నూతనం । దూర్వాశ్వత్థదళైర్వివాహసమయే సంప్రోక్షణం కల్పయేత్ ।. కన్యాయాస్తదనంతరం ద్విజవరస్తస్యాశ్చపుణ్యాంగనా పూర్వోక్తం పరిహృత్య మంగళకరం నామాంతరం ప్రక్షిపేత్॥ టీ॥ వివాహసమయే- వివాహముసేయునపుడు, ద్విజవరః-బ్రాహ్మణోత్తముడు, నూతనం-కొత్తదియైనట్టిన్ని, కుంభస్థితం-

కలశంబునున్నట్టి, పంచత్వక్సితసర్షపాన్వితజలం - పంచత్వక్ - మర్రిమేడి మిడినేరేడురావి జువ్విచెట్లయొక్క - చర్మములతోటిన్ని, సితసర్షప - తెల్లనియావగింజలతోటిన్ని, అనిత్వం - గూడిన, జల - వుదకమును, దూర్వాశ్వత్థదళైః - గరికరావిచిగుళ్ళచేత, కన్యయాః - కన్యకను, సంప్రోక్షణం - ప్రోక్షించుటను, కల్పయేత్ - కల్పింపవలసినది, తదనంతరం - జలసంప్రోక్షణాంతరంబున, పుణ్యాంగనా - వొకబ్రాహ్మణముత్తైదువ, తస్యాశ్చ - ఆకన్యకకును, పూర్వోక్తం - పూర్వమందుంచిననామమును, పరిహృత్య - పరిత్యజించి, మంగళకరం - శుభకరంబగు, నామాంతరం - మరియొకపేరును, ప్రక్షిపేత్ - పెట్టవలయుననుట.

## గండర్క్షజాతవివాహః.

శ్లో॥ మూలజాశ్వశురంహంతి వ్యాళజాచతదంగనామ్ ।
జ్యేష్ఠజాభావుకంహంతి దేవరంతుద్విదైవజా॥

టీ॥ మూలజా - మూలానక్షత్రమందుబుట్టినకన్యక, శ్వశురం - మామను, హంతి - కొట్టుచున్నది, వ్యాళజా - ఆశ్లేషానక్షత్రమందుదయించినకన్యక, తదంగనాం - అత్తనున్ను, జ్యేష్ఠజా - జ్యేష్ఠానక్షత్రమందుదయించినకన్యక, భావుకం - భావనున్ను, ద్విదైవజా - విశాఖకనక్షత్రమందుబుట్టినస్త్రీ, దేవరంతు - మరిదినిన్ని, హంతి - కొట్టుచున్నదియనుట.

శ్లో॥ మూలాశ్లేషావిశాఖాసు మాహేంద్రేచోద్భవఃపుమాన్ ।
నదోషకృద్వివాహేచ స్త్రియశ్చైతేషువర్జితాః॥

టీ॥ మూలాశ్లేషావిశాఖాసు - మూలాశ్లేషవిశాఖలయందును, మాహేంద్రేచ - జ్యేష్ఠానక్షత్రమందును, ఉద్భవః - పుట్టిన, పుమాన్ - పురుషుండు, వివాహే - వివాహమందు, నదోషకృత్ - దోషమును జేయువాడుగాడు, ఏతేషు - ఈచెప్పిన నక్షత్రములందుబుట్టిన । స్త్రియశ్చ - స్త్రీలైతే । వర్జితాః - వివాహమందు విడువంబడుచుందురని తెలియవలయుననుట.

## గ్రంథాంతరే.

శ్లో॥ తులాయుక్తేద్విదైవర్క్షే జాతానారీనదోషభాక్ ।
కౌర్పియుక్తేద్విదైవర్క్షే జాతాహంతితథైవచ ॥

టీ॥ తులాయుక్తే - తులారాశియుక్తంబగు । ద్విదైవర్క్షే - విశాఖానక్షత్రమందు । జాతా - జనించిన । నారీ - కన్యక । నదోషభాక్ - దోషమునుబొందివదిగాను । తథైవచ - ఆప్రకారమే । కౌర్పియుక్తే - వృశ్చికరాశిసహితంబగునద్విదైవర్క్షే - విశాఖయందు । జాతా - పుట్టినకన్నియ । దేవరం - మరిదిని । హంతి - చంపుచున్నదియనుట.

## ద్వాదశకూటాః.

శ్లో॥ దినంగణంచమాహేంద్రం స్త్రీదీర్ఘంయోనిమేవచ । రాశిరాశ్యధిపోవశ్యో రజ్జుర్వేధాతథాదశ । పునశ్చవర్ణకూటంచ నాడీకూటంప్రశస్యతే। ఏతేద్వాదశకూటాస్స్యుః కూటభేదాఃప్రకీర్తితాః॥

టీ॥ దినం - దినంబనుకూటంబును, గణంచ - గణంబనుకూటంబును, మాహేంద్రం - మాహేంద్రంబనుకూటంబును, స్త్రీదీర్ఘం - కన్యాదూరంబనుకూటంబును, యోనిమేవచ - యోనియనుకూటంబును, రాశిః - రాశియనుకూటంబును, రాశ్యధిపః - రాశ్యధిపంబనుకూటంబును, వశ్యః - వశ్యంబనుకూటంబును, రజ్జుః - రజ్జువనెడుకూటంబును, వేధా - వేధయనుకూటంబును, తథా - ఆప్రకారము, దశ - పదికూటములున్ను, పునశ్చ - తిరుగ, వర్ణకూటంచ - వర్ణంబనుకూటంబును, నాడీకూటం - నాడీకూటంబును, ప్రశస్యతే - వేరువేరుగాప్రశంసింపబడుచున్నది, ఏతే - ఈచెప్పిన, ద్వాదశకూటాః - పదురెండుపొంతనంబులు, స్యుః - అగుచున్నవి, కూటభేదాః - మరికొన్నిపొంతనభేదములును, ప్రకీర్తితాః - గ్రంథాంతరములందు చెప్పంబడియున్నవియనుట.

శ్లో॥ రాశికూటాదికంసర్వం స్త్రీభమారభ్యచింతయేత్ ।
పుంభాత్తారావిశుద్ధిస్స్యా న్నాడీరజ్జుస్సదస్రిభాత్ ॥

టీ॥ స్త్రీభమారభ్య - స్త్రీనక్షత్రము మొదలుకొని, పుంభాతు - పురుషనక్షత్రపర్యంతము, సర్వం - సమస్తంబైన, రాశికూటాదికం - రాశికూటంబు మొదలగుపొంతనములను, చింతయేతు - విచారింపవలసినది, నాడీ - నాడియనుపొంతనమును, రజ్జుశ్చ - రజ్జువనెడుపొంతనమున్ను, దస్రిభాతు - అశ్వినీనక్షత్రమునుంచి, తారావిశుద్ధిః - నక్షత్రశోధనముగలది, స్యాతు - అగుననుట.

శ్లో॥ గ్రహమైత్రంరాశికూటం తారానాడీవిశేషతః ।
సర్వేషామేవవర్ణానా మవశ్యం గణకూటకమ్॥

టీ॥ సర్వేషామేవవర్ణానాం - సకలవర్ణములవారికిన్ని, గ్రహమైత్రం - గ్రహమైత్రియును, రాశికూటం - రాశిపొంతనమున్ను, తారా - తారాబలమున్ను, నాడీ - నాడీపొంతనమున్ను, గణకూటకం - గణకూటమును, విశేషతః - విశేషంబుగా, అవశ్యంబుగావిచారింపవలయుననుట.

శ్లో॥ గ్రహమైత్రంద్విజాతీనాం క్షత్రియాణాంగణస్తథా।
కన్యాదూరంతువైశ్యానాం శూద్రాణాంయోనిరేవచ॥
టీ॥ ద్విజాతీనాం-బ్రాహ్మణులకు గ్రహమైత్రం - గ్రహమైత్రియును,తథా-ఆప్రకారము, క్షత్రియాణాం- క్షత్రియులకు,గణః-గణకూటమును, వైశ్యానాంశు-మూడవకులమువారికైతే, కన్యాదూరం - స్త్రీదీర్ఘము ను, శూద్రాణాం- నాలవజాతివారికి, యోనిరేవచ - యోనియనుపొంత నమున్ను,అవశ్యం-ముఖ్యముగా జూడదగినది యనుట.

దినకూటము.

శ్లో॥ కన్యాదివరరుక్షాంతం గణయేన్నవసంఖ్యయా।
సమాంత్యతారకంశ్రేష్ఠం దినకూటం ప్రశస్యతే॥
టీ. కన్యాదివరరుక్షాంతం-స్త్రీనక్షత్రము మొదలుకొని పురుషనక్షత్ర పర్యంతమున్ను, నవసంఖ్యయా-తొమ్మిదింటిచేత,గణయేత్ -యెంచవలసి నది, ఆప్రకారంబెంచగా, దినకూటం-దినపొంతనము, సమాంత్యతారకం- సమంబును, అంత్యంబయిన చివర నక్షత్రముగలిగినట్లాయెనా, అనగా స్త్రీ తారకు బురుషతార రెండునాలుగారెనిమిది తొమ్మిదాయెనా, శ్రేష్ఠం ఉత్తమంబని, ప్రశస్యతే-ప్రశంసింపబడుచున్నది యనుట.

గణకూటము.

శ్లో॥ పునర్వసుద్వయంస్వాతీ కరశ్రవణతారకే।
పౌష్ణమైత్రేందుదస్రాఖ్యా స్తారాదేవగణాస్మృతాః॥
టీ.పునర్వసుద్వయం-పునర్వసుపుష్యములును, స్వాతి-స్వాతీనక్షత్రము ను, కరశ్రవణతారకే-హస్తశ్రవణనక్షత్రములును, పౌష్ణమైత్రేందుదస్రాఖ్యాః - రేవత్యనూరాధామృగశీర్షాశ్వినులనెడుపేరుగల, తారాః-నక్షత్రములును, దేవగణాః - దేవతాగణంబులని, స్మృతాః - స్మరింపబడుచున్నవియనుట.

శ్లో॥ రోహిణీత్రీణిపూర్వాణి భరణీరౌద్రమేవచ।
త్రీణ్యుత్తరాశ్చవిజ్ఞేయా మానుషాఃపరికీర్తితాః॥
టీ॥ రోహిణీ-రోహిణియును, త్రీణిపూర్వాణి-పుబ్బపూర్వాషాఢాపూర్వాభాద్రలును, భరణి-భరణియును, రౌద్రమేవచ - ఆర్ద్రానక్షత్రమున్ను, త్రీణ్యుత్తరాశ్చ - ఉత్తరోత్తరాషాఢోత్తరాభాద్రలున్ను, మానుషాః - మానవగణంబులని, పరికీర్తితాః - చెప్పబడినవియు, విజ్ఞేయాః-



తెలుసుకోదగినవియనుట.

శ్లో॥ అగ్నిసార్పమఖాచిత్తా ద్విదైవేంద్రాశ్చమూలభం।
శ్రవిష్ఠావారుణంచైవ రాక్షసాఖ్యాగణాస్మృతాః॥
టీ॥ అగ్నిసార్పమఖాచిత్తా ద్విదైవేంద్రాశ్చ -కృత్తికాశ్లేషా మఖాచిత్తావిశాఖా జ్యేష్ఠానక్షత్రములున్ను, మూలభం-మూలయును, శ్రవిష్ఠావారుణంచైవ-ధనిష్ఠాశతభిషలున్ను, రాక్షసాఖ్యాః-రాక్షసంబులనెడుపేరుగల, గణాః-గణంబులని, స్మృతాః-స్మరింపబడినవియనుట.

శ్లో॥స్వగణంచోత్తమంవింద్యా న్మధ్యమందైవమానుషం। అధమం రాక్షసందైవం మృత్యుర్మానుషరాక్షసం। స్త్రీరాక్షసంనకర్తవ్యంకర్తవ్యంనరరాక్షసమ్॥ టీ॥ స్వగణంచ-స్త్రీపురుషనక్షత్రంబులు రెండునొక గణంబైనట్లయితే, ఉత్తమం-శ్రేష్ఠంబయినదానిగా, వింద్యాతు-యెరుంగ వలయు, దైవమానుషం-స్త్రీపురుషనక్షత్రంబులలో నొకనక్షత్రంబు దైవగణమున్ను ఒకనక్షత్రము మానవగణమునైనట్లయితే, మధ్యమం - మధ్యమంబయినదానినిగానున్ను, రాక్షస-రాక్షసగణమును, దైవం-దేవగణమును, అధమం-నికృష్టంబయినదానిగానున్ను, వింద్యాతు-తెలియవలసినది. ఇదియునుంగాక,మానుషరాక్షసం-మానవరాక్షసగణంబులైనను, మృత్యుః - మరణముసంభవించుననియు, స్త్రీరాక్షసం-స్త్రీనక్షత్రమురాక్షసగణంబయినను, నకర్తవ్యం-చేయదగినదిగాదనియును, వరరాక్షసం-పురుషనక్షత్రము రాక్షసగణంబయినను, కర్తవ్య-చేయదగినదియనియును, వింద్యాతు-యెరుంగవలయుననుట.

మాహేంద్రకూటము.

శ్లో॥ వధ్వాదీనాంచతుస్సప్త దశమంచత్రయోదశం। షోడశైకోనవింశశ్చ ద్వావింశఃపంచవింశతిః॥ ఏతేమాహేంద్రయోగాస్స్యుర్ద్వివాహేషుప్రశస్యతే॥ టీ॥ వధ్వాదీనాం-స్త్రీనక్షత్రము మొదలగు నక్షత్రంబులలోపల, చతుః-నాలవనక్షత్రమున్ను, సప్త-ఏడవనక్షత్రము,దశమంచ-పదియవనక్షత్రమున్ను,త్రయోదశ-పదిమూడవనక్షత్రమున్ను, షోడశం-పదియారవనక్షత్రమున్ను, ఏకోనవింశంచ-పందొమ్మిదవనక్షత్రమున్ను, ద్వావింశః-ఇరువదిరెండవనక్షత్రమున్ను,పంచవింశతిః-ఇరువదియైదవనక్షత్రమున్ను,ఏతే-ఈనక్షత్రములు, మాహేంద్రయోగాః-మాహేంద్రకూటముయొక్క సంబంధముగలవి, స్యుః-అగుచున్నవి, అయం-ఈమాహేం

ప్రయోగము, వివాహేషు-ఉద్వాహములయందు, ప్రశస్యతే-ప్రశంసింపబడుచున్నది, అనగా స్త్రీనక్షత్రంబునకు బురుషనక్షత్రంబు నాలుగు,ఏడు, పది, పదమూడు,పదియారు,పందొమ్మిది,ఇరువదిరెండు, ఇరువదియైదవ, నక్షత్రంబులలో నొకనక్షత్రంబుగా నుండవలెనని తాత్పర్యము.

## స్త్రీ దీర్ఘము.

శ్లో॥ స్త్రీధిష్ణ్యారాద్యనవకే స్త్రీదూరమతినిందితం। ద్వితీయే మధ్యమం ప్రోక్తంతృతీయనవకే శుభమ్ ॥ చతుర్దశర్క్షాదుపరి స్త్రీబాహుళ్యం విశాం శుభమ్ ॥ టీ॥ స్త్రీధిష్ణ్యాత్తు-స్త్రీనక్షత్రము మొదలుకొని తొమ్మిదింట గణన చేయవలసినది, అందలి ఆద్యనవకే-మొదటినవకంబులో బురుషనక్షత్రంబుండిన, స్త్రీదూరం-స్త్రీదీర్ఘంబు, అతినిందితం-మిక్కిలినిందింపబడినది, ద్వితీయే-రెండవనవకంబునందు, మధ్యమం-మధ్యంబని, ప్రోక్తం-చెప్పబడినది, తృతీయనవకే-మూడవనవకంబునందు, శుభం-శుభకరంబయినదైనను, చతుర్దశర్క్షాదుపరి-స్త్రీనక్షత్రంబునకు బురుషనక్షత్రంబు పదునాల్గునక్షత్రంబులకు మీదనుండినపక్షమందు, స్త్రీబాహుళ్యం - స్త్రీదీర్ఘంబను పొంతనము, విశాం-వైశ్యులకు, శుభం-మంచిదనుట.

## స్త్రీదీర్ఘకూటాపవాదః.

శ్లో॥ స్త్రీదీర్ఘంయదినోద్వాహే స్త్రీనాశోభవతిధ్రువం ।
సదోషోనాస్తియద్యస్తి రాశిశ్చగ్రహమైత్రికమ్ ॥

టీ॥ ఉద్వాహే-వివాహమునందు; స్త్రీదీర్ఘం-స్త్రీదీర్ఘంబనుపొంతనము; నోయది-లేకపోయినట్లాయెనా; స్త్రీనాశః-కన్యానాశనము, భవతి-అగుచున్నది ; ధ్రువం-నిశ్చయము ; రాశిశ్చ-రాశిపొంతనము ; గ్రహమైత్రకం-గ్రహమైత్రియును, అస్తియది-ఉండిన; స్తదోషః-స్త్రీదీర్ఘంబను దోషము; నాస్తి-లేదని తెలియవలయుననుట.

## యోనికూటము.

శ్లో॥ అశ్వినీశతతారాశ్వౌ భరణీరేవతీగజౌ। కృత్తికాపుష్యభంఛాగౌ రోహిణీందూభుజంగమౌ । మూలార్ద్రేతుతథాశ్వానౌ మఖపూర్వాచ మూషకౌ । సార్పాదిత్యేచమార్జాలౌ స్వాతీహస్తాచమాహిషౌ ॥ విశాఖాచిత్రభేవ్యాఘ్రౌ మృగౌజ్యేష్ఠానురాధకౌ । ఉత్తరోత్తరభాద్రాతు గావౌచపరికీర్తితౌ ॥ అభిజిత్యుత్తరాషాఢా నకులౌపరికీర్తితౌ । పూర్వాభాద్రావసూసింహౌ పూర్వాషాఢాహారీకపిః॥ టీ॥ అశ్విని-అశ్వినియును,



శతతారా-శతభిషమును । ఈరెండునక్షత్రంబులు । అశ్వౌ-గుఱ్ఱములు। భరణీ-రేవతులు । గజౌ-ఏనుగులు । కృత్తికాపుష్యభం-కృత్తికాపుష్యములు, ఛాగౌ-మేకలు, రోహిణీందూ - రోహిణీమృగశీర్షములు, భుజంగమౌ-పాములు, తథా-ఆప్రకారము, మూలార్ద్రేతు - మూలార్ద్రానక్షత్రములైన, శ్వానౌ-కుక్కలు, మఖాపూర్వాచ-మఖపుబ్బలు, మూషకౌ-ఎలుకలు, సార్పాదిత్యేచ-ఆశ్లేషాపునర్వసులు,మార్జాలౌ-పిల్లులు, స్వాతీహస్తాచ-స్వాతీహస్తలు, మహిషౌ-దున్నలు, విశాఖాచిత్రభే-విశాఖాచిత్తానక్షత్రములు, వ్యాఘ్రౌ-పెద్దపులులు, జ్యేష్ఠానురాధకౌ-జ్యేష్ఠానూరాధలు, మృగౌ-లేళ్ళు, ఉత్తరోత్తరాభాద్రాచ-ఉత్తరోత్తరాభాద్రలు, గావౌచ-గోవులని, పరికీర్తితౌ-చెప్పబడినవి, అభిజిత్యుత్తరాషాఢా-ఉత్తరాషాఢాభిజిత్తులు, నకులౌ-ముంగిసలని, పరికీర్తితౌ- చెప్పబడినవి, పూర్వాభాద్రావసూ - పూర్వాభాద్రాధనిష్ఠలు, సింహౌ-సింహములు, పూర్వాషాఢాహారీ-పూర్వాషాఢాశ్రవణనక్షత్రంబులు, కపిః-కోతులనుట.

శ్లో॥ పుంస్త్రీపూర్వపరాజ్ఞేయోధిష్ణ్యానాంయోనిభేదతః । ఏకయోనిషుసంపత్తిర్దంపత్యోస్సంగమే తథా॥ భిన్నయోనిషుమధ్యంస్యాదరిభావం నకల్పయేత్ । స్త్రీణాంస్త్రీభిశ్చ సంయోగే వివాహో మధ్యమోమతః॥ పుంసాంపుంభిశ్చసంయోగస్సదాశత్రుత్వమాప్నుయాత్॥

టీ॥ ధిష్ణ్యానాం-నక్షత్రములయొక్క, యోనిభేదతః-యోనికూటభేదమువల్ల, పుంస్త్రీపూర్వపరా - పురుషనక్షత్రము పూర్వమందును స్త్రీనక్షత్రము పరమందునుగల యోనిపొంతనములు, జ్ఞేయా-తెలియదగినవి, తథా-ఆప్రకారము, సంగమే-వివాహవిషయమై, దంపత్యోః-జాయాపతులకు, ఏకయోనిషు-ఏకయోనికూటములందు, సంపత్తిః-సంపదలగుచున్నవి, భిన్నయోనిషు-భిన్నయోనికూటములయందు, మధ్యం-మధ్యమఫలంబు, స్యాత్-అగును, అరిభావం-శత్రుత్వముగలయోనిపొంతనమును, నకల్పయేత్-కల్పింపగూడదు, స్త్రీణాం-స్త్రీతారలకు, స్త్రీభిశ్చ-స్త్రీతారలతోడి, సంయోగే-సంబంధముగలిగినపక్షమందు, వివాహః-వివాహమును, మధ్యమః-మధ్యంబను, సమ్మతః-సమ్మతంబయినది, పుంసాం-పురుషతారలకు, పుంభిశ్చ-పురుషతారలతోడ, సంయోగః- సంబంధము, సదా-యెప్పుడును, శత్రుత్వం-దంపతులకువైరమును, ఆప్నుయాత్-పొందింపచున్నదియనుట.

శ్లో॥ గోవ్యాఘ్రం గజసింహమశ్వమహిషం శ్వైణంచ బభ్రూరగం। వైరం వానరమేషకంచ సుమహ త్తద్వద్బిడాలోందురం। లోకానాం వ్యవహారతోన్యదపిచ జ్ఞాత్వా ప్రయత్నాదిదం। దంపత్యోర్నృపభృత్యయోరపి సదా వర్జ్యం శుభం స్యాదితి॥ టీ॥ గోవ్యాఘ్రం-గజసింహములకును, అశ్వమహిషములకును, శునకమృగములకును, సకలసర్పములకును, కపిమేషములకును, మార్జాలమూషకములకును లోకవ్యవహారంబువల్ల శత్రుత్వంబులెరింగి వివాహంబున కన్యావరులనక్షత్రంబులబట్టి శత్రుయోనికూటములో జరిగిన వానిం బరిత్యజింపవలయుననుట.

రాశికూటము.

శ్లో॥ ద్వికేద్వాదశకేమృత్యు రాయుర్ద్వాదశకేదికే। తృతీయైకాదశేదుఃఖం సుఖమేకాదశత్రికే॥ చతుర్థదశకేస్వం ధనందశచతుర్థకే। అశుభంపంచనవమే శుభంతునవపంచకే। షష్ఠాష్టకేపుత్రనాశః పుత్రలాభోష్టషష్ఠకే। సమసప్తే తు మాంగల్యం దంపత్యోః ప్రీతివర్ధనమ్॥

టీ॥ ద్వికే-స్త్రీరాశికిబురుషరాశి రెండవదియైనపక్షమునందును, ద్వాదశకే-పురుషరాశికిపండ్రెండవదియైనపక్షమునందును, మృత్యుః-మరణముకలుగును, ద్వాదశకే - స్త్రీరాశికిబురుషరాశి పండ్రెండవదియును, ద్వికే-రెండవదియును, పురుషరాశికి స్త్రీరాశి రెండవదియునైనపక్షమందు, ఆయుః-దీర్ఘాయుస్సుగలుగును, యిత్తెరంగుననే మిగిలి శ్లోకంబులనంతటనర్థవిచారంబుసేయవలయుననుట. తదపవాదః.

శ్లో॥ ఓజాలయస్త్రియోయత్ర మిత్రంషష్ఠాష్టమం వదేత్।
యుగ్మేద్విర్ద్వాదశంచైవ దంపత్యోశ్శుభదంభవేత్॥

టీ॥ యత్ర-యెచ్చట। స్త్రియః-కన్యలకు। ఓజాలయాః-ఓజరాశిగాగుచున్నదో। తత్ర-అచ్చటనా స్త్రీయొక్క ఓజరాశికి షష్ఠాష్టమం ఆరవది యెనిమిదవదియైన పురుషరాశికిమిత్రము యిష్టంబయినదానినిగా। వదేత్-చెప్పవలయును. యుగ్మరాశియందు ద్విర్ద్వాదశము రెండవదిపండ్రెండవదియైనపురుషరాశి। దంపత్యోః।జాయాపతులకు। శుభదం-శుభప్రదంబయినదై। భవేత్-అగుచున్నది॥

తదపవాదః.

శ్లో॥ ద్విర్ద్వాదశేవానవపంచమేవా షష్ఠాష్టకేరాక్షసకన్యకాయాః।
ఏకాధిపత్యేత్వుభయోస్సుహృత్త్వే పాణిగ్రహోమంగళమాతనోతి॥



టీ॥ ద్విర్ద్వాదశేవా-రెండవది పండ్రెండవదియగురాసులయైనను, నవపంచమేవా-తొమ్మిదియైదవరాసులయందైనను, షష్ఠాష్టకే-ఆరవయెనిమిదవరాసులయైననారాసులకు, యేకాధిపత్యేతు-యేకగ్రహాధిపత్యముగలుగుచుండగానైనను, ఉభయోః-ఆరాశిద్వయాధిపతులకు, సుహృత్త్వే-మైత్రిగలుగుచుండగానైనను, రాక్షసకన్యాజాయాః-రాక్షసగణముతోచేరినకన్యకయైనను, పాణిగ్రహః-వివాహము, మంగళం-శుభమును, ఆతనోతి-విస్తరింపజేయుచున్నదియనుట.

శ్లో॥ తృతీయైకాదశౌయత్ర చతుర్థదశమావపి।
ఉభయోస్సప్తమస్తత్ర గ్రహమైత్రంనశోధయేత్॥

టీ॥ యత్ర-యెచ్చటనైనను, తృతీయైకాదశౌ-దంపతులకుబరస్పరము మూడవపదనొండవరాసులగుచున్నవో, చతుర్దశమావపి-నాలుగవపదియవరాసులగుచున్నవో, ఉభయోః-దంపతులకు, సప్తమః- సమసప్తకంబగుచున్నదో, తత్ర-అచ్చటచ్చట, గ్రహమైత్రం - గ్రహమైత్రియును పొంతనమును, నశోధయేత్ -శోధింపవలసిన నిమిత్తములేదనుట.

వర్ణకూటః.

శ్లో॥ ఝషాళికర్కా విప్రాః క్షత్రాసింహధనుస్తులాః।
మేషయుగ్మఘటావైశ్యా శ్శూద్రావృషమృగాంగనాః॥

టీ॥ ఝషాళికర్కాః- మీనవృశ్చికకటకములు, విప్రాః - బ్రాహ్మణరాసులు, సింహధనుస్తులాః - సింహధనుస్తులలు, క్షత్రాః-క్షత్రియరాసులు, మేషయుగ్మఘటాః - మేషమిథునకుంభములు, వైశ్యాః - వైశ్యరాసులు, వృషభమృగాంగనాః - వృషభమకరకన్యలు, శూద్రాః - శూద్రరాసులని యెరుంగవలయుననుట.

శ్లో॥ వర్ణశ్రేష్ఠావర్ణహీనవివాహంనైవకారయేత్।
యదికుర్యాత్తుమోహేన సద్యోభర్తావినశ్యతి॥

టీ॥ వర్ణశ్రేష్ఠావర్ణహీన-వివాహము యెక్కువజాతిరాశియందుబుట్టిన స్త్రీకిని, తక్కువజాతిరాశియందుబుట్టిన పురుషునకును, వివాహం-వివాహము, నైవకారయేత్ - చేయకూడదు, మోహేన-అజ్ఞానముచేత, కుర్యాద్యది-చేసినట్లయితే, సద్యః-తత్క్షణంబున, భర్తా - పెనిమిటి, వినశ్యతి-నశించుచున్నాడనుట. వశ్యకూటః.

శ్లో॥ సింహాళీకర్కివణిజౌ కన్యావృశ్చికకార్ముకౌ। తులామీనయుమా

నక్రకన్యే కర్కటకస్తిమిః। మేషకుంభావజో నక్రో మేషాదేర్వశ్యరాశయః॥

టీ॥ సింహాళీ-మేషరాశికి సింహవృశ్చికములును, కర్కివణిజౌ-వృషభరాశికి కటకతులలును, మిధునరాశికి కన్యయును, వృశ్చికకార్ముకౌ-కటకరాశికి వృశ్చికధనుస్సులును, తులాసింహమునకు తులయును, మీనయమౌ-కన్యకు మీనమిధునములును, నక్రకన్యే-తులకు మకరకన్యారాసులును, కర్కటః-వృశ్చికమునకు కటకరాశియును, తిమిః-ధనుస్సునకు మీనమును, మేషకుంభౌ-మకరమునకు మేషకుంభములును, అజః-కుంభమునకు మేషమును, నక్రః-మీనమునకు మకరమును వశ్యంబులు, అనగా స్వాధీనంబులు, ఏవం-ఈప్రకారముగా, మేషాదేః-మేషము మొదలగు ద్వాదశరాసులకును వశ్యరాసులని తెలియవలయుననుట.

శ్లో॥ వశ్యయోగాచ్ఛుభంప్రోక్తం స్త్రీరాశేః పురుషస్య చ।
కన్యకావరయోర్నిత్యం శోధయేన్నృపభృత్యయోః॥

టీ॥ స్త్రీరాశేః-స్త్రీరాశికిని; పురుషస్య-పురుషరాశికి; వశ్యయోగాత్-వశ్యయోగముగలుగుటవలన; శుభం-శుభము; ప్రోక్తం-చెప్పబడియున్నది. ఈచెప్పినవశ్యయోగమును; కన్యకావరయోః-కన్యావరులయందును; నృపభృత్యయోః-రాజభృత్యులయందును; నిత్యం-నిత్యముగా; శోధయేత్-శోధింపదగినది. అనగా వివాహమందు స్త్రీపురుషరాసులకు వశ్యయోగంబును పొంతనము విచారింపవలయుననుట.

### గ్రహమైత్రమ్.

శ్లో॥ శత్రూ మందసితౌ సమశ్శశిసుతో మిత్రాణి శేషా రవేః। తీక్ష్ణాంశుర్హిమరశ్మిజశ్చ సుహృదౌ శేషాస్సమాశ్శీతగోః। జీవేందూష్ణకరాః కుజస్య సుహృదో జ్ఞోఽరిస్సితార్కీ సమౌ। మిత్రే సూర్యసితౌ బుధస్య హిమగుశ్శత్రుస్సమాశ్చాపరే। సూరేస్సౌమ్యసితావరీ రవిసుతో మధ్యః పరేత్వన్యథా। సౌమ్యార్కీ సుహృదౌ సమౌ కుజగురూ శుక్రస్య శేషావరీ। శుక్రజ్ఞౌ సుహృదౌ సమస్సురగురుస్సౌరస్య చాన్యేఽరయో। యే ప్రోక్తాస్సుహృదస్త్రికోణభవనాత్తేఽమీ మయా కీర్తితాః॥

టీ॥ రవేః-సూర్యునికి, మందసితౌ-శనిశుక్రులు, శత్రూ-శత్రువులు, శశిసుతః-బుధుడు, సమః-సముడు, మిగిలినచంద్రాంగారకగురులు, మిత్రాణి-మిత్రులు, సంజ్ఞాప్రకరణంబునందు జెప్పబడిన శత్రుమిత్రసమభావముల నిక్కడ నట్టితీరున జూడవలయుననుట.



శ్లో॥ ఉత్తమో మిత్రవర్గస్స్యాత్సమమిత్రస్తు మధ్యమః।
కష్టస్సమవర్గస్తు వైరివర్గస్తు మారకః॥

టీ॥ మిత్రవర్గః-వివాహంబునందు వధూవరులకు మిత్రగ్రహవర్గంబు, ఉత్తమః-శ్రేష్ఠంబు, స్యాత్-అగును, సమమిత్రస్తు-సమమిత్రులైనగ్రహవర్గమైతే, మధ్యమః-మధ్యమంబగునది, సమవర్గస్తు-సమగ్రహవర్గంబైతే, కష్టః-కష్టంబగునది, వైరివర్గస్తు-శత్రుగ్రహవర్గంబైతే, మారకః-మృత్యుకారకంబనుట.

శ్లో॥ కలహశ్శత్రుమిత్రత్వే వియోగస్సమశత్రుకే।
అంశనాయకయోః ప్రీతౌ ఉత్తమం పాణిపీడనమ్॥

టీ॥ శత్రుమిత్రత్వే-శత్రుమిత్రగ్రహవర్గంబునందు, కలహః-దంపతులకు కలహసంభవించును, సమశత్రుకే-సమశత్రుగ్రహవర్గంబునందు, వియోగః-జాయాపతులకు వియోగము సంభవించును, అంశనాయకయోః ప్రీతౌ-స్త్రీపురుషులయొక్క రాశ్యధిపతులకు పరస్పరమిత్రత్వము లేకపోయినప్పటికిని తద్ద్వాదశాంశాధిపతులకైనను మిత్రత్వంబు గలిగినయెడలనందు, పాణిపీడనం-వివాహము, ఉత్తమం-శ్రేష్ఠంబగునదియనుట.

### రజ్జుకూటః.

శ్లో॥ విధుబింబత్రయం చైవ తిర్యగ్రేఖాచతుష్టయం।
అశ్విన్యాదీని ధిష్ణ్యాని వామావర్తేన విన్యసేత్॥

టీ॥ విధుబింబత్రయం చైవ-చంద్రబింబాకారంబుగా మూడు రేఖలు నిలువుగానున్ను, తిర్యగ్రేఖాచతుష్టయం-నాలుగు రేఖలడ్డముగానున్ను, లిఖించి, అశ్విన్యాదీనిధిష్ణ్యాని-అశ్విని మొదలగు నక్షత్రములను వామావర్తేన-చక్రంబున కెడమపార్శ్వంబు మొదలుకొని, విన్యసేత్-న్యసింపవలయుననుట.

శ్లో॥ శిరః కంఠోదరకటీపాదరేఖావిభేదతః।
ఏకరేఖాభవే నాశో భిన్నరేఖాస్సుభావహాః॥

టీ॥ శిరఃకంఠోదరకటీపాదరేఖావిభేదతః-శిరః-శిరోరేఖయనియు, కంఠ-కంఠరేఖయనియు, ఉదర-ఉదరరేఖయనియు, కటి-కటిరేఖయనియు, పాదరేఖా-పాదరేఖయనియు, ఇదభేదతః-ఇట్టి రేఖాభేదమువల్ల నక్షత్రంబుల న్వ్రాయవలయును, ఏకరేఖా-వధూవరులిద్దరినక్షత్రంబులుగలవి యొకరేఖయైనట్లాయెనా, నాశః-నాశనము, భవేత్-అగును, భిన్నరేఖా-కాక

వానక్షత్రంబులలోపల నొకనక్షత్రంబుగలది యొకరేఖయు, వేరొకనక్షత్రంబుగలవి మరియొకరేఖయు నైనను, వివాహః - ఉద్వాహము, శుభావహః - శుభసంపాదకంబగునదియునుట.

శ్లో॥ అశ్వసార్పమఘాజ్యేష్ఠా మూలాంత్యాః పాదరజ్జవః । యమార్య భాగ్యమైత్రాద్య మహిర్బుధ్న్యః కటీరితాః । అగ్న్యదిత్యార్యమాశూర్ప విశ్వప్రోష్ఠపదోదరే । బ్రహ్మరుద్రకరస్వాతి శ్రవణా వారుణంతథా । కంఠరజ్జ్వాఖ్యా దస్రవసుచిత్రేంద్వశ్చ మస్తకమ్ ॥ టీ॥ అశ్వసార్పమఘాజ్యేష్ఠా మూలాంత్యాః - అశ్వన్యాశ్లేషామఘాజ్యేష్ఠామూలారేవతులనునక్షత్రములు, పాదరజ్జవః - పాదరజ్జులనియు, యమార్యభాగ్యమైత్రాద్యా - భరణిపుష్యపుబ్బానూరాధాపూర్వాషాఢలు, అహిర్బుధ్న్యః - ఉత్తరాభాద్రయు నీనక్షత్రములు, కటీరితాః - కటిరజ్జులనియు, అగ్న్యదిత్యార్య మా - కృత్తికాపునర్వసూత్తరఫల్గునులును, శూర్పవిశ్వప్రోష్ఠపదాః - విశాఖోత్తరాషాఢాపూర్వాభాద్రలు ఈనక్షత్రములును, ఉదర - ఉదరరజ్జులనియు, తథా - ఆప్రకారమే, బ్రహ్మరుద్రకరస్వాతీశ్రవణా - రోహిణ్యార్ద్రాహస్తస్వాతీశ్రవణములును, వారుణా - శతభిషము నీయారు నక్షత్రములు, కంఠరజ్జుః - కంఠరజ్జువులనియు. వసుచిత్రేందు - ధనిష్ఠాచిత్రామృగశీర్షలును నక్షత్రములు, మస్తకం - శిరోరజ్జులనియు నీప్రకారము; విజానీయాత్ - తెలియవలయునుట.

ఏకరేఖారజ్జుఫలము.

శ్లో॥ ముఖేపతింగళేకన్యాం కుక్షౌస్వస్యాత్మజాన్హరేత్ ।
దరిద్రతాంచ కట్యాం పాదేచాభ్రమణం తథా॥

టీ॥ ముఖే - శిరోరేఖయందుండిన స్త్రీపురుషనక్షత్రము; పతిం - భర్తను; గళే - కంఠరేఖయందుండిన స్త్రీపురుషనక్షత్రము; కన్యా - కన్యకను; కుక్షౌ - ఉదరమునందుండిన స్త్రీపురుషనక్షత్రము; స్వస్యాత్మజాన్ - దంపతులయొక్కకుమారులను; హరేత్ - హరించుచున్నది; కట్యాం - కటిరేఖయందు స్త్రీపురుషనక్షత్రముండిన ॥ దరిద్రతా - దారిద్ర్యమును । తథా - ఆప్రకారము । పాదేచా - పాదరేఖయందుండిన । భ్రమణం - తిరుగుటయును । భవేత్ - అగుచున్నదియనుట.

వేధాకూటమ్.

అశ్వ్యాదిమూలాదిమఘాదిభానాం క్రమాచ్చతుర్ణామపి వేధితాస్స్యుః।



పురాణరాజామనుభానుసంఖ్యయా చాన్యోన్యవేధాపసుసోమచిత్రాః॥

టీ॥ అశ్వ్యాదిమూలాదిమఘాదిభానాం - అశ్వ్యాది - అశ్విని మొదలైనట్టియు, మూలాది - మూలము మొదలైనట్టియు, మఘాది - మఘము మొదలైనట్టియు, భానాం - నక్షత్రములలోపల, చతుర్ణామపి - నాలుగునాలుగు నక్షత్రములకును, క్రమాత్ - ఈచెప్పినయశ్విన్యాదిక్రమముగాను, పురాణరాజామనుభానుసంఖ్యయా - పదునెనిమిది పదియారు పదునాలుగు పన్నెండవసంఖ్యలచేత, వేధితాః - వేధలు, స్యుః - అగుచున్నవి, వసుసోమచిత్రాశ్చ - ధనిష్ఠమృగశీర్షచిత్తలును, అన్యోన్యవేధాః - పరస్పరము వేధగలిగినవి. అనగా అశ్వినికి బదునెనిమిదవనక్షత్రమును, భరణికిబదియారవనక్షత్రమును, కృత్తికలు బదునాలుగవనక్షత్రమును, రోహిణికి బన్నెండవనక్షత్రమును, వేధానక్షత్రంబులనియెఱింగి యట్టినక్షత్రములయందు వివాహము సేయగూడదు. ఈప్రకారమే మూలాదినక్షత్రములయందును మఘాదులయందును సరితా.

శ్లో॥ విద్ధాచైవపరస్పరంయదిభవేత్తారావివాహేతదా ।
స్యాచ్ఛీఘ్రంయమరాజపుణ్యాలలనా సంగాంగభోగోవరః॥

టీ॥ వివాహే - వుద్వాహమునందు, తారా - స్త్రీనక్షత్రమును పురుషనక్షత్రమును, పరస్పరం - అన్యోన్యము, విద్ధాచైవభవేద్యది - వేధకలిగినదట్లాయెనా, తదా - అప్పుడు, శీఘ్రం - శీఘ్రముగా, వరః - పెండ్లికూతురు, యమరాజపుణ్యాలలనా సంగాంగభోగోవరః - యమధర్మరాజుయొక్కభార్యతోడసాంగత్యముచేత శరీరసౌఖ్యముగలవాడు, స్యాత్ - అగునుట.

నాడీకూటమ్.

శ్లో॥ చతుర్నాడీతుబాహ్లీకే పాంచాలేపంచపర్వభిః ।
అన్యదేశేత్రినాడీస్యాన్నాడీముక్తా ప్రకీర్తితా ॥

టీ॥ బాహ్లీకే - బాహ్లీకదేశమందు, చతుర్నాడీ - నాలుగుపర్వములచేతనాడీపొంతనము విచారింపవలసినది, పాంచాలే - పాంచాలదేశమునందు, పంచపర్వభిః - అయిదుపర్వములచేత నాడీపొంతనము చూడవలసినది, అన్యదేశే - ఇతరదేశములయందు, త్రినాడీ - 3 పర్వములచేత నాడీయను పొంతనము, ముక్తా - ఆవశ్యకంబయినది, స్యాత్ - అగునుట.

శ్లో॥ నాడ్యస్తిస్రస్సమాఖ్యాతాస్త్వశ్విన్యాదిభ్యపస్త్రశస్తాః॥
సర్వాకారాత్త్రినాడీసమాయాం నక్షత్రాణామేకనాడీమృతిస్స్యాత్

టీ॥ తిస్రః - మూడైన, నాడ్యః - నాడులు, త్రిభ్యః - మూడైన, అశ్విన్యా

భ్యపర-అశ్విని మొదలగు నక్షత్రములవలన, ద్వ్యక్షి శ్లేషణస్థాః-వినబడిన నక్షత్రములుగలవి, [illegible] పరిస్థాయిగు మున్నవి, తత్ర-అ నక్షత్రములను లెక్కబెట్టి [illegible]; నాడీ-నాడి; సద్యాశాగా-సర్వాక్షరములని [illegible]; నక్షత్రాణాం-స్త్రీపురుష నక్షత్రములకు; ఏకనాడీ-ఒకనాడియైనట్టును [illegible]; సమాయాం-సంవత్సరములోపల; మృతిః-మరణము [illegible]; స్యాత్-అగుచున్నది. అనగా అశ్విని మొదలగు నక్షత్రములను 3-వర్గములమీద [illegible] క్రమముగా లెక్కబెట్టగా నందు 3-నాడులలో నొకనాడి గుండైన వధూ వరనక్షత్రములు [illegible] నామనక్షత్రములను బరిత్యజింపవలసినది. వధూ నక్షత్రం బొకనాడి గుండగ వరనక్షత్రం బొకనాడి గుండిన పక్షమునందు [illegible] నక్షత్రములయందు వివాహముసేయదగినది యని యెఱుంగవలయుననుట.

శ్లో॥ బ్రహ్మక్షత్రవిశాం నాడ్యో మధ్యదక్షిణవామగాః।
బ్రాహ్మణాదేర్విశేషేణ మధ్యనాడ్యాదినిందితమ్।

టీ॥ బ్రహ్మక్షత్రవిశాం-బ్రాహ్మణక్షత్రియవైశ్యులకు; నాడ్యః-నాడులు; మధ్యదక్షిణవామగాః-మధ్యదక్షిణవామభాగములవలన దెలియవలయును. అనగా మధ్యనాడి బ్రాహ్మణనాడియనియు; దక్షిణనాడి క్షత్రియనాడియనియు; వామనాడి వైశ్యనాడియనియు తెలియందగినది; బ్రాహ్మణాదేః-బ్రాహ్మణులు మొదలగువారికి; విశేషేణ-అతిశయముగా; మధ్యనాడ్యాది-మధ్యనాడి మొదలైనవి; నిందితం-నిందింపబడినవియనుట.

శ్లో॥ సా మధ్యనాడీపురుషం విహంతి తత్పార్శ్వనాడీఖలుకన్యకాంచ।
ఆసన్నకార్యాయగతా సమానే ద్వర్షేణ నాచ్యా[illegible] స్త్రీ[illegible]॥

టీ॥ సా మధ్యనాడీ-పూర్వోక్తమైన మధ్యనాడి; పురుషం-పురుషుని; విహంతి-చంపుచున్నది; తత్పార్శ్వనాడీ-ఆపార్శ్వనాడి; కన్యకాంచ-కన్యకను; విహంతి-చంపుచున్నది; సమా-సమనాడి; ఆసన్నకార్యాయగతా చేత్-మిక్కిలి[illegible] ముదుబోవునదైయున్నట్లాయెనా; వర్షేణ-ఒక సంవత్సరముచేత; మరణం-మరణము, వాచ్యం-చెప్పదగినది; సమా-సమనాడి [illegible] యములను బొందినట్లాయెనా; [illegible] [illegible]; త్రివర్షైః-రెండు 3-సంవత్సరములచేత చెప్పదగినదియనుట.



రజ్జుకూటాపవాదః.

శ్లో॥ రజ్జోరభావోప్యయద్యస్తి రాశీశ్చ గ్రహమైత్రికం।
దినమాహేంద్రయుక్తోపి రజ్జుదోషో నవిద్యతే॥

టీ॥ రజ్జో-రజ్జుపొంతనము యొక్క, అభావః-లేకపోవుట, అస్త్యపి-గలిగియున్నప్పటికిన్ని, దినమాహేంద్రయుక్తః-దినమాహేంద్రకూటములతోగూడిన, రాశీశ్చ-రాశిపొంతనమును, గ్రహమైత్రకం-గ్రహమైత్రియను పొంతనమున్ను, అస్తియది-వుండినట్లయితే, రజ్జుదోషః-రజ్జుపొంతనము లేని దోషము, నవిద్యతే-లేకపోవుచున్నదియనుట.

శ్లో॥ అహిర్బుధ్న్యర్ద్వయేచైవ ప్రాజాపత్యత్రయేతథా।
శ్రుతిపుష్యవిశాఖాసు నాడీదోషోనవిద్యతే॥

టీ॥ అహిర్బుధ్న్యర్ద్వయేచైవ-వుత్తరాభాద్ర రేవతులయందును, తథా-ఆప్రకారము, ప్రాజాపత్యత్రయే-రోహిణీ మృగశీర్షార్ద్రల యందును, శ్రుతిపుష్యవిశాఖాను-శ్రవణపుష్యవిశాఖలయందును, నాడీదోషః-స్త్రీపురుషనక్షత్రంబు లేకనాడియై సంభవించెడుదోషంబు, నవిద్యతే-లేకపోవుచున్నది యనుట.

అంశనాడీప్రకారః.

శ్లో॥ నక్షత్రాదంశతో నాడి కూటంసామాన్యముచ్యతే।
నక్షత్రపాదభేదేన నాడీముఖ్యాకరగ్రహే॥

టీ॥ నక్షత్రాత్-నక్షత్రమువల్లనైన నాడీకూటముకంటె, అంశతః-నక్షత్రపాదభేదమువల్లనైన, నాడీకూటం-నాడీపొంతనము, సామాన్యం-సాధారణంబని, వుచ్యతే-చెప్పబడుచున్నది, కరగ్రహే-వివాహమునందు, నాడీ-నాడియనుపొంతనము, నక్షత్రపాదభేదేన-నక్షత్రాంశభేదముచేత, ముఖ్యా-ఆవశ్యకంబైనదియనుట.

శ్లో॥ దస్రాద్యంశాస్తు విజ్ఞేయా అష్టోత్తర శతంక్రమాత్।
పూర్వాంనక్షత్రసంఖ్యావద్గణయేదంశనాడికాః॥

టీ॥ దస్రాద్యంశాస్తు-అశ్విని మొదలగు నిరువదియేడు నక్షత్రములయొక్క యంశములను, అష్టోత్తరశతం-నూటయెనిమిదియని, విజ్ఞేయాః-తెలుసుకోదగినవి, పూర్వాం-పూర్వమందు, నక్షత్రసంఖ్యావత్-నక్షత్రముల నెంచడమునందువలె, క్రమాత్-అశ్విన్యాదిక్రమముగాను, అంశనాడికాః-అంశనాడులను, గణయేత్-యెంచవలయుననుట.

నారదీయే.

శ్లో॥ చతుస్త్రిద్వ్యంఘ్రిభోత్థాయాః కన్యాయాః క్రమశోశ్విభాః ।
వహ్నిభాగిందుభాఙ్నాడీ త్రిచతుః పంచపర్వసు ॥

టీ॥ చతుస్త్రిర్వ్యంఘ్రిభోత్థాయాః-చతుష్పాత్త్రిపాద్విపాన్నక్షత్రముల యందుబుట్టిన, కన్యాయాః=కన్యకకు, నాడీ= నాడి, త్రిచతుఃపంచపర్వసు=మూడునాలుగైదుపర్వములయందు, క్రమశః=చతుష్పాదాదినక్షత్ర క్రమముగా, అశ్విభాక్ = చతుష్పాంనక్షత్రంబయిన యశ్వినిని బొందిన దియును, వహ్నిభాక్ = త్రిపాన్నక్షత్రంబయిన కృత్తికను బొందినదియును, భవతి=అగుచున్నది. అనగా చతుష్పాంనక్షత్రంబు మూడు పర్వములమీదనున్ను, త్రిపాన్నక్షత్రంబు నాలుగు పర్వములమీదనున్ను, ద్విపాంనక్షత్రంబు నైదుపర్వములమీదనున్ను లెక్కపెట్టవలసినది.

మాతులసుతోద్వాహః.

శ్లో॥ రాశీశశత్రుత్వమథైకనాడి షష్ఠాష్టమంవానవ పంచమంవా।
కరగ్రహేమాతులకన్యకాయా శ్శుభోయదిస్యాచ్ఛకునంతభీష్టమ్॥

టీ॥ అథ=అనంతరమునందు,రాశీశత్రుత్వం=స్త్రీపురుష రాశ్యధిపతులకు శత్రుత్వంబయినను, యేకనాడీ=స్త్రీపురుషనక్షత్రంబులేక నాడియం దుండినను, షష్ఠాష్టమంవా = స్త్రీపురుష రాసులు పరస్పరము షష్ఠాష్టములైనను, నవపంచమంవా=నవపంచమంబులైనవైనను, మాతులకాయాః=మేనమామకొమార్తెయొక్క,కరగ్రహే=పాణిగ్రహామునందు అభీష్టంశకునంయది= మంచిశకునంబైనట్లాయెనా, శుభః=శుభ ఫలము, స్యాత్=అగుచున్నది యనుట.

శ్లో॥ గౌతమ్యాయామ్యదిగ్భాగే కావేర్యాశ్చోత్తరేతటే।
మాతులస్యసుతోద్వాహం ప్రశంసంతిమనీషిణః॥

టీ॥గౌతమ్యాః=గౌతమీనదియొక్క,యామ్యదిగ్భాగే=దక్షిణపుదిక్కునను, కావేర్యాః-కావేరియొక్క, ఉత్తరతటేచ - పుత్తరభాగమునందును, మాతులస్యసుతోద్వాహం- మేనమామకొమార్తెను బెండ్లిచేసికొనుటను, మనీషిణః-విద్వాంసులు, ప్రశంసంతి-ప్రశంసింపుచున్నారు.

శ్లో॥ పితృష్వసృసుతాయాశ్చ సుతాయామాతులస్యచ ।
వివాహేబాదినకూటాదీ నవిచార్య ప్రవర్తతే॥

టీ॥ పితృష్వసృసుతాయాశ్చ-మేనత్తకొమార్తెయొక్కయు,మాతులస్యసుతాయాశ్చ - మేనమామకొమార్తెయొక్కయు, వివాహః - వివాహము, దినకూటాది-దినకూటము మొదలైన పొంతనములను, అవిచార్య-విచారింపక, ప్రవర్తతే-ప్రవర్తించుచున్నది, అనగా మేనత్తకొమార్తెను మేనమామకొమార్తెను వివాహము చేసుకొనెడల పొంతనములు మొదలైనవానిని విచారింపవలసిన నిమిత్తము లేదనుట.



వివాహాంతర విషయః.

శ్లో॥ భార్యాంతరవివాహస్స్యా ద్దయుగ్మేవత్సరేశుభః ।
యుగ్మేభర్తృవినాశాయ గార్గ్యస్యవచనంయథా॥

టీ॥ గార్గ్యస్య-గార్గ్యమహామునియొక్క, వచనం-వచనము, యథా-యే ప్రకారంబుగానున్నదో ఆ ప్రకారముగా, భార్యాంతరవివాహః-ద్వితీయవివాహము, అయుగ్మేవత్సరే-విషమసంవత్సరమునందు, శుభః-మంగళకరంబైనది, స్యాత్-అగుచున్నదియనుట. గ్రంథాంతరే.

శ్లో॥ పత్నీవియోగేప్రథమేచవర్షే నోచేద్ద్వితీయేపునరుద్వహేత్సః ।
అయుగ్మమాసేషుశుభంవదంతి వసిష్ఠగార్గాదిమునీంద్రవర్యాః॥

టీ॥పత్నీవియోగే-జ్యేష్ఠభార్యావియోగముగలుగుచుండగా,ప్రథమేచవర్షే-మొదటిసంవత్సరమునందు, నోచేత్- ద్వితీయవివాహముగాకపోయినట్లయిన, సః-ఆద్వితీయవివాహేచ్ఛగలపురుషుడు,ద్వితీయవర్షే-పునః-రెండవసంవత్సరమునందైన,అయుగ్మమాసేషు-బేసిమాసములయందున్ను,ఉద్వహేత్ -ద్వితీయవివాహము చేసుకొనవలసినది, ఆ ప్రకారమే చేసుకొన్న వివాహమును, వసిష్ఠగార్గ్యాదిమునీంద్రవర్యాః - వసిష్ఠగార్గ్యులు మొదలైన మునిసత్తములు, శుభం-శుభకరమైనదానిగా, వదంతి - చెప్పుచున్నారనుట.

నారదీయే.

శ్లో॥ యుగ్మాబ్దే జన్మతస్స్త్రీణాం ప్రీతిదంపాణిపీడనం ।
సంపత్ప్రం సామయుగ్మాబ్దే వ్యత్యయె నాశనంతయోః ॥

టీ॥ జన్మతః-జన్మము మొదలుకొని, యుగ్మాబ్దే-సమసంవత్సరములయందు, స్త్రీణాం- స్త్రీలకు,పాణిపీడనం-వివాహము, ప్రీతిదం-ఇష్టప్రదంబయినది, పుంసాం-పురుషులకు, అయుగ్మాబ్దే-జననము మొదలుకొని విషమసంవత్సరమునందు, పాణిపీడనం-వివాహము, సంపత్ -సంపత్కరంబయినదీ, వ్యత్యయే-ఈ చెప్పినప్రకారమునకు వ్యత్యముగలుగుచుండగా, తయోః-ఆ దంపతులకు, నాశనం-అరిష్టముసంభవించుననుట.

శ్లో॥ యదాచిద్వింశత్యృక్షే భానోరార్ద్రాప్రవేశనాత్ । వివాహో దేవతానాంచ ప్రతిష్ఠాచోపనాయనం । నాస్తంగతేసితేజీవే నతయోర్బాలవృద్ధయోః। నగురౌసింహరాశిస్థే సింహాంశకగతేపివా॥

టీ॥ భానోః-సూర్యునియొక్క, ఆర్ద్రాప్రవేశనాత్-ఆర్ద్రానక్షత్రప్రవేశము మొదలుకొని, వింశత్యృక్షే-ఇరువదినక్షత్రములయందు, కదాచిత్-ఒకానొకప్పుడును, వివాహః-వివాహమును, దేవతానాంప్రతిష్ఠాచ-దేవతాప్రతిష్ఠయును, ఉపనయనం-ఉపనయనమును, న-చేయగూడదు, తథా-ఆప్రకారము, సితే-శుక్రుడును, జీవే-బృహస్పతియును, అస్తంగతేసతి-అస్తమయమును బొందియుండగానగూడదు, తయోః-ఆగురుశుక్రులు, బాలవృద్ధయోః-బాల్యమునువృద్ధత్వమును బొందినవారలగుచుండగాను, న-కూడదు, గురౌ-బృహస్పతి, సింహరాశిస్థేసతి-సింహరాశిని బొందుచుండగానైనను, సింహాంశకగతేపివా-సింహరాశినవాంశమునుబొందుచుండగానైననువివాహదేవతాప్రతిష్ఠోపనయనంబులు చేయదగినవిగావని తెలియవలయుననుట.

అపవాదవాసిస్థే.

శ్లో॥ సింహంగతేదేవగురౌవివాహం నేచ్ఛంతియాత్రా యమునాతటాంతే । కళింగవంగేష్వథమాగధేషు దోషఃప్రయుక్తోననుచాన్యదేశే॥

టీ॥ దేవగురౌ-బృహస్పతి, సింహంగతేసతి-సింహరాశినిపొందినవాడగుచుండగా, యమునాతటాంతే-యమునానదీతీరదేశమందును, కళింగవంగేషు-కళింగవంగదేశములయందును, అథ-తర్వాత, మాగధేషు-మగధదేశములయందును, వివాహం-వుద్వాహమును, యాత్రాం-దేశాంతరయానమును, నేచ్ఛంతి-పెద్దలిచ్ఛయింపరు తథా-ఆప్రకారము, అన్యదేశే-వెనుకజెప్పినదేశములకంటె నితరదేశములయందు, దోషః-ఆసింహగురుదోషము, నప్రయుక్త-సంప్రాప్తంబునగాదనుట.

గురుశుక్రయోర్వృద్ధత్వబాలదోషః.

శ్లో॥ పశ్చాత్ప్రాగుదితశ్శుక్రో దశత్రిదివసంశిశుః ।
వృద్ధఃపంచదినంపక్షం గురోఃపక్షంతుసర్వదా॥

టీ॥ పశ్చాత్ప్రాగుదితః-పడమటితూర్పులయ దుదయించిన, శుక్రః-శుక్రుడు, దశత్రిదివసం-క్రమముగా బదిదినములును మూడుదినములును-శిశుః-బాలుండగుచున్నాడు, ఆప్రకారమే - పంచదినం - అయిదుదినములును, పక్షం-పదియేనుదినములును, వృద్ధః-వృద్ధుండగుచున్నాడు; గురోస్తు-



బృహస్పతికైనను, సర్వదా-ప్రాక్పశ్చిమదిక్కులయం దుదయించినప్పుడు నస్తమించినపుడును, పక్షం-పదిహేనుదినములు వృద్ధత్వబాల్యములుగలుగుచున్నవియని యెఱుంగవలయు.

శ్లో॥ శుక్రోగురుః ప్రాక్పరతశ్చకాలే వింధ్యేదశావంతిషుసప్తరాత్రం।
వంగేషుహూణేషుచషట్చపంచ శేషేతుదేశే త్రిదినంచవర్జ్యమ్॥

టీ॥ శుక్రః-శుక్రుడును, గురుః-బృహస్పతియును, ప్రాక్పరతశ్చకాలే-పూర్వపశ్చిమదిక్కుల కుదయాస్తమయములను బొందినకాలమునందు, వింధ్యే-వింధ్యదేశమునందు, దశ-పదిదినములువర్జింపదగినవి, అవంతిషు-అవంతిదేశములయందు, సప్తరాత్రం-యేడుదినములు విడువదగినవి, వంగేషు-వంగదేశములయందు, షట్-ఆరుదినములును, హూణేషుచ-హూణదేశములయందు, పంచ-అయిదుదినములును పరిత్యజింపదగినది. శేషేదేశేతు-మిగిలినదేశములయందయితే, త్రిదినం-మూడుదివసములు, వర్జ్యం-విడువదగినవియనుట.

శ్లో॥ వింధ్యస్యదక్షిణేదేశే వృద్ధబాల్యేసితేజ్యయోః ।
త్రిదినంవర్జయిత్వాతు తత్రస్యాచ్ఛోభనమ్॥

టీ॥ సితేజ్యయోః-శుక్రబృహస్పతులకు, వృద్ధత్వబాల్యేసతి-వృద్ధత్వబాల్యత్వములు గలుగుచుండగా, వింధ్యస్య-వింధ్యపర్వతముయొక్క, దక్షిణేదేశే-దక్షిణదేశమునందు, త్రిదినం-మూడుదినములను, వర్జయిత్వా-విడిచిపెట్టి, తతః-పిమ్మట, తస్యాం, ఆవింధ్యపర్వతదక్షిణభూమియందు, శోభనం-శుభకార్యము సేయదగినదియనుట.

మాస్యవర్జ్యాని.

శ్లో॥ వాపీకూపతటాకయాగగమనక్షౌరప్రతిష్ఠావ్రతం। విద్యామందిరకర్ణవేధనమహాదానంవనస్థాపనం । తీర్థోద్వాహజపాభిషేకముఖలాం దోషప్రయుక్తేతరాన్ । దూరేణాజిజీవిషుః పరిహరేదార్యేస్తగేవాసితే

టీ॥ ఆర్యే-గురుండైనను, సితేవా-శుక్రుడైనను, అస్తగేసతి-అస్తమించినవాడగుచుండగా, జిజీవిషుః- జీవితాశగలపురుషుడు, వాపీకూపతటాకయాగగమనక్షౌరప్రతిష్ఠావ్రతం - కొలనుబావిచెరువుజన్నముయానముక్షౌరకర్మ దేవతాప్రతిష్ఠోపనయనములును, విద్యామందిరకర్ణవేధనమహాదానం - విద్యారంభ - నూతనగృహారంభ కర్ణవేధన మహాదానములును, వనస్థాపనం-తోటలువేయించుటయును, తీర్థోద్వాహజపాభిషేకం-

65476
38270

పుణ్యతీర్థసేవావివాహయాత్రాసుస్థాన పట్టాభిషేకములును- ఏతాః-వీటిని, దోషయుక్తేషు-దోషయుక్తములైన కర్మలకంటె నితరములైన, అఖిలాః-సమస్తములైన కార్యములనున్ను, దూరేణైవ-దూరముగానయ్యేవే, పరిహరేత్-పరిత్యజింపవలసినది, అనగా గురుశుక్రమౌఢ్యములయందు నీశ్లోకములో జెప్పిన వివాహాదిశుభకార్యములను జేయగూడదనుట.

### మౌఢ్యేకర్తవ్యాని.

శ్లో॥ భుజంగమూలగ్రహరోగశాంతిష్వలబ్ధయోగే గ్రహణాభిషేకే।
దోషప్రయుక్తేష్వఖిలవ్రతేషుచోత్పాతశాంతౌనచమౌఢ్యదోషః॥

టీ॥ భుజంగమూలగ్రహరోగశాంతిషు-భుజంగమూలఆశ్లేషామూలాది గండనక్షత్రములయొక్క శాంతియందును, గ్రహ-గ్రహచారసంబంధమైన శాంతియందును, రోగశాంతిషు - వ్యాధివిషయములైన, జపహోమదానాదిశాంతులయందును, అలబ్ధయోగే-హితాల్లబ్ధంబయిన, గ్రహణాభిషేకే-గ్రహణసంబంధమైన శాంతియందును, అభిషేక-అభిషేకమునందును, దోషప్రయుక్తేషు-దోషసహిత కార్యములయందును, అఖిలవ్రతేషుచ-సమస్తవ్రతములయందును, ఉత్పాతశాంతౌ- ఆశసపాతకములైన మహోత్పాతములయొక్క శాంతియందును, మౌఢ్యదోషః-మూఢదోషము, న-లేదనుట. మూఢదోషాపవాదః - కాలప్రకాశికాయామ్.

శ్లో॥ ఏకోమౌఢ్యోభవేదన్యస్స్వోచ్చమిత్రాంశగోయది।
స్వరాశిమూర్తిగశ్చైవ మౌఢ్యదోషోనవిద్యతే॥

టీ॥ ఏకోమౌఢః-గురుశుక్రులలో నొకండస్తమించియుండగా, అన్యః-మరియొకండు, స్వోచ్చమిత్రాంశగః-తనయొక్క ఉచ్చమిత్రాంశములనుబొందినవాడైనను, స్వరాశిమూర్తిగశ్చైవ-స్వక్షేత్రమును బొందినవాడైనను, భవేద్యది-అయినట్లాయెనా, మౌఢ్యదోషః-మూఢదోషము, నవిద్యతే- లేకపోవుచున్నదియనుట.

శ్లో॥ జీవేలగ్నేబలోపేతే పాపాస్త్ర్యాయారిరాశిషు।
స్థితాశ్చేదస్తశుక్రస్య దోషోనాస్తీతిభార్గవః॥

టీ॥ జీవే-బృహస్పతి, లగ్నేషు- లగ్నమునందు, బలోపేతేసతి-బలసహితుడైయుండగా. పాపాః-కుజాది-పాపగ్రహములు, త్ర్యాయారిరాశిషు-తృతీయలాభషష్ఠస్థానములయందు, స్థితాశ్చేత్ - ఉండినట్లాయెనా, అ-



స్తశుక్రస్య-అస్తమించినశుక్రునియొక్క; దోషః-దోషము; నాస్తీతి- లేదని; భార్గవః-భార్గవమహామునియొక్క మతంబనుట.

శ్లో॥ గురోరస్తంగతోదోషో నాసిశుక్రోదయోయది।
ద్వయోరస్తమయస్స్యాచ్చే దపవాదైరభిద్యతే॥

టీ॥ శుక్రోదయోయది-శుక్రోదయంబయినట్లాయెనా, గురోః-బృహస్పతియొక్క, అస్తంగతో దోషః-అస్తమించినందువల్లనైన, దోషము, నాస్తి- లేదు, ద్వయోః - గురుశుక్రులకిద్దరికి, అస్తమయః-అస్తమించుట, స్యాచ్చేత్ -అయినట్లాయెనా, అపవాదైః-విశేషవచనములచేత, నభిద్యతే-భేదింపబడదు. అనగా మూఢదోషముగలదని తాత్పర్యము.

### అథ వర్షమాసషష్ట్యంతవర్జ్యాః.

శ్లో॥ వర్షాంతేవర్జయేత్పక్షం మాసాంతేచదినత్రయం।
ఋక్షాంతేఘటికేద్వేచ గ్రహణేదినసప్తకమ్॥

టీ॥ వర్షాంతే- సంవత్సరాంతమునందు, పక్షం-పదియేను దినములు, మాసాంతే-మాసాంతమునందు, దినత్రయం- 3 - దినములును, ఋక్షాంతే-నక్షత్రాంతమునందు, ఘటికేద్వేచ - రెండుఘడియలున్ను, గ్రహణే-గ్రహణమునందు, దినసప్తకం, యేడుదినములున్ను, వర్జయేత్ - పరిత్యజింపవలయునుట. కశ్యపః.

శ్లో॥ మాసాంతేత్రిదినంనేష్టం వర్షాంతేదినపంచకం।
షష్ట్యంతేవత్సరస్త్యాజ్యో షణ్మాసంవా విసర్జయేత్॥

టీ॥ మాసాంతే-మాసాంతరమునందు, త్రిదినం- 3 -దినములును, నేష్టం-శుభకరములైనవిగావు, వర్షాంతే - సంవత్సరాంతరమునందు- దినపంచకం-ఐదుదినములున్న, షష్ట్యంతే - ప్రభవాది షష్టిసంవత్సరాంతరమునందు, సంవత్సరం-వొకసంవత్సరమున్న, త్యాజ్యః-విడిచిపెట్టదగినది, షణ్మాసంవా - షష్ట్యంతమునందు ఆరుమాసములైనను, విసర్జయేత్- త్యజింపవలయున్ననుట.

శ్లో॥ ప్రాకృతాబ్దో గురోరబ్దో సౌరాబ్దస్త్రివిధ స్మృతః।
తేషామాదౌ తథాంతేచ వర్జయేచ్చ దినత్రయమ్॥

టీ॥ ప్రాకృతాబ్దః-చాంద్రమానాబ్దంబనియు, గురోరబ్దః-బార్హస్పత్యాబ్దంబనియు, సౌరాబ్దః-సౌరాబ్దంబనియు, త్రివిధః-3-విధంబులుగలదని, స్మృతః-స్మరింపబడినది, తేషాం-ఆచాంద్రమాన బార్హస్పత్యమానసౌ

రమాసాబ్దంబులలోపల, ఆద్యా-మొదటిదియైన చాంద్రమాసాబ్దమునందు ను, తథా-ఆప్రకారముగా, అంతేచ-సౌరమాసాబ్దంబునందు, దినత్రయం-3-దినములును, వర్జయేత్-విడిచిపెట్టవలయుననుట.

శ్లో॥ అంగవంగకళింగేషు మాసషట్కంవివర్జయేత్ ।
ఆంధ్రదేశేషుసర్వత్ర త్రిమాసంవరయేద్బుధః॥

టీ॥ అంగవంగకళింగేషు-అంగవంగకళింగదేశములందు; మాసషట్కం-ఆరుమాసములను; వివర్జయేత్ - విడువవలయు; ఆంధ్రదేశేషుసర్వత్ర-తెలుగుదేశముల నుందంతట; త్రిమాసం - ౩-మాసములును; బుధః-తెలిసినవాడు; వర్జయేత్-త్యజింపవలయుననుట.

జన్మమాసాదివర్జ్యం.

శ్లో॥ జన్మోదయేజన్మరాశౌ జన్మర్క్షేజన్మవాసరే ।
జన్మమాసేచదంపత్యో ర్వివాహోత్యంతదుఃఖదః॥

టీ॥ జన్మోదయే-జననకాలలగ్నమునందును; జన్మరాశౌ-జన్మనక్షత్రరాశియందును, జన్మర్క్షే-పుట్టిననక్షత్రమందును; జన్మవాసరే-పుట్టినదినమునందును; దంపత్యోః-జాయాపతులకు; వివాహః-ఉద్వాహము; అత్యంతదుఃఖదః - మిక్కిలిదుఃఖకరంబనుట.

శ్లో॥ సాంఘాతికేజన్మనిసాముదాయె వైనాశికేకర్మణిమానసర్క్షే ।
చౌలవ్రతేహోమువిధిర్నకార్యః కర్తుఃక్రియానష్టకరీభవేత్సా॥

టీ॥ సాంఘాతికే-సాంఘాతికనక్షత్రమందును; జన్మని-జన్మతారయందును, సాముదాయె-సాముదాయనక్షత్రమందును; వైనాశికే-వైనాశికనక్షత్రమందును; కర్మణి=కర్మనక్షత్రమందును; మానసర్క్షే=మానసాఖ్యనక్షత్రమునందును; చౌలవ్రతే=చూడాకర్మోపనయనములును; హోమువిధిః=వివాహమును; నకార్యం=చేయదగినవిగావు, కర్తుః=చేసినవానికి, సాక్రియా=ఆచూడాకర్మాదివిధానము, నష్టకరీ = నాశకరంబయినది, భవేత్ - అగుననుట.

వివాహయోగ్యాయోగ్యమాసాః.

శ్లో॥ మాఘఫాల్గునవైశాఖ జ్యేష్ఠమాసాశ్శుభప్రదాః ।
మధ్యమాకార్తికోమార్గ శీర్షోవైనిందితాఃపరే ॥

టీ॥ మాఘఫాల్గునవైశాఖజ్యేష్ఠమాసాః=మాఘఫాల్గునవైశాఖజ్యేష్ఠమాసములు, శుభప్రదాః=శుభకరములైనవి, అనగానుత్తమంబులు. కార్తికః=కార్తికమాసమును, మార్గశీర్షోవై=మార్గశీర్షమును,



మధ్యమా=మధ్యములైనవి, పరే=శేషించిన మాసములు, నిందితాః=నింధింపబడినవి, అనగా నధమములనుట॥

శ్లో॥ అజగోయుగ్మకుంభాళి మృగరాశిగతేరవౌ ।
ముఖ్యఃకర్కగ్రహంత్వన్య రాశికేనకదాచన ॥

టీ॥ రవౌ-సూర్యుడు, అజగోయుగ్మకుంభాళిమృగరాశిగతేసతి-మేషవృషభమిథునకుంభవృశ్చికమకరరాసులను బొందియుండగా, కరగ్రహః-వివాహము, ముఖ్యః-శ్రేష్ఠంబైనది, అన్యరాశికేతు - ఇతరరాసులయందైన, కదాచన-ఒకానొకప్పుడు, న-వివాహము చేయగూడదు.

శూన్యమాసాః.

శ్లో॥ ఉత్తరాయణగేసూర్యే మీనచైత్రంతు వర్జయేత్ । మీనచైత్రోధనుఃపుష్యో మిథునాషాఢకోపిచ । కన్యాభాద్రపదోమాస శ్శూన్యమాసాఃప్రకీర్తితాః। టీ॥ సూర్యే-సూర్యుడు, ఉత్తరాయణగేసతి-ఉత్తరాయణమును బొందియుండగా, మీనచైత్రంతు-మీనచైత్రమాసమును, వర్జయేత్ - విడిచిపెట్టవలయును, మీనచైత్రః - మీనచైత్రమును, ధనుఃపుష్యః-ధనూరాశియుక్తంబయినపుష్యమాసమును, మిథునాషాఢకోపిచ-మిథునరాశిసమేతంబయిన ఆషాఢమాసమును, కన్యాభాద్రపదః - కన్యారాశితోగూడిన భాద్రపదమాసమును, శూన్యమాసాః-శూన్యమాసంబులని, ప్రకీర్తితాః - చెప్పబడినవి. అనగా నట్టిమాసములయందు వివాహము సేయదగదనుట.

శ్లో॥ పౌష్యేనదూష్యమకరేణయుక్తశ్చైత్రస్తథామేషసమన్వితశ్చ ।
శుచిశ్చకేచిన్మిథునేనయుక్తో వివాహకార్యేశుభదంవదంతి ॥

టీ॥ మకరేణయుక్తః-మిథునయుక్తంబయిన, శుచిశ్చ-ఆషాఢమాసమును, నదూష్యః-నిందింపదగినదిగాదు, యేతేషు - యీమాసములయందు, కేచిత్-కొందరు, వివాహకార్యం-ఉద్వాహకార్యమును, శుభం-శుభప్రదంబయినదానినిగా, వదం-చెప్పుచున్నారనట.

శ్లో॥ ముండనంమీనచైత్రేతు ముండనం మేషచైత్రకే ।
ముండనంమండనంచైవ మేషచైత్రేవిధీయతే ॥

టీ॥ మీనచైత్రేతు-మీనచైత్రమునందైన, ముండనం-వపనయనవ్రతమును, మేషచైత్రకే-మేషసహితంబగు చైత్రమాసమునందు, మండనం-వివాహకార్యమును చేయవచ్చును, మేషచైత్రేతు - మేషచైత్రమునందై

న, ముండనం-వుపనయనమును, మండనం-వివాహమును, విధీయతే - విధింపబడుచున్నదియనుట.

సూర్యస్యార్ద్రాప్రవేశే శుభకర్మవర్జ్యంగార్గ్యః.

శ్లో॥ ఆర్ద్రాదికేస్వాతివిరామకాలే నక్షత్రబృందేదశకేతథైవ।
వివాహచౌలవ్రతబంధనాఖ్యం సురప్రతిష్ఠాంచనకార్యమేవ॥

టీ॥ ఆర్ద్రాదికే - ఆర్ద్రానక్షత్రము మొదలుగా గలిగినట్టియు, స్వాతి, విరామకాలే-స్వాతినక్షత్రంబంతముగా గలిగినట్టి, దశకే-పదియైన, నక్షత్రబృందే-నక్షత్రసమూహమునందు, తథైవ-అప్పుడు, వివాహచౌలవ్రతబంధనాఖ్యం - వివాహచూడాకర్మోపనయనములున్ను, సురప్రతిష్ఠాచ-దేవతాప్రతిష్ఠయును, నకార్యమేవ-చేయుందగినవిగాదనుట.

కాశ్యపే.

శ్లో॥ జ్యేష్ఠమాసేయదాసూర్యో రుద్రర్క్షేచార్ధభోగవాన్।
వివాహాదిశుభంకార్యం కేచిదాహుస్త్రయోంశకాః॥

టీ॥ జ్యేష్ఠమాసే-జ్యేష్ఠమాసమునందు, యదా-ఎప్పుడు, సూర్యః-సూర్యుడు, రుద్రర్క్షేచ-ఆర్ద్రానక్షత్రమందును, అర్ధభోగవాన్-సగము ననుభవించుచున్నాడో, తదా-అప్పుడు, వివాహాదిశుభం-వివాహము మొదలైనశుభకార్యములు, కార్యం-చేయనచ్చును, కేచిత్-కొందరు మునులు, త్రయోంశకాః - ఆర్ద్రానక్షత్రములలో మూడుపాదములు, యోగ్యాః-వివాహాదియోగ్యంబులని, వదంతి-చెప్పుచున్నారనుట॥

ఆషాఢమాసనిషిద్ధవిషయము.

శ్లో॥ శుచిమాసేనసంధాయాః ప్రవేశంశ్వశురమందిరం।
వర్జయేన్మతిమాన్ తత్ర మునయోపివదంతిహి॥

టీ॥ మతిమాన్-బుద్ధిమంతుడైనవాడు, శుచిమాసే-ఆషాఢమాసమునందు, శ్వశురమందిరం-అత్తవారింటిసిగూర్చిన, నూఢాయాః ప్రవేశం-నూతనవధూప్రవేశమును, వర్జయేత్-విడిపించవలసినది, తథా-అప్రకారముగా, తత్ర-ఆషాఢమాసమునందు, మునయోపి-ఇతరమునీశ్వరులును, వదంతిహి-చెప్పుచున్నారు. అనగా ఆషాఢమాసమునందు పెండ్లియైనవధూ గృహప్రవేశము సేయుగూడదని తాత్పర్యము.

శ్లో॥ చాతుర్మాస్యేనమాసస్యాద్గంధర్వాఖ్యకరగ్రహః।
మాసప్రాధాన్యకర్మాణి కర్తవ్యానిమనీషిభిః॥



టీ॥ చాతుర్మాస్యే-ఆషాఢమాసము మొదలుకొని నాలుగుమాసముల యందు, గంధర్వాఖ్యకరగ్రహః-అష్టవిధ వివాహంబులలోకల గాంధర్వంబనియెడు పాణిగ్రహము, దూష్యః-దూషింపదగినది, నస్యాత్ - గాకపోవుచున్నది, తత్ర-ఆనాలుగుమాసములయందు, మనీషిభిః-విద్వాంసులచేత, మాసప్రాధాన్యకర్మాణి - మాసప్రధానముగా చేయదగిన వ్రతాదికార్యములు, కర్తవ్యాని-చేయదగినవియనుట.

స్త్రీలక్షణమ్.

శ్లో॥ కుర్యాచ్ఛ్వశురయోఃపాద వందనంభర్తృతత్పరా।
ద్వారోపసేవనంనిత్యం గవాక్షేక్షణంతథా॥

టీ॥ స్త్రీ-ఆడుపడుచు, శ్వశురయోః-అత్తమామలకు, నిత్యం-నిరంతరమును, పాదవందనం-పాదములనుగూర్చి నమస్కారమును, తథా - అప్రకారము, భర్తృతత్పరా-పతియందత్యంతాసక్తి గలిగినదియై, ద్వారోపసేవనం-పెనిమిటివచ్చుపర్యంతము వాకిటగాచియుండుటయున్ను, గవాక్షేక్షణం-గవాక్షనిరీక్షణమున్ను, కుర్యాత్ - చేయవలయుననుట.

శ్లో॥ వివాహేబలమావశ్యం దంపత్యోర్గురుసూర్యయోః।
చేత్పూజాం యత్నతఃకుర్యాద్దుర్బలప్రదయోస్తయోః॥

టీ॥ వివాహే-వివాహమునందు, దంపత్యోః-జాయాపతులకు, గురుసూర్యయోః-గురుసూర్యులయొక్క, బలం-బలము, ఆవశ్యం-ముఖ్యంబయినది, దుర్బలప్రదయోశ్చేత్ - దౌర్బల్యము నిచ్చువారైనట్లాయెనా, తయోః-ఆ గురుసూర్యులకు, యత్నతః-ప్రయత్నపూర్వకముగా, పూజాంకుర్యాత్ పూజ చేయవలయుననుట.

శ్లో॥ సుభేక్షితయుతాశ్శస్తా వృద్వాహేభాదయో మతాః। సుభషడ్వర్గసంలగ్నే మహాదోషవివర్జితే। జామిత్రశుద్ధిసంయుక్తే వివాహశ్శుభదోమతః॥

టీ॥ వృద్వాహే-వివాహమునందు, అఖిలర్క్షాదయః-సమస్తరాసులును, సుభేక్షితయుతాః-శుభగ్రహములచేత వీక్షితంబులును సంయుక్తంబులునునై, శస్తాః-ప్రసిద్ధంబులగుచున్నవి, శుభషడ్వర్గ - శుభగ్రహషడ్వర్గమును బొందినట్టియు, మహాదోషవివర్జితే-ఏకవింశతి మహాదోషంబులచే విడువబడినదంబయినట్టియు, జామిత్రశుద్ధిసంయుక్తే - సప్తమశుద్ధితో గూడినట్టి, లగ్నే-ముహూర్తమునందు, వివాహః-వివాహము, శుభదః - శుభప్రదంబయి, మతః-సమ్మతంబయినదియనుట॥

### పుష్కరాంశాః.

శ్లో॥ ఏకవింశో మనుశ్చైవ జవాశ్చమునయః క్రమాత్ ।
మేషాదిమీనపర్యంతం పుష్కరాంశాః ప్రకీర్తితాః ।

టీ॥ ఏకవింశః-ఇరువదియొకటవ భాగమును, మనుశ్చైవ-పదునాలుగవ భాగమును, జనాశ్చ-ఇరువదినాలుగవ భాగమును, మునయః - ఏడవ భాగమును, క్రమాత్ - మేషాదిక్రమముగాను, మేషాదిమీనపర్యంతం- మేషము మొదలుకొని మీనపర్యంతమును, పుష్కరాంశాః-పుష్కరాంశములు, ప్రకీర్తితాః-చెప్పబడినవియనుట.

శ్లో॥ శ్వసురోర్కస్సితశ్శ్వశ్రూః స్త్రీణామస్తపతిఃపతిః ।
తేషూచ్చాదిస్థితేష్వేషు శుభంనీచారిగేష్వసత్ ॥

టీ॥ స్త్రీణాం=స్త్రీలకు, అర్కః=సూర్యుడు, శ్వసురః=మామ, సితః=శుక్రుడు, శ్వశ్రూః=అత్త, అస్తపతిః=శనైశ్చరుడు, పతిః=భర్త, తేషు=ఆసూర్య శుక్ర శనైశ్చరుడు, వుచ్చాదిస్థితేషు=వుచ్చమూల త్రికోణస్వక్షేత్రమిత్రక్షేత్రములను బొందియుండగా, శుభం = శుభములు గలుగును, ఏషు-ఈగ్రహములు, నీచారిగేషు=సత్సు నీచ శత్రుక్షేత్రములనుబొందియుండగా, అసత్=శుభము గలుగకపోవుచున్నదియనుట.

### వివాహవేదికాలక్షణమ్.

శ్లో॥ హస్తోచ్ఛ్రితాంహస్తచతుష్టయేన విస్తీర్ణితాంమందిరవామభాగే।
విచిత్రితాంస్తంభచతుష్కయుక్తాం సోపానరమ్యాంచవివాహవేదిమ్॥

టీ॥ హస్తోచ్ఛ్రితాం=ఒకహస్తప్రమాణంబున్నతంబయినట్టిన్ని, హస్తచతుష్టయేన = నాలుగు హస్తముల ప్రమాణము, విస్తీర్ణితాం=విశాలంబయినట్టిన్ని, స్తంభచతుష్టయుక్తాం=నాలుగు స్తంభములతోఁగూడినట్టిన్ని, సోపానరమ్యాం=మెట్లచేత సుందరమైనట్టిన్ని, విచిత్రితాం=నానాచిత్రంబయినట్టి, వివాహవేదిం=పెండ్లియరుగును, మందిరవామభాగే=గృహంబునకీశాన్యభాగమునందు నిర్మించవలయుననుట.

### వివాహపీఠలక్షణమ్.

శ్లో॥ కుర్యాద్వివాహపీఠంతు శుభ్రలక్షణసంయుతం। సప్తత్రింశతికం దీర్ఘ మాయామంపంచకంతథా । షణ్ణంతంచాంగుళానాం వివాహేపీఠముచ్యతే॥ టీ॥సప్తత్రింశకందీర్ఘం=ముప్పదియేడంగుళముల పొడవుగలిగినట్టి । తథా=అప్రకారము । పంచకమాయామం=ఐదంగుళముల వెడల్పుగలిగినట్టి । అంగుళానాంషణ్ణంతంచ=ఆరంగుళముల యెత్తు గలిగినట్టి । శుభలక్షణసంయుతం = శుభకరములైన పసుపుకుంకుమతోరణము మొదలుగాగల చిహ్నంబులుగలిగినట్టి । వివాహపీఠంతు-పెండ్లిపీటను। కుర్యాత్ = యేర్పరచవలసినది । ఇతి = ఈప్రకారము । వివాహే =వివాహమునందు। పీఠం= పెండ్లిపీటయొక్కలక్షణము। ఉచ్యతే=చెప్పబడుచున్నది॥



### పంచకం.

శ్లో॥ తిథివారోడుభిర్యుక్తం తత్కాలోదయమిశ్రితం ।
నవసంఖ్యాహరద్భాగం శేషంపంచకమీరితమ్ ॥

టీ॥ తిథివారోడుభిః-తథివారనక్షత్రములతోడ,యుక్తం-కూడినట్టిన్ని,తత్కాలోదయమిశ్రితం - తత్కాలలగ్నముతో గలసిన మొత్తము, నవసంఖ్యాహరద్భాగం-తొమ్మిదింట హరించిన భాగము గలది యగుచుండగా, శేషం-మిగిలినసంఖ్య, పంచకం - పంచకమనంబడును- అనగా ౩-౫-౭-౯-మిగిలినట్లయితే పంచకరహితంబయినదియని తెలియవలయుననుట.

శ్లో॥ ఏకోమృత్యుర్ద్వయంవహ్నిశ్చత్వారోరాజపంచకం ।
షట్చోరఅష్టరోగస్స్యాదిత్యేతత్పంచకంస్మృతమ్ ॥

టీ॥ ఏకః-ఒకటిమిగిలితే, మృత్యుః-మృత్యుపంచకము,ద్వయం-రెండు, వహ్నిః-అగ్నిపంచకము, చత్వారః-నాలుగు, రాజపంచకం-రాజపంచకము, స్యాత్-అగుచున్నది, ఇతి-ఈప్రకారము, ఏతత్-ఈచెప్పినది, పంచకం-పంచకంబని, స్మృతం-స్మరింపబడినది, అనగా నిచ్చట జెప్పిన పంచకములు మంచివిగావనుట.

శ్లో॥ సేవాయాంరాజకంమార్గే చోరంరాజాగ్నియాలయే ।
మౌంజీబంధనవుద్వాహే రోగంమృత్యుంచవర్జయేత్ ॥

టీ॥ సేవాయాం-రాజునుసేవింపబోవునప్పుడు, రాజకం-రాజపంచకమును, మార్గే-ప్రయాణమునందు, చోరం=చోరపంచకమును, ఆలయే-నూతనగృహారంభమునందు, రాజాగ్నిం - రాజపంచకమును అగ్నిపంచకమును, మౌంజీబంధకే-ఉపనయనమునందు, వుద్వాహే=వివాహమునందును, రోగం-రోగపంచకమును,మృత్యుంచ-మృత్యుపంచకమును,వర్జయేత్-విడిచిపెట్టవలయుననుట.

శ్లో॥ త్యజేద్భానువారేతురోగంశనౌమృత్యుకంభూమిపుత్రేతువహ్నిం।
గురౌసోమవారేచరాజానమేవం బుధేభార్గవేతస్కరాఖ్యమ్ ॥

టీ॥ భానువారేతు-ఆదివారమునాడైతే, రోగం-రోగపంచకమును, శనౌ-శనివారమునందును, మృత్యు-మృత్యుపంచకమును, భూమిపుత్రేతు-అంగారకవారమునందైతే, వహ్నిం-అగ్నిపంచకమును, గురౌ-గురువారమునందును, సోమవారేచ-యిందువారమునందును, రాజానం-రాజపంచకమును, ఏవం-ఈప్రకారముగా, బుధే-సౌమ్యవారమునందును, భార్గవే-శుక్రవారమునందును, తస్కరాఖ్యం-చోరపంచకమును, త్యజేత్ - పరిత్యజింపవలయును.

శ్లో॥ చోరంరోగంత్యజేద్రాత్రౌ దివారాజాగ్నిమేవచ ।
అర్ధరాత్రేత్యజేన్మృత్యు పంచకంయత్రదృశ్యతే ॥

టీ॥ రాత్రౌ-రాత్రికాలమునందు, చోరంరోగం-చోరరోగపంచకములను దివా-పగటియందు, రాజాగ్నిమేవచ - రాజవహ్నిపంచకములను, అర్ధరాత్రే-నిశీధకాలమునందు, మృత్యు-మృత్యుపంచకమును, త్యజేత్ - విడిచిపెట్టవలసినది, యత్ర-యేవారమునందు, పంచకం చోరరాజాగ్ని-మృత్యుపంచకములలో నేదియైనను, దృశ్యతే-గనపడుచున్నదో యది త్యజింపవలసినదియని పఠాంతరంబనుట.

## స్వల్పదోషాః.

శ్లో॥ వుపగ్రహాఖ్యందూష్యంచ భగ్రహంయుద్ధదూషితం ।
విరుద్ధయోగనాడ్యశ్చ పంగ్వంధగ్రహజన్మభమ్ ॥

టీ॥ దూష్యం-దూషింపబడిన, వుపగ్రహాఖ్యం-వుపగ్రహంబను పేరుగల దోషమును, యుద్ధదూషితం-యుద్ధమునందు దూషింపబడిన; భగ్రహం-భగ్రహంబను దోషమును, విరుద్ధయోగనాడ్యః - విరుద్ధంబులైన మరణయోగనాళ్ళయోగాదులయొక్క గడియలును; పంగ్వంధ గ్రహజన్మభం-కుంటిరాసులు, గుడ్డిరాసులు, జన్మనక్షత్రములును, ఈ చెప్పినవి స్వల్పదోషంబులని తెలియవలసినదియనుట.

## ఏతద్దోషాణాందేశవ్యవస్థా.

శ్లో॥ వుపగ్రహార్క్షం కురుబాహ్లీకేషు కళింగవంగేషుచలత్తసంభవం ।
సౌరాష్ట్రఘూర్జరేషుచ పాతజన్యం శేషేతుదేశేనవిరుద్ధదోషః ॥

టీ॥ కురుబాహ్లీకేషు-కురుదేశ బాహ్లీకదేశములయందు; వుపగ్రహార్క్షం-వుపగ్రహనక్షత్రదోషమును; కళింగవంగేషుచ-కళింగవంగదేశములయందు; లత్తసంభవం-లత్తవలనంబుట్టినదోషమును; సౌరాష్ట్రఘూర్జరేషు



చ-సౌరాష్ట్రఘూర్జరదేశములయందు; పాతజన్యం-పాతవల్లబుట్టినదోషమును అవుచున్నది; శేషేతుదేశే - మిగిలినదేశములయందైతే; విరుద్ధదోషః - ఈచెప్పిన విరుద్ధదోషంబులు లేదని తెలియవలయుననుట.

శ్లో॥ ఏమాసదగ్ధాదయఏవదోషా వివర్జనీయాఃఖలుమధ్యదేశే ।
దుస్స్వప్నదుర్దర్శనదుర్నిమిత్త దుశ్శాకునాద్యా అపియత్రతత్ర ॥

టీ॥ మాసదగ్ధాదయః-శర్మనక్షత్రదగ్ధనక్షత్రము మొదలైనవి, యే-యేవో, తేదోషాః-ఆదోషంబులన్నియు, మధ్యదేశే-మధ్యదేశంబునందు, వివర్జనీయాఃఖలు-విడువదగినవిగదా, దుస్స్వప్నదుర్దర్శన దుర్నిమిత్తదుశ్శాకునాద్యా-అతికష్టములగు దుష్టస్వప్నదర్శనములు అశనిపాతము మొదలగు దుర్నిమిత్తములు దుష్టశకునములు మొదలైనవియన్నియును, యత్ర - ఏదేశమునందు గనుపడుచున్నవో, తత్ర - ఆదేశమునందెల్ల పరిత్యజింపవలసినదియనుట.

శ్లో॥ వజ్రేతుఘటికాషట్కం జ్వాలాఖ్యేఘటికాష్టకమ్ ।
త్రిపంచోత్పాతమృత్యోశ్చ నవస్యుర్యమకంటకే ॥

టీ॥ వజ్రే-వజ్రనామయోగమునందు, ఘటికాషట్కం - ఆరుగడియలున్ను; జ్వాలాఖ్యే-జ్వాలాముఖనామయోగమునందు, ఘటికాష్టకం-యెనిమిదిగడియలున్ను, ఉత్పాతమృత్యోః-ఉత్పాతమృత్యునామయోగములయందు, త్రిపంచ-క్రమముగామూడు ఐదుగడియలున్ను, యమకంటకే-యమకంటకయోగమునందు, నవ-తొమ్మిదిఘడియలున్ను, వర్జ్యాః-వర్జింపదగినవి, స్యుః-అగుచున్నవియనుట.

## దోషభంగాః.

శ్లో॥ శుక్రఃపంచసహస్రాణి బుధఃపంచశతానిచ ।
లక్షమేకంతుదోషాణాం గురుఃకేంద్రేవ్యపోహతి ॥

టీ॥ కేంద్రే - కేంద్రమందుండిన, శుక్రః-శుక్రుండు, పంచసహస్రాణి-ఐదువేలదోషములను, బుధః-కేంద్రమందున్న బుధుడు, పంచశతానిచ-ఐదునూర్లదోషంబులనున్ను, కేంద్రగురుః-కేంద్రస్థుండైన బృహస్పతి, దోషాణాం-దోషములయొక్క, ఏకంలక్షం-ఒకలక్షనున్ను, వ్యపోహతి-నశింపజేయుచున్నాడనుట.

శ్లో॥ ఏలగ్నదోషాఃకునవాంశదోషాః పాపగ్రహైర్దృష్టినిపాతదోషాః ।
లగ్నేగురుస్తాన్విమలీకరోతి బీజంయథాంభఃకతకద్రుమస్య ॥

టీ॥ లగ్నగురుః-వివాహలగ్నస్థితుండైనగురుడు, లగ్నదోషాః-లగ్నదోషములున్ను, కునవాంశదోషాః-కునవాంశదోషములున్ను, పాపగ్రహైః దృష్టినిపాదదోషాః-పాపగ్రహములులగ్నమునం జూచినందువలన గలిగినదోషములున్ను, ఏ-ఏ, తాన్-ఆదోషంబులన్నిటిని, విమలీకరోతి-పరిశుద్ధములనుగా జేయుచున్నాడు. అందుకు దృష్టాంతరంబెట్లంటే, కతకద్రుమస్య-చిల్లచెట్టుయొక్క, బీజం-వి త్తనము, అంభోయథా-ఉదకమునవలెనని యెఱుంగవలయుననుట.

శ్లో॥ గురుస్సుదీప్తస్తు కేంద్రసంస్థితస్స్వవర్గసంస్థో భృగుజోబుధోవా।
బలాధికోలగ్నగతోపి శేషతో నిహంతిదోషాన్సకలాంస్తథావిధా

టీ॥ గురుః-బృహస్పతి, సుదీప్తః-అస్తంగతత్వంబు నొందక మిక్కిలిప్రకాశనూనుండైనను, కేంద్రసంస్థితః-లగ్నకేంద్రమునందుండిన వాడై, స్వవర్గసంస్థః-స్వకీయశుభషడ్వర్గమునందున్న వాడైనను, భృగుజః - శుక్రుండైనను, బుధోవా-సౌమ్యుండైనను, బలాధికః - షడ్బలయుక్తుండై, లగ్నగతః - లగ్నమునంబొందియుండినట్లయితే, తథావిధాన్ - పూర్వోక్తంబులైన, సకలాన్దోషాన్ - సమస్తదోషంబులను, విశేషతః - అతిశయంబుగా, నిహంతి-కొట్టుచున్నాడనుట.

శ్లో॥ కావ్యోగురుర్వాసౌమ్యోవా యదాకేంద్రత్రికోణగః।
నశ్యంతిసకలాన్దోషాన్ పాపానీవహరిస్మృతేః॥

టీ॥ కావ్యః-శుక్రుడైనను, గురుర్వా-జీవుండైనను, సౌమ్యోవా-బుధుండైనను, యదా-ఏముహూర్తమునందు, కేంద్రత్రికోణగః-కేంద్రత్రికోణములను బొందుచున్నాడో, తస్మిన్-ఆముహూర్తమునందలి, సకలదోషాః-సమస్తదోషంబులు, హరిస్మృతేః-విష్ణుస్మరణమువల్ల, పాపానీవ-దురితంబులువలె, నశ్యంతి-నశించుచున్నవియనుట.

శ్లో॥ ముహూర్తలగ్నషడ్వర్గకునవాంశగ్రహోద్భవాః।
ఏదోషాస్తాన్నిహంత్యేవ యత్త్రైకాదశగశ్శశీ॥

టీ॥ ఏకాదశః-పదకొండింటనుండిన, శశీ-చంద్రుడు, యత్ర-ఏలగ్నమునందలి; ముహూర్తలగ్నషడ్వర్గ కునవాంశ గ్రహోద్భవాః - ముహూర్తలగ్నషడ్వర్గను నవాంశగ్రహములవల్ల పుట్టినంబులైన, దోషాః-దోషములు, ఏ-ఏవో, తాన్-ఆదోషంబులనన్నిటిని, నిహంత్యేవ - కొట్టివేయుచున్నాడనుట.



శ్లో॥ యత్త్రైకాదశగస్సూర్యో దోషానాశంయయుస్తదా।
స్మరణాదివరుద్రస్య పాపంజన్మశతోద్భవమ్॥

టీ॥ యత్ర-యేలగ్నమునందు, సూర్యః-సూర్యుడు, ఏకాదశగః- పదకొండవయింట నుండుచున్నాడో, తదా-ఆలగ్నమునందలి, దోషాః-దోషములు, నాశం-నాశమును, యయుః-పొందుచున్నవి, యెట్లన్నను, రుద్రస్యస్మరణాత్-శివస్మరణమువల్ల, జన్మశతోద్భవం-అనేకజన్మములయందుద్భవించిన, పాపమివ-దురితంబువలెనని తెలియవలయుననుట.

శ్లో॥ బుధోపిమిత్రర్క్షగతస్తదంశస్తసోపివా తేననిరీక్షితోవా।
చేల్లగ్నగో దోషచయంనిహంతి రామోయథా రావణదైత్యబృందమ్॥

టీ॥ బుధోపి-బుధుడును, మిత్రర్క్షగతః-మిత్రనక్షత్రములను బొందినవాడైనను, తదంశసంస్థోపివా-ఆమిత్రరాశ్యంశములయందున్నవాడైనను, తేననిరీక్షితోవా-ఆమిత్రులచేతజూడంబడినవాడైనను, లగ్నగచ్ఛేత్ - లగ్నమునను౦డినట్లయితే, దోషచయం-దోషపురాశిని, నిహంతి-కొట్టుచున్నాడు, ఈయర్థంబునందు దృష్టాంతరంబెట్లంటే, రామః-శ్రీరాములు, రావణదైత్యబృందంయథా-రావణాసురుని నితరరాక్షస సమూహమును సంహరించినవిధంబని తెలియవలయుననుట.

శ్లో॥ లగ్నస్థోభార్గవోజీవో యదివాచంద్రనందనః।
నాశయత్యఖిలాందోషాన్ తూలసంఘమివానలః॥

టీ॥ భార్గవః-శుక్రుండైనను, జీవః-గురుండైనను, చంద్రనందనోవా-బుధుండైనను, లగ్నస్థోయది-లగ్నమునందుండినట్లాయెనా, అఖిలాన్-సమస్తంబులైన, దోషాన్-దోషంబులను, అనలః-అగ్ని, తూలసంఘమివ-దూదిరాశిని గాల్చుతెరంగున, నాశయతి-నశింపజేయుచున్నాడనుట.

శ్లో॥ కాణాంధబధిరోద్భూతా దగ్ధలగ్నాదికోద్భవాః।
తేదోషానాశమాయాంతి కేంద్రసంస్థాశ్శుభగ్రహాః॥

టీ॥ కాణాంధబధిరోద్భూతాః-కుంటిగుడ్డిచెవిటిరాసులవల్ల నుత్పన్నంబులైనట్టిన్ని, దగ్ధలగ్నాదికోద్భవాః-దగ్ధలగ్నము మొదలైన వాటివలన నుద్భవించినట్టిన్ని, దోషాః-దోషంబులు, యే-యేవో, తే-ఆదోషంబులు, శుభగ్రహాః-గుర్వాదిశుభగ్రహంబులు, కేంద్రసంస్థాః-కేంద్రములయందుండుచుండగా, నాశం-నాశమును, ఆయాంతి-పొందుచున్నవియనుట.

శ్లో॥ వృశ్చగశ్శుభయేకోపి లగ్నగోదోషసంచయమ్।

హంతిపాపాన్ హరితిథౌ చోపవాసవ్రతంయథా॥

టీ॥ శుభః-శుభగ్రహము, ఏకోపి-ఒకటియైనప్పటికిని, వుచ్చగః-వుచ్చను బొందినదియైనను, లగ్నగః-లగ్నమును బొందినదియైనను, దోషసంచయం-దోషపుంజమును, హంతి-కొట్టుచున్నది, యెట్లన్నను; హరితిథౌచ-ఏకాదశియందును, ఉపవాసవ్రతం-ఉపవాసవ్రతము, పాపంయథా-కిల్బిషంబువలెనని తెలియవలయుననుట.

శ్లో॥ ఏకోపిమిత్రరాశిస్థశ్శుభోయదివిలగ్నగః।
హంతిదోషాన్ మహాదోషాన్ శివరాత్రివ్రతంయథా॥

టీ॥ శుభః-శుభగ్రహము, ఏకోపి-ఒకటియైనప్పటికిని, మిత్రరాశిస్థః-మిత్రరాశియందున్నదియైనను, విలగ్నః-లగ్నమును బొందినదియై, స్యాద్యది-అయినట్లాయెనా, శివరాత్రివ్రతం-మహాశివరాత్రివ్రతము, మహాదోషాన్ యథా-మహాపాతకాదిదోషంబులవలె, దోషాన్-దోషంబుల, హంతి-కొట్టుచున్నదియనుట.

శ్లో॥ విపత్ప్రత్యరేచైవ చరమంచాద్యకంవినా।
స్వోచ్చస్వక్షగతశ్చంద్రశ్శుభదస్సర్వకర్మసు॥

టీ॥ చరమం-పరమమైత్రతారను, ఆద్యకంచజన్మతారనున్ను, వినా-విడిచిపెట్టి, విపది-విపత్తారయందును, ప్రత్యరేచైవ-ప్రత్యక్తారయందును, స్వోచ్చస్వక్షగతః-స్వోచ్చక్షేత్రములయందుండిన, చంద్రః-చంద్రుడు, సర్వకర్మసు-సమస్తశుభకరములయందు, శుభదః-శుభదాయకుండని యెరుంగవలయుననుట.

శ్లో॥ జన్మర్క్షలగ్నయోర్వాపి చంద్రశ్చేత్తుశుభేక్షితః।
కేంద్రేశుభేస్వవర్గేవా లగ్నాదుపచయేపివా॥

టీ॥ జన్మర్క్షలగ్నయోర్వాపి-జన్మతారాలగ్నములయందుండినప్పటికిని, చంద్రః-చంద్రుడు, శుభేక్షితః-శుభగ్రహవీక్షితుండయి, కేంద్రే-కేంద్రమునందైనను, శుభే-శుభకరంబైన, స్వవర్గేవా-స్వోచ్చమిత్రమూలత్రికోణములయందైనను, లగ్నాదుపచయేపివా-లగ్నమునకు నుపచయస్థానంబులగు తృతీయషష్టదశమైకాదశస్థానంబులయందైనను, స్థితశ్చేత్-వుండినట్లాయెనా, శస్తః-శుభప్రదుండగుచున్నాడనుట.

శ్లో॥ జీవేసితేకంటకస్థేవాపేవాత్రిషడాయకే।
వారర్క్షతిథియోగానాం దోషమాశువ్యపోహతి॥

టీ॥ జీవే=గురుండైనను, సితే=శుక్రుడైనను, కంటకస్థేసతి=కేంద్రములయందుండగాను, పాపే=పాపగ్రహములున్ను, త్రిషడాయగేసతి=తృతీయషష్ఠలాభస్థానములను బొందియుండగాను, వారర్క్షతిథియోగానాం=వారనక్షత్రతిథియోగములయొక్క, దోషం=దోషము, ఆశు=శీఘ్రముగా, వ్యపోహతి=నశించుచున్నదియనుట.

శ్లో॥ ఏవంగుణాగుణాన్వీక్ష్య లగ్నంనిశ్చిత్యయత్నతః।
సిద్ధాంతోక్తేనమార్గేణ లగ్నకాలంసమాపయేత్॥

టీ॥ ఏవం-ఈప్రకారముగా, గుణాగుణాన్-గుణాగుణదోషములను, వీక్ష్య-లెస్సగావిమర్శించి, యత్నతః-ప్రయత్నమువల్ల, లగ్నం-ముహూర్తమును, నిశ్చిత్య-నిశ్చయించి, సిద్ధాంతోక్తేనమార్గేణ-సిద్ధాంతమునందు జెప్పబడినమార్గముచేత, లగ్నకాలం-లగ్నసమయమును, సమాపయేత్-పొందింపవలయుననుట, అనగా సిద్ధాంతోక్తప్రకారముగా ముహూర్తము నిశ్చయము సేయవలయుననుట.

శ్లో॥ వైధవ్యంతరణిస్తనోతిహిమగుస్తామేవహంత్యాదరా। త్సౌమ్యో
దంపతిహాశశాంకతనయ సౌభాగ్య మాయచ్ఛతి। ఆయుర్దౌ గురుభార్గవౌమృదుగతిర్దారిద్ర్యదస్సర్వదా। రాహుశ్చాప్యనపత్యకృన్నిజగుణైర్లగ్నే వివాహేష్టభిః॥ టీ॥ వివాహేలగ్నే-వివాహముహూర్తమునందుండినట్లైతే, అష్టభిః-ఎనిమిదియైన, నిజగుణైః-తమతమయందుండు నైజగుణవిశేషములచేత, తరణిః-సూర్యుడు, వైధవ్యం-విధవత్వమును, తనోతి-విస్తరింపజేయుచున్నాడు, హిమగుః-చంద్రుడు, తామేవ-ఆకన్యకనే, ఆదరాత్-ఆదరణమువల్ల, హంతి-కొట్టుచున్నాడు, సౌమ్యః-అంగారకుడు, దంపతిహా-ఆజాయాపతులను హరింపుచున్నాడు, శశాంకతనయః-బుధుడు, సౌభాగ్యం-ఐశ్వర్యమును, ఆయచ్ఛతి-ఇచ్చుచున్నాడు, గురుభార్గవౌ-గురుశుక్రులు, ఆయుర్దౌ-ఆయుర్దాయమును నిచ్చువారలు, మృదుగతిః-శనైశ్చరుడు, దారిద్ర్యదః-పేదరికమునిచ్చువాడు, సర్వదా-యెల్లప్పుడు, రాహుశ్చాపి-రాహువున్ను, అనపత్యకృత్-సంతానభావమును జేయువాడు, భవతి-అగుచున్నాడనుట.

అథ వివాహలగ్నగుణాః.

శ్లో॥ ధనయత్రిబంధుతనయా ధర్మజ్ఞాయేషుచంద్రమాః।
కరోతిమలసౌభాగ్య భోగయుక్తావివాహితాన్॥

టీ॥ ధనయుత్రిబంధుతనయధర్మజ్ఞాయేషు - వివాహలగ్నంబునకు ద్వితీయతృతీయ చతుర్థపంచమనవమదశమైకాదశస్థానంబులయందుండెడి, చంద్రమాః-చంద్రుడు, వివాహితాః-వివాహము సేయబడిన వధూవరులను, సుతసౌభాగ్యభోగయుక్తాః - పుత్రసంతానసౌభాగ్య భోగయుతులనుగా, కరోతి-చేయుచున్నాడనుట.

శ్లో॥ పాతాళాంబరపంచమేద్వినవమే లగ్నేచసౌమ్యగ్రహాః। క్రూరాష్షట్చగతాశ్శశీధనగత స్సర్వేత్రిరేకాదశం। జామిత్రంగ్రహవర్జితం నచభృగోష్షట్కంకుజస్యాష్టమం। దంపత్యోర్జనితోడులగ్నసమయం లగ్నాష్టమద్వాదశమ్॥ టీ॥ సౌమ్యగ్రహాః-సౌమ్యగ్రహంబులైన గురుశుక్రబుధచంద్రులు, పాతాళాంబరపంచమే-నాలవయైదవస్థానములయందును, ద్వినవమే-రెండుతొమ్మిదవయిండ్లయందును, లగ్నేచ-వివాహముహూర్తమునందును నుండవలసినదియైనప్పటికిని, శశీ-చంద్రుడు, ధనగతః-రెండవయింట నుండవలసినది, సర్వే-సకలములైన; క్రూరాః-రవ్యంగారకశనిరాహుకేతువులు, త్రిరేకాదశం - మూడవపదనకొండవస్థానములను, షట్చ-ఆరవస్థానములను, గతాః-పొందియుండవలయు, వివాహే - వివాహముహూర్తమునందు, జామిత్రం-ఏడవయిల్లు, గ్రహవర్జితం-శుభపాపగ్రహరహితంబుగానుండునది, భృగోష్షట్కం-ఆరింటశుక్రుడుండుటయును, కుజస్యాష్టమం-యెనిమిదింట యంగారకుండుండుటయు, దంపత్యోః-వధూవరులయొక్క, జనితోడులగ్నసమయం - జననకాలలగ్ననక్షత్రరాసులును, లగ్నాష్టమద్వాదశం-వధూవరలగ్నంబుల కష్టమద్వాదశంబులైన రాసులును, నచవుద్వాహ - క్రియలయందొప్పిదంబులుగావని యెరుంగవలయుననుట.

శ్లో॥ కేంద్రత్రికోణభవనేయదిశోభనైక స్స్వోచ్చస్వవర్గ సహితోవలవాన్ప్రవిష్టః। ప్రాప్తైసథావిధగుణై స్త్రిషడాయగైశ్చ యోగోవివాహసమయేబహుపుత్రదారా॥ టీ॥ శోభనైకః-శుభగ్రహంబొకండు, స్వోచ్చస్వవర్గసహితః-స్వోచ్చమూలత్రికోణస్వకీయషడ్వర్గయుక్తంబై, బలవాన్-సానాదిషడ్బలయుతంబై, కేంద్రత్రికోణభవనే - కేంద్ర-కేంద్రములయందైనను, ప్రవిష్టోయది-ప్రవేశించియుండెనేనియు-పాపైః-పాపగ్రహములు, తథావిధగుణైః-అట్టిస్వోచ్చస్వవర్గసహితత్వాదిగుణసంపన్నంబులై, త్రిషడాయగై స్సద్భిశ్చ - తృతీయషష్ఠ లాభస్థానములయందు బొందియుండగా



నున్న, వివాహసమయే - వివాహముహూర్తసమయమునందు, బహుపుత్రదాతా-దీర్ఘాయుష్మంతులైన యనేకపుత్రులనిచ్చెడు, యోగః-శుభయోగము వధూవరుల కలుగుచుండునని తెలియవలయుననుట.

శ్లో॥ లాభస్థేసూర్యపుత్రేచ షష్ఠేసూర్యేచతిష్ఠతి। విలగ్నేతుసితేజీవే తృతీయేధరణీసుతే। చంద్రేచదశమస్థేతుశుక్రేరంధ్రేచసంస్థితే। యేకస్తుస్యాత్సమాయోగే దంపత్యోఃపుత్రపౌత్రదః॥ టీ॥ సూర్యపుత్రే-శనైశ్చరుండు, లాభస్థే పదనకొండవయింటనుండగా, సూర్యేచ-సూర్యుడును, షష్ఠే-ఆరవస్థానమందు, తిష్ఠతి-ఉంచుండగాను, జీవే-బృహస్పతి, విలగ్నే-వివాహలగ్నమునందు, స్థితేసతి-వర్తించుచుండగాను, ధరణీసుతే-అంగారకుండు, తృతీయే-మూడింటనొప్పుచుండగాను, చంద్రేచ-చంద్రుడున్ను, దశమస్థేచ-దశమస్థానమునందు పొనరియుండగాను, శుక్రే-భార్గవుండు, రంధ్రేచ-యెనిమిదింట, సంస్థితే-ప్రవర్తించుచుండగానున్ను, యేకః-ముఖ్యమైన, సమాయోగః-శుభయోగము, దంపత్యోః-దంపతులకు, పుత్రపౌత్రప్రదంబయినది, స్యాత్-అగుచున్నదియనుట.

శ్లో॥ లగ్నేగురుఃకుజోలాభే దశమేభాస్కరోభవేత్।
ఉమాశంకరమిత్యాహు దంపత్యోశ్చసుఖావహమ్॥

టీ॥ లగ్నే-వివాహలగ్నమునందు, గురుః-బృహస్పతియు, లాభే-పదనకొండవయింట, కుజః-భౌముండును, దశమే-పదియవస్థానమందు, భాస్కరః-సూర్యుండును, భవేచ్చేత్-అయినట్లాయెనా, అనగా నాయాస్థానంబులను యీగ్రహంబులుండిరేనియు, ఉమాశంకరమితి-పార్వతీపరమేశ్వరయోగంబనియు, నట్టియోగంబును; దంపత్యోః-వధూవరులకు, సుఖావహం-సుఖసంపాదకంబగుదానినిగా, అహుః-పెద్దలు చెప్పుచున్నారనుట.

శ్లో॥ కుజార్కశుక్రజీవాస్స్యు రాపోక్లిబగతాయది।
రమావిష్ణురితిఖ్యాతో దంపత్యోశ్చసుఖావహః॥

టీ॥ కుజార్కశుక్రజీవాః-కుజరవిశుక్రగురులు, ఆపోక్లిబగతాః-లగ్నంబునకు తృతీయషష్ఠనవమస్థానంబులనుండువారు, స్యుర్యది-ఐరేనియు, రమావిష్ణురితి-లక్ష్మీనారాయణంబనుయోగంబు, ఖ్యాతః-ప్రసిద్ధంబయి, దంపత్యోశ్చ-జాయాపతులకుభయులకును, సుఖావహః-సుఖకరంబయి నదియై యొనరుచుండుననుట.

రాహుకేతుదోషః.

శ్లో॥ లగ్నాస్తసంస్థాయదిరాహుకేతూ నదోషదావేతి వదంతికేచిత్।

త్రిస్కంధశాస్త్రాగమవేదినస్తు లగ్నాస్తగౌతౌ చహివర్జయంతి॥

టీ॥ రాహుకేతూ-ఛాయాగ్రహంబులైన రాహుకేతువులు, లగ్నాస్త సంస్థౌయద్యపి-వివాహలగ్నజామిత్రస్థానంబులనుండినప్పటికిన్ని, నదోషదావేతి-దోషముసేయువారుగారని, కేచిత్-కొందరుమునులు, వదంతి-పలుకుచున్నారు, త్రిస్కంధశాస్త్రాగమవేదినస్తు - త్రిస్కంధశాస్త్రాగమవేత్తలైతే, లగ్నాస్తగౌ-లగ్నసప్తమస్థానంబులంబొందిన; తౌచ - ఆ రాహుకేతువులను, వర్జయంతిహి-పరిత్యజించుచున్నారు. అనగా వివాహముహూర్తవిషయమై లగ్నాస్తగత రాహుకేతుదోషంబులు కొందరిచేత నవలంబింపబడినదనియు కొందరిచేత నంగీకరింపబడలేదనియు రెండు విధంగుల నెఱుంగవలయుననుట.

లగ్నాస్తగత రాహుకేతుదోషభంగః.

శ్లో॥ వివాహేషుచ దేవానాం ప్రతిష్ఠాసూపనాయనే।
ఛాయాగ్రహాతు విజ్ఞేయా రాహుకేతూ నదోషదా॥

టీ॥ వివాహేషుచ-వివాహకార్యములయందును, దేవానాంప్రతిష్ఠానుచ-దేవతాప్రతిష్ఠలయందును, ఉపనాయనే-ఉపనయనవ్రతమునందును, ఛాయాగ్రహా-ఛాయాగ్రహంబులైన రాహుకేతూలగ్నస్తగతులైనరాహుకేతువులు,నదోషదా-దోషప్రదులుగారని,విజ్ఞేయా-తెలియదగినవారనుట.

చంద్రస్య వృద్ధబాలతా.

శ్లో॥ వృద్ధత్వమిందోస్త్రిదినంధవార్ధం బాలత్వమస్తత్వమహర్ద్వయంచ।
అస్తేవిధౌ మృత్యుముపైతి కన్యా బాలేన్నసక్తా విధవాచవృద్ధే॥

టీ॥ ఇందోః-చంద్రునికి, వృద్ధత్వం-ముసలితనము, త్రిదినం-మూడుదినములు, బాలత్వం-బాల్యము, దినార్ధం-దినములోసగము, అస్తత్వం - అస్తంగతత్వము, అహర్ద్వయంచ - రెండుదినములు క్రమముగా నగుచున్నది, విధౌ-చంద్రుడు, అస్తేసతి - అస్తంగతుండగుచుండగా, కన్యా - కన్యక, మృత్యుం-మృత్యువుని, ఉపైతి-పొందుచున్నది, బాలే-బాలుండగుచుండగా, విధవా-భర్తృవిహీనురాలగుచుండుననిని తెలియవలయును.

శ్లో॥ భవత్యమృతరశ్మిత్వాద్బాలోపి శుభదశ్శశీ।
శశీశిశుర్ద్వితీయాయాం శుభంకార్యంసదాబుధైః॥

టీ॥ శశీ - చంద్రుడు, బాలోపి - బాలుండైనను, అమృతరశ్మిత్వాత్ సుధాకరుండగుటవల్ల, శుభదః-శుభంబొనరించువాడు, భవతి - అగుచున్నాడు, శశి-చంద్రుడు, శిశురశి-చిన్నవాడయినప్పటికిని, ద్వితీయాయాం-విదియనాడు, బుధైః-పెద్దలచేత, శుభం-శుభకార్యము, సదా-యెల్లప్పుడును, కార్యం-చేయందగినది.



గ్రహణదోషః.

శ్లో॥ గ్రస్తేస్తే త్రిదినంపూర్వం పశ్చాద్గ్రస్తోదయేతథా।
సంధ్యాకాలే త్రిత్రిదినం నిశ్శేషే సప్తసప్తచ॥

టీ॥ గ్రస్తేస్తే - గ్రస్తాస్తమయగ్రహణంబైనప్పుడు, పూర్వం - గ్రహణాత్పూర్వమునందు, త్రిదినం-మూడుదినములను, గ్రస్తోదయే-గ్రస్తోదయగ్రహణంబగునప్పుడు, పశ్చాత్-గ్రహణాంతమునందు, తథా-ఆప్రకారము మూడుదినములను, సంధ్యాకాలే-సంధ్యాకాలగ్రహణమునందు, త్రిదినం-పూర్వమందును బరమందును మూడేసిదినములను, నిశ్శేషే - సర్వగ్రాసగ్రహణమునందు, సప్తసప్తచ-పూర్వపరములయందు నేడేసిదినములున్ను, పరిత్యాజ్యాః-పరిత్యజింపదగినవియనుట.

శ్లో॥ ఉత్పాతగ్రహణాదూర్ధ్వం సప్తాహమఖిలగ్రహే।
నాఖిలే త్రిదినం నేష్టం నేష్టం తద్భమృతుత్రయమ్॥

టీ॥ ఉత్పాతగ్రహణాత్-కంకణగ్రహణము మొదలైనయరిష్టగ్రహణములకంటె, ఊర్ధ్వం-పరమునందు, అఖిలగ్రహే-సర్వగ్రాసమునందు, సప్తాహం-యేడుదినములును, నాఖిలే-ఆసంపూర్ణగ్రాసగ్రహణమునందును, త్రిదినం-మూడుదినములున్ను, నేష్టం-సమ్మతంబుగాదు, తద్భం-ఆగ్రహణముపట్టిననక్షత్రము, ఋతుత్రయం-ఆరుమాసముల, దనుక నేష్టం - శుభకరంబుగాదని యెరుంగవలయుననుట.

శ్లో॥ పక్షగ్రహణమధ్యేతు వివాహంచోపనాయనం।
యదికుర్యాత్సమూఢాత్మా నష్టాయుస్త్రీవియోగవాన్॥

టీ॥ పక్షగ్రహణమధ్యేతు-పూర్ణిమామావాస్యల గ్రహణమధ్యంబునందు, వివాహంచ-వివాహమును, ఉపనాయనం - ఉపనయనమును, కుర్యాద్యది ఎవ్వండైనను జేసెనేనియు, సః-వాడు, మూఢాత్మా-మూఢమనస్కుడున్ను, నష్టాయుః-అల్పాయుష్మంతుడున్ను, స్త్రీవియోగవాన్ - భార్యావియోగము గలవాడును, భవేత్-అగుననుట.

త్రిజ్యేష్ఠాస్వరూపముక్త్వాతన్నిషేధః క్రియతే.

శ్లో॥ జ్యేష్ఠాంగనాకరతలగ్రహణం నకుర్యాజ్జ్యేష్ఠర్క్షజన్య పురుషస్య

చశుక్రమాసే। చేదర్థహానికలహప్రదమాశుతద్వ జ్యేష్ఠాంగనాపురుష యోశ్చపరస్పరంచ॥ టీ॥ శుక్రమాసే-జ్యేష్ఠమాసమునందు, జ్యేష్ఠర్క్ష జస్య-జ్యేష్ఠానక్షత్రమునం దుద్భవించిన, పురుషస్యచ-పురుషునకును, జ్యేష్ఠాంగనాకరతలగ్రహణం - జ్యేష్ఠకన్యకాపాణిపీడనమును, నకుర్యాత్ - చేయనొప్పదు, చేత్ - ఒకవేళను జేసినట్టులైతే, నిట్టివివాహము, అనుక్షిప్రముగా-అర్థహాని, కలహప్రదం-ద్రవ్యనాశనకలహములం జేయునది, తద్వతు-అత్తెరంగుననే, జ్యేష్ఠాంగనాపురుషయోశ్చ - జ్యేష్ఠకన్యకా జ్యేష్ఠపురుషుల కుభయులకును పరస్పరంచ - అన్యోన్యమున్ను, వివాహము సేయనర్హంబుగాదనుట.

శ్లో॥ ఆద్యగర్భద్వయోర్యత్ర జ్యేష్ఠానక్షత్రజాతయోః।
జ్యేష్ఠమాసేనకుర్వీత జ్యేష్ఠపంచకమీరితమ్॥

టీ॥ యత్ర-యెచ్చటను, ఆద్యగర్భే-ప్రథమగర్భమునందుబుట్టిన, జ్యేష్ఠానక్షత్రజాతయోః - జ్యేష్ఠానక్షత్రజనితులైన, ద్వయోః- ఇద్దరైన స్త్రీపురుషులకు, జ్యేష్ఠమాసే- జ్యేష్ఠమాసమునందు, వివాహం-వివాహమును, నకుర్వీత-చేయంగూడదు, ఏవం-ఈప్రకారము, జ్యేష్ఠపంచకం-జ్యేష్ఠపంచకంబని, ఈరితం-చెప్పబడినదియై నిషిద్ధంబగుచున్నదియనుట.

శ్లో॥ నకుర్వీతప్రయత్నేన తథా జ్యేష్ఠచతుష్టయం।
ద్విజ్యేష్ఠంమధ్యమంప్రోక్తం జ్యేష్ఠయేకశ్శుభావహః॥

టీ॥ తథా-పూర్వోక్తప్రకారము, జ్యేష్ఠచతుష్టయం- జ్యేష్ఠచతుష్టయమును, ప్రయత్నేన-ప్రయత్నముచేత, నకుర్వీత-చేయందగదు, ద్విజ్యేష్ఠం-జ్యేష్ఠద్వయము, మధ్యమం-మధ్యమంబని, ప్రోక్తం-చెప్పబడినది, యేకః-యొకటియైన, జ్యేష్ఠః-జ్యేష్ఠము, శుభావహః-మంగళకరంబనుట.

శ్లో॥ ఆద్యగర్భప్రసూతాయాః కన్యకాయావరస్యచ।
జ్యేష్ఠమాసేనకుర్వీత కదాచిదపిమంగళమ్॥

టీ॥ ఆద్యగర్భప్రసూతాయాః-తొలుతటిగర్భానందుదయించిన, కన్యకాయాః-కన్యకకు, వరస్యచ-వరునకు, జ్యేష్ఠమాసే - జ్యేష్ఠమాసమునందు, కదాచిదపి - ఒకానొకప్పుడును, మంగళం - పాణిగ్రహణమును, నకుర్వీత - చేయంగూడదనుట.

శ్లో॥ ఆద్యగర్భద్వయోర్యత్ర వివాహంకార్యయేద్యది।
మాసాధిపతిమిత్రత్వ వశాదత్రశుభావహః॥



టీ॥ యత్ర-యెచ్చటను, ఆద్యగర్భద్వయోః-ప్రథమగర్భజనితులైన స్త్రీపురుషులకు, మాసాధిపతిమిత్రత్వవశాత్ - మాసాధిపతులయొక్క మిత్రత్వానుసారముగా, వివాహం-ఉద్వాహమును, కారయేద్యది - చేసినట్టులైన, అత్ర-ఆయాస్థలమునందు, వివాహః-పాణిగ్రహణము, శుభావహః-మంగళకరంబగునది, అనగా జ్యేష్ఠగర్భమునం దుదయించినవారలైనప్పటికిని, స్త్రీపురుషులకుమాసాధిపతి మిత్రత్వముగలిగియుండెనేని వివాహము శుభప్రదంబగునని తాత్పర్యము.

ఏకోదరవివాహః.

శ్లో॥ వివాహశ్చైకజన్యానాం షణ్మాసాభ్యంతరేయది।
అసంశయంత్రిభిర్వర్షైః సతైకావిధవాభవేత్॥

టీ॥ ఏకజన్యానాం-ఏకగర్భజనితులగువారలకు, షణ్మాసాభ్యంతరే-ఒకనెకువివాహంబయిన యారుమాసములకులోగా, వివాహోయది-రెండవదానికి వివాహంబయ్యెనేని, తత్ర - ఆయిద్దరిలో, ఏకా-ఒకతెయైన స్త్రీ, త్రిభిర్వర్షైః-మూడుసంవత్సరములచేత, అసంశయం-నిస్సందేహంబుగా, విధవా-వైధవ్యముగలది, భవేత్ - అగుచున్నది, అనగానేకోదరులకు నారుమాసములకులోగా వివాహముచేయగూడదు. చేసిరేని మూడు సంవత్సరములకాచిన్నది విధవయగుచుండునని తాత్పర్యము.

శ్లో॥ కదాచిదేకజన్యానాం నవివాహ మృతుత్రయే।
యత్రవర్షేణతత్రైకా విధవైవనసంశయః॥

టీ॥ యత్ర-యెచ్చటను, ఏకజన్యానాం-ఏకగర్భజనితులైనవారికి, ఋతుత్రయే-ఆరుమాసములలోగా, కదాచిత్ -వొకానొకప్పుడును, వివాహం-కరగ్రహణమును, నకుర్యాత్ -చేయకూడదు, చేత్ - వొకవేళజేసినట్టులైన, తత్ర-ఆయిద్దరిలో, ఏకా-వొకతెయైనకన్యక, వర్షేణ-సంవత్సరములో, విధవైవ-భర్తృవిహీనురాలేయగుచుండును, నసంశయః-ఈయర్థంబునందు, సందియంబులేదనుట,

శ్లో॥ పుత్రీవివాహాత్పరస్తథైవ శుభప్రదంపుత్రవివాహకర్మ।
పుత్రీద్వయంనైవమృతుత్రయేపి పుత్రద్వయంవాపికదాచిదేవ॥

టీ॥ పుత్రీవివాహాత్పరతః-కొమార్తెవివాహంబయినపిమ్మట, తథైవ-అప్పుడే-పుత్రవివాహకర్మ-కుమారువివాహకార్యము, శుభప్రదం-మంగళకరంబయినది, పుత్రీద్వయం-కొమార్తెలనిద్దరిని గూర్చియైనను, రు

తత్రయేపి-ఆరుమాసములలోగా, కదాచిదేవ-ప్రకానొకప్పుడును, వివాహకర్మ-వివాహకృత్యము, నైవ-జేయనర్హంబుగాదనుట.

శ్లో॥ మహానదీపర్వతమంతరావా కృత్వావివాహం సహజస్యతస్య।
తస్యానుజస్యాపితథైవకార్యం మౌంజీనిబంధాఖ్యమిదంహిశస్తమ్॥

టీ॥ మహానదీపర్వతమంతరావా-గంగాదిమహానదీ వ్యవధానమండైనను,పర్వతవ్యవధానమండైనను, తస్యసహజస్య-జ్యేష్ఠుండైనసోదరునకు,వివాహం-పాణిపీడనమును,కృత్వా-చేసి,తస్యానుజస్యాపి-వానితమ్మునికి, తథైవ-ఆప్రకారమే, మౌంజీనిబంధాఖ్యం=ఉపనయనముచేయందగినది,ఇదం=ఈప్రకారంబుగా నుపనయనంబుసేయుట, శస్తంహి=లోకప్రసిద్ధంబనుట.

శ్లో॥ శుభకృత్పుత్రికోద్వాహాత్ పశ్చాత్పుత్రకరగ్రహః।
యేకతిథ్యామపిప్రాహ భార్గవోభిన్నవేళయా॥

టీ॥ పుత్రికోద్వాహాత్=కొమార్తెవివాహముకంటె। పశ్చాత్=అనంతరమునందు। పుత్రకరగ్రహః=కుమారునిపాణిగ్రహణము। యేకతిథ్యామపి=వొక్కదినమునందును। భిన్నవేళయా=కాలభేదములచేత। శుభకృత్=శుభము సేయునని। భార్గవః=నీప్రకారము భార్గవమహాముని పలికెననుట.

శ్లో॥ పృథఙ్మంటపయోః కేచిన్నార్యోర్యేకోదరస్థయోః।
ఇచ్ఛంతిభిన్నవేళాయాం తయోరుద్వాహమంగళమ్॥

టీ॥ పృథఙ్మంటపయోః=పృథక్=ప్రత్యేకముగా నిర్మింపబడిన, మంటపయోః=వివాహమంటపములయందు। భిన్నవేళాయాం=భిన్నముహూర్తంబున। యేకోదరస్థయోః=సమానోదరులైన। తయోర్నార్యోః=ఆస్త్రీలకిద్దరికిని। వుద్వాహమంగళం = వివాహశుభకార్యమును। కేచిత్=కొందరు। యిచ్ఛంతి=కోరుచున్నారు. అనగా నొకతల్లికడుపున బుట్టిన స్త్రీలకిద్దరికి నొకదినమునందు భిన్నముహూర్తంబున వివాహము సేయవచ్చునని యభిప్రాయము.

శ్లో॥ ఏకలగ్నేపిభిన్నాంశే వసిష్ఠాత్రిపరాశరాః।
తయోర్వివాహమిచ్ఛంతి పృథగ్గ్రామేథమంటపే॥

టీ॥ అథ=తర్వాత వసిష్ఠాత్రిపరాశర మహామునులు। పృథగ్గ్రామే=భిన్నగ్రామమునందు। మంటపే=భిన్నమంటపమునందు। యేకలగ్నేపి=వొకముహూర్తంబయినప్పటికిని। భిన్నాంశే=అంశభేదంబుగలిగనేని త



యోః=ఆయేకోదరకన్యకలకు। వివాహం=వుద్వాహమును। యిచ్ఛంతి=అంగీకరించుచున్నారనుట॥

శ్లో॥ ఫాల్గునేచైత్రమాసేచ పుత్రోద్వాహోపనాయనే।
భేదాదబ్దస్య కుర్వీత కర్తృత్రయవిళంబనమ్॥

టీ॥ అబ్దస్యభేదాత్=సంవత్సరభేదమువలన,ఫాల్గునే=ఫాల్గుణమాసమునందు, చైత్రమాసేచ = చైత్రమాసమునందును, పుత్రోద్వాహోపనాయనే=పుత్రులకు వివాహోపనయనములను, కుర్వీత - చేయవలయు, కర్తృత్రయవిళంబనం=ఆసంవత్సరభేదముచేతనే గర్భజనితులకు జేయువివాహోపనయనముల విషయమై యారుమాసముల పర్యంతంబైన కాలవిడంబనంబుగాదగినది నిమిత్తంబులేదని యెరుంగవలయుననుట॥

శ్లో॥ కుమార్యోస్సుతయోఃపుత్రపుత్ర్యో రేకోదరస్థయోః।
వివాహోబ్దాంతరేశస్తస్తయోర్నద్యంతరేయథా॥

టీ॥ ఏకోదరస్థయోః-ఒకతల్లికడుపునజనించిన, కుమార్యోః-కుమార్తెలకును, సుతయోః-కుమారులకును, పుత్రపుత్ర్యోః- పుత్రికాపుత్రులకును, అబ్దాంతరే-భిన్నసంవత్సరమునందు,నద్యంతరేయథా-మహానదివ్యవధానంబునందువలె, వివాహః-వుద్వాహము,శస్తః-ప్రసిద్ధంబైనదియనుట॥

శ్లో॥ కల్పయేద్వేదికాంరమ్యాం మంటపంచపృథక్పృథక్।
భిన్నోదరప్రసూతాన మేకతిథ్యాం కరగ్రహః॥

టీ॥వివాహకర్తా-వివాహముసేయంబూనినవాడు,రమ్యాం-సుందరంబగు, వేదికాం-పెండ్లియరుగును, మంటపంచ-మంటపమును న్ను,పృథక్పృథక్_వేరువేరుగా, కల్పయేత్_నిర్మించవలసినవి, అట్టిభిన్నవేదికామంటపములయందు, తిథ్యాం-వొకదినంబున, భిన్నోదరప్రసూతానాం-భిన్నగర్భజనితులైనవారలకు, అనగా సవతికొమాళ్లకును సవతికొమార్తెలకును, కరగ్రహః-పాణిగ్రహణము ప్రసిద్ధంబని యెరుంగవలయుననుట.

శ్లో॥ ముండనాన్మండనంచైవ మండనాన్నతుముండనమ్॥

టీ॥ ముండనాత్-వుపనయనాంతరంబున, మండనంచైద-వివాహముస్నే యనర్హంబుగాని, ముండనాత్-వివాహంబయినపిమ్మట,ముండనం-వుపనయనము, నతు-చేయనుచితంబుగాదని తెలియవలయుననుట.

అభిజిద్గోధూళిలక్షణమ్.

శ్లో॥ మధ్యందినగతేభానౌ ముహూర్తోభిజిదాహ్వయః।

సర్వదోషాన్నిహంత్యాశు పినాకీత్రిపురంయథా ॥

టీ॥ భానౌ-సూర్యుండు, మధ్యందినగతేసతి-మధ్యదినమునుబొందుచుండగా, మహూర్తః-ఆమధ్యాహ్నకాలికంబయినముహూర్తంబు, అభిజిదాహ్వయః-అభిజిత్తనెడుపేరుగలది, సః-ఆయభిజిన్ముహూర్తము, సర్వదోషాన్-సమస్తదోషంబులను, ఆశు-శీఘ్రంబుగా, పినాకీ-సాంబశివుండు, త్రిపురంయథా-త్రిపురాసురులనువలె, నిహంతి-కొట్టుచున్నదియనుట.

శ్లో॥ సూర్యాచ్చతుర్థంయల్లగ్నమభిజిత్సంజ్ఞికంచతత్ ।
సర్వేదేశేష్విదంముఖ్యం సర్వవర్ణేషుసర్వదా ॥

టీ॥ సూర్యాత్-సూర్యుఁడుండినరాశివల్ల, చతుర్థం-నాలవదియగు,లగ్నం-లగ్నము- యత్-యేదో, తత్-ఆలగ్నము,అభిజిత్సంజ్ఞికం-అభిజత్తనునామముగలది, ఇదం-ఈయభిజిల్లగ్నము, సర్వదేశేషు-సకలదేశములయందును, సర్వవర్ణేషు - సకలవర్ణములయందును, సర్వదా-యెల్లప్పుడు, ముఖ్యం-శుభకార్యములుసేయ నావశ్యకంబనుట.

శ్లో॥ అశేషదోషాపహారంశుభప్రదం జగుర్మునీంద్రా అభిజిన్ముహూర్తమ్। తథైవగోధూళికనామధేయం వివాహయాత్రాద్యఖిలోత్సవేషు॥

టీ॥ మునీంద్రాః-మునిసత్తములు, అభిజిన్ముహూర్తం-అభిజిల్లగ్నంబును, అశేషదోషాపహారం-షష్టివ్యతిపాతాదిదోషంబులనెల్ల నపహరించుదానినిగా, శుభప్రదం-మంగళప్రదంబుగా, జగుః-బలికిరి, తథైవ-ఆప్రకారమే, గోధూళిశనామధేయం-గోధూళియని పేరొందంబడినలగ్నము, వివాహయాత్రాద్యఖిలోత్సవేషు - వివాహము, ప్రయాణము, గృహప్రవేశము, వాస్తుకర్మము మొదలైన శుభకర్మములయందు, ముఖ్యం - శ్రేష్ఠంబయినది యనుట.

శ్లో॥ అభిజిత్సర్వకార్యేషు శస్తంనాత్రోపనాయనం ।
సూర్యాత్సప్తమలగ్నంయద్గోధూళిక మితిస్మృతమ్ ॥

టీ॥ అభిజిత్-అభిజిల్లగ్నము; సర్వకార్యేషు-సమస్తశుభకార్యములయందు; శస్తం-ప్రసిద్ధంబు; అత్ర-ఈయభిజిన్ముహూర్తంబునందు; ఉపనాయనం-ఉపనయనము; నశస్తం-ప్రశస్తంబయినదిగాదు; సూర్యాత్-సూర్యుఁడున్నరాశికంటె; సప్తమలగ్నం-యేడవలగ్నము; యత్-యేదో; తత్-అది; గోధూళికమితి-గోధూళిలగ్నంబని; స్మృతం-చెప్పబడుచున్నది.

శ్లో॥ పాశ్చాత్యానాంకళింగానాం ముఖ్యంగోధూళికంస్మృతం ।
అభిజిత్సర్వదేశేషు ముఖ్యందోషవినాశకృత్ ॥

టీ॥ పాశ్చాత్యానాం-పశ్చిమదేశ్యులకును; కళింగానాం-కళింగదేశ్యులకును; గోధూళికం-గోధూళిలగ్నము; ముఖ్యం-ఆవశ్యకంబని; స్మృతం-స్మరింపబడినది; అభిజిత్-అభిజిన్ముహూర్తము; సర్వదేశేషు-సకలదేశములయందు; దోషవినాశకృత్-సకలదోషహారంబయి; ముఖ్యం-ఉత్తమంబనుట.

నూతనవధూప్రవేశః. వాసిష్ఠే.

శ్లో॥ షష్ఠేఽష్టమేవాదశమేదినేవా వివాహమారభ్యవధూప్రవేశః ।
పంచాంగశుద్ధంచదివంవినాపి తిథౌనసద్గోచరకేపికార్యః ॥

టీ॥ పంచాంగశుద్ధంచదినంవినాపి-తిథివారనక్షత్రయోగకరణములచేత శుద్ధంబయినమంచిదినముగాకపోయినప్పటికిని, వివాహమారభ్య-వివాహంబయినది మొదలుకొని, షష్ఠే-ఆరవదినమందైనను, అష్టమేవా-ఎనిమిదవదినమందైనను, దశమేదినేవా-పదియవదినమందైనను, వధూప్రవేశః-నూతనవధూగృహప్రవేశము, కార్యః-చేయదగినదనుట.

శ్లో॥ వివాహమారభ్యవధూప్రవేశో యుగ్మేదినేషోడశవాసరాంతే।
తదూర్ధ్వమబ్దేయుజిపంచమేవాశస్తస్తదూర్ధ్వంవిషమేసమేవా॥

టీ॥ వివాహమారభ్య-వివాహమైనదినము మొదలుకొని, షోడశవాసరాంతే-పదియారుదినంబులలోపల, యుగ్మేదినే-సరిదినమునందు, వధూప్రవేశః-నూతనవధూప్రవేశము, కార్యః-చేయదగినది, తదూర్ధ్వం-ఆపదియారుదినంబు లతిక్రమించినపిమ్మట, అబ్దేయుజి- సమసంవత్సరమునందైనను, పంచమేవా-బేసిదైనప్పటికి నైదవసంవత్సరమునందైనను చేయదగినది, తదూర్ధ్వం-ఆయైదుసంవత్సరంబులున్ను గడచినపిమ్మట, విషమేసమేవా - బేసిసంవత్సరమునందైనను, సరిసంవత్సరమునందైనను, వధూప్రవేశః- వివాహంబయినకన్యక క్రొత్తగా నత్తవారింటికి రావడము, శస్తః-ప్రశస్తంబయినదియనుట.

శ్లో॥ వధూప్రవేశంప్రథమేచవర్షే తృతీయవర్షేపి శుభంవదంతి ।
వర్షేద్వితీయేప్యథవాచతుర్థే వధూప్రవేశస్తథభర్తృనాశః ॥

టీ॥ ప్రథమేచవర్షే - వివాహమైన మొదటిసంవత్సరమునందును, తృతీయవర్షేపి- మూఁడవసంవత్సరమునందును, వధూప్రవేశం - నూతనవధూప్రవేశమును, శుభం-మంగళముగా, వదంతి-కొందరుమునులు చెప్పుచున్నారు, అథ-పిమ్మట, వర్షేద్వితీయేపి - రెండవసంవత్సరమునందు

ను, అథవా-అటుగాకపోతే, చతుర్థే - నాలవ సంవత్సరమునందును, వధూప్రవేశః - నవీనకన్యకాగృహప్రవేశము, భర్తృనాశః-పతివియోగకరంబని తెలియవలయుననుట.

## ప్రవేశత్రైవిధ్యమ్.

శ్లో॥ వధూప్రవేశోనదివాప్రశస్తో నృపప్రవేశోననిశిప్రశస్తః ।
దివాచరాత్రౌచగృహప్రవేశః కరోతికర్తుశ్శుభకార్యసిద్ధిమ్ ॥

టీ॥ వధూప్రవేశః-నూతనవధూశ్వశురగృహప్రవేశము, దివా-పగటియందు, నప్రశస్తః-ప్రసిద్ధంబుగాదు, నృపప్రవేశః-రాజగృహప్రవేశము, నిశి-రాత్రియందు, నప్రశస్తః-ప్రసిద్ధంబయినదిగాదు, గృహప్రవేశః-నూతనగృహప్రవేశము, దివా-పగటియందును, రాత్రౌచ-రాత్రికాలమునందును, కర్తుః-గృహయజమానునికి, శుభకార్యసిద్ధిం-మంగళకరములైన కార్యములయొక్క-సిద్ధిని, కరోతి-చేయుచుండుననుట.

## వధూప్రవేశనక్షత్రవారాదయః.

శ్లో॥ నీహారాంశువసూత్తరాదితిగురుప్రష్ఠానురాధాశ్వినీ । శక్రాహస్కరవాయువారుణహరిత్వాష్ట్రేషుశస్తేతిథౌ । కుంభాజాళిగతేతదాఖరకరేప్రాప్తోదయేభార్గవే । జీవేర్కాత్యసృజితాదినేనవధూ సద్మప్రవేశశ్శుభః॥ టీ॥నీహారాంశువసూత్తరాదితిగురుప్రష్ఠానురాధాశ్వినీ-శక్రాహస్కరవాయువారుణహరిత్వాష్ట్రేషు = మృగశీర్షా ధనిష్ఠోత్తరోత్తరాషాఢోత్తరాభాద్రా పునర్వసుపుష్యమి రోహిణ్యనూరాధాశ్విని జ్యేష్ఠాహస్తస్వాతీ శతభిషశ్రవణ చిత్తానక్షత్రంబులయందును, శస్తేతిథౌ=ప్రశస్తతిథులయందును, ఖరకరే=సూర్యుండు, కుంభాజాలిగతేసతి=కుంభమేషవృశ్చికరాసులను బొందియుండగా, తథా=అప్పుడు, భార్గవే=శుక్రుడును, జీవే=బృహస్పతియును, ప్రాప్తోదయేసతి=పొందబడిన యుదయముగలవార్లగు చుండగా, నవవధూసద్మప్రవేశః = నూతన వధూగృహప్రవేశము, శుభః=శుభకరంబనుట.

శ్లో॥ పౌషేధిమాసేచహరౌప్రసుప్తేద్వితీయవర్షేగురుశుక్రమూఢే ।
నవోఢికాయానకరోతిమందిరప్రవేశమేవంమునయోవదంతి॥

టీ॥ పౌషే=పుష్యమాసమునందును, అధికమాసేచ=అధికమాసమునందును, హరౌప్రసుప్తేసతి = విష్ణుదేవుండు నిద్రపోవుచుండగాను, ద్వితీయవర్షే=వివాహంబయిన రెండవసంవత్సరమునందును, గురుశుక్రమూఢే=



గురుశుక్రమౌఢ్యమునందును । నవోఢికాయాః=నూతనవివాహితవధువు। మందిరప్రవేశం=గృహప్రవేశము । నకరోతి=సేయగూడదు । ఏవం=ఈప్రకారము । మునయః=మునివరులు । వదంతి=చెప్పుచున్నారు॥ ఇవ్విధంబుగా షోడశకర్మంబులు ముగిసెననుట.

## మలమాసస్వరూపముక్త్వాతస్మిన్కార్యాణ్యాహ.

శ్లో॥ అసంక్రాంతిమాసోధిమాసస్స్ఫుటస్స్యాద్ద్విసంక్రాంతిమాసక్షయాఖ్యఃకదాచిత్ । క్షయఃకార్తికాదిత్రయే నాన్యథాస్యాత్తదావర్షమధ్యేధిమాసద్వయంచ॥ టీ॥ అసంక్రాంతిమాసః-సూర్యసంక్రమణంబులేకయుండుమాసము. అధికమాసః-అధికమాసంబని, స్ఫుటః-స్పష్టంబయినది, స్యాత్-అగుచున్నది, ద్విసంక్రాంతిమాసః - రెండుసూర్యసంక్రమణములు గలిగినమాసంబు, క్షయాఖ్యః-క్షయమాసంబనునామముగలది, కదాచిత్-ఒకానొకప్పుడు సంభవించును, క్షయః-అట్టిక్షయమాసంబు, కార్తికాదిత్రయే-కార్తికమార్గశీర్ష పుష్యమాసంబులయందు, స్యాత్-అగుచుండును, అన్యథా-మరియొకమాసమునందు, నస్యాత్ - కాకపోవుచున్నది, తథా - ఆక్షయమాసము సంభవించినప్పుడు, వర్షమధ్యే-సంవత్సరములోన, అధిమాసద్వయంచ-అధిమాసద్వయమున్ను సంభవించుచున్నదియని యెరుంగవలయుననుట.

శ్లో॥ క్షయమాసోయదాజాతస్సంసర్పాఖ్యద్వయంభవేత్ ।
సంసర్పఃపూర్వమాసస్స్యాదధిమాసఃపరస్స్మృతః॥

టీ॥ యదా-యేసంవత్సరమునందు, క్షయమాసః-క్షయమాసము, జాతః-పుట్టునో, తథా-ఆసంవత్సరమునందు, సంసర్పాఖ్యద్వయం-సంసర్పంబనుపేరుగల అధికమాసద్వయము, భవేత్-అగుచున్నది, తథా-ఆయధికమాసద్వయము సంభవించునపుడు, పూర్వమాసః - పూర్వమాసము, సంసర్ప-సంసర్పంబను నామముగలది, స్యాత్-అగును, పరఃఅనంతరమాసము-అధికమాసంబని, స్మృతః-స్మరింపబడుననుట.

శ్లో॥ గర్భవార్ధుషికేభృత్యే శ్రాద్ధకర్మణిమాసికే।
సపిండీకరణే నిత్యే నాధిమాసం వివర్జయేత్ ॥

టీ॥ స్త్రీగర్భవిషయమైనకార్యమునందును, వార్ధుషికే-వొకనికిచ్చిన సొమ్ము తిరుగవడ్డితోడ బుచ్చుకొనువిషయమునందును, భృత్యే-వేతనవిషయమునందును, శ్రాద్ధకర్మణి- ఆబ్దికమునందును, మాసికే- మాసికమునందును,

సపిండీకరణే-సాపిండ్యమునందు, నిత్యే-నిత్యశ్రాద్ధమునందును, అధికమాసం-అధికమాసమును, వివర్జయేత్-విడిచిపెట్టగూడదనగా నీశ్రాద్ధాది కార్యముల మలమాసమునందు, విడిచిపెట్టక యావశ్యకము జేయవలయునని తాత్పర్యము. కించ.

శ్లో॥ చంద్రసూర్యగ్రహస్నాన శ్రాద్ధదానజపాదికం।
కార్యంస్యాన్మలమాసేపి నిత్యనైమిత్తికంయథా॥

టీ॥ మలమాసేపి-అధికమాసమునందున్ను, నిత్యనైమిత్తికంయథా-నిత్యనైమిత్తికంబులైన శ్రాద్ధహోమాదికార్యంబులవలె, చంద్రసూర్యగ్రహస్నానశ్రాద్ధదానజపాదికం - సూర్యచంద్రగ్రహణప్రయుక్తంబులగు స్నానహిరణ్యశ్రాద్ధదానజపంబులు మొదలైనవి, కార్యం-చేయదగినది, స్యాత్-అగుచున్నదియనుట.

శ్లో॥ వాపీకూపతటాకాది ప్రతిష్ఠాయజ్ఞకర్మణి। గృహప్రవేశహోమాదినానాక్రతుమహోత్సవాన్। తీర్థయాత్రోత్సవాదీని మహాదానవ్రతానిచ। మాసప్రాధాన్యకంకర్మముక్త్వాత్రతామ్యకర్మచ। నకుర్యాన్మలమాసేపి గుర్వాశుక్రేథవాస్తగే॥ టీ॥ మలమాసేపి-మలమాసమునందు, గురౌ-గురుండైనను, శుక్రేవా-శుక్రుండైనను, అస్తగేసతి-అస్తంగతుడగుచుండగా, వాపీకూపతటాకాదిప్రతిష్ఠాయజ్ఞకర్మణి - బావులు నూతులు చెరువులు మొదలైన జాతకర్మయొక్క ప్రతిష్ఠ యాగకర్మంబులను, గృహప్రవేశహోమాది నానాక్రతుమహోత్సవాన్ - నూతనగృహప్రవేశము హోమము మొదలగు నానావిధంబులైన యాగంబులను, మహోత్సవంబులను, తీర్థయాత్రోత్సవాదీని - పుణ్యతీర్థయాత్రలుసేవించుటయు దేవోత్సవము మొదలైనవానిని, మహాదానవ్రతానిచ - భూదానాదిమహాదానంబులను వ్రతంబులను, మాసప్రాధాన్యకంకర్మ-మాసప్రయుక్తంబయినకర్మను, తత్కామ్యకర్మచ - కామ్యముచేతజేయుకర్మంబులనున్ను, ముక్త్వా-విడిచిపెట్టి, నకుర్యాత్ - చేయగూడదు. అనగా నధికమాసమునందు వాపీకూపతటాకప్రతిష్ఠాదికర్మంబులు సేయనర్హంబులుగాగనితాత్పర్యము. ప్రథమరజోదర్శన విషయః.

శ్లో॥ అనుపచయస్థేచంద్రే ధరణీసుతవీక్షణాద్వాపి।
ప్రథమరజోదర్శనతశ్శుభా శుభంభవతివనితానామ్॥

టీ॥ చంద్రే-చంద్రుండు,అనుపచయస్థేసతి-రజోలగ్నంబునకుపచయస్థా



నంబులయందుండకపోవుచుండగానున్ను, ధరణీసుతవీక్షణాద్వాపి - రజోముహూర్తంబున కంగారవీక్షణముగలుగుటవల్లనున్ను, వనితానాం-స్త్రీలకు, ప్రథమరజోదర్శనతః-ప్రథమరజోదర్శనకాలమునందు,శుభాశుభం-శుభమున్ను, అశుభమున్ను, భవతి-అగుచున్నదియనుట.

దిక్ఫలమ్.

శ్లో॥ శైలచంద్రాష్టజలధి రసాక్షినవదిక్క్రమాత్।
ప్రాగాదిస్యాత్ప్రజాసంఖ్యా బాలికాప్రథమార్తవే॥

టీ॥ బాలికాప్రథమార్తవే-కన్యకలకుప్రథమరజోదర్శనమునందు,ప్రాగాది-తూర్పుదిక్కు మొదలుకొని, క్రమాత్ - క్రమముగాను, ప్రజాసంఖ్యా-పుంసంతానసంఖ్య, శైలచంద్రాష్టజలధిరసాక్షినవదిక్-ఏడొకటియెనిమిదినాలుగారురెండుతొమ్మిదిపదులుగలది, స్యాత్-అగుచున్నదియనుట.

ఆర్తవవస్త్రనిర్ణయః.

శ్లో॥ మేషసింహోక్షచాపానా ముదయే ధవళాంబరా। ఆళికర్కటనక్రాణాముదయేమలినాంబరా। ఘటాయుగ్మాంగనాతౌళిలగ్నే రక్తయుతాంబరా। పృచ్ఛకాలేభవత్యేవం బాలికాప్రథమార్తవే॥

టీ॥ ప్రథమార్తవే-ప్రథమరజోదర్శనమునందలి,పృచ్ఛకాలే-ప్రశ్నచేసినకాలమునను, బాలికా-కన్యక, మేషసింహోక్షచాపానాముదయే-మేషసింహవృషభధనుర్లగ్నములయందు, ధవళాంబరా-తెల్లనివస్త్రముగలిగినది, ఆళికర్కటనక్రాణాముదయే - వృశ్చికకటకమకరరాసులయందు, మలినాంబరా - మాసినబట్టగట్టుకొనునది, ఘటయుగ్మాంగనాతౌళీలగ్నే-కుంభమిథునకన్యతులాలగ్నములయందు, రక్తయుతాంబరా- యెఱ్ఱనివస్త్రముధరించినది, ఏవం-ఈచెప్పినప్రకారము, భవతి-అగుచున్నది.

ఆర్తవకాలేధృతవస్త్రఫలమ్.

శ్లో॥ శుభగాశ్వేతవస్త్రాస్యా ద్దృఢవస్త్రాపతివ్రతా। క్షౌమవస్త్రాక్షితీశాస్యాన్నవవస్త్రాశుభాన్వితా॥ దుర్భగాజీర్ణవస్త్రాస్యాద్రోగిణీరక్తధారిణి। నీలాంబరధరానారీ విధవాపుష్పిణీభవేత్। మలినాంబరసంవీతా దరిద్రాస్యాద్రజస్వలా।ధృతవస్త్రఫలంసమ్యగదితంమునిపుంగవైః॥

టీ॥ శ్వేతవస్త్రా-తెల్లనిబట్టకట్టుకొనినరజస్వలయైనచిన్నది, శుభగా-సౌభాగ్యవతియును, దృఢవస్త్రా-గట్టిబట్టకట్టుకొనునది, పతివ్రతా-పాతివ్రత్యముగలదియును, స్యాత్-అగుచున్నది, క్షౌమవస్త్రా-దుకూలవస్త్రధారిణి

యైపుష్పించినపడుచు, క్షితీశా-పట్టపురాణియును, నవవస్త్రా - నూతనవస్త్రము ధరించినది, శుభాన్వితా-శుభసంపన్నురాలును, స్యాత్-అగుచున్నది, జీర్ణవస్త్రా-శిథిలవస్త్రమునుగట్టుకొనునది, దుర్భగా - దౌర్భాగ్యవంతురాలును, రక్తధారిణీ-ఎఱ్ఱనిపుట్టముగట్టుకొనిన, రోగిణీ - వ్యాధిగ్రస్తురాలును, స్యాత్-అగుచున్నది, నీలాంబరధరా-నల్లనివస్త్రమునుధరించినదియై, పుష్పిణీ-పుష్పించిన, నారీ-స్త్రీ, విధవా-విధవరికమునుబొందినది, భవేత్ - అగుచున్నది, మలినాంబరసంవీతా- మాసినవస్త్రముకట్టుకొనినదియై, రజస్వలా-రజోవతియైనకన్యక, దరిద్రా-దారిద్ర్యమునుబొందునది, స్యాత్-అగుచున్నది, మునిపుంగవైః- ఋషిశ్రేష్ఠులచేత, దృఢవస్త్రఫలం-గట్టిబట్టయొక్క-ఫలములెస్సగా, గదితం - చెప్పంబడినదియనుట.

రజోబిందుఫలం.

శ్లో॥ ఇంద్రేగుణోఽగ్నౌయమఏవవార్ధిరన్యేవృషే.వాయుదిశిద్విసంఖ్యా।
కుబేరఈశేశశిబిందురేఖా వస్త్రేషుసక్తానవపుష్పవత్యాః॥

టీ॥ ఇంద్రే-తూర్పుదిక్కునను,అగ్నౌ-ఆగ్నేయమూలయందును,గుణాః-మూడుబిందువులును, యమ ఏవ-దక్షిణదిక్కుయందును, అన్యే-నైరృతిమూలయందును, వార్ధిః-నాలుగుబిందువులును, వృషే-పశ్చిమదిక్కునందును, వాయుదిశి-వాయవ్యమూలయందును, ద్విసంఖ్యా - రెండుబిందువులున్ను, కుబేరఈశే-ఉత్తరఈశాన్యదిక్కులయందు, శశిబిందురేఖః-ఒకబిందువును, నవపుష్పవత్యాః-నూతనముగారజోవతియైనస్త్రీయొక్క, వస్త్రేషు-కట్టుపుట్టములయందు, సక్తాః-కూడుకొనినవి, అనగా దైవజ్ఞుండు పృచ్ఛకునియొక్క దిక్కునుబట్టి ప్రాగాదిక్రమముగా మూడునాలుగురెండొకటి రజోబిందువులు పడినవియని చెప్పవలయుననుట.

శ్లో॥ ప్రాప్నోతిబిందునైకేన సౌభాగ్యంచద్విబిందునా। భోగస్త్రిబిందునారోగో దారిద్ర్యంబహుబిందునా॥ టీ॥ రజస్వలా-రజోవతియైనస్త్రీ, ఏకేనబిందునా-ఒకబిందువుచేత, సౌభాగ్యంచ-ఐశ్వర్యమును, ప్రాప్నోతి-పొందుచున్నది, ద్విబిందునా- రెండుబిందువులచేత భోగః-భోగమును, త్రిబిందునా-మూడుబిందువులచేత, రోగః-వ్యాధియును, బహుబిందునా-నాలుగు మొదలైనయనేకబిందువులచేత, దారిద్ర్యం- పేదరికమున్ను గలుగుచున్నదియనుట.

కాలఫలమ్.

శ్లో॥ పుష్పవత్యాశ్శుభంప్రాతఃపూర్వాహ్ణేతీర్థగామినీ। మధ్యాహ్నే సుతసౌభాగ్యా చాపరాహ్ణేతుజారిణీ। సాయాహ్నే బహుపత్నీస్స్యాత్సంధ్యయోర్వేశ్యతాంవ్రజేత్। పూర్వరాత్రేచిరాయుస్స్యాన్నిశీథేవిధవాభవేత్। నిశాంతేసుఖహీనాస్స్యాద్దుర్భగాసర్వసంధిషు॥

టీ॥ ప్రాతః-ఉదయకాలమునందు, పుష్పవత్యాః-రజస్వలయైనస్త్రీకి, శుభం-మంగళము, పూర్వాహ్ణే-పూర్వభాగమునందు, తీర్థగామినీ-దివ్యక్షేత్రములుసేవించునది, మధ్యాహ్నే-మధ్యాహ్నకాలమునందు, సుతసౌభాగ్యా-పుత్రధనముగలిగినది, అపరాహ్ణేతు-పగటియుత్తరభాగమునందైతే, జారిణీ-వ్యభిచరించునది, సాయాహ్నే-సాయంకాలంబున, బహుపత్నీ-అనేకమందిపెనిమిటులుగలిగినది, స్యాత్-అగును, సంధ్యయోః - సాయంప్రాతస్సంధ్యలయందు, వేశ్యతాం-వెలయాలితనమును, వ్రజేత్-పొందును, పూర్వరాత్రే-పూర్వరాత్రియందు, చిరాయుః-మిక్కిలి ఆయుస్సుగలది, స్యాత్-అవును, నిశీథే-అర్ధరాత్రమునందు, విధవా-వైధవ్యమునుబొందునది, భవేత్-అగును, నిశాంతే-ఉషఃకాలమునందు, సుఖహీనా - సౌఖ్యములేనిదియు, సర్వసంధిషు-ఈచెప్పబడినసంధికాలములయందును, దుర్భగా-దౌర్భాగ్యముగలదియు, స్యాతు-అవుననుట.

తిథిఫలాని.

శ్లో॥ సంతానహీనాప్రతిపద్దినేచ భవేద్ద్వితీయేఽల్పసుఖాతృతీయే।
సమస్తసౌభాగ్యవతీచతుర్థ్యాం పాపాలయాభోగవివర్జితాచ॥

టీ॥ ప్రతిపద్దినేచ - పాడ్యమినాడు రజస్వలయైనకన్య, సంతానహీనా-సంతానములేనిదియు, ద్వితీయే-విదియయందు, అల్పసుఖా - స్వల్పసౌఖ్యముగలది, తృతీయే-తదియయందు, సమస్తసౌభాగ్యవతీ- సకలైశ్వర్యములుగలిగినదియును, చతుర్థ్యాం-చవితినాడు, పాపాలయా- పాపంబులకుస్థానభూతురాలును, భోగవివర్జితా-భోగములేనిదియును, భవేత్-అగుననుట.

శ్లో॥ పంచమ్యాంబహుపుత్రభోగసహితా షష్ఠ్యాంతుదుర్భాషిణీ।
సప్తమ్యాంధనధాన్యభూషణయుతా శౌర్యాన్వితాహ్యష్టమే।
దుఃఖార్తానవమేదినేహ్నిదశమే సౌభాగ్యయుక్తానరా।
శుద్ధారుద్రదినేతథార్కదివసే స్యాద్దూషిణీసర్వదా॥

టీ॥ పంచమ్యాం-పంచమియందును, బహుపుత్రభోగసహితా-అనేకపుత్రికాపుత్రులున్ను భోగములున్ను గలిగినదియు; షష్ఠ్యాంతు - షష్ఠియందైతే, దుర్భాషిణీ-దుష్టవాక్యములుబలుకునదియును, సప్తమ్యాం-సప్త

మతిథియందు, ధనధాన్యభూషణయుతా- ధనధాన్యాభరణంబులతోడగూడినదియు, అష్టమే-అష్టమినాడు, శౌర్యాన్వితా - మిక్కిలిశూరురాలును, నవమేదినే-నవమియందు, దుఃఖార్తా-దుఃఖముచేతపీడింపబడినదియును, దశమేహ్ని-దశమియందు, సౌభాగ్యయుక్తా-సౌభాగ్యవతియును పరాశ్రేష్ఠురాలును, రుద్రదినే-ఏకాదశినాడు, శుద్ధా- శుచిర్భూతురాలును, తథా-ఆప్రకారము, అర్క-దివసే-ద్వాదశియందు, సర్వదా- యెల్లప్పుడును, దూషిణీ-పరులదూషించునదియు, స్యాత్ -అగుచుండునని యెరుంగవలయుననుట.

శ్లో॥ త్రయోదశ్యాంతుసంతుష్టా భూతాయాంపాపినీభవేత్ ।
పూర్ణిమాయాంతుసంతుష్టా చామాయామల్పభోగినీ॥

టీ॥ త్రయోదశ్యాం-త్రయోదశియందు, సంతుష్టా-సంతోషవతియును, భూతాయాం-చతుర్దశియందు, పాపినీ - పాపాత్మురాలును, పూర్ణిమాయాంతు-పున్నమయందైతే, సంతుష్టా-బలిసినదియును, అమాయాం-అమావాస్యయందున, అల్పభోగినీ-స్వల్పభోగములుగలదియు, భవేత్ -అగుచుండుననుట.

వారఫలం - కాశ్యపే.

శ్లో॥ రోహిణీరవివారేచ సోమవారేపతివ్రతా। దుఃఖితాభౌమవారేతు బుధేసౌభాగ్యసంయుతా। శ్రీసంయుతాగురోర్వారేపతిభక్తిర్భృగోర్దినే। మలినామందవారేతు రాత్రావపితథైవచ॥ టీ॥ రవివారేచ=భానువారమునందు పుష్పించినపడతుక। రోగిణీ=వ్యాధిపీడితురాలును। సోమవారేపతివ్రతా = ఇందువారమునందుపతివ్రతయును। భౌమవారేతు=కుజవారమునందైతే। దుఃఖితా=దుఃఖవంతురాలును। బుధే=బుధవారమునాడు। సౌభాగ్యసంయుతా=సౌభాగ్యవతియును। గురోర్వారే=గురువారమునందు। శ్రీసంయుతా=సంపన్నురాలును। భృగోర్దినే=శుక్రవారమునందు। పతిభక్తిః=పెనిమిటియందత్యంతభక్తిగలదియును। మందవారేతు=శనివారమందైతే। మలినా=కలుషస్వభావముగలదియు। తథైవ=అప్రకారమే। రాత్రావపి=రాత్రియందును। మలినా=మలినాత్మురాలగునని తెలియవలయుననుట.

శుభనక్షత్రాణి.

శ్లో॥ కరాదిపంచోత్తరమూలపూష విష్ణుత్రయాశ్వీజ్యవిధీందుభేషు।
ఆద్యంరజస్సౌఖ్యసుతాయురర్థం సౌభాగ్యవృద్ధింకురుతేంగనానామ్॥

టీ॥ కరాదిపంచోత్తరమూలపూష విష్ణుత్రయాశ్వీజ్యవిధీందుభేషు-కరాదిపంచ - హస్తచిత్తస్వాతీవిశాఖానూరాధలయందును, ఉత్తర-ఉత్తరోత్తరాషాఢోత్తరాభాద్రలయందును, మూల- మూలయందును, పూష - రేవతియందును, విష్ణుత్రయ-శ్రవణధనిష్ఠా శతభిషములయందును, అశ్వి-అశ్వినియందును, ఇజ్య-పుష్యమియందును, విధి-రోహిణియందును, ఇందుభేషు-మృగశీర్షయందును, ఆద్యం - మొదటిదైన, రజః - ఆర్తవము, అంగనానాం-స్త్రీలకు, సౌఖ్యసుతాయురర్థం- సౌఖ్య - సౌఖ్యమును, సుత-కుమారులను, ఆయుః-ఆయుష్యమును, అర్థం-ధనంబును, సౌభాగ్యసిద్ధిం-సుభగత్వసిద్ధినిన్ని, కురుతే-సేయుచున్నదియనుట.

దుష్టనక్షత్రాణి.

శ్లో॥ పూర్వాత్రయేయామ్యభుజంగధిష్ణ్యే తాంబూలతైలంకుసుమంహరిద్రాం। తద్భర్తృసందర్శనమేవవర్జ్యం తాత్కాలికంశాంతివిధింప్రకుర్యాత్। రౌద్రేమఖేశోకయుతాదితేర్భే సాబంధకీంద్రేప్యనలేదరిద్రా॥

టీ॥ పూర్వాత్రయే-పుబ్బపూర్వాషాఢాపూర్వాభాద్రలయందును, యామ్యభుజంగధిష్ణ్యే - భరణ్యాశ్రేషానక్షత్రములయందును రజస్వలయైన స్త్రీ చేత, తాంబూలతైలం-తాంబూలచర్వణమును, తైలం-తైలాభ్యంజనమును, కుసుమం-పుష్పధారణమును, హరిద్రాం-పసుపుపూయడము, దద్భర్తృసందర్శనమేవ-పెనిమిటిని జూచుటయును, వర్జ్యం-పరిత్యజింపదగినది, ఇదియునుంగాక, తాత్కాలికం-ఆరజోదర్శనకాలోచితంబైన, శాంతివిధిం-శాంతికర్మవిధానమును, ప్రకుర్యాత్ -చేయవలసినది, రౌద్రే-ఆర్ద్రానక్షత్రమునందును, మఖే-మఖానక్షత్రమునందును రజోవతియైన స్త్రీ, శోకయుతా-దుఃఖవతియును, అదితేర్భే-పునర్వసునక్షత్రమునందును, ఇంద్రేపి చ-జ్యేష్టయందును సమర్తయాడినకన్యక, బంధకీ-వ్యభిచారియగును, అనలే-కృత్తికానక్షత్రంబునందు, దరిద్రా-దారిద్ర్యముగలదియగుచున్నదియనుట. శ్లో॥ కృత్తికాదిత్యరౌద్రేపి మఖాజ్యేష్ఠేరజస్వలా। ఆదిపాదే శుభంప్రోక్తం సాకన్యామంగళప్రదా। ద్విపాదేచేద్రజోదృష్టంపంచవింశతిభోజనం। త్రిపాదేచచతుష్పాదే శాంతింకుర్యాద్యథావిధి॥

టీ॥ కృత్తికాదిత్యరౌద్రేపి-కృత్తికాపునర్వస్వార్ద్రానక్షత్రములయందును, మఖాజ్యేష్ఠే-మఖాజ్యేష్ఠానక్షత్రంబులయందును, ఆదిపాదే- ప్రథమపాదమందు, రజస్వలాచేత్ -రజోవతియైనట్లయితే, శుభం-మంగళంబన్ని, ప్రోక్తం-పలుకంబడినది, సాకన్యాం-ఆచిన్నది, మంగళప్రదా-శుభకరురాలగును, ద్విపాదే-రెండవపాదమునందును, రజః-ఆర్తవము, దృష్టంచేత్ -

చూడంబడినట్టయితే, పంచవింశతిభోజనం-తచ్ఛాంతినిమిత్తముగా నిరువదియైదుగురికి భోజనంబు షడ్రసోపేతంబుగా బెట్టవలసినది, త్రిపాదేచ-మూడవచరణమునందు, చతుష్పాదే-నాలవపాదమునందును, యథావిధి-విధ్యుక్తప్రకారము, శాంతి-శాంతిని, కుర్యామ్-చేయవలయుననుట.

శుభనక్షత్రఫలాని-గ్రంథాంతరే.

శ్లో॥ ధనిష్ఠావిష్ణుమూలాసు నార్యాస్స్యా స్సుతపంచకం। మృగోత్తరకరత్వష్ట్ర శతతారాసువైదశ। ద్విదైవస్వాతిమూలాశ్విమైత్రేషుచసుతాష్టకం । ప్రాజాపత్యేసుతాస్సప్త చాంత్యేచనవకంభవేత్॥

టీ॥ ధనిష్ఠావిష్ణుమూలాసు-ధనిష్ఠాశ్రవణమూలానక్షత్రములయందును రజస్వలయైన, నార్యాః-ఆడదానికి, సుతపంచకం-పుత్రపంచకము, స్యాత్-అగును, మృగోత్తరకరత్వష్ట్రశతతారాసు - మృగశీర్షోత్తరోత్తరాషాఢోత్తరా భాద్రలయందును, దశ - పుత్రదశకమును, ద్విదైవస్వాతి మూలాశ్వి మైత్రేషుచ - విశాఖస్వాతిమూలాశ్వ న్యనూరాధలయందు, సుతాష్టకం- కుమారాష్టకము, ప్రాజాపత్యే - రోహిణియందు, సుతాస్సప్త-పుత్రసప్తకమున్ను, అంత్యేచ- రేవతియందు, నవకం-పుత్రనవకమున్ను, భవేత్-అగుచున్నది. అనగా నాయానక్షత్రములయందున కుమారులు గలుగుదురని తాత్పర్యము.

దుష్టనక్షత్రఫలమ్.

శ్లో॥ పూర్వత్రయేదరిద్రాస్యాత్కృత్తికాయాంతు దుర్భగా । ఆర్ద్రాయాంపుత్రనాశస్స్యా ద్భరణ్యాంస్వమృతిర్భవేత్ ॥ మఖాయాంభర్తృనాశస్స్యాత్సార్పేచాండాలగామినీ । దరిద్రిణీచ జ్యేష్ఠాయాం రతిహీనాచ జాయతే॥ టీ॥ పూర్వత్రయే-పుబ్బపూర్వాషాఢ పూర్వాభాద్రలయందు రజస్వలయైనపుడును, దరిద్రా-ధనహీనురాలు, స్యాత్ - అగును, కృత్తికాయాం-కృత్తికానక్షత్రమందును, దుర్భగా-దౌర్భాగ్యవతియగును, ఆర్ద్రాయాం-ఆర్ద్రానక్షత్రమందు, పుత్రనాశః-పుత్రసంతానంబు లేకపోవుట, స్యాత్-అగును, భరణ్యాం-భరణినక్షత్రమందు, స్వమృతిః-రజస్వలయైన స్త్రీమరణంబు, భవేత్- అగును, మఖాయాం-మఖానక్షత్రమునందు, భర్తృనాశః-పతివియోగము, స్యాతు - అగుచున్నది, సార్పే - ఆశ్రేషానక్షత్రమునందు, చాండాలగామినీ - చండాలపురుషులతో విహరించునదియును, జ్యేష్ఠాయాం-జ్యేష్ఠానక్షత్రమునందు, దరిద్రిణీచ - పేదరికముగలి



గినదియును । రతిహీనాచ-సురతివిహీనురాలును । జాయతే- అగుచున్నదియనుట॥ శ్లో॥ పూర్వత్రయేభుజంగర్క్షే యామ్యర్క్షేచరజస్వలా। ప్రథమాంశేపతిఘ్నీస్యా ద్ద్వితీయేమృతపుత్రికా । తృతీయేతుదరిద్రాస్యా చ్చతుర్థేత్వశుభావహా॥ టీ॥ పూర్వత్రయే-పుబ్బపూర్వాషాఢపూర్వాభాద్రలయందును, భుజంగర్క్షే-ఆశ్రేషానక్షత్రమునందును, యామ్యర్క్షేచ-భరణినక్షత్రమునందును, ప్రథమాంశే- మొదటిపాదమునందును, రజస్వలా-రజోవతియైతే, పతిఘ్నీ-మగనినిజంపునదియును, ద్వితీయే-రెండవపాదమునందు, మృతపుత్రికా-చచ్చిపోయెడు పుత్రసంతానము గలిగినదియును, స్యాతు-అగుచున్నది, తృతీయేతు - మూడవపాదమందైతే, దరిద్రా-భాగ్యహీనురాలును, చతుర్థేతు-నాలవపాదమందైతే, అశుభావహా-అమంగళకరురాలును, స్యాతు-అగుచుండుననుట.

దుష్టతిథ్యాదయః.

శ్లో॥ అమారిక్తాష్టమీషష్ఠీ ద్వాదశీ ప్రతిపత్స్వపి। పరిఘస్యచపూర్వార్థే వ్యతీపాతేచవైధృతౌ। సంధ్యాసూపప్లవేవిష్ట్యామశుభంప్రథమార్తవం॥ టీ॥ అమారిక్తాష్టమీషష్ఠీ ద్వాదశీపతిపత్స్వపి- అమా- అమావాస్యయందును, రిక్త-రిక్తతిథులయందును, అష్టమీ-ఉభయాష్టములయందును, షష్ఠీ-ఉభయషష్టులయందును, ద్వాదశీ-ఉభయద్వాదశులయందును, ప్రతిపత్స్వపి-వుభయప్రతిపత్తులయందును, పరిఘస్యచపూర్వార్థే-పరిఘనామయోగముయొక్క- పూర్వాభాగమునందును, వ్యతీపాతేచ-వ్యతీపాతనామయోగమందును, వైధృతౌ-వైధృతినామయోగమునందును, సంధ్యాసు-సంధ్యాకాలములయందును, ఉపప్లవే - అశనిపాతము మొదలైనయుపద్రవకాలములయందును, విష్ట్యాం-భద్రవాకరణంబునందును, ప్రథమార్తవం-స్త్రీలతొలుతటిసమర్త, అశుభం-శుభకరంబుగాదనుట.

ఆర్తవలగ్న గ్రహఫలం.

శ్లో॥ కేంద్రత్రికోణాయధనస్థితాశ్చ శుభాస్త్రిషష్ఠాయగతాశ్చపాపాః।
శుభప్రదాస్స్యుః ప్రథమర్తుకాలే తథావిధిజ్ఞాజగురార్యవర్యాః॥

టీ॥ ప్రథమర్తుకాలే-స్త్రీలకుప్రథమరజోదర్శనకాలమందు, కేంద్రత్రికోణాయధనస్థితాః- కేంద్రత్రికోణ లాభస్థానంబులయం దుండిన, శుభాశ్చ-సౌమ్యగ్రహములున్ను, త్రిషష్ఠాయగతాః-తృతీయషష్ఠ లాభస్థానంబులఁ బొందిన. పాపాశ్చ-క్రూరగ్రహములును, శుభప్రదాః-శుభమునిచ్చునవి,

స్యుః-అగుచున్నవి, తథా-ఆప్రకారము, విధిజ్ఞాః-దైవజ్ఞులైన, ఆర్యవర్యాః-పూజ్యులగు మునిసత్తములు, జగుః-పలికిరనుట.

శ్లో॥ అష్టమస్థేనిశానాథే భర్తుర్నైధనకారకం। చంద్రతారాబలయుతేరజః పుత్రార్థసంపదః। లగ్నాద్వా జన్మలగ్నాద్వా భూమిజేనాథవావిధౌ। సత్పుత్రా ప్రథమార్తౌస్యాత్కన్యాచోపచయేస్థితే॥

టీ॥ నిశానాథే-చంద్రుడు, అష్టమస్థేసతి-అష్టమస్థానగతుండగుచుండగా, రజః-ఆర్తవము, భర్తుర్నైధనకారకం - పతినాశనముజేయునది, చంద్రతారాబలయుతే-చంద్రతారాబలసంపన్నంబులగునపుడు, రజః-ప్రథమార్తవము, పుత్రార్థసంపదః-పుత్రధనసంపత్తులనుజేయునది, లగ్నాద్వా-రజోలగ్నమువల్లనైనను, జన్మలగ్నాద్వా-జననకాలలగ్నమువల్లనైనను, భూమిజేనా-అంగారకుడైనను, అథవా- అటుగాకపోతే, విధౌవా - చంద్రుండైనను, ఉపచయస్థితేపి-తృతీయషష్ఠదశమలాభస్థానంబులయందు నొకరియుండగా, ప్రథమార్తవే-తొలుతటిసమర్తయందు, కన్యా-నారి, సత్పుత్రా-సద్గుణసంపన్నులగు కొమాళ్ళుగలది యగుననుట.

### ఆర్తవలగ్న శుభాశుభఫలం.

శ్లో॥ మేషేతువ్యభిచారస్స్యాద్వృషభేసౌఖ్యవర్ధినీ। మిథునేస్యాత్పుత్రవతీకర్కటేచాతిజారిణీ। సింహేపుత్రవతీనారీకన్యాయాంశ్రీమతీభవేత్। భాగ్యయుక్తాతులాయాంచ వృశ్చికేవ్యభిచారిణీ। దుశ్చరీధనుపూర్వేస్యాదపరేతుపతివ్రతా। మకరేమానహీనాస్యాత్కుంభేధనవతీభవేత్। మీనేపుత్రవతీచైవ ప్రథమార్తావిధంఫలమ్॥

టీ॥ మేషేతు-మేషలగ్నమునందైతే, వ్యభిచారీ-వ్యభిచారవతియున్ను, వృషభే-వృషభలగ్నమునందు, సౌఖ్యవర్ధినీ-సౌఖ్యాభివృద్ధిని గలుగజేయునదియును, స్యాతు-అగును, మిథునే-మిథునలగ్నమునందు, పుత్రవతీ-పుత్రసంతానవతియును, కర్కటేచ - కర్కటలగ్నమునందు, అతిజారిణీ-మిక్కిలిజారసాంగత్యముగలిగినదియును, స్యాతు-అగుచున్నది, సింహే-సింహలగ్నమునందును, నారీ - రజస్వలయైన స్త్రీ, పుత్రవతీ - పుత్రవంతురాలున్ను, కన్యాయాం-కన్యాలగ్నమునందు, శ్రీమతి-సంపద్యుక్తురాలును, భవేత్ - అగుచున్నది, తులాయాం - తులాలగ్నమునందు, భాగ్యయుక్తా-భాగ్యవంతురాలున్ను, వృశ్చికే - వృశ్చికలగ్నమునందు, వ్యభిచారిణీ - వ్యభిచారముగలదియును, స్యాతు - అగుచున్నది, ధనుః



పూర్వే-ధనుర్లగ్నముయొక్క పూర్వభాగమునందు, దుశ్చరీ-జారిణియును, అపరేతు-ధనుస్సుయొక్క యపరభాగమునందైతే, పతివ్రతా-పాతివ్రత్యముగలిగినదియును, మకరే-మకరలగ్నమునందును, మానహీనా-మానాభిమానములేనిదియును, స్యాత్-అగును, కుంభరాశియందు. ధనవతీ-ధనధాన్యసమృద్ధిగలిగినదియును, మీనే-మీనలగ్నమునందు, పుత్రవతి-పుత్రసంతానముగలదియును, భవేత్-అగుచున్నది, ప్రథమార్తవే-ప్రథమరజస్సునందు, ఇదంఫలం-ఈపూర్వోక్తప్రకారంబైనఫలంబుగలుగుననుట.

### గ్రంథాంతరే.

శ్లో॥ మేషేపిసింహేపిచకన్యకాయాం గ్రామస్యబాహ్యే ప్రథమార్తవంస్యాత్। వృషేచగోష్ఠే ధనుషిస్వగేహే గ్రామేథతేన్యస్యగృహేంగనాయాః। మీనేమృగేకర్కటకేషుకుంభే తీరేన్నృయుగ్మేతు గదింబరాస్యాత్। వనేచమధ్యేప్యథవృశ్చికేచగర్గాదయోప్యేవముదీరయంతి॥

టీ॥ మేషేచ-మేషమందును, సింహేపిచ-సింహరాశియందును, కన్యాయాం-కన్యారాశియందును, గ్రామస్య-గ్రామమునకు, బాహ్యే-బయలునందు, ప్రథమార్తవం-ప్రథమరజోదర్శనము, స్యాత్-అగుననిపృచ్ఛకునకుదైవజ్ఞుండుచెప్పవలసినది, వృషేచ-వృషభలగ్నమందు, గోష్ఠే-గోస్థానమందనియు, ధనుషి-ధనుర్లగ్నమునందు, స్వగేహే-తనయింటిలోననియు, ధటే-తులయందు, అంగనాయాః-కన్యకకు, గ్రామే-స్వగ్రామమునందు, అన్యస్యగృహే-మరియొకనియింటిలోననియు, మీనే-మీనరాశియందును, మృగే-మకరమందు, కర్కటకే-కటకరాశియందును, ఘటే-కుంభరాశియందును, అంబుతీరే-జలసమీపంబునందనియు, నృయుగ్మేతు-మిథునమందైతే. రజస్వలయైనస్త్రీ, దిగంబరా-వసనములేనిది, స్యాత్-అగుననియు, అథ-పిమ్మట, వృశ్చికేచ-వృశ్చికరాశియందు, వనేచమధ్యే-అరణ్యమధ్యంబునందనియు జెప్పవలయు, ఏవం-ఈప్రకారమే, గర్గాదయోపి-గర్గుడు మొదలగు మహామునులు, ఉదీరయంతి-చెప్పుచున్నారనుట.

### రజోదర్శనస్థానఫలమ్.

శ్లో॥ గ్రామబాహ్యేపరగ్రామే సాస్త్రీస్యాద్వ్యభిచారిణీ। పతివ్రతాపశుస్థానేసుజీవాగృహమధ్యమే। గ్రామమధ్యేసువృద్ధిస్స్యాద్వీథవాస్యాద్దిగంబరా। అన్యస్యగేహేస్వైరిణీ దీర్ఘాయుర్జలసన్నిధౌ। వనమధ్యేతు సౌభాగ్య ధనధాన్యసమన్వితా॥ టీ॥ గ్రామబాహ్యే - గ్రామంబునకుబహిః

ప్రదేశమునందును, పరగ్రామే-అన్యగ్రామమునందును, యా-ఏకన్యక, రజస్వలా-రజోవతియగునో, సాస్త్రీ-ఆచిన్నది, వ్యభిచారిణి-వ్యభిచారము గలది, స్యాత్-అగును, పశుస్థానే-గొడ్లదొడ్డియందు, పతివ్రతా-పాతివ్రత్యము గలిగినదియు, గృహమధ్యమే-స్వకీయగృహాభ్యంతరమువందు, సుజీవా - సుఖజీవనంబు గలిగినదియును, గ్రామమధ్యే - స్వగ్రామమధ్యమునందును, సువృద్ధిః-మిక్కిలివృద్ధిచేతనొప్పుచుండునదియు, దిగంబరా-దిసమొలతోరజస్వలయైనపడతి, విధవా - వైధవ్యమునుబొందునది, స్యాత్-అగుననియు, అన్యగేహే-పరగృహమందు, దుశ్శీలా-దుష్టస్వభావముగలిగినదియనియు, జలసన్నిధౌ-జలసమీపంబున, దీర్ఘాయుః-దీర్ఘాయుష్మంతురాలనియు, వనమధ్యేతు-అరణ్యమధ్యమంబునందైతే, సౌభాగ్యధనధాన్యసమన్వితా - ధనధాన్యైశ్వర్యములతోడ గూడియుండునదియునని చెప్పవలయుననుట.

## ఆర్తవనక్షత్రేగ్రహప్రయుక్తఫలమ్.

శ్లో॥ ప్రథమార్తవనక్షత్రే సమహీజేమృతప్రజా। జశుక్రసహితేవంధ్యాసగురౌస్యాత్తపస్వినీ ॥ సాదిత్యేతుపతిఘ్నీస్యాద్రాహుయుక్తేతుజారిణీ। శనౌతిష్ఠతిచేద్దాసీ గ్రహహీనేసువాసినీ॥ టీ॥ ప్రథమార్తవనక్షత్రే-ప్రథమరజోనక్షత్రము, సమహీజేసతి - అంగారకసహితంబగుచుండగా, మృతప్రజా-చచ్చిపోయినసంతానముగలిగినదియు, జశుక్రసహితే - బుధశుక్రసమేతంబగునక్షత్రమునందు, వంధ్యా-గొడ్డుపోతురాలును, సగురౌ-బృహస్పతియందున్ననక్షత్రంబునందు, తపస్వినీ-తపోవంతురాలును, స్యాత్-అగుచున్నది, సాదిత్యే-సూర్యాధిష్టితంబైననక్షత్రంబునందైతే, పతిఘ్నీ-పెనిమిటినిజంపునదియును- రాహుయుక్తేతు- రాహుసంయుక్తనక్షత్రంబునందైతే, జారిణీ-జారులుగలుగునదియందు, శనౌ-శనైశ్చరుండు,తిష్ఠతిచేత్-ఆర్తవనక్షత్రమునందుండినట్టులాయనా, దాసీ-దాస్యముసేయునదియు। గ్రహహీనే-ఏగ్రహము లేకయుండు నక్షత్రమునందు, సువాసినీ-దీర్ఘసౌమంగల్యము గలిగినదియు, స్యాత్-అగుచుండుననుట.

## రజస్వలాచక్రమ్.

శ్లో॥ రజస్వలాయాంకన్యాయాం దిక్చక్రేభానివిన్యసేత్।
ప్రాచ్యాదిదిక్షుచత్వారి త్రీణిత్రీణివిదిక్షుచ ॥

టీ॥ కన్యాయాం-కన్యక, రజస్వలాయాంసత్యాం-రజోవతియగుచుండగా, దిక్చక్రే-దిగాకారంబుగాజక్రంబునేర్పరచి యందలి,ప్రాచ్యాదిదిక్షు-ప్రాగ్దక్షిణపశ్చిమోత్తరదిక్కులయందు, చత్వారి-సూర్యుడున్ననక్షత్రము మొదలుకొని నాలుగేసినక్షత్రములను,విదిక్షుచ-ఆగ్నేయాదిదిక్కులయందు, త్రీణిత్రీణి-మూడుమూడేసినక్షత్రంబులను, విన్యసేత్-ప్రవన్యసించవలయును, అవగా లిఖింపవలయుననుట.

శ్లో॥ భానుభాచ్చంద్రనక్షత్ర పర్యంతంగణయేత్క్రమాత్ । ఆయుస్సంపదవైధవ్య పుత్రానిదిక్షువినిర్దిశేత్ । విదిక్షుక్షుతరోగార్తిమరణానివదేత్క్రమాత్॥ టీ॥భానుభాత్-సూర్యుడున్ననక్షత్రము మొదలుకొని,చంద్రనక్షత్రపర్యంతం-చంద్రాధిష్ఠితనిత్య నక్షత్రపర్యంతమున్ను,క్రమాత్-వరుసగా, గణయేత్-లెక్కింపవలయు,దిక్షుప్రాగాది-దిక్కులయందు, క్రమాత్-క్రమముగా, ఆయుస్సంపదవైధవ్యపుత్రాః-ఆయుష్యముసంపద విధవరికముపుత్రసంతానము, వినిర్దిశేత్-నిర్దేశించవలసినది, విదిక్షు-విదిక్కులయందు, క్రమాత్-క్రమముగా, క్షుతరోగార్తిమరణాని- క్షుత-గాయమును, రోగ-వ్యాధినిన్ని, ఆర్తి-పీడనున్ను, మరణాని-మృతినిన్ని, వదేత్-చెప్పవలయుననుట.

## రజస్వలాశుద్ధిః.

శ్లో॥ ప్రథమేహనిచండాలీద్వితీయేపతితాస్మృతా।
తృతీయేరజకీప్రోక్తా చతుర్థేశూద్రికాభవేత్ ॥

టీ॥ రజస్వలా-రజోవతియైనకన్యక,ప్రథమేహని- మొదటిదినమునందు, చండాలీ-చండాలస్త్రీతుల్యంబైనది, ద్వితీయే రెండవదినమునందు, పతితా-మహాపాతకాభిశస్తయైననెలతో సరియైనదియని, స్మృతా-స్మరింపబడినది, తృతీయే-మూడవదినమునందు, రజకీ-చాకలినెలంతుకతో సమానమని, ప్రోక్తా-చెప్పబడినది, చతుర్థే - నాలవదినమునందు, శూద్రికా - శూద్రస్త్రీసమురాలు, వేత్-అగుననుట.

శ్లో॥ పంచమేహనిశుద్ధాస్యా ద్దవ్యకవ్యాదికర్మసు ।
చతుర్థేహనిభర్తుస్స్యా చ్ఛుద్ధాసంభోగకర్మణి ॥

టీ॥ రజస్వలా-ప్రథమరజోవతియైనకన్యక, పంచమేహని-ఐదవదినమునందు, హవ్యకవ్యాదికర్మసు-దేవకార్య పితృకర్మములవిషయమై, శుద్ధా-పరిశుద్ధురాలు, స్యాత్-అగును, చతుర్థేహాని - నాలుగవదినమునందు, భర్తుః-పెనిమిటికి, సంభోగకర్మణి-సురతకర్మయందు, శుద్ధా

స్నానముచేత శుచిర్భ్యాతురాలు, స్యాత్-అగుననుట.

నారదీయే. శ్లో॥ రజస్వలాయదిస్నాతా పునరేవరజస్వలా
అష్టాదశదినాదర్వాగశుచిత్వంనవిద్యతే॥

టీ॥ రజస్వలా-బహిష్టురాలైనస్త్రీ, స్నాతా - స్నానముచేతశుచియై, పునరేవ-తిరుగ, రజస్వలాయది - రజస్సుచేనొనరినట్లయితే, అష్టాదశదినాదర్వాక్ - ౧౮ - దినంబులలోగా, అశుచిత్వం - అపవిత్రత, నవిద్యతే - లేకపోవుచున్నది. అనగా బహిష్టయైన స్త్రీ, తిరుగ ౧౮ - దినములలోగా బైటనుండెనేనియు నాచిన్నది స్నానమాత్రముచేత బవిత్రురాలగుచుండుగాని యపవిత్రురాలుగాదని తాత్పర్యము॥

శ్లో॥ ఏకోనవింశతేరర్వాగేకాహంస్యాత్తదూర్ధ్వతః।
వింశత్యుత్తరకాలేతు త్రిరాత్రంతుశుచిర్భవేత్॥

టీ॥ ఏకోనవింశతేరర్వాక్-పంధొమ్మిదిదినములలోపలనైతే,ఏకాహం - ఒకదినము, స్యాత్-అగును, తదూర్ధ్వతః - ఆ పంధొమ్మిది దినములకు పైనను, వింశత్యుత్తరకాలేతు- ఇరువది దినంబులకు మిగిలిన కాలంబునందైతే, త్రిరాత్రం - మూడుదినములయందు, శుచిః - పరిశుద్ధురాలు, భవేత్-అగుచున్నది అనగా బంధొమ్మిదిదినములలోగా దిరుగరజోవతియయ్యెనేని యొకదినముచేత బరిశుద్ధురాలగుననియు నిరువదిదినంబుల కనంతరకాలంబునందయ్యెనేని మూడురాత్రులచే శుచిర్భ్యాతురాలగుననియు నెరుంగవలయుననుట.

నిషేకప్రకరణమ్.

శ్లో॥ విష్ణుప్రజేశరవిమిత్రసమీరపౌష్ణ మూలోత్తరావరుణభానినిషేకకార్యే। పూజ్యానిపుష్యవసుశీతకరాశ్విచిత్రాదిత్యాశ్చ మధ్యమఫలానివిఫలాన్యశేషాణి॥ టీ॥ నిషేకకార్యే-పుంస్సంధానప్రయోజమునందు, విష్ణుప్రజేశరవిమిత్ర సమీరపౌష్ణ మూలోత్తరావరుణభాని - శ్రవణరోహిణి హస్తానూరాధా స్వాతీరేవతీ మూలోత్తరోత్తరాషాఢోత్తరాభాద్రా శతభిషనక్షత్రములు, పూజ్యాని- పూజింపదగినవి, అనగా మంచినక్షత్రంబులు, పుష్యవసుశీతకరాశ్విచిత్తాదిత్యాశ్చ - పుష్యధనిష్ఠ మృగశీర్షాశ్వినీ చిత్తాపునర్వసునక్షత్రంబులు, మధ్యమఫలాః- మధ్యమఫలదాయకంబులు, అనగా మధ్యమనక్షత్రంబులు, అన్యే-తద్వ్యతిరిక్త నక్షత్రంబులన్నియు, విఫలాః-విగతఫలంబులుగలవి, అనగా అధమనక్షత్రంబులనుట॥



శ్లో॥ షష్ఠ్యష్టమీపంచదశీశ్చతుర్థీంచతుర్దశీమప్యుభయత్రహిత్వా।
శేషాశ్శుభాస్స్యుస్తిథయోనిషేకేవారాశ్శశాంకార్యసితేందుజానాం॥

టీ॥ షష్ఠ్యష్టమీ షష్ఠష్టములను, పంచదశీ-పూర్ణిమను, చతుర్థీం-చవితిని, చతుర్దశీమపి-చతుర్దశినిన్ని, ఉభయత్రశుక్లకృష్ణపక్షంబుల రెంటియందును, హిత్వా-పరిత్యజించి, తిథయః-మిగిలినతిథులున్ను, శశాంకార్యసితేందుజానాం- చంద్రగురుశుక్రబుధులయొక్క, వారాశ్చ - వారములున్ను, నిషేకముహూర్తమునందు, శుభాః-శుభకరంబులు, స్యుః- అగుచున్నవి.

శ్లో॥ వృషమిథునకుళీరకన్యాతులఘటచాపఝషాశ్శుభంవహంతి।
యదిశుభఫలశాలినోనుకూలేనిధనవిశుద్ధియుతేనిషేకకార్యే॥

టీ॥ నిషేకకార్యే-నిషేకప్రయోజనమునందు, నిధనవిశుద్ధియుతే- అష్టమశుద్ధితోకూడినముహూర్తము, అనుకూలేయది - అనుగుణంబైనట్లైతే, శుభఫలశాలినః-శుభఫలంబులచేతనొనరుచుండు,వృషమిథునకుళీరసింహకన్యాతులఘటచాపఝషాః - వృషభమిథునకటక శింహకన్యాతులాకుంభ ధనుర్మీనరాసులు, శుభం-మంగళమును, వహంతి - వహించుచున్నవి. అనగా నీచెప్పబడినలగ్నంబులు నిషేకముహూర్తవిషయమై శుభకరంబులని యెరుంగవలయుననుట.

పుంసవనమ్.

శ్లో॥ కుర్యాత్పుంసవనంప్రసిద్ధవిషయేమాసేతృతీయేధవః। వశ్యేస్త్రీస్ఫుతతనౌతుషారకిరణేపుష్యేథవావైష్ణవే। హిత్వాకర్కటకన్యయుగ్మమఖిలేష్వన్యేష్వరిక్తేతిథౌ।శుద్ధేనైధనధామ్ని శుక్రశశభృద్విజ్ఞంత్రిణాంవాసరే॥

టీ॥ ప్రసిద్ధవిషయే- స్పష్టగర్భవిషయమై,తృతీయమాసే-మూడవమాసమునందు, తుషారకిరణే-చంద్రుడు, పుష్యే-పుష్యమీనక్షత్రమందైనను, అథవా-అటుగాకయుండిన, వైష్ణవే-శ్రవణమందైనను, స్ఫుతతనౌసతి-ప్రకాశించుచుండుశరీరముగలవాడగుచుండగా, కర్కటకన్యయుగ్మం-కటకకన్యామిథునరాసులను, హిత్వా-విడిచి, అన్యేషు-ఇతరములైన, అఖిలేషు-సమస్తరాసులయందును, నైధనధామ్ని-లగ్నాపేక్షచే నెనిమిదవస్థానము, శుద్ధేసతి-గ్రహవర్జితం బగుచుండగా, అరిక్తేతిథౌ - అరిక్తతిథులయందును, శుక్రశశిభృద్విజ్ఞంత్రిణాంవాసరే - శుక్రసోమ బుధగురువాసరములయందును, ధవః-పెనిమిటి, పశ్యక్ - చూచుచున్నవాడగుచును

పుంసవనంబనుకర్మను, కుర్యాత్-చేయవలసినది.

## సీమంతమ్.

శ్లో॥ చతుర్థషష్ఠాష్టమమాసభేదే భర్త్రాద్యగర్భేప్రథమంవిధేయం।
సీమంతకర్మద్విజభామినీనాం మాసేష్టమేవిష్ణుబలించకుర్యాత్॥

టీ॥ ఆద్యగర్భే-ప్రథమగర్భంబునందు, చతుర్థషష్టాష్టమమాసభేదే-నాలవనెలనైనను ఆరవనెలనైనను యెనిమిదవనెలనైనను, భర్త్రా-పెనిమిటిచేత, సీమంతకర్మ-సీమంతంబనుకర్మము, ప్రథమం-ముఖ్యముగా, విధేయం-చేయదగినది, అష్టమేమాసే-యెనిమిదవమాసమునందు, ద్విజాభామినీనాం-బ్రాహ్మణస్త్రీలకు, విష్ణుబలించ-గర్భసంరక్షణార్థంబుగా, విష్ణుదేవతా-బలినిన్ని, కుర్యాత్-సేయవలయుననుట.

## నక్షత్రవారాదయః.

శ్లో॥ సీమంతేతిష్యహస్తాదితిహరిశశభృత్త్వాష్ట్రవిష్ణ్వుత్తరాఖ్యాః పక్షచ్ఛిద్రాంశ్చరిక్తాః పితృతిథిమపహాయాపరాస్స్యుః ప్రశస్తాః। సింహాళీవర్జయిత్వాశుభఫలబహుళారాశయోస్యంశుకాని। శ్రేష్ఠాస్స్యుతరోచిర్భృగుబుధధిషణానాం విశుద్ధేష్టమేపి॥ టీ॥ సీమంతే-సీమంతకర్మయందు, తిష్యహస్తాదితిహరిశశభృత్త్వాష్ట్రవిష్ణ్వుత్తరాఖ్యాః - పుష్యహస్తాపునర్వసుశ్రవణమృగశీర్షారేవతీ రోహిణ్యుత్తరోత్తరాషాఢోత్తరాభాద్రలును, పక్షచ్ఛిద్రాంశ్చ-పక్షచ్ఛిద్రతిథులనున్ను, రిక్తాః-రిక్తతిథులున్ను, పితృతిథిం-అమావాస్యను, అపహాయ-విడిచి, అపరాః-శేషించినతిథులు, ప్రశస్తాః-ప్రసిద్ధంబులైనవి, స్యుః-అగుచున్నవి, సింహాళీ-సింహావృశ్చికరాసుల, వర్జయిత్వా-పరిత్యజించి, అన్యే-ఇతరములైన, శుభఫలబహుళాః-శుభఫలంబులచేత నధికంబులగు, రాశయోపి-రాసులను, అంశకాని-ఈచెప్పినరాశ్యంశలున్ను, శీతగోచిర్భృగుబుధధిషణానాం - సోమశుక్రబుధగురుసంబంధములైనవారములున్ను, అష్టమేవిశుద్ధేపి-సీమంతలగ్నంబున కెనిమిదవయిల్లుగ్రహవర్జితంబగుచుండగా; శ్రేష్ఠాః-ఉత్తమంబులు, స్యుః-అగుచున్నవియనుట. శ్లో॥ శుభగ్రహేషుధీధర్మకేంద్రేష్వరిభవత్రిషు।
పాపేషుషట్సుచంద్రోత్యనిధనాత్మాదివర్జితః॥

టీ॥ శుభగ్రహేషు-సౌమ్యగ్రహములు, ధీధర్మకేంద్రేషు-కోణకేంద్రములయందుండను, పాపేషు-క్రూరగ్రహములు, అరిభవత్రిషు-షష్ఠలాభతృతీయస్థానములయందు బొందియుండగానున్ను, చంద్రః - చంద్రుడు, అంత్యనిధనాత్మాదివర్జితః - ద్వాదశాష్టమజన్మములయందుండనివాడై, మ



ట్సు=ఈ.వెనకజెప్పినకేంద్రకోణ తృతీయ షష్ఠలాభస్థానంబులయందుండవలయుననుట.

శ్లో॥ సీమంతలగ్నాదేకోపిక్రూరఃపంచాష్టరిఃఫగః।
యదిసీమంతినీంహన్యాత్తద్గర్భంవానసంశయః॥

టీ॥ సీమంతలగ్నాత్-సీమంతలగ్నమువల్ల, ఏకఃక్రూరోపి-ఒకానొకక్రూరగ్రహంబును, పంచాష్టరిఃఫగోయది-పంచాష్టమద్వాదశస్థానంబులనొందియుండెనేని, సః-ఆపాపగ్రహమ్ము, సీమంతినీం-గర్భిణిస్త్రీనైనను, తద్గర్భం వా-ఆగర్భిణిగర్భంబునైనను, హన్యాతు-కొట్టుచున్నది, నసంశయః-సందియంబు లేదనుట.

## ఏకవింశతిమహాదోషనిర్ణయః.

శ్లో॥ ఆద్యఃపంచాంగశుద్ధిస్స్యాద్ద్వితీయస్సూర్యసంక్రమః। తృతీయఃకర్తరీదోషశ్చంద్రషష్టాష్టరిఃఫగః। ఉదయాస్తాంశయోశుద్ధిరహితోదుర్ముహూర్తజః। గండాంతంపాపషడ్వర్గం భృగుషట్కంకుజాష్టమం। దంపత్యోరష్టమంలగ్నంరాశేర్విషఘటీభవేత్। కునవాంశో వారదోషః కార్జూరికసమాంఘ్రిభం। గ్రహణోత్పాతభంక్రూర విద్ధర్క్షంక్రూరసంయుతం। అకాలగర్జితంవృష్టిర్మహాపాతస్సవైధృతిః॥ మహాదోషాఅమీచైషాం ఫలంవక్ష్యే పృథక్పృథక్॥ టీ॥ పంచాంగశుద్ధిః-పంచాంగశుద్ధియనుపేరుగలదోషంబు, స్యాః-౧-సూర్యసంక్రమః-సూర్యసంక్రమణము, ద్వితీయః-౨-కర్తరీదోషః-కర్తరీదోషము, తృతీయః-౩- చంద్రషష్టాష్టరిఃఫగ-షష్ఠాష్టరిఃఫగచంద్రదోషము, ౪-ఉదయాస్తాంశయోశ్శుద్ధిః - ఉదయాస్తశ్శుద్ధియనుదోషము, ౫-దుర్ముహూర్తజః- వారజనిత దుర్ముహూర్తదోషము, ౬-గండాంతం-గండాంతదోషము, ౭-పాపషడ్వర్గం-క్రూరగ్రహషడ్వర్గము, ౮-భృగుషట్కం-భృగుషట్కము, ౯-కుజాష్టమం - కుజాష్టమము, ౧౦-దంపత్యోరష్టమంలగ్నం-దంపత్యష్టమలగ్నదోషము, ౧౧-రాశేర్విషఘటి-రాశివిషఘటికాదోషము, ౧౨-కునవాంశః-కునవాంశము, ౧౩-వారదోషః-వారజనితదోషము, ౧౪-కార్జూరికసమాంఘ్రిభం-కార్జూరచక్రసమాంఘ్రిభదోషము, ౧౫-గ్రహణోత్పాతభం - గ్రహణోత్పాతదోషము, ౧౬-క్రూరవిద్ధర్క్షం - క్రూరగ్రహావిద్ధనక్షత్రదోషము, ౧౭-క్రూరసంయుతం-క్రూరసంయుతదోషము, ౧౮-అకాలగర్జితంవృష్టిః-అకాలగర్జితవృష్టిదోషము, ౧౯-మహాపాతః-వ్యత్పాతనిర్గమాదిమహా

పాతాదిదోషము, ౨౦-వైధృతి-వైధృతిదోషము, ౨౧-అమా - ఈ జెప్పినదోషములు, మహాదోషాః-ఏకవింశతిమహాదోషంబులు, ఏషాం-ఇట్టి, ఏకవింశతి మహాదోషంబులయొక్క, ఫలం-ఫలమును, పృథక్పృథక్-వేరువేరుగా, వక్ష్యే-ముందుచెప్పంబోవుచున్నానని గ్రంథకర్తకన్వయంబనుట.

పంచాంగశుద్ధిదోషస్వరూపమ్.

శ్లో॥ తిథివారంచనక్షత్రం యోగంచకరణంతథా । ఏతత్పంచశుభంచైవ పంచాగంశుద్ధిమద్భవేత్ । యస్మిన్పంచాంగదోషస్తల్లగ్నంపరివర్జ్యతే॥ టీ॥ తిథివారంచ=తిథివారములున్ను, నక్షత్రం=నక్షత్రమున్ను, యోగంచ=యోగమున్ను, తథా=ఆప్రకారము- కరణంచ=కరణమున్ను, యేతత్పంచ=ఈయైదును, శుభంచైవ=శుభకరంబులైనట్టులైతే, పంచాంగం = ఆశుభవారనక్షత్రయోగకరణస్వరూపంబయినపంచాంగము, శుద్ధిమత్ = శుద్ధిగలది, భవేత్ = అగుచుండును, యస్మిన్-యేముహూర్తంబునందు, పంచాంగదోషః = పంచాగదోషము సంప్రాప్తంబగునో, తల్లగ్నం=ఆపంచాగదోషగ్రహాస్తంబయినలగ్నము, పరివర్జ్యతే=విడువబడుచున్నది, అనగా తిథివారనక్షత్రయోగకరణంబులైదును శుభకరంబులుగా నుండవలయుననుట.

శ్లో॥ అమాత్రిద్యుస్పృశే వేధే క్రాంతే వైశ్రస్తథైవచ ।
ఏతేపంచవిధాదోషాః పంచాంగదశదోషజాః॥

టీ॥ అమాత్రిద్యుస్పృశే=దిశత్రయాత్రిద్యుస్పృక్కులున్ను, వేధే=వేధలున్ను, క్రాంతే=క్రాంతలున్ను, తథైవ=ఆప్రకారము, వైశ్రశ్చ=వైశ్రశ్చయును, ఏతే=ఉ చెప్పిన, పంచవిధాః=ఐదువిధంబులైన, దోషాశ్చ=దోషములున్ను, పూర్వశ్లోకమునందుజెప్పబడిన యైదుదోషములున్ను గలసి ఈపదియును పంచాంగదశదోషజాః = పంచాంగదోషంబులని పేర్కొనంబడుచున్నవి యనుట.

సూర్యసంక్రాంతిదోషః

శ్లో॥ త్యాజ్యాస్సూర్యసంక్రాంతేః పూర్వతఃపరతస్సదా ।
వివాహాదిషుకార్యేషు నాడ్యష్షోడశషోడశ॥

టీ॥ సూర్యసంక్రాంతేః=సూర్యసంక్రమణప్రవేశకాలంబునకు, పూర్వతః=పూర్వమందున్ను, పరతః=పరమునందున్ను, షోడశషోడశ=పదియారుపదియారైన, నాడ్యః=ఘటికలు, వివాహాదిషు=వివాహము మొదలైన, కార్యేషు=సకలశుభకార్యంబులయందును, సదా=యెల్లప్పుడు, త్యాజ్యాః=



పరిత్యజింపదగినవిగానిది సూర్యసంక్రమణదోషంబనుట.

కర్తరీదోషః.

శ్లో॥ లగ్నాంతముఖయోఃపాప వక్రయోశ్శుభయోనయోః ।
స్నాకర్తరీతివిజ్ఞేయా దంపత్యోర్గళకర్తరీ॥

టీ॥ లగ్నాంతముఖయోః-వివాహముహూర్తంబునకు ద్వాదశద్వితీయస్థానంబులయందు, పాపవక్రయోః-వక్రించినక్రూరగ్రహంబును, శుభయోనయోః-శుభగ్రహసంబంధము గలిగినప్పటికిన్ని, స్థితయోశ్చేత్-ఉండెనేని, సా-ఆది, కర్తరీతి-కర్తరిదోషమనంబడుఅట్టిదోషము, దంపత్యోః-వధూవరులకు, గళకర్తరి-కంఠమును గత్తెరించెడు కత్తెరయని, జ్ఞేయా-తెలియవలయుననుట.

శ్లో॥ కర్తరీదోషదుష్టంయ ల్లగ్నంతత్పరివర్జయేత్ ।
యదిసౌమ్యగ్రహైర్యుక్తం గుణైస్సర్వైస్సమన్వితమ్॥

టీ॥ కర్తరీదోషదుష్టం-కర్తరీదోషముచేత దూషింపబడిన, యల్లగ్నం-ఏలగ్నమో, తత్-ఆలగ్నము, సౌమ్యగ్రహైర్యుక్తంయది - శుభగ్రహంబుల గూడియుండినప్పటికిని, సర్వైః-సమస్తంబులైన, గుణైః-గుణంబులతోడ, సమన్వితంయది-సంయుక్తంబయినప్పటికిని, పరివర్జయేత్-వివాహాది శుభకార్యములయందు పరిత్యజింపవలయుననుట.

షష్ఠాష్టరిఃఫగచంద్రదోషః.

శ్లో॥ షడష్టరిఃఫగేచంద్రే లగ్నేదోషస్స్వసంజ్ఞతః ।
తల్లగ్నంవర్జయేద్యత్నా జ్జీవశుక్రసమన్వితమ్॥

టీ॥ యస్మిన్లగ్నే-యేలగ్నమునందు, చంద్రే-చంద్రుడు, షడష్టరిఃఫగే సతి-షష్ఠాష్టవ్యయస్థానంబులనొందియుండగా, స్వసంజ్ఞితః-తనసంజ్ఞగల, దోషః-దోషంబుగలుగుచున్నదో, తల్లగ్నం-అట్టి, చంద్రషష్ఠాష్టరిఃఫ-దోషగ్రస్తంబయినలగ్నమును, జీవశుక్రసమన్వితమపి - గురుశుక్రసహితంబయినప్పటికిని, యత్నాతు-ప్రయత్నమువల్ల, వర్జయేత్-పరిత్యజింపవలయుననుట.

సగ్రహచంద్రదోషః.

శ్లో॥ శశాంకేగ్రహసంయుక్తే దోషస్సగ్రహసంజ్ఞకః ।
తస్మింత్సగ్రహదోషేతు వివాహంనైవకారయేత్॥

టీ॥ శశాంకే-చంద్రుడు, గ్రహసంయుక్తే-శుభపాపగ్రహాభ్యంతరగ్రహంబులతోడ గూడియుండెనేని, సగ్రహసంజ్ఞతః - చంద్రసంగ్రహంబ

నుపేరుగల, దోషః-దోషము, తస్మిన్ సగ్రహదోషేతు - ఆసగ్రహదోష మున్నదైతే, వివాహం-ఉద్వాహమును, నైవకారయేత్ - చేయవలసినది గానన్నుట.

ఉదయాస్తశుద్ధిః.

శ్లో॥ లగ్నలగ్నాంశకౌస్వస్వ పతినావీక్షితౌయుతౌ । నచేదన్యోన్యపతినా శుభమిత్రేణవాతథా । వ్యత్యయశ్చే త్తదామృత్యు స్తాభ్యాంసప్తోదయాంశకౌ । ఏవంయుతౌమృత్యు కరౌ క్రూరగ్రహయుతౌయథా ॥

టీ॥ లగ్నలగ్నాంశకౌ-వివాహలగ్నమున్ను లగ్ననవాంశమున్ను, స్వస్వపతినా-లగ్ననవాంశాధిపతులచేత, వీక్షితౌ-చూడబడినవైనను, యుతౌ-కూడుకొనియైననుండవలయు, తథా-ఆప్రకారము, నచేత్ -గాకయుండిన, అన్యోన్యపతినా-పరస్పరాధిపతులచేతనైన, శుభమిత్రేణవా- శుభగ్రహములచేతనైన మిత్రులచేతనైనను వీక్షితయుతములై యుండవలయు, వ్యత్యయశ్చేత్ -పూర్వముకంటె వ్యత్యాసంబయినట్టులైతే, తదా-అప్పుడు, తాభ్యాం-ఆలగ్నలగ్నాంశమువల్ల, మృత్యుః-మృత్యువుసంభవించుచున్నది, సప్తోదయాంశకౌ-వివాహలగ్నంబునకుసప్తమలగ్నతన్నవాంశంబులు, ఏవంయుతౌ-వెనుకచెప్పినరీతిగా శుభమిత్రాదిగ్రహంబులతోడ గూడియుండెనేని, క్రూరగ్రహయుతౌయథా- పాపగ్రహయుక్తములైనవానివలె, మృత్యుకరౌ-మృత్యుప్రదంబులైనవి, భవతః- అగుచున్నవి. అనగా వివాహలగ్నవిషయమై లగ్నాధిపతి బలవంతుడై లగ్నమందుండవలయునట్టుగాకుండినా - శుభమిత్రగ్రహంబులలో నేదియైన నొకటి లగ్నమందుండినగాని లేక చూచిగాని యుండవలసినది. ఆప్రకారమే సప్తమాధిపతియును బలములైనస్థానములయందుండవలయును. లేదా యుచ్చమిత్రస్వక్షేత్రాదులయందైన నొనరియుండవలయునని తాత్పర్యము.

దుర్ముహూర్తవిషయః - దివాముహూర్తాని.

శ్లో॥రుద్రాహిమిత్రపితరోవసువారవిశ్వే వేదోవిధిశ్శతమఖఃపురుహూతవహ్నీ । నక్తంచరాఖ్యవరుణార్యమయోనయశ్చ ప్రోక్తందినస్యదశపంచదివాముహూర్తమ్॥ టీ॥రుద్రాహిమిత్రపితరః- రుద్రాహిమిత్రపితృసంజ్ఞకంబులనియు, వసువారవిశ్వే-వసువారవిశ్వేదేవతలనియు, వేదః-వేదంబనియు, విధి-విధియనియు, శతమఖః - శతమఖుండనియు, పురుహూతవహ్నీ-పురుహూతవహ్నులనియు, నక్తంచరాఖ్యవరుణార్యమయోనశ్చ-రాక్షసవారుణార్యమంబులనియు, దశపంచ-ఈ-౧౫-న్ను, దినస్య - దిన



ముయొక్క, దివా-పగటియందు ముహూర్తంబులని యెరుంగునది.

రాత్రిముహూర్తాని.

శ్లో॥ నిశాముహూర్తాః గిరిశాజపాదా హిర్బుధ్న్యపూషాశ్వియమాగ్నయశ్చ । విధాతృచంద్రాదితిజీవవిష్ణుతిగ్మద్యుతిత్వష్టృసమీరణాశ్చ॥

టీ॥గిరిశాజపాదాహిర్బుధ్న్యపూషాశ్వియమాగ్నయశ్చ - గిరిశాజపాదాహిర్బుధ్న్యపూషాశ్వియమాగ్నినామకంబులనియు, విధాతృచంద్రాదితౌజీవవిష్ణుతిగ్మద్యుతిత్వష్టృసమీరణాశ్చ - విధాతృచంద్రాదితి జీవవిష్ణుతిగ్మద్యుతిత్వష్టృసమీరణంబులనియు, ఈ-౧౫-నిశాముహూర్తాని- రాత్రిముహూర్తంబులగుచున్నవి. అనగా రెండుఘటికకాల ముహూర్తంబనియెరింగి యెన్నిఘడియలకు ముహూర్తంబు నిశ్చయించవలసియుండునో యాకాలంబునకు సరిగా వెనుకచెప్పిన లెక్కప్రకారంబెంచగానైన ముహూర్తంబు పలాని ముహూర్తంబని తెలిసినట్టి ముహూర్తంబులలో భగఇంద్రాగ్ని అహిదైత్యాఖ్య రౌద్రపితరులును, ఈ-౬-ముహూర్తంబులుకొరగానివియనియు, కడమముహూర్తంబులు, శుభంబులనియు రాత్రిముహూర్తంబులలో రౌద్ర అజాంఘ్రి యను అగ్నులను నాలుగుముహూర్తంబులుమంచివిగావనియు, మిగిలినపదనకొండు ముహూర్తములు మంచివియనియు తెలియవలయుననుట.

వారజనిత దుర్ముహూర్తాః.

శ్లో॥ ఆర్యమ్ణోర్కే-తుహిన కిరణే రాక్షసబ్రహ్మసంజ్ఞౌ । పిత్రాగ్నేయౌ క్షితిసుతదినే చంద్రపుత్రేభిజిచ్చ । పైత్రబ్రాహ్మౌ భృగుసుతదినే రాక్షసాప్యాచజీవే భౌజంగేశౌసవితృజదినే వర్జనీయాముహూర్తాః॥

టీ॥ అర్కే-ఆదివారమునాడు, అర్యమ్ణః-అర్యమముహూర్తమును, తుహినకిరణే-సోమవారమునాడు, రాక్షసబ్రహ్మసంజ్ఞౌ - రాక్షసబ్రహ్మముహూర్తంబులు రెండును, క్షితిసుతదినే - అంగారక వారమునాడు, పిత్రాగ్నేయౌ-పితృవహ్ని ముహూర్తంబులు రెండును, చంద్రపుత్రే- బుధవారమునాడు, అభిజిచ్చ - అభిజిన్ముహూర్తమున్ను, జీవే - గురువారమునాడు, రాక్షసాప్యాచ- రాక్షసోదక ముహూర్తంబులు రెండును, భృగుసుతదినే-శుక్రవారమునాడు, పైత్రబ్రాహ్మౌ-పితృబ్రహ్మముహూర్తంబులు రెండును, సవితృజదినే-శనివారంబున, భౌజంగేశౌ- భుజంగేశాననముహూర్తంబులు రెండును, నివిముహూర్తాః - వారజనిత దుర్ముహూ

ర్తంబులుగాన నవియన్నియు, వర్జనీయాః-వివాహాది శుభకార్యముల యందు విడిచిపెట్టదగినవియని యెఱుంగవలయు॥

శ్లో॥ అహస్కరాదివారేషు యేముహూర్తాసునిందితాః।
వివాహాదిషుతేవర్జ్యా అపిలక్షగుణైర్యుతాః॥

టీ॥ అహస్కరాదివారేషు-భానువారాదివారములయందు, ఏముహూర్తాసు-ఏముహూర్తంబులైతే, నిందితాః-నిందింపబడినదో, తే - ఆ ముహూర్తంబులు, లక్షగుణైర్యుతాఅపి-లక్షణగుణంబులతోడగూడియున్నప్పటికి, దగినవివాహాదిషు-పాణిగ్రహణాదులయందు,వర్జ్యాః- విడువదియనుట.

గండాంతదోషేతిధిగండం.

శ్లో॥ పూర్ణానందాఖ్యయోస్తిథ్యోస్సంధౌనాడీచతుష్టయం।
గండాంతంమృత్యుదంజన్మ యాత్రోద్వాహవ్రతాదిషు॥

టీ॥ పూర్ణానందాఖ్యయోః-పూర్ణనందలనుపేరుగల, తిథ్యోః - తిథులయొక్క, సంధౌ-సంధియందు, నాడీచతుష్టయం - పూర్ణతిథ్యంతంబునందు రెండిగడియలును, నందతిథ్యాదియందు రెండుగడియలును గలసి నాలుగుగడియలపర్యంతంబయినసంధికాలంబు, గండాంతం - గండాంతదోషంబనంబడునట్టిదోషము, జన్మయాత్రోద్వాహ వ్రతాదిషు - జననయానపాణిపీడనోపనయనాదులయందు, మృత్యుదం- మృత్యుప్రదంబు, అనగానిట్టిగండాంతకాలమునందునే శుభకార్యమునుసేయ మేలుగాదనుట.

లగ్నగండం.

శ్లో॥ కుళీరసింహయోఃకీట చాపయోర్మీనమేషయోః।
గండాంతమంతేరాళంస్యా ద్ఘటికార్ధంమృతిప్రదమ్॥

టీ॥కుళీరసింహయోః-కటకసింహములయొక్కయుకీ,టచాపయోః-వృశ్చికధనుస్సులయొక్కయు,మీనమేషయోః-మీనమేషములయొక్కయు, అంతరాళం-మధ్యమము,ఘటికార్థం-ఘడియన్నరయగుకాలము, గండాంతం-లగ్నగండాంతదోషమనంబడును, నట్టిదోషము, మృతిప్రదం - శుభకార్యములయందు మరణకరంబనుట.

నక్షత్రగండాని.

శ్లో॥ సార్పేంద్రపౌష్ణభేష్వంత్యే షోడశాంశాభసందయః।
తదగ్రభేష్వాద్యపాదే పాదగండాంతసంజ్ఞికాః॥

టీ॥సార్పేందపౌష్ణభేషు-ఆశ్లేశేజ్యేష్ఠరేవతినక్షత్రంబులయందలి,అంత్యే-



నాలవపాదములయందును, తదగ్రభేషు-ఆనక్షత్రంబులకు మొదటివియైన మఖమూలాశ్వినీ తారలయందలి, ఆదిపాదే- ప్రథమపాదములయందును, షోడశాంశః-నాలుగుగడియల పరిమితంబులైన, భసంధయః-నక్షత్రసంధికాలములు, పాదగండాంతసంజ్ఞికాః - పాదగండాంతంబులను సంజ్ఞచే నొప్పుచుండుననుట.

షడ్వర్గలక్షణము.

పూర్వమందు జెప్పబడియున్నదిగనుక నిచ్చట దానిని వివరించలేదు. వివాహాదులయందు పాపషడ్వర్గంబుగాక శుభగ్రహషడ్వర్గంబు నరయవలయుననుట.

భృగుషట్కం.

శ్లో॥ షట్కంవిహాయదోషంచ లగ్నాత్షష్ఠగతేసతి।
ఉచ్ఛగేశుభసంయుక్తం తల్లగ్నంసర్వదాత్యజేత్॥

టీ॥ లగ్నాత్-వివాహలగ్నమువల్ల, సితే-శుక్రుండు, షష్టగతేసతి-ఆఱవయింటనుండగా, షట్కదోషంచ-భృగుషట్కదోషమును, విహాయ-విడిచిపెట్టి, ఉచ్చగే- శుక్రుండుచ్చరాశుడైనప్పటికిని, తల్లగ్నం - ఆభృగుషట్కదోషదుష్టంబయినలగ్నంబును, శుభసంయుక్తమపి - శుభగ్రహసహితంబయినప్పటికిని, సర్వదా-యెల్లప్పుడు, త్యజేత్-విడువవలయు అనగా, నారింట శుక్రుడుండగా భృగుషట్కదోషంబుగలుగు, నాదోషములను వివాహాది శుభకార్యములయందు బరిత్యజింపవలయునని తాత్పర్యము.

కుజాష్టమదోషః.

శ్లో॥ కుజాష్టమోమహాదోషో లగ్నాదష్టమగేకుజే।
శుభత్రయయుతంలగ్నం త్యజేద్యత్తుంగగేయది॥

టీ॥కుజే-అంగారకుడు, లగ్నాత్-ముహూర్తలగ్నమువల్లనుంచి, అష్టమగేసతి-అష్టమస్థానమునుబొందియుండగా, కుజాష్టమోమహాదోషః- కుజాష్టమంబనుపేరుగల మహాదోషంబు సంభవించును, తుంగగేయది-అంగారకుడుచ్చంగతుండయ్యోనేని, యత్-ఏలగ్నము, కుజాష్టమదోషగ్రస్తంబయిన ముహూర్తంబును,శుభత్రయయుతమపి - శుభగ్రహత్రయముతోగూడినప్పటికిని, త్యజేత్-విడువవలయుననుట.

శ్లో॥కుజేష్టమేషష్ఠగతేభృగౌవా షష్ఠాష్టమద్వాదశగేచచంద్రే।
తద్దోషనాశంరవిఆయసంస్థో లగ్నేయదా కేంద్రగతేసురేజ్యే॥

టీ॥ కుజే-అంగారకుడు, అష్టమే-ముహూర్తంబున కెనిమిదింటనుండగ

నైనను, భృగౌ-శుక్రుడు, షష్ఠగతేవా-ఆరవయింటనుండగానైనను, చంద్రే-చంద్రుండు, షష్ఠాష్టమద్వాదశగేచ-ఆరెనిమిది పండ్రెండవస్థానంబులయందుండగానైనను, తద్దోషనాశం-ఆయాతుజాష్టమాది దోషంబుల యొక్క-నాశమును, యదా-యెప్పుడు ముహూర్తంబునందలి, సురేజ్యే - బృహస్పతి, కేంద్రగతేసతి-లగ్నాది కేంద్రస్థుడై యుండెనేని, ఆయసంస్థః-పదనకొండవయింటనున్న, రవిః-సూర్యుడు, కరోతి-చేయుచున్నాడనుట.

అష్టమలగ్నదోషః.

శ్లో॥ ఉభయోరష్టమంలగ్నం వివాహశుభకర్మణి।

యదిలగ్నగతస్సోపి దంపత్యోర్మరణంప్రదః॥

టీ॥ఉభయోః-స్త్రీపురుషజన్మలగ్నంబులకు,అష్టమలగ్నం-ఎనిమిదవలగ్నము, వివాహశుభకర్మణి-వివాహంబనుశుభకార్యమునందు మేలుసేయునదిగాదు, సోపి-ఆయష్టమాధిపతిన్ని, లగ్నగతోయది- లగ్నమునందుండెనేని, దంపత్యోః-దంపతులకు, మరణప్రదః-మృత్యుప్రదంబయినదనుట.

విషనాడీదోషః.

శ్లో॥ ఆద్యేపరేస్యుర్ఘటికాశ్చతస్రోవిషనాడికః।

విషనాడీసమాయుక్తం తల్లగ్నసర్వధాత్యజేత్ ॥

టీ॥ ఆద్యేపరే-లగ్నంబునకుబూర్వమందునుపరమందును,చతస్రః-నాలుగైన, విషనాడికాః-విషనాడికలైన, ఘటికాః-గడియలు, వర్జ్యాః-విడువదగినవి, విషనాడీసమాయుక్తం-విషఘటికలతోడగూడిన, తల్లగ్నం - ఆలగ్నమును, సర్వదా-సర్వప్రకారములచేతను, త్యజేత్ - విడువవలయుననుట.

విశేషః.

శ్లో॥ లగ్నస్యాదౌవిషంత్యక్త్వా పశ్చాత్కర్మాణికారయేత్ ।

లగ్నాంతేవిషసంయుక్తం తల్లగ్నంపరివర్జయేత్ ॥

టీ॥ లగ్నస్య-లగ్నముయొక్క, ఆదౌ- మొదటను, విషం-విషఘటికలను, త్యక్త్వా-విడిచిపెట్టి, పశ్చాత్-అనంతరమునందు, లగ్నాంత్యే - లగ్నపుచివరను,కర్మాణి-శుభకర్మలను, కారయేత్- చేయువలసినది,విషసంయుక్తం-విషఘటికాసహితంబయిన, తల్లగ్నం-ఆలగ్నమును, వర్జయేత్ - విడిచిపెట్టవలయుననుట.

ఖార్జూరిక సమాంఘ్రిదోషః.

శ్లో॥ఏకామూర్ధ్వగతాంత్రయోదశ తిర్యగ్గతాస్థాపయే। ద్రేఖాచ్చక్రమిదంబుధైరభిహితం ఖార్జూరికంతత్రతు। వ్యాఘాతాదిషు మూర్ధ్నిభంతుకథితం తత్రైకరేఖాస్థయో। స్సూర్యాచంద్రమసోర్మిథో నిగదితో దృక్పాతఏకార్గళః। వ్యాఘాతశూలపరిఘావ్యతిపాతపూర్వ గండాతిగండకులిశేషుసవైధృతేషు। ఆదిత్యచంద్రపితృసార్పభద్రసమూల మైత్రాఖ్యతిష్యసురవర్ధకిభానిమూర్ధ్ని। చతుర్థకస్త్వాద్యపాదమాద్యగస్తుచతుర్థకం। ద్వితీయగస్తృతీయంచ తృతీయస్తుద్వితీయకం। సమాంఘ్రి వేధ స్సర్వత్ర విష్ణయోధిష్ణ్యమండలే॥ టీ॥ ఏకామూర్ధ్వగతాం-నిడుపుగానొకరేఖను, తథా-ఆప్రకారము, త్రయోదశతిర్యగ్గతాః-అడ్డముగా బదియారు రేఖలను, స్థాపయేత్ - యేర్పరచవలసినది,ఇదం- ఈప్రకారముగా లిఖింపబడిన, రేఖాచక్రం- రేఖాచక్రము, ఖార్జూరికం-ఖార్జూరికచక్రంబని, బుధైః-పెద్దలచేత, అభిహితం-చెప్పబడినది, తత్రతు-ఆఖార్జూరికచక్రమునందైతే, వ్యాఘాతాదిషు-వ్యాఘాతము మొదలైన తొమ్మిది యోగములయందు, కథితం-చెప్పబడిన, భంతు-ఆయానక్షత్రమును, మూర్ధ్ని-చక్రశిరోభాగమునందుపన్యసించవలయు,తత్ర-ఆప్రకారమునక్షత్రవిన్యాసముతోగూడినచక్రమునందలి, ఏకరేఖాస్థయోః- ఒకరేఖయందుండిన సూర్యచంద్రులున్న నక్షత్రములకు, మిథః-అన్యోన్యముగలిగిన, దృక్పాతః దృష్టిప్రసరణము, ఏకార్గళః-ఏకార్గళదోషంబని, గదితః-చెప్పబడినది, సవైధృతేషు-వైధృతినామయోగముతోగూడిన, వ్యాఖ్యాతశూలపరిఘావ్యతిపాతపూర్వగండాతిగండకులిశేషు - వ్యాఘాతశూలపరిఘావ్యతిపాత విష్కంభగండాతిగండ వజ్రనామ యోగంబులయందు, ఆదిత్యచాంద్ర పితృసార్పభద్రసమూలమైత్రాఖ్యతిష్యసురవర్ధకిభాని -పునర్వసుమృగశీర్షమఖాశ్లేషాశ్విని మూలానురాధాపుష్యచిత్తానక్షత్రంబులు,మూర్ధ్నిచక్రపుశిరస్సునగ్రమంబుగా ఆయాయోగంబునకు నిర్ణీతంబైన నక్షత్రమున్రాయవలయు, ధిష్ణ్యమండలే-ఖార్జూరిచక్రమందు విన్యసింపబడిననక్షత్రమండలమునందు,సర్వత్ర-అంతట, చతురాద్యగస్తు-సూర్యుడునాలవపాదమునందుండెనేని, ఆద్యపాదం - చంద్రుడున్ననక్షత్రముయొక్క మొదటిపాదమునుకూర్చిన్ని, ఆద్యగస్తు - ప్రథమపాదమునందుండినట్లైతే, చతురంతం-నాలవపాదమునుగూర్చిన్ని,ద్వితీయగః-రెండవపాదమునందుండెనేని, తృతీయంచ-మూడవపాదమునుగూర్చిన్ని, తృతీయగస్తు-మూడవస్థానమునసున్నపక్షమునందు, ద్వితీయకం-రెండవపాదమును గూర్చిన్ని, సమాం

ష్ఠి) వేధః-సమపాదవేధయని, విజ్ఞేయః-తెలుసుకొనదగినది, అనగా నిడుపుగానొకరేఖయు నడ్డముగా బదమూడు రేఖలనుగీసినది. ఖార్జూరికచక్రమనంబడునట్టిచక్రంబునందు, వ్యాఘాతమునకు బునర్వసు విష్కంభంబునకశ్వని, గండమునకు మూల, అతిగండమునకనూరాధ, వజ్రమునకు బుష్యమి, వ్యతీపాతకాశ్లేష, శూలకు మృగశీర్ష, పరిఘకు మఖ, వైధృతికి చిత్తయునని యెరింగి యోగంబు బలోయోగంబునందు ముహూర్తంబుంచవలయు నాయోగంబునకు జెప్పియున్ననక్షత్రంబును శిరస్సునను౦చి ప్రదక్షిణక్రమంబుగా నిరువదియేడునక్షత్రంబులులిఖించిచూడగా ముహూర్తనక్షత్రంబున్న రేఖ కెదురురేఖయందు సూర్యుడున్న నక్షత్రంబచ్చటనే దవిలియుండెనేని ఖార్జూరికదోషము సంభవించును. భిన్నరేఖయయ్యేనేని దోషంబులేదు ఏకార్గళదోషంబు నాఖార్జూరిక చక్రమునందుపాదభేదముచేత నెరుంగదగినదియెట్లంటె సూర్యుండు ప్రథమపాదమందుండునప్పుడు చంద్రుడు నాలవపాదంబుననుండెనా ఏకార్గళదోషంబుగలుగుచుండు నీప్రకారంబుగా నాలవపాదంబునకు ప్రథమపాదము మూడవపాదమునకు రెండవపాదము, రెండవపాదంబునకు మూడవపాదమునేకార్గళదోషంబనియు, పాదభేదము గలిగెనేని దోషములేదనియుం దెలియవలయు ననుట.

## గ్రహణోత్పాతభదోషః.

శ్లో॥ గ్రహణోత్పాతభంత్యాజ్యం మంగళేతు ఋతుత్రయం।
యావచ్చరవిణాభుక్తం ముక్తందగ్ధమివేంధనమ్॥

టీ॥ గ్రహణోత్పాతభం-గ్రహణోదయంబయిననక్షత్రమున్ను ఉత్పాతముపుట్టిననక్షత్రమున్ను, మంగళేతు-వివాహకర్మయందైతే, ఋతుత్రయం-ఆరుమాసములపర్యంతము, త్యాజ్యం-విడువందగినవి, రవిణా-సూర్యునిచేత, భుక్తం-అనుభవింపంబడిన, యావచ్చ-నక్షత్రంబంతయును, దగ్ధం-దహింపబడిన, ఇంధనమివ-కాష్ఠమువలె, ముక్తం-విడువబడుచున్నదియనుట.

## క్రూరవిద్ధభదోషః.

శ్లో॥ క్రూరగ్రహేణసంవిద్ధం క్రూరగ్రహసమన్వితం॥
అఖిలర్క్షంపంచగవ్యం సురాబిందుయుతంయథా॥

టీ॥ క్రూరగ్రహేణసంవిద్ధం-పాపగ్రహముచేత వేధింపబడిన నక్షత్రమును, క్రూరగ్రహసమన్వితం-పాపగ్రహముతో గూడియుండునక్షత్రమును,



అఖిలర్క్షం-యావన్నక్షత్రమున్ను; సురాబిందుయుతం-సురాబిందువుగలసిన, పంచగవ్యంయథా-పంచగవ్యంబువలె, త్యాజ్యం-వివాహాదిశుభకార్యములయందు బరిత్యజింపవలయుననుట.

శ్లో॥ క్రూరవిముక్తందగ్ధం క్రూరగతం జ్వలితధూమితంపురతః।
తేషాంక్రూరగతాంశాంత్సమస్తకార్యేషు వర్జయేద్ధీమాన్॥

టీ॥ క్రూరవిముక్తం-క్రూరగ్రహముచేతవిడువంబడిననక్షత్రము, దగ్ధం-దగ్ధంబనియు, క్రూరగతం-క్రూరగ్రహమును బొందియున్ననక్షత్రముజ్వలితంబనియు, పురతః-క్రూరగ్రహాధిష్ఠితనక్షత్రంబుననుముందైననక్షత్రంబు, ధూమితం-ధూమితంబనియు నెరుంగవలయు, తేషాం ఆనక్షత్రములయొక్క, క్రూరగతాంశాన్-పాపగ్రహమిళితంబులైన యంశంబులును, సమస్తకార్యేషు-వివాహాదిశుభకార్యంబులయందెల్ల, ధీమాన్-బుద్ధిమంతుడగువాడు, వర్జయేత్-పరిత్యాగము సేయవలయుననుట.

## మహాపాతదోషః.

శ్లో॥ యస్మిన్ దినేమహాపాతం తద్దినంపరివర్జయేత్।
అపిసర్వగుణోపేతం దంపత్యోర్మృత్యుదంభవేత్॥

టీ॥యస్మిన్ దినే యే-ముహూర్తదినమందు, మహాపాతః-వ్యతిపాతనిర్గమాది దోషంబులుగలుగునో, తద్దినం-ఆదినమును, పరివర్జయేత్-త్యజింపవలయు, తత్-ఆమహాపాతాతిపతంబయినదినంబు, సర్వగుణోపేతమపి-సమస్తగుణంబులతోడ గూడియున్నప్పటికిని, దంపత్యోః-దంపతులకు, మృత్యుదం-మృతికరంబయినది, భవేత్-అగుననుట.

శ్లో॥ పరిత్యజ్యమహాదోషాం చ్ఛేషయోర్గుణదోషయోః।
గుణాధికస్వల్పదోషం సకలంమంగళప్రదమ్॥

టీ॥ మహాదోషాన్-ఈజెప్పినయేకవింశతిమహాదోషంబులును, పరిత్యజ్య-విడిచిపెట్టి, శేషయోః-మిగిలిన, గుణదోషయోః-గుణదోషంబులలోపల, గుణాధికం-గుణములచేతనధికంబయిన, స్వల్పదోషం-అల్పదోషములుగలిగిన, సకలం-సమస్తలగ్నమున్ను, మంగళప్రదం-శుభకరంబనుట.

## గుళికాయమకంటకార్ధప్రహరకాలనిర్ణయః.

శ్లో॥ అహఃప్రమాణంవసుభాగితంచ తద్వారనాథేప్రథమాద్యభాగాః।
శేషంషడంశంక్రమపీక్షణీయం శనేస్తుభాగం గుళికాంవదంతి ॥ శన్యాం
శోగుళికాజ్ఞేయో గుర్వంశోయమకంటకః। అర్ధప్రహారస్సౌమ్యాంశ శ్చా

ర్కాంశఃబులసంజ్ఞకః॥ టీ॥ అహఃప్రమాణం-పగటియొక్క-ప్రమాణము, వసుభాగితంచ - యెనిమిదింటభాగించవలసినది. అనగా నెనిమిదిపాళ్ళు సేయవలయు. నాయెనిమిదిభాగంబులలో, ప్రథమాద్యభాగా-ముఖ్యముగా మొదటిభాగములు రెండు, తద్వారనాథే-ఆదినపువారాధిపతియగుచునున్న విశేషంషడంశం-మిగిలినయారంశములు, క్రమవీక్షణీయం - వరుసగాజూడందగినవి, శనేర్భాగంతు-శన్యంశంబులు, గుళికాం-గుళికకాలమునుగా, వదంతి-జెప్పుచున్నారు. ఇదియునుంగాక; శన్యంశః-శనిభాగము, గుళికా-గుళిక కాలంబనియు, గుర్వంశః-గురుభాగము, యమకంటకః-యమకంటకంబనియు, సౌమ్యాంశః-బుధభాగము, అర్ధప్రహారః-అర్ధప్రహారంబనియు, అర్కాంశః-సూర్యాంశము, కాలసంజ్ఞకః-కాలంబనియు, జ్ఞేయః-యెరుంగవలయుననుట.

## యాత్రాప్రకరణం.

శ్లో॥ నందాభిధానాస్తిథయస్తుపూర్వే భద్రాయభద్రాఃకథితాయమేచ।
జయాజయార్థంయదిపశ్చిమేచ పూర్ణాపుదీచ్యాంనగతంతురిక్తే॥

టీ॥ పూర్వే-ప్రాగ్దిగ్భాగమందు, నందాభిధానాః-నందలనునామముగల, తిథయస్తు-తిథులున్ను, యమేచ-దక్షిణదిగ్భాగమునందు, భద్రా-భద్రతిథులున్ను, భద్రాయ-శుభముకొరకు, కథితాః-చెప్పంబడినవి, పశ్చిమేచ పడమటిదిక్కులకు బోవడమునందు, జయాః-జయతిథులును, ఉదీచ్యాం-ఉత్తరదిగ్యాత్రయందు, పూర్ణాశ్చ-పూర్ణతిథులున్ను, జయార్థం-విజయముకొరకు, కథితాః-పలుకంబడినవి. రిక్తేతు - రిక్తతిథులయందైతే, నగతం-యేదిక్కునను గమనముకూడదనుట.

## తిథిశూలాః.

శ్లో॥ ప్రతిపన్నవమీపూర్వే ద్వితీయా దశమోత్తరే। తృతీయైకాదశీ చాగ్నౌ చతుర్ద్వాదశనైరుతే। పంచత్రయోదశీయామ్యే జలేషష్ఠీత్రయోదశీ। సప్తమీపూర్ణిమావాయౌ అమావాస్యాష్టమీశివే॥

టీ॥ పూర్వే-ప్రాగ్దిశయందు, ప్రతిపన్నవమి-పాడ్యమినవములును, ఉత్తరే-ఉత్తరదిగ్భాగమందు, ద్వితీయాదశమీచ-విదియదశములును, అగ్నౌ-ఆగ్నేయమూలయందు, తృతీయైకా-తృతీయైకాదశులును, నైరుతే - నైరుతిమూలయందు, చతుర్ద్వాదశ-చతుర్థీద్వాదశులును, యామ్యే-దక్షిణదిశయందు, పంచత్రయోదశి-పంచమీత్రయోదశులును, జలే-పడమటియందు, షష్ఠీత్రయోదశి-షష్ఠీత్రయోదశులును, వాయౌ- వాయవ్యమూలయందు, సప్తమీపూర్ణిమా-సప్తమీపౌర్ణమాస్యములును, శివే-ఈశాన్యమూలయందు, అమావాస్యాష్టమీ - అష్టమ్యామావాస్యలును తిథిశూలలని యెరుంగునది.



## వారశూలం.

శ్లో॥ నపూర్వేశనిసోమేచ నగురుర్దక్షిణేతథా।
నపశ్చాద్భానుశుక్రౌచ నోత్తరేబుధమంగళౌ॥

టీ॥ పూర్వే-తూర్పుదిక్కుయందు, శనిసోమేచ-మందేందువారములు రెండును, నగమ-నయోగ్యంబులుగావు, తథా-ఆప్రకారమే, దక్షిణే-దక్షిణదిక్కుయందు, నగురుః-గురువాసరముయుక్తంబుగాదు, పశ్చాత్-పడమటిదిశయందు, భానుశుక్రౌచ-భానుభార్గవవారములు రెండును, న-గమనసమీచీనంబులుగావు, ఉత్తరే-ఉత్తరాపథమునందు, బుధమంగళౌ-సౌమ్యాంగారకవారములు రెండును, న-యాత్రాపాత్రంబులుగాకయొప్పుచుండును. అనగాశ్లోకోక్తప్రకారంబైన యేదిక్కులనుగూర్చి యేయేవారంబులు నిషేధింపబడియున్నవో యాయావారంబులయందు వారశూలాసంజ్ఞికంబైనదోషంబుదయించి గమనప్రతిషేధికంబగుచుండునని తా.

శ్లో॥ శనిర్గురుశ్చాప్యాగ్నేయే సోమశుక్రౌచనైరుతే।
కుజాదిత్యేచవాయవ్యే బుధయీశాన్యఏవచ॥

టీ॥ ఆగ్నేయే-ఆగ్నేయభాగమునందు, శనిర్గురుశ్చాపి-గురుమందవారములున్ను, నైరృతే-నైరృతిభాగమునందు, సోమశుక్రౌచ-ఇందుభార్గవవారములును, వాయవ్యే-వాయవ్యమూలయందు, కుజాదిత్యేచ - భాస్వంగారకవారములురెండును, ఈశాన్యఏవచ- నీశాన్యమూలయందును, బుధ-సౌమ్యవారములు, త్యాజ్యాః-గమనవర్జనీయంబులు, అనగానీయావారములీయాదిక్కులయందు గమనవిషయమై వారశూలలని యెరుంగవలయు.

## వారశూలాభంగః.

శ్లో॥ ద్వావింశతిర్గురౌచైవ ద్వాదశేందుజభౌమయోః। పంచాదశభృగౌభానౌ మందేంద్వోశ్చాష్టనాడికాః। వారశూలా ఇమాజ్యాస్త్యాశ్శేషంగమనశోభనమ్॥ టీ॥ గురౌ-గురువారమునాడు, ద్వావింశతిః-౨౨ఘడియలును, ఇందుజభౌమయోః-చంద్రమంగళవారములయందు, ద్వాదశ-౧౨-ఘడియలును, భృగౌభానౌచ - భానుభార్గవవారములరెంటియందు

ను, పంచదశే-౧౫-ఘడియలును, మందేంద్వోశ్చ-ఇందుమందవారమున రెంటియందును, అష్టనాడికా-౮-ఘడియలును, వారశూలాః - వారశూలలను పేరుగలవి, ఇమాః-ఈవారశూలలు, త్యాజ్యాః-యాత్రయందు వర్జింపవగినవి, శేషం-మిగిలినఘటికలు, గమనశోభనం- ప్రయాణంబునకు శుభకరంబులగు, అనగా నీయీవారములయం దిన్నేసిగడియలను విడిచి పెట్టి మిగిలిన ఘటికలయందు గమనముసేయ శుభంబగునని తాత్పర్యము.

దిగ్వారఫలమ్.

శ్లో॥ అంగారకే ప్రాగ్గమనంచలాభ స్సౌమ్యేశనౌదక్షిణమర్థలాభః।
గురౌబుధేవాగ్దిశికార్యసిద్ధిరవౌభృగౌచోత్తరధాన్యలాభః॥

టీ॥ అంగారకే-మంగళవారమునాడు, ప్రాగ్గమనంచ-తూర్పుదిశనుగూర్చి ప్రయాణముచేసిన, లాభఃనవీనవస్తు- విస్తారలాభముగలుగును, సోమేశనౌ-ఇందుమందవారములయందు, దక్షిణం-యామ్యదిగ్యానంబయ్యేనేని, అర్థలాభః-ధనలాభముగలుగును, బుధేగురౌ-బుధగురువారములయందు, అవాగ్దిశి-పశ్చిమదిగ్గమనంబుచేసిరేని, కార్యసిద్ధిః-స్వోద్దిష్టప్రయోజనంబు సఫలంబగును, రవౌభృగౌచ - భానుభార్గవవారములయందు, ఉత్తరధాన్యలాభః - ఉత్తరదిక్ప్రస్థానం బావటిల్లెనేని ధాన్యలాభంబు గలుగునని తెలియవలయునట.

ప్రత్యేకవారఫలమ్.

శ్లో॥ అర్కే-క్లేశమనర్థకంచగమనం సోమేచబంధుప్రియం। భూజాతేనలతస్కరజ్వరభయం ప్రాప్తవ్యమర్థంబుధే। క్షేమారోగ్యమిదంకరోతిధిషణే శుక్రేచలాభంస్థిరం। వ్యాధింభంగమిదం కరోతిసతతం మందేదినేగమ్యతా॥ టీ॥ అర్కే-ఆదివారమునాడు, గమనం-ప్రయాణము, క్లేశం-కష్టమును, అనర్థకంచ,ప్రయోజనవైఫల్యమునున్ను, కరోతి - సేయునది, సోమేచ - ఇందువారమునందు, గమనం - యానము, బంధుప్రియం- బంధువులవలన నమందానందంబుగలుగజేయును, భూజాతే - భౌమవారమునందలిగమనమును, అనలతస్కరజ్వరభయం - అగ్నిభయమునుచోరభయమును జ్వరభయమునుజేయునది, బుధే-బుధవారమునాటిప్రయాణమును, ప్రాప్తవ్య-పొందదగిన, అర్థం - ప్రయోజనమును, సిద్ధిం - సిద్ధింపజేయుచుండును, ధిషణే-గురువారమునందు, ఇదం - ఈప్రస్థానము, క్షేమారోగ్యం-క్షేమారోగ్యములను, కరోతి-సేయుచున్నది, శుక్రే



చ-భార్గవవారమునందు, స్థిరం - స్థిరంబైన, లాభం - లాభమును, కరోతి- సేయుచున్నది, మందేదినే-శనివారమునాడు, గమ్యతా - గమనము, వ్యాధిం-రోగమును, భంగం-కార్యభ్రంశమునున్ను, కరోతి - సేయుచుండుననుట.

వారజనితదోషభంగః.

శ్లో॥ క్షీరంచభానౌదధిశీతరశ్మౌ కుజేచమాషాశ్చబుధేచలాజాః।
జీవేపిచాజ్యంభృగుపాయసంచ మందేచవారేతిలపిష్టమాహుః॥

టీ॥ భానౌ-ఆదివారమునాడు, క్షీరంచ-పాలున్ను, శీతరశ్మౌ-సోమవారమునాడు, దధి-పెరుగును, కుజే-అంగారకవారమునందు, మాషాః - ఉద్దులున్ను, బుధేచ-బుధవారమునాడు, లాజాః-లాజలను, జీవేచ - గురువారమునాడు, ఆజ్యం-నెయ్యియును, భృగుపాయసంచ-శుక్రవారమునాడుపాయసమును, మందవారేచ-శనివారమునాడు, తిలపిష్టం-నువ్వుపిండియును దానముసేయదగినవియని, ఆహుః పెద్దలుచెప్పిరి. అనగా నీప్రకారంబాయావారంబులకు జెప్పినదానములు చేసితే వారదోషంబు దొలగునని తాత్పర్యము.

తిథివిషయేవిశేషః.

శ్లో॥ ద్వితీయాచ తృతీయాచ పంచమీ సప్తమీతథా। దశమ్యేకాదశీచైవయాత్రాసిద్ధింప్రయోగశీ। కృష్ణేవాయదివాశుక్లేవర్జనీయాచతుర్దశీ। పౌర్ణమాస్యామమాయాంచ నగంతవ్యంకదాచన॥

టీ॥ ద్వితీయాచ-విధియయును, తృతీయాచ-తదియయును, పంచమీ-పంచమియును, తథా-ఆప్రకారము, సప్తమీ-సప్తమియును, దశమీ-దశమియును, ఏకాదశీచైవ-ఏకాదశియును, త్రయోదశీ-త్రయోదశియు, నీయేడుతిథులును, యాత్రాసిద్ధిం-గమనసిద్ధిని, కుర్వంతి-చేయుచున్నవి, యది-విచారింపగా, కృష్ణేవా- కృష్ణపక్షమునందైనను, శుక్లేవా - శుక్లపక్షమునందైనను, చతుర్దశీ-చతుర్దశి, వర్జనీయా- గమనమునందుత్యజింపదగినది, పౌర్ణమాస్యాం-పున్నమయందును, అమాయాంచ-అమావాస్యయందును, కదాచన-ఒకానొకప్పుడున్ను, నగంతవ్యం - గమనముసేయ నుచితంబుగాదనుట. శ్లో॥ ఇంద్రేదదీయమేతైలం వారుణేగుడమేవచ। ఉత్తరేక్షీరమాజ్యంచ వారదోషోనవిద్యతే॥ టీ॥ ఇంద్రే-తూర్పుదిక్కునగూర్చిపోవునెడల, దధి-పెరుగును, యమే-దక్షిణదిశయందు, తైలం- నూనెను, వారుణే-పశ్చిమదిగ్యానమునందు, గుడమేవచ-బెల్లమునున్ను, ఉత్తరే

ఉత్తరదిక్కునందు, క్షీరం-పాలును, ఆజ్యంచ-నేతినిన్ని, దానముసేయవలయు. నాప్రకారము దానముసేయగా, వారదోషః- వారజనితదోషము, నవిద్యతే-లేదనుట.

ప్రయాణయోగ్యనక్షత్రాణి.

శ్లో॥ మృగాశ్వినీపుష్యపునర్వసూచ హస్తానురాధా శ్రవణానిమూలా।
ధనిష్ఠరేవత్యఖిలేప్రయాణే ఫలంలభేచ్ఛీఘ్రనివర్తనంచ॥

టీ॥ మృగాశ్వినీ-మృగశీర్షాశ్వనులును, పుష్యపునర్వసూచ- పుష్యమీపునర్వసులును, హస్తానురాధాశ్రవణాని - హస్తానూరాధా శ్రవణనక్షత్రములును, మూలా-మూలయును, ధనిష్ఠ - ధనిష్ఠయును, రేవతీ - రేవతియును,నీపదితారలను,అఖిలేప్రయాణే- సకలయాత్రలయందును, శస్తాః - ప్రశస్తంబులైనవిగాననీనక్షత్రములయందుగమనము జేసినట్లులైతే, ఫలం- స్వప్రయోజనఫలమును, శీఘ్రనివర్తనంచ - వేగదిరుగ వచ్చుటయును, లభేత్-లభించుననుట.

శ్లో॥ కృత్తికాభరణీసార్ప ద్విదైవత్యత్రిపూర్వకాః।
రుద్రభందూషిలాశ్చైవ శేషాస్స్యుర్మధ్యతారకాః॥

టీ॥ కృత్తికాభరణీసార్పద్విదైవత్యత్రిపూర్వకాః - కృత్తికాభరణ్యాశ్రేషావిశాఖపుబ్బ పూర్వాషాఢాపూర్వాభాద్రలున్ను, రుద్రభం-ఆర్ద్రయు. నీయెనిమిదినక్షత్రంబులు,దూషితాః-నిందింపబడినవి. అనగానషమంబులు. శేషాః-మిగిలినవి, మధ్యతారకాః-మధ్యనక్షత్రంబులు, స్యుః - అగుచున్నవియనుట, శ్లో॥ ఉత్తమంచాంత్యభంచైవ మధ్యమే మధ్యమేతథా।
ఆద్యంహీనంయథాపాదం తదంశఘటికాస్త్యజేత్॥

టీ॥ అంత్యభంచైవ-ప్రయాణయోగ్యంబులైననక్షత్రంబులలో నాలవపాదము, ఉత్తమం-ఉత్తమంబయినది, తథా - ఆప్రకారము, మధ్యమే - మధ్యమంబులైనవి, ఆద్యం- మొదటిపాదము, హీనం - అధమంబయినది, యథాపాదం - పాదాతిక్రమంబుగాకయుండునటుల, తదంశఘటికాః - ఆయాహీనపాదఘటికలను, త్యజేత్-విడువవలయుననుట.

నక్షత్రశూలాః.

శ్లో॥ పూర్వేజ్యేష్ఠధనిష్ఠేచ శ్రవణాశ్వినిదక్షిణే। పశ్చిమేపుష్యరోహిణ్యోహస్తాఫల్గునిచోత్తరే। యేతన్నక్షత్రశూలాయాం నయాత్రాపునరాగమః॥ టీ॥ పూర్వే-ప్రాగ్దిశయందు, జ్యేష్ఠధనిష్ఠేచ - జ్యేష్ఠధనిష్ఠానక్షత్రములును, దక్షిణే-దక్షిణదిక్కునందు, శ్రవణాశ్విని-శ్రవణాశ్వినీనక్షత్రములును, పశ్చిమే- పడమరకడయందు, పుష్యరోహిణ్యో - పుష్యమీరోహిణీ నక్షత్రములున్ను, ఉత్తరే - ఉత్తరదిశయందు, హస్తాఫల్గునీచ-హస్తాఫల్గునీ నక్షత్రములున్ను నక్షత్రశూలలని యెరుంగునది, యేతన్నక్షత్రశూలాయాం - ఈ చెప్పిన నక్షత్రశూలలయందు, యాత్రాపునరాగమః-ప్రయాణమైతిరిగివచ్చుట, న-సంభవించదనుట.

లగ్నాని॥ శ్లో॥ చరలగ్నేచగంతవ్య ద్విస్వభావే సదానృపైః।
లగ్నేస్థిరేనగంతవ్యం యాత్రాయాం క్షేమమిచ్ఛతా॥

టీ॥ యాత్రాయాం-ప్రయాణమునందు, క్షేమమిచ్ఛతా-కుశలమునిచ్ఛయించుపురుషునిచేత, చరలగ్నేచ-చరలగ్నమునందు, గంతవ్యం-పోదగినది, ద్విస్వభావే-ద్విస్వభావరాశియందు, సదా-యెల్లప్పుడు, నృపైః-రాజులచేత, గంతవ్యం-నిర్గమింపదగినది, స్థిరలగ్నే-స్థిరలగ్నమునందు, నగంతవ్యం-ప్రయాణమేదగినదిగాదనుట.

శ్లో॥ దిగీశాస్సూర్యశుక్రార రాహ్వార్కీందుజ్ఞసూరయః।
దిగీశ్వరేలలాటస్థే యాతుర్నపునరాగమః॥

టీ॥ సూర్యశుక్రారరాహ్వార్కీందుజ్ఞసూరయః - రవిశుక్రాంగారకరాహుమందేందుబుధబృహస్పతులు, దిగీశాః-ప్రాగాదదిక్పతులగుచుందురు, దిగీశ్వరే- దిశానాథుండు, లలాటస్థేసతి-లలాటమునందుండగా, యాతుః-ప్రయాణముసేయువానికి, నపునరాగమః-పునరాగమనము గలుగనేరదు. అనగా సూర్యశుక్రకుజరాహు శనైశ్చరచంద్రబుధగురువు లీయెనిమిదిగ్రహములును క్రమంబుగా ప్రాగాదిదిక్కుల అధిపతులైనదరి యాదిక్పతులెదురుచూచుచుండగా నాదిక్కునబోరాదని తాత్పర్యము.

లలాటయోగః.

శ్లో॥ లగ్నస్థోభాస్కరఃప్రాచ్యాం దిశియాతుర్లలాటకః। ద్వాదశైకాదశేశుక్ర ఆగ్నేయాంతులలాటకః। దశమస్థకుజోలగ్నా ద్యామాయాంతులలాటకః। నవమాష్టమగేరాహుర్నైరృత్యాంతులలాటకః। లగ్నాత్సప్తమగస్సౌరిః ప్రతీచ్యాంతులలాటకః। షట్పంచమగతశ్చంద్రోవాయవ్యాంతులలాటకః। చతుర్థస్థానగస్సౌమ్య ఉత్తరస్యాంలలాటకః। ద్విత్రిస్థానగతోజీవ ఐశాన్యాంతులలాటకః॥ టీ॥ భాస్కరః-సూర్యుడు,లగ్నస్థః-ప్రయాణలగ్నంబునందుండెనేని, ప్రాచ్యాందిశి-తూర్పుదిక్కున,యాతుః-

ప్రయాణకర్తకు, లలాటకః-లలాటయోగము, శుక్రః-శుక్రుడు, ద్వాదశైకాదశే-గమనముహూర్తంబున కేకాదశద్వాదశంబులందుండినట్లైతే, ఆగ్నేయ్యాంతు-ఆగ్నేయమూలయందు, లలాటకః-లలాటయోగము, లగ్నాత్-యాత్రాముహూర్తంబునకు, కుజః-అంగారకుడు, దశమస్థః-పదియవస్థానమందుండెనేని, యామ్యాయాంతు-దక్షిణదిక్కునందయితే, లలాటకః-లలాటయోగము, రాహుః-రాహువు, నవమాష్టమగః-ఎనిమిదితొమ్మిదవయిండ్లనున్నట్లైతే, నైరృత్యాంతు-నిరృతిమూలయందైతే, లలాటకః-లలాటయోగము, సౌరిః-శనైశ్చరుండు, లగ్నాత్సప్తమగః-ప్రస్థానలగ్నమునకు నేడవయింటనుండెనేని, ప్రతీచ్యాంతు-పడమటదిక్కుయందు, లలాటకః-లలాటయోగము, చంద్రః-చంద్రుండు, షట్పంచమగతః-ఐదవయాఆవరాసులనొప్పెనేని, వాయవ్యాంతు-వాయవ్యమూలయందు, లలాటకః-లలాటయోగము, సౌమ్యః-బుధుడు, చతుర్థస్థానగః-నాలవయింటనుండగా, ఉత్తరస్యాం-ఉత్తరదిశయందు, లలాటకః-లలాటయోగము, జీవః-గురుడు, ద్విత్రిస్థానగతః-రెండవమూడవస్థానంబులనుండగా, ఈశాన్యాంతు-ఈశాన్యదిక్కుయందు, లలాటకః-లలాటయోగంబుగలుగును. అంగా నిదిక్కులకీయధిపతులు ప్రయాణలగ్నంబునకాయాస్థానంబులయందుండిరేని యాదిక్కులకు లలాటయోగము సంభవించునట్టియోగంబునందు ప్రయాణము శుభంబనుట.

### శుక్రమౌఢ్యాదిదోషః.

శ్లో॥ మౌఢ్యేశుక్రే కార్యహానిః ప్రతిశుక్రేపరాజయః।
ప్రతీంధుజకృతోదోషోహంతిప్రత్యారపవచ॥

టీ॥ శుక్రే-శుక్రుడు, మౌఢ్యేసతి-అస్తంగతుడగుచుండగా శుక్రమౌఢ్యమునందు, కార్యహానిః-ప్రయోజననాశనంబగును, ప్రతిశుక్రే-శుక్రుడెదురగుచుండగా, పరాజయః-పరులవలననోటమిసంభవించును, ప్రతీంధుజకృతః-ప్రతిబుధజాతంబైన, దోషః-దోషమును, ప్రత్యారపవచ-ప్రత్యంగారకదోషమున్ను, ప్రయాతు-గర్తనుగొట్టుచుండునదియనుట.

### ప్రతిశుక్రభంగః.

శ్లో॥ ఏకగ్రామేచతుశ్శాలే వివాహేయజ్ఞకర్మణి।
దుర్భిక్షరాజకలహే ప్రతిశుక్రంనవిద్యతే॥

టీ॥ ఏకగ్రామే-ఒకయూరుగ్రహప్రవేశమునందును, చతుశ్శాలే-చతు



శ్శాలయందును, వివాహే-వివాహమునందును, యజ్ఞకర్మణి-యాగమునందును, దుర్భిక్షే-దుర్భిక్షకాలమందును, రాజకలహే-రాజయుద్ధములందును, ప్రతిశుక్రం-ఎదురుచుక్కవాలుదోషము, నవిద్యతే-లేదనితెలియవలయు. శ్లో॥ త్రికోణకేంద్రగాస్సౌమ్యాః క్రూరాస్త్రియారిగాయది। యాత్రాసిద్ధిర్భవేదృష్టేశవేరోధనవర్జితే॥ టీ॥ సౌమ్యాః-శుభగ్రహములు, త్రికోణకేంద్రగాః-కేంద్రత్రికోణములయందుండగా, క్రూరాః-పాపగ్రహములు, త్ర్యాయారిగాయది-తృతీయలాభస్థానములయందుండగాను, రోదనవర్జితే-యేడుపులేనట్టి, శవే-పీనుగ, దృష్టేసతి-ఎదురుపడుచుండగా, యాత్రాసిద్ధిః-ప్రయాణసిద్ధి, భవేత్-అగును. ఇవ్విధంబుగా యాత్రాప్రకరణంబు ముగిసెననుట.

### తారాబలం.

శ్లో॥ జన్మనక్షత్రమారభ్య నిత్యభాంతంచ గణ్యతే।
నవసంఖ్యాహరద్భాగం నవతారాఃప్రకీర్తితాః॥

టీ॥ జన్మనక్షత్రమారభ్య-జన్మనక్షత్రము మొదలుకొని, నిత్యభాంతంచ-నిత్యనక్షత్రపర్యంతమున్ను, గణ్యతే-లెక్కింపబడినధ్రువకము, నవసంఖ్యాహరద్భాగం-తొమ్మిదింటహరించిన భాగము గలదగుచుండగా శేషించిన సంఖ్యలు నవతారాః-తొమ్మిదితారలని, ప్రకీర్తితాః-చెప్పంబడినవనుట.

శ్లో॥ జన్మసంపద్విపత్క్షేమ ప్రత్యక్సాధననైధనం।
మిత్రంపరమమైత్రంచ నవతారాఃప్రకీర్తితాః॥

టీ॥ జన్మ-తారయనియు, సంపత్-సంపత్తారయనియు, విపత్-విపత్తారయనియు, క్షేమప్రత్యక్సాధననైధనం-క్షేమ-క్షేమతారయనియు, ప్రత్యక్-ప్రత్యక్తారయనియు, సాధన-సాధనతారయనియు, నైధనం-నైధనతారయనియు, మిత్రం-మిత్రతారయనియు, పరమమైత్రంచ-పరమమైత్రతారయనియు, నవతారాః-యేకాదిగాతొమ్మిదితారలు; క్రమేణ-జన్మాది క్రమంబుగా, ప్రకీర్తితాః-చెప్పంబడునవియనుట.

శ్లో॥ జన్మభందేహనాశాయ సంపత్సంపదయేనచ। విపచ్చకార్యనాశాయ క్షేమంక్షేమకృతేభవేత్। ప్రత్యక్కార్యనాశాయసాధనంకార్యసాధనే, నైధనంనిధనేపిస్యాన్మిత్రంచసుఖసంపది, పరమమైత్రం సుఖేవిందాత్తారాబలమితిక్రమాత్॥ టీ॥ జన్మభం-జన్మతార, దేహనాశాయ-శరీరనాశనముకొరకు, సంపత్-సంపత్తార, సంపదయేచ-ఐశ్వర్యముకొర

కును, విపత్-విపత్తార, కార్యనాశాయచ - కార్యనాశనముకొరకున్ను, క్షేమం-క్షేమతార, క్షేమకృతే-కుశలముకొరకును. ప్రత్యశ్చ-ప్రత్యకార కార్యనాశాయప్రయోజనహానికొరకు, భవేత్-అయ్యెని, సాధనం-సాధనతార, కార్యసాధనే-ప్రయోజనసాధనమందును, నైధనం-నైధనతార, నిధనేపి-మరణమునందును, మిత్రం-మిత్రతార, సుఖసంపది - భాగ్యసౌఖ్యములందు, పరమమైత్రం-పరమమైత్రతార, సుఖే-సుఖమునందు, స్యాత్-అగును, ఇతిక్రమాత్-ఇత్తెరంగున, తారాబలం - తారాబలమును, వింద్యాత్-యెరుంగవలయుననుట.

### తారాధిపతయః.

శ్లో॥ జన్మన్యర్కో హిమకరసుత స్సైంహికేయస్సురేజ్యః। కేతుశ్చంద్రో దినకరసుతో భార్గవో భూమిపుత్రః॥ తాపంలాభం క్షితిధృతిలయాః కీర్తిహానిప్రమోదా న్మృత్యుంతారాబలమనుదినం తేదిశంతిక్రమేణ॥

టీ॥ జన్మని-జన్మతారయందు, అర్కః-సూర్యుడు, హిమకరసుతః-సంపత్తారకు బుధుడు, సైంహికేయః-విపత్తారకు రాహువు, సురేజ్య-క్షేమతారలకు బృహస్పతి, కేతుః-ప్రత్యక్తారకుం గేతువు, చంద్రః-సాధనతారకు సోముండు, దినకరసుతః-నైధనతారకు మందుడు, భార్గవః-మిత్రతారకు శుక్రుండు, భూమిపుత్రః-పరమమైత్రతారకు కుజుడు. వీరలధిపతు లగుచుందురు. తే-ఆయధిపతులు, క్రమేణ-క్రమంబుగా, తాపం-తాపమును, లాభం-ద్రవ్యలాభమును, క్షితిధృతిలయాః-క్షితినాశనమును, ధృతి-ధైర్యమును, లయః-మృతిని, కీర్తిహానిప్రమోదాః - కీర్తి - యశస్సును, హాని-ప్రయోజననిష్ఫలత్వమును, ప్రమోదాః-సంతోషమును, మృత్యుం-మరణమును, అనుదినం-ప్రత్యహమున్ను, దిశంతి-యిచ్చుచున్నారనుట.

### తారావాహనాని.

శ్లో॥ మయూరహయమేషాశ్చ గజవాయసజంబుకాః।
మృగేంద్రో వైనతేయశ్చ హంసస్స్యుర్జన్మభాదిషు॥

టీ॥ జన్మభాదిషు-జన్మతార మొదలైన తారలయందు, మయూరహయమేషాశ్చ-మయూర-నెమలియు, హయ-గుర్రమును, మేషాశ్చ-మేకయును, గజవాయసజంబుకాః-గజ-యేనుగును, వాయస-కాకమును, జంబుకాః-నక్కయును, మృగేంద్రః-సింహమును, వైనతేయశ్చ-గరుత్మంతుడును, హంసః-హంసయునువాహనము, స్యుః-క్రమముగా నగుచున్నవియనుట॥



### తారావాహనములు.

శ్లో॥ మయూరశ్చమనస్తాపం హయేలాభార్థసంపదా। మేషస్తుకలహంచైవ రాజప్రాప్తింగజస్తదా। వాయసః కార్యనాశంచజంబుక స్సుఖమేవచ। సింహారణభయంచైవ వైనతేయస్సుఖంబహు। హంసశ్చ కార్యవిభ్రంశం వాహనాదిఫలంలభేత్॥ టీ॥ మయూరశ్చ-నెమలివాహనము, మనస్తాపం-మనస్సంతాపమును, హయః-గుర్రపువాహనము, లాభార్థసంపదా-లాభధనసంపత్తులను, మేషస్తు-మేషవాహనంబైతే, కలహంచైవ-కయ్యమును, తథా-ఆప్రకారము, గజః-యేనుగవాహనము, రాజ్యప్రాప్తం-రాజ్యలాభమును, వాయసః-కాకవాహనము, కార్యనాశంచ - కార్యహానిన్ని, జంబుకః - నక్కవాహనము, సుఖమేవచ - సౌఖ్యమునున్ను, సింహః-సింహము, రణభయంచైవ-సంగరభీతినిన్ని, వైనతేయః-గరుడవాహనము, బహుసుఖం-విశేషసౌఖ్యమును, హంసశ్చ-హంసవాహనమున్ను, కార్యవిభ్రంశం-ప్రయోజనప్రస్ఖలనమును, కరోతి-సేయుచుండును, ఏవం-ఇవ్విధంబుగా, వాహనాదిఫలం-వాహనాదిఫలము, లభేత్-లబ్దంబగుననుట.

### గ్రంథాంతరే.

శ్లో॥ జన్మర్క్షే సప్తనాడ్యస్స్యు స్త్రిస్రస్తువిపదిస్మృతాః।
ప్రత్యగే నైధనేచాష్టౌ నింద్యాశ్శేషాశ్శుభావహాః॥

టీ॥ జన్మర్క్షే-జన్మతారయందు, సప్తనాడ్యః-ఏడుగడియలను, విపది-విపత్తారయందు, త్రిస్రః-మూడుగడియలును, ప్రత్యగే-ప్రత్యక్తారయందు, నైధనేచ-నైధనతారయందున్న, అష్టౌచ-ఎనిమిదిగడియలును, నింద్యాః-నిందింపదగినవియై, స్మృతాః-చెప్పంబడినవి, స్యుః-అగుచున్నవి, శేషాః-మిగిలినఘటికలు, శుభావహాః మంగళకరంబులనుట.

శ్లో॥ జన్మత్రిపంచసప్తాఖ్యా స్తారానేష్టఫలప్రదాః। తద్దోష పరిహారాయదద్యాదేతద్ద్విజాయతే॥ శాకంగుడంచలవణ సతిలంకాంచనంక్రమాత్। విపది ప్రత్యగేచైవచరమంచాద్యకంవినా। స్వోచ్చస్వర్క్షగతశ్చంద్ర శ్శుభదస్సర్వకర్మసు॥ టీ॥ త్రిపంచసప్తాఖ్యాః-జన్మవిపత్ప్రత్యక్ నైధనంబులను పేరుగల, తారాః-తారలు, ఇష్టఫలప్రదాః-ఇష్టంబుదైన ఫలంబునిచ్చునవి, న-కావు, తద్దోషపరిహారాయ-ఆజన్మాదితారదోషపరిహారార్థమై-ద్విజాతయే-బ్రాహ్మణునికొరకు, క్రమాత్-క్రమముగా, ఏతత్-ఈచెప్పగల, శాకం-శాకమును, గుడంచ- గుడమును, లవణం-ఉప్పును, సతిలం-

తిలసహితంబగు, కాంచనం-హిరణ్యమును, దద్యాత్-దానమివ్వవలయు, చరమంబాద్యకంవినా - పరమమైత్రజన్మతారలువినాగా, విపద-విపత్తార యందును, ప్రత్యరేచ - ప్రత్యక్తారయందును, స్వోచ్చస్వక్షేత్రగతః- స్వోచ్చ స్వక్షేత్రములయందుండినను, చంద్రః-చంద్రుడు, సర్వకర్మసు-సకల శుభకర్మములయందు, శుభదః-మంగళప్రదుండనుట.

## చంద్రబలమ్.

శ్లో॥ జన్మానలఋతౌసప్త దశమైకాదశేశుభః। చతుష్టద్వాదశేకృష్ణే శుక్లేద్వినవపంచమే। యథామాతాసుతాన్రక్షే తథారక్షతుచంద్రమాః॥ టీ॥ జన్మానలఋతౌ-జన్మతృతీయషష్ఠములయందును, సప్తదశమైకాదశే-సప్తమదశమైకాదశములయందును, గతః-పొందియున్న, చంద్రమాః-చంద్రుడు, శుభః-శుభకరుండు, కృష్ణే-కృష్ణపక్షమునందు, చతుష్టద్వాదశే-నాలుగు నెనిమిది పండ్రెండవయిండ్లనున్న, చంద్రమాః - చంద్రుడును, శుక్లే-శుక్లపక్షమునందు. ద్వినవపంచమే - ద్వితీయనవమపంచమస్థానములయందుండిన చంద్రుడును, యథా-యేప్రకారము, మాతా-తల్లి, సుతాన్-కుమారులను, రక్షేత్-సంరక్షించునో, తథా - ఆప్రకారము, రక్షతు-పోషించుననుట.

శ్లో॥ యాత్రావివాహసీమంత మౌంజీబంధనభుక్తిషు।
విద్యారంభేచతారాయాః ప్రధానంబలమిందువత్॥

టీ॥ యాత్రావివాహసీమంతమౌంజీబంధనభుక్తిషు-ప్రయాణవివాహసీమంతోపనయనాన్నప్రాశనములయందును, విద్యారంభేచ-విద్యారంభమునందును, తారాబలం-తారాబలమును, ఇందువత్ - చంద్రబలమువలె, ప్రధానం-ముఖ్యమనుట.

## వాస్తుప్రకరణమ్.

శ్లో॥ వక్ష్యేతదనువాస్తులక్షణం పూర్వశాస్త్ర మనుసృత్యయత్నతః।
మౌఢ్యదోషరహితేథమాసిత త్ప్రారభేసుదినేశుభోదయే॥

టీ॥ తదను-అనంతరంబున, పూర్వశాస్త్రం-ప్రథమశాస్త్రమును, అనుసృత్య-అనుసరించి, యత్నతః - ప్రయత్నపూర్వకముగా, వాస్తులక్షణం-గృహనిర్మాణము, వక్ష్యతే-చెప్పంబడుచున్నది, అథ-పిమ్మట, మౌఢదోషరహితే-గురుశుక్రమౌఢ్యదోషంబులేని మాసిమాసమునందును, సుదినే-పంచాంగశుద్ధిదినమునందలి, శుభోదయే-శుభలగ్నంబునందు, తత్ ఆగృహనిర్మాణమును, ప్రారభేత-ఆరంభించవలయుననుట.



శ్లో॥ గృహసంస్థాపనంచైత్రే ధనలాభశుభప్రదం। వైశాఖేతుశుభం విందాత్ జ్యేష్ఠేతుమరణంధ్రువం। ఆషాఢేగోకులంహంతి శ్రావణేభృత్యవర్ధనం। భాద్రపేరోగపీడాపి చాశ్వీజేకలహంతథా। కార్తిక్యాంధనలాభస్స్యాన్మార్గశీర్షేధనక్షయః। పుష్యేచాగ్నిభయంనిత్యం మాఘేతుబహుపుత్రదం.। ఫాల్గునీతనునాశస్స్యాన్మాసానాంచఫలాఫలమ్॥

టీ॥ చైత్రే-చైత్రమాసమునందు, గృహసంస్థాపనం-గృహనిర్మాణారంభము- ధనలాభశుభప్రదం-ధనప్రాప్తిరూపంబైన శుభమునిచ్చునది, వైశాఖేతు-వైశాఖమాసమునందైతే, శుభం-శుభమును, విందాత్-తెలియవలయు, జ్యేష్ఠేతు-జ్యేష్ఠమాసమునందు, -మరణం-మృతి, ధ్రువం - నిశ్చయముగాగలుగును, ఆషాఢే-ఆషాఢమాసమునందును, గృహసంస్థాపనం-గృహారంభము, గోకులం-గోసమూహమును, హంతి-కొట్టుచున్నది, శ్రవణే-శ్రావణమాసమునందు, భృత్యవర్ధనం-పరిచారక జనసమృద్ధియు, భాద్రపే-భాద్రమాసమునందు, రోగపీడాపిచ-వ్యాధివ్యథయును, తథా-ఆప్రకారము, ఆశ్వీజే-ఆశ్వయుజమాసమునందు, కలహం-కయ్యమును, కార్తిక్యాం-కార్తీకమాసమునందు, ధనలాభః-ధనలాభయున్ను, స్యాత్-అగును, మార్గశీర్షే-మార్గశీర్షమాసమునందు, ధనక్షయః-ధననాశనమున్ను, పుష్యేచ-పుష్యమాసమునందు, అగ్నిభయం-అగ్నిభీతియున్ను, మాఘేతు-మాఘమాసమునందైతే, బహుపుత్రకం-అనేక పుత్రప్రాప్తియున్ను, ఫాల్గునేచ- ఫాల్గుణమాసమందు, తనునాశః - శరీరనాశనమున్ను, స్యాత్-అగును, మాసానాంచ-చైత్రాదిద్వాదశమాసములయొక్క, ఫలాఫలః-శుభాశుభఫలముగలుగుచుండును. అనగా నీమాసములయందునూతనగృహారంభముసేసిరేని ఈయీఫలంబులు లబ్ధంబులగుననుట.

శ్లో॥ గోకర్కిహరికుంభాజ తౌళికీటమృగేసితే।
దివాకరేగృహారంభః పుత్రపౌత్రాభివృద్ధిదః॥

టీ॥ దివాకరే-సూర్యుడు, గోకర్కిహరికుంభాజతౌళికీటమృగేస్థితేసతి-వృషభకటకసింహకుంభమేషతులావృశ్చిక మకరరాసులయందుండగా, గృహారంభః-నూతనగృహారంభము పుత్రపౌత్రాభివృద్ధిదః - పుత్రపౌత్రసంతానాభివృద్ధిని గలుగంజేయునది.

శ్లో॥ స్థిరరాశిగతేసూర్యే గృహకర్మసుశోభన।

చరేతుమధ్యమంవింద్యా ద్విస్వభావేతునిందితమ్ ॥

టీ॥ సూర్యే-సూర్యుడు, స్థిరరాశిగతేసతి-స్థిరరాసులబొందియుండగా, గృహకర్మ-నవీనగృహనిర్మాణము, సుశోభనం-మిక్కిలిశుభకరంబు, చరేత్-చరలగ్నమునందైతే, మధ్యమం-మధ్యమఫలప్రదంబనియు, ద్విస్వభావేత్-ద్విస్వభావరాశియందైతే, నిందితం-నిందింపబడినదియనియు వింద్యాత్-తెలియవలయును. అనగా గృహనిర్మాణవిషయమై స్థిరరాసు లుత్తమంబులు, చరరాసులుమధ్యమంబులు, ద్విస్వభావరాసు లధమంబులని తా.

శ్లో॥ గురుభార్గవయోర్మౌఢ్యే బాల్యవార్ధికయోరపి ।
చాతుర్మాస్యాంశూన్యమాసే గృహకర్మనకారయేత్ ॥

టీ॥ గురుభార్గవయోః-గురుశుక్రులయొక్క, మౌఢ్యే-మూఢత్వమునందును, బాల్యవార్ధికయోరపి - శిశుత్వవృద్ధత్వములయందును, చాతుర్మాస్యాం-చాతుర్మాసములయందును, శూన్యమాసే - శూన్యమాసమునందును, గృహకర్మ-గృహనిర్మాణకృత్యమును, నకారయేత్ - చేయనొప్పిదంబుగాదనుట.

గృహద్వారనిర్ణయః.

శ్లో॥ సింహార్కే-పశ్చిమేద్వారం వృషభేచోత్తరేతథా కుంభేపూర్వదిశిద్వారం వృశ్చికేచైవదక్షిణే। ఏవంకృతంచేత్తద్వేశ్మశోభనం సౌఖ్యవర్ధనమ్ ॥ టీ॥ అర్కే-సూర్యుడు, సింహే-సింహమందుండగ, పశ్చిమే-పడమరదేశమందు, ద్వారం-ద్వారమును, తథా-ఆప్రకారము, వృషభేచ - సూర్యుడువృషభరాశియందుండగా, ఉత్తరే - ఉత్తరదిగ్భాగమునందును, కుంభే - కుంభరాశిగతుండైయుండగా, పూర్వదిశి - తూర్పుదిశయందును, వృశ్చికేచైవ - వృశ్చికమందుండగా, దక్షిణే - దక్షిణదిక్కునందును, ద్వారం - ద్వారమునుంచవలయు, ఏవం-ఇవ్విధంబుంగా, కృతంచేత్ - ద్వారమునిర్మింపంబడేనేని, తద్వేశ్మ - ఆయిల్లు, శోభనం-శుభకర్మమును, సౌఖ్యవర్ధనం - సుఖాభివృద్ధికరంబునగుననుట.

శ్లో॥ మృగేర్కే-పశ్చిమద్వారం తులాయాంచోత్తరంకృతం। కర్కటస్థేపురోద్వారం మేషస్థేదక్షిణంస్మృతం । ఏవంకృతేతుతద్వేశ్మమధ్యమం పరికీర్తితమ్॥ టీ॥ అర్కే-సూర్యుడు, మృగే-మకరమందుండగా, పశ్చిమద్వారం-పశ్చిమాదిగభిముఖంబైనద్వారమును, తులాయాంచ-తులారాశిసధిష్ఠించుచుండగా, ఉత్తరం-ఉత్తరద్వారమును, కర్కటస్థేసతి - కటకమునందుండగా, పురోద్వారం-ప్రాగ్ద్వారమును, మేషస్థే-మేషరాశియందుండగా దక్షిణద్వారమును, స్మృతం-స్మరింపబడుచున్నవి, ఏవం - యీప్రకారము, కృతేసతి-ద్వారముసేయబడుచుండగా, తద్వేశ్మ-అట్టిద్వారయుతంబయిన, గృహమధ్యమం-మధ్యమఫలప్రదంబు, పరికీర్తితం-చెప్పంబడుచుండుననుట.



నక్షత్రాణి.

శ్లో॥ ఉత్తరాత్రితయంచిత్రారోహిణీస్వాతిరేవచ। జ్యేష్ఠామృగశిరోమూలాచాశ్వినీహస్తతిష్యకాః। మైత్రంచైతేప్రశస్తాహిసర్వదావాస్తుకర్మణి॥

టీ॥ ఉత్తరాత్రిత్రయం-ఉత్తరోత్తరాషాఢోత్తరాభాద్రలును, చిత్రా-చిత్రానక్షత్రమును, రోహిణీ-రోహిణియు, స్వాతీరేవచ-స్వాతియును, జ్యేష్ఠా-జ్యేష్ఠానక్షత్రమును మృగశీర్షయును, మూలాచ-మూలయును, అశ్వినీహస్తతిష్యకాః - అశ్వినీహస్తపుష్యములును, మైత్రంచ-అనూరాధయును, ఏతే-ఈనక్షత్రములు, వాస్తుకర్మణి-గృహవాస్తుకర్మయందలి, సర్వదా-యెల్లప్పుడును, ప్రశస్తాహి-యోగ్యమైనవిగదా.

వాసిష్ఠే - వసిష్ఠులవారి మతమునందు.

శ్లో॥ రోహిణీమృగచిత్రార్క వాసవోత్తరవైశ్వభం ।
శ్రవణం చైవహ్యష్టౌ శస్తానిగృహకర్మణి॥

టీ॥ రోహిణిమృగచిత్రార్క వాసవోత్తరవైశ్వభం-రోహిణీ మృగశీర్ష చిత్త హస్త జ్యేష్ఠ ఉత్తరఫల్గున్యుత్తరాషాఢలును, శ్రవణంచ-శ్రవణమును, అష్టౌ-ఈయెనిమిదినక్షత్రములును, గృహకర్మణి-గృహవాస్తుకర్మయందు, శస్తాన్యేచ-ప్రశస్తములైనవియనుట.

శ్లో॥ స్వాతీపుష్యానురాధాశ్వి శతాహిర్బుధ్నపౌష్ణభం।
సప్తమేధఫలాన్యత్ర శేషాణిపరివర్జయేత్ ॥

టీ॥ స్వాతీపుష్యానురాధాశ్విశతాహిర్బుధ్నపౌష్ణభం-స్వాతిపుష్యమి అనూరాధా అశ్విని శతభిష ఉత్తరాభాద్ర రేవతులును, అత్ర-ఈవాస్తుకర్మయందలి, సప్త-ఈయేడునక్షత్రములును, మధ్యమఫలాని - మధ్యమఫలమునిచ్చునవి, స్యుః-అగుచున్నవి, శేషాణి-తక్కిననక్షత్రములను, పరివర్జయేత్-విడిచిపెట్టందగినవి॥

యోగాః.

శ్లో॥ పరిఘస్యచపూర్వార్థం కృత్స్నంవైధృతిపాతయోః।
గండాతిగండయోష్షట్చ నాడికాఃపంచశూలగే॥

టీ॥ పరిఘస్య-పరిఘనామయోగముయొక్క, పూర్వార్థంచ- మొదటిసగమును, వైధృతిపాతయోః-వైధృతి-వ్యతీపాతలయొక్క, కృత్స్నం-యావత్తున్ను, గండాంతిగండయోః - గండాంతిగండనామయోగములయొక్క, షట్-ఆరైనటువంటి, నాడికాశ్చ-ఘడియలును, శూలకే-శూలనామయోగమందైనటువంటి, పంచ-అయిదుగడియలును, వర్జనీయాః-విడిచిపెట్టదగినవియనుట.

శ్లో॥ వ్యాఘాతేనవనాడీశ్చ వాస్తుకర్మణివర్జయేత్।
నింద్యయోగేషుసర్వేషు విష్ట్యాంసర్వంవివర్జయేత్॥

టీ॥ వ్యాఘాతే-వ్యాఘాతనామయోగమందు, నవ-తొమ్మిదైనటువంటి, నాడీశ్చ-గడియలును, సర్వేషు-సమస్తమునైనటువంటి, నింద్యయోగేషు-నిందించబడ్డయోగములయందైనటువంటి, సర్వం - సమస్తమును, విష్ట్యాం-భద్రవాకరణమందైనటువంటి, సర్వంచ-సమస్తములును, వివర్జయేత్-విడిచిపెట్టదగినవియనుట.

లగ్నాని.

శ్లో॥ ద్వ్యంగే స్థిరేవాభవనేవిలగ్నే సౌమ్యగ్రహైర్యుక్తనిరీక్షితేవా।
కర్మస్థితైర్వీర్యయుతైశ్చసౌమ్యైర్నిర్మాణమాహుర్భవనస్యసంతః॥

టీ॥ సౌమ్యగ్రహైః-శుభగ్రహములచేతను, యుక్తసంక్షితే-కూడుకొన్నటువంటిన్ని, అథవా-ఆలాగుగాకపోతే, వీర్యయుతైః షడ్బలంతోడకూడుకున్నటువంటిన్ని - కర్మస్థితై - దశమస్థానమందున్నటువంటి సౌమ్యైః-శుభగ్రహములచేతనైన బలముతో గూడుకొన్నటువంటిన్ని ద్వ్యంగే-ద్విస్వభావలగ్నమందేకాని, స్థిరేవా-స్థిరలగ్నమందేకాని, ఆ గాలగ్నమందు శుభగ్రహములుండవలెననియు చూడవలెననియు, ఆలాగు లేనిపక్షమునందు దశమస్థానమునందు బలవంతులై శుభగ్రహములుండవలెననియు తాత్పర్యము. ఈలాగంటి శుభలగ్నమునందు, గృహస్య-గృహముయొక్క, నిర్మాణం-ఆరంభమును, సంతః-సత్పురుషులు, ఆహుః-చెప్పుచున్నారనుట.

శ్లో॥ ప్రాప్తైస్త్రిషష్ఠాయగతైస్త్రికోణగైః కేంద్రాశ్రితైస్సాధుభిరాలయస్య, వదంతినిర్మాణమిహాష్టమస్థ క్రూరస్తుకర్తుర్మరణంకరోతి॥

టీ॥ త్రిషష్ఠాయగతైః- మూడవయారవపదనకొండవస్థానములనుపొందినట్టి, పాపైః-పాపగ్రహములచేతను, కేంద్రాశ్రితైః-కేంద్రములనుపొంది



నట్టి, త్రికోణగైః - పంచమనవములనొందిన, సాధుభిః - శుభగ్రహములచేతను, ఆలయస్య-గృహముయొక్క, నిర్మాణం-ఆరంభమును, సంతః-సత్పురుషులు, వదంతి-చెప్పుచున్నారు, ఇహ - ఈవాస్తుప్రకరణమునందు, అష్టమస్థః-ఎనిమిదవస్థానమునందున్నట్టి, క్రూరస్తు పాపగ్రహమైతే, కర్తుః-గృహకర్తయొక్క, మరణం - మరణమును, కరోతి-చేయుననుట॥

శ్లో॥ ఋక్షంప్రజాపతేశ్ఛాద్యం తల్లగ్నే వేశ్మకంశుభం।
తన్నక్షత్రేవిశేద్గేహం శుభంశంసంతిసూరయః॥

టీ॥ ప్రజాపతేః-బ్రహ్మదేవతాకమైన, ఋక్షం-నక్షత్రము, ఛాద్యం-కప్పుకప్పడమునకుతగినది, తల్లగ్నే-ఆవృషభలగ్నంబున, వేశ్మకం-వెన్నుగాడి, శుభం-శుభప్రదమైనది, తన్నక్షత్రే-ఆరోహిణీనక్షత్రమునందు, గేహం-గృహమునుగురించి, విశేత్ - ప్రవేశింపదగినది, ఇతి - ఈలాగున, సూరయః-విద్వాంసులు, శుభమితి-శుభంబని, శంసంతి-చెప్పుదురు॥

శ్లో॥ స్తంభంచంద్రోదయేదద్యాత్స్థాప్యం వేశ్మారోహంబుధోదయే।
శుక్రోదయేతుసంఛాద్యం నచాగ్నిభయమాప్నుయాత్॥

టీ॥ చంద్రోదయే చంద్రలగ్నంబున, స్తంభం-శంకువు, స్థాప్యం-నాటదగినది, బుధోదయే-బుధలగ్నంబున, వేశ్మారోహం-వాసపాయ్యముము, శుభం-శుభప్రదమైనది, శుక్రోదయే-శుక్రలగ్నంబున, సంఛాద్యం-కప్పుకప్పడము, శుభం-శుభప్రదమైనది, ఏవంచేత్-ఈలాగునైనట్టాయెనా, అగ్నిభయం- అగ్నిభయమును, నాప్నుయాత్-పొందదనుట.

శ్లో॥ త్రికోణకేంద్రగాస్సౌమ్యాః పాపాస్త్ర్యాయారిగాస్తథా।
గృహప్రారంభలగ్నోత్థ దోషాన్ఘ్నంతి నసంశయః॥

టీ॥ త్రికోణకేంద్రగాః-త్రికోణకేంద్రములనుబొందిన, సౌమ్యాః-శుభగ్రహంబులును, తథా-ఆప్రకారంబును, త్ర్యాయారిగాః -మూడవపదనకొండవయారవస్థానములనుబొందిన పాపాః-పాపగ్రహంబులును, గృహప్రారంభలగ్నోత్థదోషాన్-గృహారంభలగ్నమువలన వచ్చిన దోషములను, హంతి-పోగొట్టుచున్నవియనుట, నసంయః-సంశయంబులేదు.

శ్లో॥ గురౌవాభార్గవేవాపి చంద్రేణసహలగ్నగే।
తత్రసంస్థాపితంవేశ్మ వహ్నినాచానబాధ్యతే॥

టీ॥ చంద్రేణసహ-చంద్రునితోడను, గురౌవా-బృహస్పతియేగాని, భా

గాదేవాపి-శుక్రుండేగాని, లగ్నగేసతి-లగ్నంబునుబొందినవాడగుచును-
డగా, తత్ర-అట్టిసమయంబున, సంస్థాపితం-ప్రారంభిపబడిన వేశ్మ-ఇల్లు,
వహ్నినా-అగ్నిచేత, నచబాధ్యతే-దహింపబడదనుట.

శ్లో॥ భృగౌలగ్నగతేజీవే మధ్యాహ్నస్తమయేసతి।
గృహంస్థాపనంయోగ్య మాయుష్యంచశతాబ్దకమ్॥

టీ॥ భృగౌవా-శుక్రుండైనను, జీవేవా - గురువైనను, లగ్నగతేసతి-లగ్నమునుబొందినవాడగుచునుండగాను, బుధే-బుధుడు, మధ్యాహ్నస్తమయేసతి - గోధూళికలగ్నంబుననున్నవాడగుగానున్ను,గృహసంస్థాపనం-గృహారంభము, యోగ్యం-యుక్తంబయినది, ఆయుష్యంచ - గృహాయుర్దాయమున్ను, శతాబ్దకం - నూరువర్షములమితమైనది, భవేత్ అగుచున్నదియనుట.

గృహప్రవేశవిషయః.

శ్లో॥ అథప్రవేశోనవమందిరస్య సౌమ్యాయనేజీవసితౌబలాఢ్యౌ।
స్థితేచపక్షేశుభవాసరేచ వాస్త్వర్చనంభూపబలించకుర్యాత్॥

టీ॥ శుభవాసరే-శుభదినమందును,సితేపక్షేచ-శుక్లపక్షమునందు,జీవసితౌ-బృహస్పతిశుక్రులు, బలాఢ్యౌ-బలయుక్తులై యుండగాను, అస్తమౌఢ్య-బాల్యవార్ధక్యావస్థలును లేకుండవలెను [illegible] సౌమ్యాయనే-ఉత్తరాయణమందు, నవమందిరస్య-నూతనగృహముయొక్క, ప్రవే[illegible] ప్రవేశము, శుభః-శుభప్రదమైనది, అథ- అటుతర్వాతను, వాస్త్వర్చనం, వాస్తు - వాస్తుపురుషునియొక్క, అర్చనం - పూజయును, భూతబలించ-భూతబలినిన్ని, కుర్యాత్-చేయదగినదియనుట॥

శ్లో॥ మాఘఫాల్గునవైశాఖ జ్యేష్ఠమాసాశ్శుభప్రదాః।
సహఊర్జౌచవిజ్ఞేయా మధ్యమాతుప్రవేశనే॥

టీ॥ మాఘఫాల్గునవైశాఖజ్యేష్ఠమాసాః- మాఘఫాల్గునవైశాఖజ్యేష్ఠమాసములు, శుభప్రదాః-శుభమునిచ్చునట్టిన్ని, భవంతి - అగుచున్నవి, సహఊర్జౌచ-సహ-మార్గశీర్షమాసమును, ఊర్జౌచ-కార్తికమాసమును, ప్రవేశనే-గృహప్రవేశమందు, మధ్యమా - మధ్యమఫలమునిచ్చునట్టివిగా, విజ్ఞేయాః - తెలుసుకొనదగినవి, భవతః - అగుచున్నవియనుట॥

శ్లో॥ వ్యర్కారవారేతిథిషు రిక్తామావర్జితాసుచ।



దివావాయదివారాత్రౌ ప్రవేశోమంగళప్రదః॥

టీ॥ వ్యర్కారవారే-గురుశుక్రశనిబుధసోమవారములయందును, రిక్తామావర్జితాచతుర్థిసు - నవమిచతుర్దశులచేతను, అమా-అమావాస్యచేతను విడువంబడునట్టి, తిథిషుచ-దినములయందు, దివావా-పగటియందేకాని, రాత్రౌవా-రాత్రియందేకాని,ప్రవేశం-నూతనగృహప్రవేశము, మంగళప్రదః-శుభమునిచ్చునట్టిది, భవతి-అగుచున్నదియనుట.

శ్లో॥ చంద్రజీవగురుశుక్రవాసరే శ్రీకరస్సుతమహార్థలాభదః।
సూర్యసూనుదివసేస్థిరప్రదః కింతుచోరభయమత్రవిద్యతే॥

టీ॥ చంద్రజీవబుధశుక్రవాసరే-సోమగురుబుధశుక్రవారములయందు, గృహప్రవేశః-నూతనగృహప్రవేశము, శ్రీకరః-సంపదనుజేయునట్టిదిన్ని, సుత-పుత్రులయొక్కయు, మహార్థ-అధికధనముయొక్కయు, లాభదః-లాభమునిచ్చునట్టిది, భవతి-అగుచున్నది, సూర్యసూనుదివసే-శనివారమునందు,గృహప్రవేశః-గృహప్రవేశము, స్థిరప్రదః-శాశ్వతమునిచ్చునట్టిది,భవతి-అగుచున్నది, అత్ర-ఈలాగంటిశుభదినమందు, చోరభయంతు-దొంగలభయమైతే, విద్యతేకిం - గలుగునాయేమి, అనగా దొంగలభయంబైనట్టిది [illegible] తాత్పర్యము.

శ్లో॥ రిక్తావమాదగ్ధతిథిర్దినేశభూసూనుషడ్వర్గమినేందుదృష్టిం।
క్రూరగ్రహాధిష్ఠితవిద్ధభంచ వివర్జనీయంత్రివిధంప్రవేశే॥

టీ॥ రిక్తావమాదగ్ధతిథిః - రిక్త-రిక్తతిథులును, చతుర్థీనవమి-చతుర్దశులును, అవమా-దినత్రయమును, దగ్ధతిథిః-శూన్యతిథులును, దినేశభూసుషడ్వర్గం-సూర్యాంగారకషడ్వర్గమున్ను, ఇనేందుదృష్టిం-సూర్యచంద్రదృష్టికలిగినట్టిన్ని, క్రూరగ్రహాధిష్ఠితవిద్ధభం-పాపగ్రహములున్నట్టిన్ని ప్రవేశించబోవునట్టిన్ని, భంచ-నక్షత్రమున్ను, త్రివిధం-ఈలాటితిథిషడ్వర్గనక్షత్రములు, ప్రవేశే-గృహప్రవేశమందు, వర్జనీయం - విడిచిపెట్టదగినవియనుట.

శ్లో॥ రోహిణ్యాంత్రిషుచోత్తరాసుశుభదోగేహప్రవేశోనవః।
పౌష్ణేవాసవమిత్రయోశ్చవిహిత స్స్వస్మిన్పురాణేగృహే।
ఆద్యేహస్తహరీజ్యభేనవగృహే శస్తఃపురాణేతథా।
కుంభకర్కిణిభాస్కరేచయువతౌ నింద్యఃప్రవేశోగృహే॥

టీ॥ రోహిణ్యాం-రోహిణీయందును,త్రిషు-మూడైన, ఉత్తరాసు-ఉత

రోత్తరాషాఢోత్తరాభాద్రలయందును, నవ-నూతనమైన, గేహప్రవేశః-గృహప్రవేశము, శుభః-శుభప్రదమైనది, పౌష్ణే-రేవతియందున్ను, వాసవమిత్రయోశ్చ-వాసవ-జ్యేష్ఠయందును, మిత్రయోశ్చ - అనూరాధయందును, పురాణే-పాతదియైనట్టి, స్వస్త్రీగృహే-తనగృహమందు, ప్రవేశః ప్రవేశము, విహితః-యుక్తమైనది, ఆద్యే-అశ్వినియందును, హస్తహరిజ్యభే-హస్తశ్రవణపుష్యములయందు, నవగృహే - నూతనగృహమందు, ప్రవేశః-ప్రవేశము, అశస్తః మంచిదికాదు, తథా-ఆలాగుననే, పురాణేచ-పాతయింటిలోనున్ను, అశస్తః-మంచిదికాదు, భాస్కరే-సూర్యుడు, కుంభే-కుంభరాశియందును, కర్కిణీ-కర్కటకరాశియందును, యువతౌచ-కన్యారాశియందునున్నవాడౌచునుండగా, గృహే-గృహమందు, ప్రవేశః-ప్రవేశము, నింద్యః-నిందింపబడునదియనుట.

శ్లో॥ అర్కానిలార్వాదితిదస్రవిష్ణు కుక్షిప్రవిష్టంనవమందిరంయత్ ॥
అబ్దత్రయాత్తత్పరహస్తయాతం శేషేషుధిష్ణ్యేషుచమృత్యుదంస్యాత్ ॥

టీ॥ అర్కానిలార్వాదితిదస్రవిష్ణు కుక్షిప్రవిష్టం-హస్త స్వాతిపుష్యపునర్వస్వశ్వినీశ్రవణములయందు ప్రవేశించినట్టి, యత్-ఏ, నవమందిరం-కొత్తయిల్లుగలదో, తత్-అది, అబ్దత్రయాత్-మూడేండ్లకైనను పరహస్తయాతం-పరులచేజిక్కును, శేషేషు-తక్కినట్టి, ధిష్ణ్యేషుచ-నక్షత్రములయందు, మృత్యుదం - మృత్యుప్రదమైనది, స్యాత్ చున్నది.

శ్లో॥ స్థిరవారుణమైత్రేందు త్వాష్ట్రపౌష్ణవసూడుషు ।
ప్రవేశశ్శ్రీకరోజ్యేష్ఠ పుష్యర్క్షేమధ్యమస్మృతః॥

టీ॥ స్థిరవారుణమైత్రేందుత్వాష్ట్రపౌష్ణవసూడుషు - రోహిణ్యుత్తరాత్రయపూర్వాషాఢానూరాధ మృగశీర్షచిత్తరేవతి ధనిష్ఠలయందు, ప్రవేశః-గృహప్రవేశము, శ్రీకరః-సంపదనుజేయునట్టిది, స్యాత్ - అవుచున్నది, జ్యేష్ఠపుష్యర్క్షే - జ్యేష్ఠపుష్యనక్షత్రములయందు, ప్రవేశః-గృహప్రవేశము, మధ్యమః-మధ్యమమైనదిగాను, స్మృత-చెప్పబడినది.

శ్లో॥ కేంద్రేషుసౌమ్యైమగురుశుక్రలగ్నే పాపేషు కేంద్రాష్టమవర్జితేషు।
గ్రామేస్థిరేవాథవనేషులగ్నే గృహంవిశేత్సీతకరేనుకూలే ॥

టీ॥ కేంద్రేషు-లగ్నచతుర్థసప్తమదశమములయందు, సౌమ్యే-శుభగ్రహము, సితేసతి-ఉన్నవాడౌచునుండగాను, పాపేషు-పాపగ్రహము



లు, కేంద్రాష్టమవర్జితేషు-కేంద్రములయందును అష్టమమందును లేకపోవుచునుండగానున్ను, గురుశుక్రలగ్నే - తులావృషభధనుర్మీనములతోనొకలగ్నమందును, అథవా, అట్లుగాదేని, స్థిరలగ్నే-స్థిరలగ్నమందు, శీతకరే-చంద్రుడు, అనుకూలేసతి - బలవంతుడౌచునుండగా, గ్రామే-గ్రామమందు. గృహం-గృహమును, విశేత్ - ప్రవేశింపదగినది, ఏతస్మిన్‌లగ్నే-ఈలాగంటిశుభలగ్నమందు, వనేవా - అడవియందు ప్రవేశించినను, శుభమేవ-సౌఖ్యమేకలుగును, అనగాయిటువంటి గ్రహబలముగలిగిన లగ్నమందున నరణ్యమునకుబోయిన శుభముతే కలుగుననుట.

శ్లో॥ జన్మభేజన్మలగ్నేవా తాభ్యాముపచయేపివా ॥
ప్రవేశఃపుత్రధన దస్త్వన్యథాశోకహానిదః॥

టీ॥ జన్మభే-జన్మనక్షత్రమందేని, జన్మలగ్నేవా-జన్మలగ్నమందేని, తాభ్యాం-ఆరెంటివలన, ఉపచయేపివా-మూడారుపదిపదనొకండింటనేని, ప్రవేశః-గృహప్రవేశము, పుత్రధనదః-సంతానమున్ను ధనమునిచ్చునట్టిది, భవేత్-అగుచున్నది, అన్యథా-జన్మనక్షత్రలగ్నములకు మరియొకనక్షత్రములయందైతే, శోకహానిదః - దుఃఖమున్ను కీడు నిచ్చునట్టిదనుట.

శ్లో॥ వ్యాధిసాధనదశ్చైవా విత్తదోబంధునాశకః ।
సుతహాశత్రుహాస్త్రీఘ్నః ప్రాణహాపీడనప్రదః॥

టీ॥ వ్యాధిసాధనదశ్చైవ - రోగాస్పదమైనట్టిదియు, అవిత్తదః - దారిద్ర్యమునిచ్చునట్టిదియు, బంధునాశకః, చుట్టములనునశింపజేయుట్టిదియు, సుతహా-సంతానహానిసేయునట్టిదియు, అశత్రుహా-మిత్రహానిసేయునట్టిదియు, స్త్రీఘ్నః-కళత్రహానిసేయునట్టిదియు, ప్రాణహా-మృత్యుప్రదమైనదియు, పీడనప్రదః-కీడుసేయునట్టిదియునౌను.

శ్లో॥ సిద్ధికృద్ధనకృచ్చైవా భయకృజ్జన్మరాశితః॥

టీ॥ జన్మరాశితః-జన్మరాశివలన జేసినగృహప్రవేశము, సిద్ధికృత్-సకలకార్యసిద్ధిసేయునట్టిదియు, ధనకృత్-ధనముజేయునట్టిదియు, అభయకృత్-భయనాశనమునుజేయునట్టియు, భవేత్-అగును.

శ్లో॥ అకవాటమవాచ్ఛన్న మదత్తబలిభోజనం ।
గృహాన్నప్రవిశేదేవం విపదాఘాకరంహితత్ ॥

టీ॥ అకవాటం యథాతథం-తలుపుపెట్టకనున్ను, అదత్తబలిభోజనం-బ

లిహారణము బ్రాహ్మణభోజనములు సేయకున్నట్టుగానున్న, అ
న్నం-పైకప్పుకప్పుకొనునట్టుగానున్న, గృహాన్-గృహములనుగురిం
ప్రవిశేత్-ప్రవేశించకూడదు, ఏవం-ఈప్రకారముగ బ్రవేశించెనేని, 
ఆముంచిరము, విపదాం-ఆపత్తులకు, ఆకరంహి-స్థానమేకదా.

గృహప్రవేశప్రకరణము ముగిసెను.

6547
3827

కూపారంభప్రకరణము.

శ్లో॥ రేవత్యుత్తరభాద్రాచ హస్తమైత్రేపితేస్తథా।
శ్రవణంబ్రహ్మతిష్యంచ కూపారంభేప్రశస్యతే॥

టీ॥ రేవతి-రేవతియును, ఉత్తరభాద్రాచ-ఉత్తరభాద్రయును, హస్
త్రే-హస్తానూరాధలును, పితుః-మఘయును, శ్రవణం-శ్రవణమును, బ్ర
రోహిణియును, తిష్యంచ-పుష్యమియును, కూపారంభే-బావిత్రవ్వ
దు, ప్రశస్యతే-ప్రశంసింపబడుచున్నది.

శ్లో॥ మత్స్యేకులీరేమకరేబహూదకం కుంభేవృషేచార్ధజ
ణం। అళ్యాంచతౌల్యాంమిథునేచపాదం శేషేతురాశౌ జలనా

టీ॥ మత్స్యే-మీనరాశియందును, కులీరే-కర్కాటరాశియందును,
రే-మకరరాశియందును, బహూదకం-పూర్ణజలము, అనగా నివి 
జలరాసులనుట, కుంభే-కుంభరాశియందును, వృషేచ-వృషభరాశి
దును, అర్ధజలప్రమాణం-అర్ధజలము, అనగా నివి అర్ధజలరా
నుట, అళ్యాం-వృశ్చికమందును, తౌళ్యాం-తులయందును, మిథునే
మిథునరాశియందును, పాదం-పాదజలము, అనగా నివి పాదజలరా
నుట, శేషే-తక్కినట్టి, రాశౌ-రాసులయందును, జలనాశనం-ఉదక
వము, అనగా నివి నిర్జలరాసులనుట.

శ్లో॥ కేంద్రేషుపాపయుక్తేషు కృచ్ఛ్రేణాపినసిధ్యతి।
చంద్రశుక్రయుతే కేంద్రే పర్వతేచజలంభవేత్॥

టీ॥ కేంద్రేషు-కేంద్రములు, పాపయుక్తేషు-పాపులతోగూడినవై
డగా, కృచ్ఛ్రేణాపి-కష్టముచేతనైనను, జలం-ఉదకము, నసిధ్యతి పడ
కేంద్రే-కేంద్రము, చంద్రశుక్రులతోగూడినదై యుండగా, పర్వతేచ-
తమందైనను, జలం-ఉదకము, భవేత్-పడుచున్నది.

శ్లో॥ అర్కారాశౌజలంశూన్యం పాషాణశ్చాపిదృశ్యతే।

END OF
TITLE